శ్రీ రస్తు

హరిశ్చంద్రోపాఖ్యానము

ద్విపద

శ్రీ గౌరనకృతము

V.R.NARLA
D.P.R.I.
Acc. No.
1144

చెన్నపురి

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారిచే

ప్రకటితము

1951

All Rights Reserved.] [Rs. 3 0 0

2

T

894.827
GOW

PRINTED BY

V. VENKATESWARA SASTRULU

of **V. Ramaswamy Sastrulu & Sons**

AT THE 'VAVILLA' PRESS

MADRAS. —1951

3

AOWA104B105

గౌరన

క్రీ. శ॥ 1440 వ ప్రాంతము.

తెనుగున ద్విపద కావ్యకర్తలలో గౌరన ప్రఖ్యాతకవి. ఈతడు శైవుడు, గౌతమగోత్రుడు. ఈతనివంశక్రమ మిట్టిది:—



పెద్దనకొడుకగుపోతురాజు "సింగయమాధవ క్షితిపాలమణికి" మంత్రిగా నుండెను. పెద్దపోతు రాజును, సింగయమాధవుడును క్రీ. శ॥ 1376

శా. శ॥ 1298 లో శ్రీశైలో త్తరద్వారమున ఉమామహేశ్వరాలయమును వారు కట్టించి నెలకొల్పినశాసనమున ప్రస్తుతులైరి గాన నాతనిత్మునిరెండవకొడు కగు గౌరన 1440-1450 ప్రాంతమున నుండవచ్చును. ఇతీయు గౌరన నవనాథచరిత్రమును, శ్రీశైలమున భిక్షా వృత్తిమఠమున కధ్యక్షుండగుముక్తికాంతయ్యకు కృతి నిచ్చెను. శ్రీనాథుండు శివరాత్రిమాహాత్మ్యమును నీతనికే కృతియిచ్చినవాడు. శ్రీశైల క్షేత్రమున ముక్తికాంతభిక్షావృత్తిశాసనము శా. శ॥ 1371 క్రీ. శ॥ 1449 నాటిది గలదు. (మొకంజీసంపుటము 15-3-6) కావున నీకాలనిర్ణయము సరియైనదియే యని చెప్పనగును. గౌరన కృతులు హరిశ్చంద్ర - నవనాథచరిత్ర - ద్విపదలు లక్షణదీపిక లక్షణగ్రంథము (సంస్కృతము) - నవగ్రహాస్తవము గలవు. కడపటిదానిలో రెండు పద్యములుమాత్రమే లభించినవి.

హరిశ్చంద్ర - ద్విపద

తెనుగున ద్విపదవాఙ్మయశాఖలో సర్వజనసా
దరణపాత్రములైన గ్రంథములలో గౌరన హరి
శ్చంద్రద్విపదకృతి యొక్కటి యని చెప్ప
వచ్చును. శంకరకవి, శరభకవి రచించిన పద్య
కావ్యములు దీని ననుసరించినవియే. తెనుగు
పలుకులతీరుతీయమును వెల్లడించు నీకృతిని
క్రీ. శ॥ 1842 లో ఆంధ్రభాషోద్ధారకులు
బ్రౌనుగారు ముద్రించియున్నారు. మదరాసు
ప్రాచ్యలిఖితపుస్తకభాండారములో దీనికి టీక
కూడ గలదు. ఆవెనుక క్రీ. శ॥ 1861 సం॥ లో
కోగంటి కేశవాచార్యులుగారు దీనిని ముద్రిం
చిరి. క్రీ.శ॥ 1911, 1912లో కా. శే. శ్రీతంజనగరం
తేవప్పెరుమాళ్లయ్యగారిచేత పరిష్కృతమైన
యొకముద్రణమును, కా. శే. శ్రీవేదము వేంకట
రాయశాస్త్రిగారిచేత పరిష్కృతమగు వేఱొక
ముద్రణమును వ్యాప్తిలో నున్నవి. అయినను

పైముద్రణములలో చివరిముద్రణము ప్రాచీ నాంధ్ర భాషాసంప్రదాయముల ననుసరించి సరిగా లేకపోవుటచే నీనూతనముద్రణమావశ్యకమైనది.

పూర్వభాగము పంక్తి 751 సామగానంబులు సలుపు కోయిలలు: పుట అడుగున పాఠము. సామంబు లలవడఁ జదువుకోవెలలు. ఇచట పుట యడుగునపాఠము సమంజసము. సామము లనగా నిచట సప్తసామములు. ఇవి ఋక్సాణిగాథాది సప్తవిధములగుస్తోత్రములు. సామగాన మనగా సామవేదగానమువాత్రమే అగును. పైని సప్తసామములతోను దక్షుడీశ్వరునిస్తుతించినట్లు శైవపురాణములలో గలదు. పూర్వముద్రణము లన్నియు క్రిందిపాఠమునే చేకొన్నవి.

ఇచ్చట కోవెలశబ్దము సరికాదని కాబోలు 'కోయిల' అని మూలమున ముద్రితమైనది. కాని యిదియు నపశబ్దము కాదు.

"సీ. ఎలమావికొన నెక్కి తెలతెల నాఁచికో
వెలపోటు కూకలువెట్టినేని" మల్లన రాజశేఖరచరిత్ర

ఇది కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహమున జూపియున్నాడు.

"తులకించు మూఁడవ తొలిపల్కురవళికో
విలకూఁతలకునొకవింత నెఱిప —

యయాతిచరిత్ర (2-50)

పుట39. పం్తి 23. గురుఁడు వసిష్ఠుండు గురుమతినాకుఁ
క్రిందిపాఠము—

"గురుమతి నాకులగురువసిష్ఠుండు.

క్రిందిపాఠమున కులగురుఁడు అని ప్రథమా విభక్తిప్రత్యయము లేదని క్రొత్తపాఠము చేర్ప బడినది. ప్రాతపాఠములన్నియు క్రిందిపాఠమునే యంగీకరించినవి. శివతత్త్వసారములో

"వారనియమనియమములకు
ఘోరవ్రతములకు శివుఁడు గూర్పఁడు శివనిం
దారతి విని తనువిడిచిన
గౌరీసతిభక్తియుక్తి దీనికూర్చుక్రియన్." 474

ఇచట తనువుశబ్దము ప్రథమావిభక్తిప్రత్యయము లేకనే ప్రయుక్తమైనది. ప్రాచీనమున నిట్టివి మఱికొన్ని గలవు. కుష్ఠిప్రయోగము

లన్నియు పూర్వముద్రణములలోనివి. శ్రీవేంకట రాయశాస్త్రిగారిముద్రణమున మాఱుపాఠములు కల్పితములైనవి.

పుట. 58 కాసుకు నన్నుగొనక - కాసుగ నన్నుగొనక
,, 138 సంకుకుబొమ్మగట్టు - సంకునబొమ్మగట్టు
,, 168 బంటుకుఁజెయ్యిచ్చు - బంటుచేతికినిచ్చు
,, 171 పెండ్లామొకిడక - పెండ్లానకిడక

ఇట్టిప్రయోగములు ప్రాచీనుడగు నన్నెచోడునికుమారసంభవమునం దగపడుచున్నవి. కానుకు బిందమయ్యెడ (2 భా. 16), నభము కెగయు (2 భా. 734), కావున నవీనవ్యాకరణము ననుసరించి వీని దిద్ద నగత్యము లేదు.

పుట. 187 కట్టిన దొకబట్ట కప్పింది తోలు -
కట్టిన దొకబట్ట కప్పినది తోలు

అని మార్పఁబడినది. 'కప్పినది' అనుక్రియా రూపమునకు కప్పింది వ్యవహారరూపము. దీనిని కవులు వాడియే యున్నారు. శ్రీనాథుడు భీమ ఖండములో "ప్రొద్దుపోయింది జొండని బుజ్జ

గించి" అని తిమ్మకవి సర్వాలఙ్కారసంగ్రహము లోనిపాఠము. అచ్చులో దీనిని 'పోయెను' అని మార్చినారు. కాని వ్రాతప్రతులును తిమ్మకవిపాఠమును సమర్థించుచున్నవి. రోసిం దేటికి, రోత లేటికి అనుశాళహస్తీశ్వరశతకములోనిపద్యము మఱపురానిదిగదా !

పుట. 209. నీకువాదంబు లన్నియం దెల్పుమాకు -
నీకు వాదమలన్నియం మాకుఁ దెలియం

అని మార్పబడినది. తెలుసును, అనునది 'తెలియును' అని క్రియకు వ్యావహారికరూపము. మఱియు నీవాక్యము కాలకౌశికుభార్య కలహాంతిక పలుకుచున్నదిగాన ప్రకరణము ననుసరించి "తెల్సు" అనురూప ముచితముగానున్నది.

పుట. 221. నీ వేమిసేతు. నీ వేమొనర్తు అని పాఠము. ఇది నవీనవ్యాకరణము ననుసరించిచేసినది. మహాలాక్షణికుడగు తిమ్మకవి 'తనరార న్నుతిసేతు, సేతుహిమవద్గంగా' అని ప్రయో

గించీయున్నాడు. కావున ప్రసిద్ధములగు నిట్టి
వానిని మార్చ నవసరము లేదు. మునప్రాచీన
ప్రబంధములన్నియు నిట్టిమార్పులకు లోనగు
టచే మనకు సరియగుసాంధ్రభాషాసంప్రదాయ
ములు మఱుగుపడినవి. నే డీగ్రంథము సంప్ర
దాయసిద్ధముగ ముద్రితమగుట ప్రశంసింపఁదగిన
విషయము—

హరిశ్చంద్రద్విపద పూర్వోత్తరభాగములు
గలది. పూర్వభాగమున 2448, ఉత్తరభాగమున
3024, మొత్తము 5472 ద్విపదపంక్తులు గలవు.

హరిశ్చంద్రకథ ఋగ్వేదములో నున్నది.
స్కాందపురాణములో దేవీభాగవత, మార్కం
డేయపురాణములలో నున్నది. వీనిలో మార్కం
డేయపురాణకథయే గౌరన తెలుఁగుకావ్యము
నకు మూలము. తక్కినతెలుగుకావ్యకథలకు
గౌరన మూలము. గౌరనచేసినమార్పులు—

1. వేద, పురాణములలో నెచ్చటను లేక

న్నను ధర్మరాజు మార్కండేయునకు జెప్పినట్లు చెప్పుట.

2. నరమేధవృత్తాంతము విడుచుట.

3. వసిష్ఠవిశ్వామిత్రులకలహము మొదట చెప్పుట.

4. పేరులుమార్చుట.హరిశ్చంద్రునికుమారుడు రోహితుఁడని ఋగ్వేదము. రోహితాస్యుఁడని మార్కండేయపురాణము. రోహితాశ్వుఁడని నేటి సంస్కృతనిఘంటువులు. లోహితాస్యుఁడని గౌరన వాడినాడు. అల్లేతక్కినవారు గౌరన ననుసరించిరి.

హరిశ్చంద్రునిభార్య శైబ్యయని మార్కండేయపురాణము. చంద్రమతి యని గౌరన. అదియే ప్రసిద్ధమైనది.

5. మూలమున నరమేధవృత్తాంతమువలన వసిష్ఠవిశ్వామిత్రులకు గోపము రాగా నిచ్చట ది విడుచుటవలన నూరకయే విశ్వామిత్రుడు పత్సరించె ననికలదు. దీనికి గౌరనయే కారణము.

6. మూలమున మాయూసూకర మని యుం
డగా గౌరన మూయలేడిగా వర్ణించినాడు.

7. చంద్రమతిని కుమారుని తీసికొనివెళ్లుట
గౌరనచేసినమార్పు.

8. ఇట్టిమార్పులన్నియు గౌరన తెనుగు
సంప్రదాయముప్రకారము పాటించి, హరి
శ్చంద్రకథను ఆంధ్రవాఙ్మయమున నాచంద్ర
తారార్కముగా భాసిల్లునట్లు చేసినాడు.

ద్విపదకావ్యవాఙ్మయమున కలంకారమగు
సీకృతిని ఆంధ్రులాదరింతురు గాక ! దీని నింత
సమీచీనముగముద్రించిన శ్రీవావిళ్ల వేంకటేశ్వర
శాస్త్రిగారికి భగవంతుఁడాయురారోగ్య
భాగ్యము ప్రసాదించుగాక !

విద్యాగర్వి,
నిలుదవోలు వేంకటరా
శాస్త్రోపాధ్యాయ.

చెన్నపట్టణము
20-3-1951

హరిశ్చంద్రోపాఖ్యానము

ద్విపద

—•—

దైవప్రార్థన.

శ్రీగిరిజాధీశు శ్రీగిరినాథు
నాగచర్మాంబరు నాగకేయూరు
బాణవత్సలుఁ బంచబాణసంహారు
వాణీశవినుతు గీర్వాణేశవంద్యు

టీక. మొదటఁ గవి తనయిష్టదైవ మగుశివుని స్తుతించు చున్నాఁడు.—శ్రీగిరిజానాథుర్ = పార్వతికి పతియైన వానిని, శ్రీగిరినాథుర్ = శ్రీశైలపర్వతమునకు అధిపతి యైనవానిని, నాగచర్మ+అంబరుర్ = ఏనుఁగుతోలు వస్త్ర ముగాఁగలవానిని, నాగకేయూరుర్ =సర్పములు బాహు పురులుగాఁ గలవానిని, బాణవత్సలుర్ = బాణాసురుని యందు ప్రీతిగలవానిని, పంచబాణసంహారుర్ =మన్మథుని సంహరించినవానిని, వాణీశవినుతుర్ =సరస్వతికి పెనిమిటి యైన బ్రహ్మచేత స్తుతింపఁబడిన వానిని, గీర్వాణ ఈశ

గంధర్వ కిన్నరగాంధర్వలోలుఁ
గంధరశ్యామలకంధరోదారు
దారుణాంధకదర్ప దళనప్రచారుఁ
జారుజాంబూనదశైలకోదండుఁ
గారుణ్యజలధి గంగాధరు నభవు

వంద్యున్ = దేవతలకు ప్రభుఁడైన యింద్రునికి వందనము సేయఁదగినవానిని, గంధర్వకిన్నరగాంధర్వలోలున్ = గంధర్వులయొక్కయం కిన్నరులయొక్కయం సంగీతమునందు ఆసక్తుఁడైనవానిని, కంధర...దారు-కంధర = మేఘమువలె, శ్యామల = నల్లనైన, కంధర = కంఠముచేత, ఉదారున్ = గొప్పవాఁడైనవానిని-విషమును త్రాగుటచేనల్లనికంఠముగలవాఁడనుట. దారు...చారున్-దారుణ = భయంకరమైన, అంధక = అంధకాసురునియొక్క, దర్ప = గర్వమును, దళన = చీల్చుటయను, ప్రచారున్ = ప్రవృత్తిగలవానిని, చారు...కోదండున్-చారు = మనోజ్ఞమైన, జాంబూనదశైల = బంగారుకొండ యనెడు, కోదండున్ = విల్లు గలవానిని-మేరుపర్వతము విల్లుగాఁ గలవానిని, కారుణ్యజలధి = దయాసముద్రుని, గంగాధరున్ = గంగను దాల్చినవానిని, అభవున్ = పుట్టుక లేనివానిని-ఈపదము శివుని

శారదాచందనశారదాంభోద 10
మల్లికాకర్పూరమాలికాయశుని
మల్లికార్జునదేవు మహితప్రభావు
మాపాల నేపట్ల మమ్మేలువేల్పుఁ
బాపాళిఁ బాప సద్భక్తిఁ బూజించి
పరమయోగీంద్రహృత్పద్మ సద్మముల
మరిగి క్రీడించెడిమాయలతేటిఁ

యందురూఢము. శారదా...యశునిక్ -శారదా=సరస్వతి, చందన=చందనము, శారద అంభోద=శరత్కాలపు మేఘము, మల్లికా=మల్లెలు, కర్పూ=కర్పూరము, మాలికా = విరజాములు, వీనివంటి, యశునిక్ =కీర్తి గలవానిని, ఇట్టివాఁడగు మల్లికార్జునదేవుని, పూజించి అనుక్రియతో అన్వయము. పాపాళిక్ =పాపసమూహములను, పాపక్ = తొలఁగించుటకు, పరమయోగీంద్ర...మాయలతేటి-పరమయోగీంద్ర= శ్రేష్ఠులైన యోగీంద్రులయొక్క, హృత్ పద్మ = హృదయారవిందములనెడి, సద్మములక్ =గృహములందు, మరిగి = మచ్చికపడి, క్రీడించు=విహరించు, మాయలతేటి=కృత్రిమమైన తుమ్మెద-తుమ్మెద తామరలయందువిహరించునట్లుమచ్చి

గడు నొప్పు భ్రమరాంబికామహా శక్తిఁ
దడయక వరములు దయ సేయఁ గొలిచి
సారంబుగా వేడ్క సమకొల్పుబీజ
పూరంబు వలకేలఁ బొలుచురత్నాల
హారంబు డాకేల నాదిత్యమకుట
హీరంబు నెదఁ గల్గు హేరంబుఁ బొగడి
వల్లకీమృదుపాణి వరనీలవేణిఁ
బల్లవారుణపాణిఁ బరమకల్యాణిఁ

కతో భ్రమరాంబిక పరమయోగీంద్రుల హృదయములందు విహరించుననుట. పరమయోగీంద్రులు హృదయములం దెప్పుడును భ్రమరాంబికను ధ్యానింతురనిభావము. వలకేల=కుడిచేత, బీజపూరంబు=మాదిఫలము, డాకేల = ఎడమచేత, ఆదిత్య మకుట హీరంబు=సూర్యునికిరీటమందలి వజ్రమణి. ఎదఁగల్గు హేరంబు=బొమ్మునందుండు విఘ్నేశ్వరుని. వల్లకీ మృదువాణి = వీణియవలె మృదువైన పలుకులు గలది. వర నీలవేణి=మేలయిన నీలమూలవంటిజడ గలది. పల్లవ అరుణ పాణి=చిగుళ్లవలె ఎఱ్ఱని చేతులుగలది. పరమకల్యాణి=మిక్కిలి మంగళస్వరూపిణియైనది. చారువారశ్రేణి= మనోజ్ఞమైన

జారుహారశ్రేణి సైకతశ్రోణి
వారిజాసనురాణి వాణిఁ బ్రార్థించి
యాకాళిదాసాదు లగుమహాకవులఁ
జేకొని యభిమతసిద్ధికిఁ దలఁచి
చెలఁగి ఋగ్వేదప్రసిద్ధుఁడ జగతి
వెలయుహరిశ్చంద్ర విభుపుణ్యచరితఁ 30
గవితాచమత్కృతిఁ గాంచి హర్షించి
కవు లందఱును శిరఃకంపంబు సేయఁ
బచరించి వీనులపండువు గాఁగ
రచియించితి మత్కులక్రమ మెట్టి దనిన
సింగనమాధవక్షితిపాలమణికి
మంగళమూర్తికి మంత్రి యై జగతిఁ
బొగడొందుపెద్దనపోతరాజునకుఁ
దగినతమ్ముఁడు యశోధనుఁ డెల్లమంత్రి

హారములసమూహము గలది, సైకతశ్రోణి = ఇసుకదిన్నెల వంటిపిఱుఁదులు గలది. వారిజాసనురాణి = బ్రహ్మకుపట్టపు దేవియైనది. పచరించి=అమర్చి, చెట్టపట్టంగ నోఁచినభాగ్య వతికిన్=(ఎల్లమంత్రి) పెండ్లాడుటకుఁదగినపుణ్యము సేసినధన్య

చెట్టపట్టంగ నోఁచినభాగ్యవతికిఁ
జుట్టాలసురభికి సుందరీమణికి
ఘనుఁడు వల్లభమంత్రి గంగాంబ గోరి
కనినపోచాంబకు గారాబుసుతుఁడ
ధరణి నమాత్యరత్నం బనఁ బరఁగు
ధరణిమంత్రికిఁ గూర్మి తమ్ముఁడ ఘనుఁడ
భూతనాయకపాదపూజాభిరతుఁడ
గౌతమగోత్రుండ గౌరనాహ్వాయుఁడ
సరససాహిత్య లక్షణవిచక్షణుఁడ
బిరుదవిఖ్యాతిచేఁ బెం పొందువాఁడ
శ్రీకరంబుగ విరచింప నేఁ గోరు
నా కథావృత్తాంత మది యొట్టి దనిన.

రాలకి,చుట్టాల సురభికిక్ =చుట్టములకు కామధేనువు అయిన దానికి-ఇవి కవితల్లియైనపోచాంబకు విశేషణములు. గారాబు సుతుఁడు=కూరిమికొడుకు. భూత...రతుఁడ-భూతనాయక=శివునియొక్క, పాదపూజా=పదములనర్చించుటయందు,అభిరతుఁడక్ =ఆసక్తుఁడైనవాఁడను,విచక్షణుఁడన్ =పండితుఁడను.

అవతారిక

గురుతపోబలనఖాంకుశముల నూఁది
దురితమత్తేభసందోహంబు నడఁచి
పొలుచుసన్మునిసింహములకు వసింప
వల నైనయా ద్వైతవనములోఁ బ్రబలి
యెల్ల కాలమును బెంపెసఁగెడుబాల

టీ. గుర...కుశములక్ -గురు = గొప్పలైన, తపోబల = తపోబలములనెడి, నఖ అంకుశములక్ = అంకుశములవంటి గోళ్ళను, ఊఁడి=తొల్చి, దురిత...దోహంబు - దురిత = పాపములనెడి, మత్తేభ=మదపుటేనుఁగులయొక్క, సందోహంబుక్ = సమూహమును, అడఁచి = అడఁగఁద్రొక్కి, పొలుచు సత్ మునిసింహములకుక్ = ప్రకాశించుచున్న శ్రేష్ఠులైన మునులనెడు సింహములకు, వసింపక్ = వసించుటకు, వలను=అనువు, ఐన, ఆ, ద్వైతవనమోక్ = ద్వైతవనమునందు-ఇచట ద్వైతవనమును ఒకవనముగాను అందలి మునులను సింహములుగాను వారితపోబలములు అంకుశముల వంటి గోళ్లుగాను పాపమఃలను మదపుటేను:గులుగాను రూపించినాఁడు-అనఁగా ఆ ద్వైతవనమునందలి ఋషులు

పల్లవంబుల లసత్ర్ప్రసవమంజరుల
పరిపక్వఫలముల పారిజాతముల
మురువున నెంతయు ముద మొదవించు
సహకారభూజంబుచల్లనినీడ
సహజస్మ లందఱు సద్భక్తిఁ గొలువ 10
ననఘువర్తనుఁ డైనయాధర్మరాజు
మునులసద్గోష్ఠి నిమ్ముల నున్న వేళఁ
గుఱుచకెంజడలు బాగుగ నెత్తి చుట్టి
మెఱివడిగా భూతి మెయి నిండ నలఁది
చారురుద్రాక్షభూషణములు డాల్చి
సారంగచర్మంబు జాఱుగాఁ గప్పి

సింహాము అంకుశమువంటి వాఁడిగోళ్లచే మదపుటేనుఁగుల నడఁగఁద్రొక్కినట్లు తమతీక్ష్ణ తపోబలముచే పాపసమూహమును దూలఁబుచ్చినవా రనుట. పల్లవములు=చిగుళ్లు, లసత్ ప్రసవ మంజరులు=ప్రకాశించుచున్న పూగుత్తులు, మురువున=ఈచిగుళ్లు మొద లగువానినోజ్జ్వలచేత, ముదము=సంతోషము, సహకారభూజము=తియ్యమామిడిచెట్టు, సహజస్మలు=తోఁబుట్టువులు, అనఘువర్తనుఁడు = పాపములేని నడవడిగలవాఁడు, సారంగచర్మము=జింకతోలు, సురుచిర

సురుచిరస్ఫటికాక్షసూత్రంబుఁ బుణ్య
సరిదంబుపూరితోజ్జ్వలకమండలువుఁ
గరముల విలసిల్లఁ గణ్వకుత్స్యాది
వరమునీశ్వరు లిరువంకలఁ గొలువఁ
జనుదెంచుదీప్తవైశ్వానరతేజు
ననఘు మార్కండేయుఁ డనుమునిచంద్రుఁ
బొడగాంచి తానుఁ దమ్ములు నెదురేఁగి
పుడమిఁ జాఁగిలి మ్రొక్కి పూజ లొనర్చి
సమ్మదంబున సుఖాసనమున నునిచి
యమ్మునీశ్వరు సేమ మంతయు నడిగి
యుచితసద్గోష్ఠి మై నున్న యపుడు వేళ
సుచరిత్రుఁ డగుధర్మసూనుఁ డిట్లనియెఁ

...సూత్రము-సురుచిర=సొగసైన, స్ఫటిక=పటికపురాలతోఁ జేయఁబడిన, అక్షసూత్రము, పుణ్య...కమండలువు - పుణ్య సరిత్ = పవిత్రమైన నదియొక్క, అంబు = జలముచేత, పూరిత=నిండింపఁబడిన, ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, కమండలువు, దీప్తవైశ్వానరతేజుఁడ = ప్రకాశించుచున్న అగ్ని వంటితేజస్సుగలవాఁడు, పొంపిరివోవుభక్తి=అతిశయించునట్టి

బిన్న యౌనాఁటఁ బొంపిరి వోవుభ క్తిఁ
బన్నగకంకణుఁ బరఁగ మెప్పించి
మెఱుఁగుకోఱలతోడిమృత్యువునోరు
తఱుచక డాకాలఁ దన్ని దట్టించి
మునులముత్తాత లై మూఁడులోకముల
వినుతి కెక్కిన తపోవృద్ధులు మీరు
ముందు మీ రెఱిఁగినభూతలాధీశు
లందు రాజ్యంబు వోనాడి క్రమ్మఱిను
భుజవిక్రమంబున భూచక్ర మెల్లఁ
బ్రజలు సన్నుతి సేయఁ బాలించినట్టి
మనుజేశతిలకుని మహితచారిత్ర
ననురాగ మిగురొత్త నానతీవలయు

భక్తి, పన్నగకంకణుఁడు = సర్పములు కడియములుగాఁగల శివుని, మెఱుఁగుకోఱలతోడి మృత్యువునోరు = మెఱయుచున్న కోఱపండ్లుగల మృత్యువునోటిని - మృత్యువునకు జంతువులను గబళించు సాధనముగా మెఱుఁగుకోఱలనుచెప్పుటచే

నని విన్నవించిన నా ధర్మపుత్రుఁ
గనుఁగొని పలికె మార్కండేయుఁ డెలమి
ననఘాత్మ నీవు నన్నడిగిన మాట
కొనర సుత్తరముగా నొకకథ వినుము.

దాని భయంకరత్వమును సూచించినాఁడు. తరలక = చలింపక, డాకాలక్ =ఎడమకాలిచే, దట్టించి=అదల్చి, భూతలాధీశులు=రాజులు, మనుజేశతిలకునిక్ =రాజశ్రేష్ఠుని.

కథారంభము

ప్రథమభాగము

శివునికెంజడలలోఁ జెలఁగుజాహ్నవికి
సవతు సేయఁగఁ దగుసరయువుపొంత
ధరణిదేవికి ముఖదర్పణం బనఁగఁ
బరుల కసాధ్యమై పరఁగునయోధ్య
చెలువొందు నందులచిగురుమావులును
గలయఁ బెం పెసఁగుచెంగల్వభావులును
సోమరిగాలిచే సుడియు తావులును

టీ. జాహ్నవి=గంగ, సవతుసేయఁగఁ=సాటిసేయఁగా, ధరణిదేవికిఁ=భూదేవికి, ముఖదర్పణము=మొగము చూచు కొనెడియద్దము-అద్దమునందు ముఖసౌందర్యాదులు ప్రతి ఫలించునట్లు భూదేవి పెంపుసొంపులన్నియుం నందు ప్రకా శించుచుండునటు-భూమియందుఁగల మనోజ్ఞతలును అతి శయములు నెల్ల అందుఁగనుపట్టుచుండుననిభావము. తావులు= చోట్లు, తరుణ...వితానము-తరుణ = లేఁత, ప్రవాళ =

బ్రేమ గాములకులు చరించుతావులును
దరుణప్రవాళలతావితానములుం
బరిఖాయుసారసబహువిలాసములుం 10
జెన్ను మించినమంచిచెఱుకుఁదోఁటలును
మిన్నులగో రాయుమేటికోటలును
గమనీయవ్రసంగతకవాటములుం
గొమరారుముత్యాలకొలువుకూటములు
రాజితం బగు గృహరాజి మేడలును
భూజనంబు మెచ్చి పొగడువాడలును
వేడుక ముదిగొదవించువీదులును

చిగుళ్లయం, లతె = తీఁగెలయం, వితానములు = సమూహా
ములు, పరి..ఖాసములు—పరిఖా = అగడ్తయొక్క, అంబు=జలమునం
సారస=తామరలయొక్క, బహువిలాస
ములు=అనేకము నయొప్పిదములు. చెన్ను = అందము.
మిన్నులు=ఆకాశమ్మ...కవాటములు-కమనీయ=మనో
జ్ఞములైన, వజ్ర=వజ్రములతో, సంగత=కూర్పఁబడిన-వజ్ర
ములు పొదిఁగిన, కవెములు=తలుపులు, కొమరు+ఆరు=
అందము నిండియుండు, రాజితంబు=ప్రకాశించునది. గృహ

నీడలు దోఁచుమూణిక్య వేదులును
గనకచిత్రితపతా కావితానములుఁ
బెను పొందుమూగధబృందగానములు 20
బహువిధదేవతా ప్రాసాదములును
మహానీయతూర్య సమ్మదనినాదములుఁ
బరతత్త్వవిదు లైనబ్రాహ్మణోత్తములు
బురుహూతుఁ బురుడించుభూపసత్తములు

రాజి=ఇండ్లవరుసలు, ఒదవించు=పుట్టించు, నీలుదోఁచు = ఛాయలుప్రతిఫలించునట్టి, మాణిక్యవేదులు రత్నపుటరుఁగులు. కనక...వితానములు - కనక =ంగారముతో, చిత్రిత=చిత్రింపఁబడిన-బంగారు చిత్తరువుగల, పతాకా= ధ్వజములయొక్క, వితానములు = సమూహములు, పెనుపు ఒందు=వృద్ధిఁబొందెడి, మాగధబృందగానములు = వంశావళి కీర్తకులసమూహములు. దేవతాప్రాసాదలు = దేవాలయ ములు.మహా...నాదములు-మహానీయ: ప్పవైన, తూర్య= వాద్యముల, సమ్మద = సంతోషకరమగు, నినాదములు, ధ్వనులు, పురుహూతుఁ =దేవేంద్రుఁపురుడించు=సరిపోలు నట్టి, భూపసత్తములు = రాజశ్రేష్ఠు, అలకాధిపతిక్ =

నలకాధిపతికి జో డైనవర్తకులు
నలఘృతశ్రీప్రౌఢి నలరు నర్తకులు
మంచిగములఁ బోలి మనుమహీజములు
నెందుఁబోఁ దలఁచిన నేఁగెడు తేరు
లవిరళమదగంధు లగువారణములుఁ
బ్రవిమలత్నదర్పణతోరణములుఁ
దివిరి కేలెత్తినఁ దెంపుజోదులును
రవళించి నాటుసాంబ్రాణితేజీలుఁ

కుబేరునికి, వదారముఱక్ =కల్పవృక్షములను, మనుమహీజ ములు=వర్తించున్న వృక్షములు, ఎందుఁ బోఁదలఁచినక్ ఏఁగెడు తేరులుకామగమనములైనరథములు. అవిరళ = దట్ట మైన, మద=మదజలముచేత, గంధులు=పరిమళించుచున్నవి. వారణములు=ఏగులు. ప్రవిమల=మిక్కిలి నిర్మలములైన, రత్న=రత్నములచేవైన, దర్పణ = అద్దములుగల, తోరణ ములు=గృహద్వారములు, తివిరి=యత్నించి, కేలుఎత్తినక్ = మారొక్కనుటకు కేయినెత్తఁగానే, తెంపు = నటికునట్టి, జోదులు = యోధులు - చేయెత్తితాఁకుటకుమానుపే తెగ టార్చునటి బలపరాక్రమములు గలవా రనుట. రవ ళించి=ధ్వనించి-సకిలించి, నాటు=గంతులువేయు, సాం

బగజుతూపులగండ్లబలుగాయ లొడలఁ
దగుభూషణము లై నదండనాయకులుఁ
దెగువ మత్తేభముఁ దెమలించి తుండ
మగలించి మరలించునాధోరణులను
నరుదుగా రౌతును హాయముఁ బల్లమునె
దురమున వ్రే టూఁతునియలు గాఁగ

బ్రాణిలేజీలు=ఉత్తమములైన గుఱ్ఱములు, పగఱోత్రువుల యొక్క, తూపుల=బాణములచేతనైన, గండ్ల రంధ్రము లందు గలిగిన, బలుగాయలు = పెద్దకాయలు బాణములు ఱుచ్చి పోయినగండ్లు మానినగాయములే, ఒడఁ=దేహము నందు, తగుభూషణములు=ఒప్పిదసొమ్ములు, నఁ=అయినట్టి, దండనాయకులు = దళవతులు, తెగువఁ = సాహసముతో, మత్తేభంబు = మదపుటేనుఁగును, తెమలి = కదల్చి, తుండము = తొండమును, అగలించి = నఁ మరలించుఁ = మరలిపాఱునట్లుచేయఁ, ఆధోరణులను నీనుఁగునెక్కు బంటులును, అరుదుగాఁ = ఆశ్చర్యమొ, రౌతును = గుఱ్ఱపురౌతును, హాయమును = వాఁడెక్కిగుఱ్ఱిసెను, పల్లమును = గుఱ్ఱముపై పఱిచెదు మెత్తపఱుపుగంతన దురమునఁ = యుద్ధమునందు, వ్రేటు = ఒకతివ్రేటు ఆయు

వడిగొని యడిదాన వైచి కండానఁ
దుడుచురౌతులుఁ గత్తి దొంకెనఁ బొడిచి
పోటుగండ్లనె తూఱి పోవ్రసద్భటులుఁ

తునియలుగాఁగన్ = ఆఱుతునుకలగునట్లుగ, వడిగొని = మిక్కిలి వేగముతో, అడిదాన = కత్తితో, వైచి = వేచి, కండాన = తమ గుట్టిపుమూఁపునందు, తుడుచు = తమకత్తికిఁ దగిలినయెత్తుర పోవఁగా తుడుచునట్టి, రౌతులను = గుట్టిపుబంటులును - ఈరౌతులు కత్తిగొని యతి లాఘవముతో పగవారి రౌతును ఒక్కవ్రేటువేయఁగా ఆ యొక్క వ్రేటునకు ఆ రౌతును వాఁడెక్కినగుట్టమును దానిపయిపల్లమును చెఱి రెండేసితుండ్లుగా పోవు ననియం దావున ఒకవ్రేటునకు ఆఱుతునుకలగుననియం కత్తికిఁదగిలిన యెత్తుర గుట్టిపుమూఁపులకుఁ దుడిచివైతురనియం నర్థము - ఒకవ్రేటునకు ఆఱుతునుకలగునంతటి భుజబలమును వీర్యమును గలవారని భావము. కత్తిన = కత్తితోను, దొంకెన = వంకరయలుఁగుగల యూఁటెతోను, బొడిచి = పగవారిని బొడిచి, పోటుగండ్లనె = అట్లు బొడిచిన రంధ్రములలోనే, తూఱిపోవు = చొచ్చిపోవునట్టి, సత్ భటులు = [illegible]లయినబంటులును - పోటుగండ్లనే తూఱిపోవుదురనఁగా

దాటించి కరి నైనఁ దఱుమువల్లులును
గలుగునప్పార మేలు కమనీయమూ ర్తి
నలరు హరిశ్చంద్రుఁ డను చక్రవర్తి
పరఁగ నీ యుగములు పదునాల్గు వరుస
నరుగునంతకు భువి నంతయు నేలె.
హరిహరబ్రహ్మాదు లచ్చెరు వొంద
జరిపె సన్నుతి కెక్కు సత్య వ్రతంబు
నోజతో నమరముఖ్యులు పంపు సేయ
రాజసూయమహాధ్వరం బొనరించె 50
నాజులఁ దన కెదురై పేర్చు కరుల

అతి వేగముతో నెదిరి నాక్రమింతు రనుట. కరి=ఏనుఁగు, కమనీయమూ ర్తి = మనోజ్ఞమైన ఆకారముగలవాఁడు, భువి = భూమి, అచ్చెరువు = ఆశ్చర్యము, సన్నుతి = పొగడ్త, ఓజ = వరుస, అమరముఖ్యులు = దేవతాశ్రేష్ఠులు, పంపు = ఆజ్ఞ - నియోగము, మహాధ్వరంబు = గొప్పయాగము, ఒనరించెన్ = చేసెను. ఆజుల్ = యుద్ధములందు, పేర్చు = విజృంభించు, వాజుల్ = గుఱ్ఱములను - గుఱ్ఱపు రౌతుల ననుట, ఉదయ...తేజుల్ - ఉదయ = ఉ

వాజుల సుభటుల వడిఁ ధనుమూఁడి
రాజుల నుదయమార్తాండ ప్రచండ
తేజులఁ బఱపి మర్దించి కప్పంబు
లేర్పడఁ గైకొని యొల్లదీవులను
దర్పించి నిజజయస్తంభముల్ నిలిపి
యొన్నిక కెక్కు-నీరేడులోకముల
వెన్నెలగతిఁ గీర్తి వెలిఁగించె నట్టి
భానుకులాధిపుఁబట్టంపుదేవి
మానినీమణి చంద్రమతి యనులేము 60
కోర్కులు నిండించుకూరిమితనయుఁ
డర్క-తేజుఁడు లోహితాస్యుఁ డన్వాఁడు

యించినట్టి, మార్తాండ = సూర్యునివంటి, ప్రచండ = తీక్ష్ణమైన, తేజులన్ = ప్రతాపము గలవారిని, పఱపి = పాఱఁదోలి, దర్పించి = గర్వించి, భానుకుల అధిపు = సూర్యకుల మందుఁబుట్టినరాజు, మానినీమణి=స్త్రీరత్నము. కోర్కలు... తనయుఁడు - కోర్కలునిండించు = ఆశలెల్లఁదీర్చు, కూరిమి తనయుఁడు =గారాబుకొడుకు, అర్క-తేజుఁడు = సూర్యుని

వార్త కెక్కినయుంత్రివరులలో నెల్లఁ
గీర్తింపఁ దగుసత్యకీర్తి ప్రథాని
యిట్టిప్రతాపంబు నిట్టి వైభవము
నిట్టి భాగ్యమును బెం పెసఁగునారాజు
తల్లియుఁ దండ్రియు ధాత యై ప్రజల
నెల్లఁ బ్రోచుచు నేల నేలుచు నుండె
భానుకోటిప్రభాభాసురం బైన
యీనాకలోకమునం దొక్కసాఁడు 70
పరమసమ్మదమునఁ బాకశాసనుఁడు
హరిచందనము మేన నలవడ నలఁది
సరి లేనిరత్నభూషణములు దాల్చి
సరసమందారపుష్పంబులు దుఱిమి
పొసఁగ దివ్యాంబరంబులు లీలఁ గట్టి

వంటి తేజస్సుగలవాఁడు, వార్తకెక్కిన = ప్రసిద్ధికెక్కిన. భాను...భాసురము - భానుకోటి = కోటిసూర్యులయొక్క, ప్రభా = కాంతిచేత, భాసురము = ప్రకాశించుచుండు నది, నాకలోకము = దేవలోకము, పరమసమ్మదమునన్ = మిక్కిలి సంతోషముతో, పాకశాసనుఁడు = ఇంద్రుఁడు,

యసమానశ్యాంగార మలవడఁజేసి
తళతళ మనుపైఁడితళుకుల మించు
నెలరాలతిన్నెలు నీడలు దోఁచు
నీలాలకంబాలు నిర్మలస్ఫటిక
సాలభంజికలుఁ బచ్చలగవాక్షులును 80
బగడంపువాచూర్లుఁ బద్మరాగముల
మొగడులు వైడూర్యములమందిరములు
సలలితశశికాంత చంద్రశాలలును
వెలఁదిముత్యంబుల వెలయువాకిళ్లు

నెలరాలతిన్నెలు = చంద్రకాంతశిలలతోఁ జేయఁబడిన యరుఁగులు, నీడలు...కంబాలు = ఛాయలు ప్రతిఫలించు నీలకర్నస్తంభములు, నిర్మల...భంజికలు - నిర్మల = అచ్చ మైన, స్ఫటిక = పటికపుఱాలతోఁ జేయబడిన, సాల భంజికలు = బొమ్మలు, వాచూర్లు = ఇంటిముంజూర్లు, పద్మ రాగముల = కెంపుల, మొగడులు = ఇంటినడికొప్పులు, సల లిత = మిక్కిలి యొప్పిదమైన, శశికాంత = చంద్ర కాంత శిలలతో రచింపఁబడిన, చంద్రశాలలును = పయి మేడలును, వెలఁదిముత్యంబులక్ నిర్మలమైన ముత్తె

నవపుష్యరాగరత్నములకుడ్యములుఁ
బ్రవిమలవజ్రసోపానమార్గములుఁ
గలిగి నానాధూపగంధబంధురముఁ
బొలుపొంద యవనికాభోగభాసురముఁ
గర్పూరచందనకాశ్మీరమిళిత
దర్పసారాంబుసిక్తప్రదేశంబు 90

ములచేత, కుడ్యములు = గోడలు ; ప్రవిమల = మిక్కిలి నిర్మలములైన, వజ్ర=వజ్ర ములతో రచింపఁబడిన, సోపాన మార్గములు = మెట్టుదారులు, నానా...ధురము - నానా ధూప = నానావిధములైన ధూపములయొక్క, గంధ = వాసనలచే, బంధురము=తఱుచైనది. యవని...భాసురము - యవనికా = తెరలయొక్క, ఆభోగ = పరిపూర్ణతచే - విఱివియైన తెరలచే ననుట, భాసురము = మనోజ్ఞమైనది. కర్పూరచందనలు కాశ్మీర = కర్పూరముతోను, చందనము తోను, కుంకుమమఁతోను, మిళిత = కలపఁబడిన, దర్ప = కస్తూరిచేత, సార = శ్రేష్ఠమైన, అంబు = జలములచేత, సిక్త = తడుపఁబడిన, ప్రదేశంబు = స్థలముగలది - కర్పూరాదులుగలపి కలయంపి చల్లుదురనుట. దిశఆవలిక =

నై దిశావలిఁ బర్వ్వ నతులిత ప్రభల
దేదీప్యమాన మై తిరముగా మెఱయు
నిరుపమనిజసభానిలయంబునందుఁ
బరఁగుచింతామణిభద్రపీఠమునఁ
దనర నాసీనుఁ డై తగుప్రియం బెసఁగ
ననలకృతాంతాదు లైన దిక్పతులుఁ
గిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగ సన్తునిప్రవరులుఁ గొలువ
రవలకంకణములరవము లెసంగ
సువర నచ్చరలు వింజామర లిడఁగ 100
నారదరణితవీణానినాదాను

దిక్కులసమూహములందు, అతులితప్రభలక్ = సాటిలేని కాంతులచే, దేదీప్యమానమఁ=మిక్కిలిప్రకాశించు చుండునది, తిరముగాక్ =స్థిరముగా, నిరుపమ=సాటిలేనిది, అనలకృతాంతఆదులు = అగ్నియముఁడు మొదలైనవారు, సవరక్ = చక్కగా, అచ్చరలు = అప్సరసలు. నారద... కారియైనారద = నారదునిచేత, రణిత = శబ్దింపఁబడిన - వాయింపఁబడిన, వీణా = వీణెయొక్క, నినాద = శబ్దమును,

కారి యై తుంబురుగాన మింపెసఁగ
వినుతరంభానృత్యవిభ్రమగతులు
కనుఁదమ్ములకును వికాసంబు నెఱపఁ
బారిజాతోద్భవప్రసవమంజరుల
సౌరభంబులు వెదచల్లుచుఁ బొలయు
బాలానిలంబుచేఁ బలుమాఱుఁ గదలు
నీలాలకంబులు నెఱిని నటింపఁ
జతురవిద్యాధరసన్నుతు లెసఁగ
నతులితం బైనమహావైభవమున 110

అనుకారియై=అనుకరించునదై, తుంబురుగానము=తుంబురునీ పాట, ఇంపుఎసఁగ=మిక్కిలి ప్రీతిగొలుపఁగా-నారదుఁడు వీణవాయించుటకుఁ దగునట్లుగా తుంబురుఁడు పాడుచుండె ననుట. వినుత = పొగడఁబడిన, రంభా = రంభయొక్క, నృత్య = నాట్యముయొక్క, విభ్రమ = విలాసముయొక్క, గతులు. పారిజాత ఉద్భవ=కల్పవృక్షమునఁబుట్టిన, ప్రసవ మంజరులు=పూగుత్తులు, సౌరభంబులు = వాసనలు, బాల అనిలము = చిఱుగాలి, నీల అలకంబులు = నల్లనినెఱికురులు మునుమిడి = వరుసగా, నవుదుఱొట్టెను = మిణకరించెను.

నొనరంగఁ గొలువున నుండి సస్తునుల
కనియెఁ బ్రసంగోక్తి నపు డొక్కమాట
మూఁడులోకంబుల మునుమిడి మీరు
చూడని యట్టిరాజులు మఱి లేరు
వారక మును చన్నవారిలో నున్న
వారిలోఁ బుట్టెడివారిలోపలను
బలికి బొంకని మహీపాలుండు గలఁడె
తలపోసి చెప్పుఁ డిందఱు నట్టివాని
నని యిట్లు దేవేంద్రుఁ డాడిన మాట
విని యును వినినట్లు విస్మయం బంది 120
చ్యవనుఁ డూరకయుండె భార్గవుండు
నవుడు కొట్టెను సీళ్లు నమలెఁ గశ్యపుఁడు
వామదేవుఁడు నేల వ్రాసె మరీచి
సోమరియై మీఁదు సూచుచు నుండె

సీళ్లునమలెఁ = సీళ్లునములునట్లు నోరుతెఱవకయే మెదల్చెను, నేలవ్రాసెఁ = బొటనవ్రేలితో నేలపైవ్రాసె. నెఱిని = క్రమముగా, పురుహూతుతోఁ = ఇంద్రునితో; మహావిక్రమ

గౌతముఁ డత్రికిఁ గను గీఁటె నతఁడు
ఖాతాత్మకునిఁ బల్కుఁసన్న గావించె
నాతఁ డగస్త్యుని నల్లన గోఁకె
నాతఁడు జయదగ్ని నదిమె హస్తమున
నీవిధి నుత్తరం బీక యొండొరులు
నీవు నీ వని చూపి నిఖిలసస్మ్మనులు 130
గుజగుజ లాడఁ గన్గొని సభవారి
గజిబిజిఁ జే యొత్తి కలయ వారించి
నిరుపమవిజ్ఞాననిధి వసిష్ఠుండు
పురుహూతుతోడ నద్భుతముగాఁ బలికె
వినుము సురేంద్ర యీవిశ్వంబునందు
వినుతి కెక్కినమహావిక్రమోన్నతుఁడు
తనరుషోడశమహాదానవినోది

ఉన్నతుఁడు = గొప్పపరాక్రమముచే అధికుడైనవాఁడు,
షోడశ...వినోది - షోడశమహాదాన = పదియాఱు విధము
లైన గొప్పదానములందు, వినోది = క్రీడించువాఁడు -
దానములెల్లఁజేయుట యతనికి వినోద మనుట, వినయభూష

వినయభూషణుఁడు వివేకసంపన్నుఁ
డతులసత్కీర్తి మహాభాగ్యశాలి
విత తధనుర్వేదవిద్యాధికుండు 140
కరుణాపయోనిధి గాంభీర్యఘనుఁడు
దురితదూరుఁడు బుధస్తోత్రపాత్రుండు
సర్వశాస్త్రార్థవిచారకోవిదుఁడు
గర్వితరిపుగజకంఠీరవుండు
వరుస గార్వారుచక్రవర్తులలోనఁ
దరమిడి మున్నెన్నఁ దగుచక్రవర్తి

ఘనుఁడు = అడఁకువయె అలంకారముగాఁ గలవాఁడు' అతులసత్కీర్తి = సాటిలేని మేలియశస్సు గలవాఁడు, విత...ధికుండు = విస్తరించినట్టైన ధనుర్వేద మనెడి విద్యయందు అతిశయించినవాఁడు, కరుణాపయోనిధి = దయాసముద్రుఁడు, దురితదూరుఁడు= పాపములకు దవ్వయిన వాఁడు, కోవిదుఁడు=పండితుఁడు, గర్విత...కంఠీరవుండు= గర్విత=గర్వించిన, రిపుగజ=శత్రువులనెడియేనుఁగులకు, కంఠీరవుండు=సింహమైనవాఁడు, తరమిడి= తరము ఇడి=ఎక్కువకొక్కువనులబట్టి, మున్నెన్నఁ = మొదట గణించుటకు=

నిత్యప్రసన్నుండు నీతిపాలకుఁడు
సత్యసంధుండు త్రిశంకునందనుఁడు
నిరుపమవిజ్ఞాననిధి భానువంశ
శరధిచంద్రుఁడు హరిశ్చంద్రుఁ డవ్వారాజు
పోఁడిమి మదిఁ దలపోసి చూచినను
వాఁడెపో బొంకనివాఁడు దేవేంద్ర
యనిన విశ్వామిత్రుఁ డంబుదధ్వనికిఁ
గనలి సింహాము మూఁఁ గర్జించినట్లు
లావసిష్ఠునిఁ గోప మడర వీక్షించి
యీవిధంబున మృష లేల వాక్రువ్వ

మొదటివానినిగా చెప్పుటకు, త్రిశంకునందనుఁడు = త్రిశం
కునికొమారుఁడు, నిరుప...నిధి-నిరుపమ=సాటిలేని, విజ్ఞాన=
విజ్ఞానమునకు, నిధి=నిధానమైనవాఁడు, భానువంశ=సూర్య
వంశమనెడి, శరధి=సముద్రమునకు, చంద్రుఁడు, పోఁడిమి =
ఓర్పు-విధము, అంబుదధ్వని=మేఘధ్వని, కనలి = కోపించి,
వసిష్ఠునిస్వరము మేఘధ్వనివలె గంభీరముగా ఉండె ననియుం
విశ్వామిత్రునిస్వరము సింహగర్జనమువలె గంభీరముగాను
భయంకరముగాను నుండె ననియుఁ దెలియుచున్నది. మృషలు=

నోజ దధ్యాజ్యశాల్యోదనమాంస
భోజనంబులు పరిపూర్తిగా మెసఁగి
మత్తు లై వర్తిల్లుమానవేశ్వరులు
సత్తుగా బొంకుట సత్య మెయ్యెడను 160
జనపతు లేయూరు సత్య మేయూరు
వినఁగూడ దీమాట విడువుము చాలు
వీడ హరిశ్చంద్రుఁ డొక్కడిసత్య
మేడ నమ్మెడి దిది యినవంశజులకు
హితవు మీఁ జీనపురోహితుఁడవు గాన
శతముఖంబుల రేఁగి సన్నుతిఁ జేతు
వభిమతం బింద్రున కైనఁ గానిమ్ము

కల్లలు, వాక్రువ్వక = చెప్పి, ఓజక = వరుసగా, దధి
ధ్యాజ్య శాల్యోదన మాంసభోజనంబులు = పెరుఁగు నేయి వరి
న్నియ్యపుటన్నము మాంసమును అనెడి ఆహారములు, మెసఁగి =
మసిలి, సత్తుగాక = రూఢిగా, ఇనవంశజులకుఁ = సూర్య
వంశమునఁ బుట్టినవారికి, సన్నుతి = స్తోత్రము, అభిమతము =
మ్మతము, అంకొగాక = చప్పుడుగా, ఆఁబోతు = ఎద్దు, కంఠీర

సభవారి కీ మాట సమ్మతి గాదు
దోషము వినంగ నీదుర్వాక్కు లనిన
రోషించి పలికె నరుంధతీవిభుండు 170
అంతుగా నాఁబోతు అంకె వేసినను
గంతులు దక్కునే కంఠీరవంబు
కల్లజింజాటంబు కౌశిక యిచటఁ
జెల్లదు సుమ్ము వసిష్ఠుఁ డుండంగ
నురగకంకణుతోడ నూరజోగులను
సరిచేసి యొన్నినచందాన నీవు
నమితసత్యవ్రతుం డగుహరిశ్చంద్ర
సమముగా నృపపిశాచముల లెక్కింతు
వామహారాజేంద్రునటీకాలి వ్రాలు

వంఱు=సింహము, కల్లజంఝాటంఱు=వట్టితగులాటము, కౌశిక=విశ్వామిత్రా, ఉరగకంకణుతోడన్ = శివునితోడ, ఊరజోగులను = ఊరియందలి సామాన్యులైన యోగులను చందాన = విధమున, నృపపిశాచములన్ = పిశాచములవంటి రాజులను, అటీకాలివ్రాలు=అటీకాలియందు వ్రా

భూమిపాలురఫాలములనైనఁ గలదె 180
యెవ్వానిగాఁ జూచి తినకు లేశ్వరునిఁ
గ్రొవ్వి దూషించెదు కొలువుసభ్యమున
నాసార్వభౌము ని ట్లూడిన నీకు
వాసి వచ్చెనొ వాని వన్నెయు డిగెనొ
యట్టిసత్యవ్రతు నాహరిశ్చంద్రు
నట్టితేజోధను నాహరిశ్చంద్రుఁ
దివిరి పల్మాఱు నిందించెద వేని
శివు డెఱిఁగెదుఁ జుమీ చెప్పెడి దేమి

వ్రాలు, భూమిపాలురఫాలములనైనక్ = ఇతరరాజులను దుష్టయందు సైతము, కలదె. హరిశ్చంద్రునియఱికాలిశేక తక్కినరాజులనెత్తులందుఁగూడ లేదనుట.ఇనకులేశ్వరునిక్ = సూర్యవంశపురాజును - హరిశ్చంద్రుని ననుట, నీకు, వాసి వచ్చెనా=కీర్తికలిగెనా, వానివన్నెయుడిగెనొ=వాని మేలిమి తగ్గెనా-నీ వాహరిశ్చంద్రుని దూషించినంతనే నీకుఁ గీర్తి హెచ్చనులేదు ఆరాజునకు మేలిమి తగ్గనులేదనుట. తివిరి= యత్నించి, భూని శివుఁ డెఱిఁగెడుక్ చుమీ=శివునికే మొఱుక యగునుబో. మహాపాపము కలుగు ననుట. మన

యనిన విశ్వామిత్రుఁ డలుక రెట్టించి
మనమునఁ బెనఁగొన మఱియు ని ట్లనియె. 190
వలదు వసిష్ఠ యీవట్టిజజ్జరల
కలఁగునే కౌశికుఁ డల్వునిరీతి
దందడి డీకొని తగరు దాఁకినను
గొందల మందునే కులపర్వతంబు
సొలవక నినుఁ బుత్ర శోకాబ్ధి ముంచి
మలఁగంగఁ జేయుట మఱిచితే నేఁటి
కొకరాజకీటంబు నొకదుర్మ దాంధు
నొకని నాముందట నొకకొండఁ జేసి
పూని నీ వతనిపైఁ బూయనిపూఁత

మనక్ పెనఁగొనక్=మనస్సందు తగులు వడఁగా, వట్టి జజ్జరలకుక్ = రిత్త బెదరింపులకు, దందడిక్=దొమ్మిగా, తగరు=పొట్టేలు, కొందలము = తత్తఱపాటు, సొలవక=వెను దీయక, పుత్రశోక అబ్ధిక్=పుత్రదుఃఖ మనెడిసముద్రము నందు, మలఁగంగక్=వెనుదీయునట్లు, రాజకీటంబు = రాచ పురువు - పురువువంటియొకరాచవాని ననుట. కొండఁజేసి= కొండంతగొప్పవానినిగాఁ బొగడి, పూయనిపూఁత=నిజము గా

లేనిసత్యంబు గల్పించి యొక్కించి
నలి రేగి వానిగుణంబులు గాఁగఁ
గలవి లేనివి కొన్ని కాఱులుసెప్పి
యందంద సామది కతిచలం బెసఁగ
వందిచందమునఁ గై వారంబు సేసి
దంటమాటలు గొన్ని తడవాటు వన్ని
గెంటక నోరార్చి గెల్వఁ జూచెదవు
యక్కజంబుగ నబ్ధి నాపోశనముగ
గ్రుక్క గొన్నట్టియాకుంభజుఁ డుండఁ

లేనట్టి వన్నెను, లేనిసత్యంబు = స్వభావసిద్ధము కానిసత్య సంధత్వమును, ఎక్కించి = వానియందు ఆరోపించి, నలి= మిక్కిలి, కాఱులు=వ్యర్థపు మాటలు, వందిచందమునక = బట్టువానివిధమున, కైవారము=స్తోత్రము, దంటమాటలు = నేర్పుమాటలు, తడవాటుపన్ని = అల్లికచేసి, గెంటక=చలింపక, నోరు, ఆర్చి=ఆడించి-డొరకనోరు ఆడించుటయే కాని మాటలపస లే దనుట, అక్కజముగ = ఆశ్చర్యముగా, అబ్ధి =సముద్రమును, కుంభజుఁడు = అగస్త్యుఁడు, ఆపోశనము=భోజనమప్పుడు పుడిసిట జలము పోసికొని మంత్ర

బన్నగధరున కేర్పడ నటికాలఁ
గన్నుఁ జూపినయట్టిగౌతముఁ డుండ
నలిననాభుని జగన్నాథు ముకుందు
నలిగి తన్నినయట్టియాభృగుఁ డుండ
దృష్టించి బ్రహ్మాదిదేవత లెఱుఁగ
సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేసినయట్టి
యే నుండఁ దక్కినయీమును లుండఁ
బూని నీవెంతయుఁ బ్రోడయపోలె
నాకేశుతోడ మున్నాడి పల్కితివి
మూకంపె నొకతపోబహిమాధికుఁడవె
నర సురాసుర యక్ష నాగ గంధర్వ
వరులందు మతీయు నెవ్వారలయందు
బొంకనివారలఁ బొడగాన మేము
శంకరునాన ముజ్జగములయందు
ననిన వసిష్ఠుఁ డిట్లనియెొ నాతనికిఁ

పూర్వకముగా పుచ్చుకొనుట, పన్నగధరుఁడు = శివుఁడు, ముకుందున్ = విష్ణుని, ప్రోడ = ప్రౌఢుఁడు, నాకేశుతోడన్ = ఇనిద్రునితో, మున్నాడి = ముందుగా, అంభోరుహాక్షుఁడు =

జనదు గా కాత్మప్రశంస గావింప
నంభోరుహాక్షుండు హరుఁడును గమల
సంభవుండును దగుసాక్షులు గాఁగఁ
బరఁగంగ మనతపోబలములఁ గొలఁది
పరమేష్ఠి నిర్ణయింపఁడె మొట్టమొదలఁ
దడవినమాటకుఁ దగినయుత్తరము
నుడువక ప్రాజ్ఞుండు నో రొత్తుకొనునె 230
యలరెండువేలజిహ్వాలవాని కైనఁ
గొలఁదె హరిశ్చంద్రగుణములు వొగడఁ
దను వెల్ల సత్యంబు తల పెల్లఁ గరుణ
పను లెల్ల ధర్మంబు పలు కెల్లఁ బ్రియము

విష్ణువు, కమలసంభవుఁడు=బ్రహ్మ, పరమేష్ఠి=బ్రహ్మ, నుడువక=చెప్పక, నోరొత్తుకొనునె = నోరుమూసికొనునా, రెండువేల జిహ్వాల వానికైనక్ =ఆదిశేషునికైనను, కొలఁదె = తరమా, తనువు ఎల్లసత్యంబు = దేహమంతయుం సత్యము-కేవలసత్య సంధుఁ డనుట, తలఁపు ఎల్లక్ కరుణ = తలఁపులన్నియుఁ గరుణతోఁగూడియుండును - కరుణమాలినతలంపే యతనికిఁ గలుగదనుట, పనులు ఎల్లక్ ధర్మంబు=అతఁడుచేయుపనులెల్ల

బొంకు నాలుకకుఁ జేర్చుట కానివాఁవి
యింక నిన్నియుఁ జెప్ప నేమికారణము
వారిజగర్భుని వ్రాఁత దప్పినను
వారిజాప్తుఁడు దూర్పువంకఁ గ్రుంకినను
మేరువు గ్రుంగిన మిన్ను వ్రాలినను
ధారుణీచక్రంబు తలక్రిందు వడిన 240
వారిధు లింకిన వజ్రాయుధలబు
ధారఁ దప్పిన మాట తప్పఁ డారాజు
నావుడు నమ్మునినాథునిశ్చయము
భావించి క్రమ్మఱిఁ బలికెఁ గౌశికుఁడు
మేలు నీమాటలు మెచ్చి రందఱును

ధర్మయుక్తముగా నుండును-అధర్మమైనపని సేయనేచేయఁ డనుట. పలుకెల్లఁ ప్రియమగు = మాటాడుమాటలెల్ల ప్రియముగానే యుండును-ప్రియ మెంతమాత్రమును పలుకఁ డనుట,బొంకు...కానివాని-బొంకు=అసత్యమును, నాలుకకుఁ జేర్చుట = నోటఁ జెప్పుట, కానివాఁవి = తగనిపాడి, వారిజ గర్భుఁడు=బ్రహ్మ, వారిజాప్తుఁడు = సూర్యుఁడు, వారిధులు=

జొలుఁ బు రే రి త్తసంవాద మేల
విన్న మాటలు మాకు విశ్వాస మొదవ
దన్న రేం ద్ర నిసత్య మరసినఁ గాని
యేయుపాయముల నే నిటమీఁద వాని
మాయలఁ గుదియించి మాటల నొంచి 250
యుల్ల మంతఁ గలంచి యూచముట్టుగను
గల్లలాడించిన గలదె పన్నిదము
నిక్క మింతకుఁ జాలి నిలిచెద నేను
జక్కఁగా మున్నె విచార మే మైనఁ
గల దేని వానికిఁ గఱపి నీవూనిక్క
పిలయఁ దిరంబు గావించి ర మ్మనినఁ

ముద్రములు, చాలుఁబు రే=చాలుభళీ,కుదియించి=బ్రుంగుడు
చి. డూచముట్టుగ = సాంతముగా, తిరంబు=స్థిరము,
శికసంయమికి =విశ్వామిత్రమునికి, సన్నుతంబు=పొగడఁ
డినది, సత్యవ్రతంబు=ఎప్పుడును సత్యమే పలుకుదు ననెడి
యమము, వెన్నతో = ఇడినది=బాల్యమున వెన్నతోఁ
డ తినిపింపఁబడినది. బాల్యమునుండియే అలవాటు పడ్డది
నుట, మున్నె=మును పే, కఱ పెడిది ఏమి=నేర్పుట యేల?

జిఱునవ్వు నవ్వి వసిష్ఠుఁ డాగ్రహము
మెఱయఁ గౌశికసంయమికి నిట్టు లనియె
సన్నుతం బగునట్టిసత్యవ్రతంబు
వెన్నతో నిడినఁ దా విభునకు మున్నె
కఱుపెడిదేమి యక్కమలా ప్తకులుని
తెఱఁ గెఱుంగక పూని దేవేంద్రుతోడ
నఱిముఱి వే మించ నాడంగ నేమి
చిఱుతవే యిఁక నిన్ని చెప్ప నేమిటికి
నీ వొకండవె కావు నీవంటిమునులు
వేవురు గూడి వేవేలచందముల
మాయలు వన్నిన మఱులు కొల్పినను
భాయనియిడుములపాలు సేసినను
జననుతుఁ డగుహరిశ్చంద్రభూవిభుఁడు
మనసున వాక్కున మఱి చేతలందుఁ
గలలోన నైనను గలవరింతలను

కమలాప్తకులుని తెఱఁగు = సూర్యవంశపు వాని విధమున
ఆఱిముఱి = సంభ్రమము - తొట్రుపాటు, చిఱుతవే=ప
వాఁడవా? పాయని యిడుమలపాలు = ఎడతెగని అపడ

నలఁకువ వచ్చిన నవ్వులకైనఁ
గులసతిఁ బాసినఁ గొడుకు వోయినను
దలమీఁద వచ్చినఁ దాలిమి దూలి
మఱచి తా నాడినమాట బొంకినను
మఱి నీవు నవ్వ బ్రాహ్మ్యమునకుఁ దొలఁగి
తపమును వేదశాస్త్రములును మఱచి
యుపవీతసూత్రంబు లొగిఁ బుచ్చివైచి
జపమును సంధ్యాదిసత్క్రియ లుడిగి
వపన మై యధ్యాత్మ వాసన మాని 280
విపులవల్కలములు విడిచి నెన్నుదుట
నపవిత్ర మైనట్టియంకంబు దాల్చి

గశము, చేఁతలందున్ = కార్యములందు, నలఁకువ=పీడ, తల
ఁదవచ్చినన్ = తలపోవునంత సంకటము గలిగినను,
బ్రహ్మ్యమునకున్ = బ్రాహ్మణత్వమునకు, ఉపవీత సూత్రము
ం=జంధెము, ఒగిన్ =క్రమమున, వపనమై = క్షౌరముచేసి
ని, అధ్యాత్మవాసన=ఆత్మస్వరూప విషయమైన సంస్కా
ము, విపులవల్కలములు=వెడలు మైన నారచీరలు, నెన్ను
న్ = ఫాలమునందు, అపవిత్రము = పరిశుద్ధముకానిది;

ఘనగార్ద్ధభము నెక్కి కష్టమానవుని
పునుకలో మద్యంబుఁ బోసి త్రావుచును
జను లెల్ల నేవగింపఁగఁ దల వాంచి
కొని దక్షిణాభిముఖుండ నై చనుదు
నని వసిష్ఠుఁడు వల్కినతుల ప్రతిజ్ఞ
విని కౌశికుఁడు క్రోధవివశుఁ డై పలికె
ననిమిషవల్లభుఁ డాదిగా సురలు
మునివరు లింక నాపూనికి వినుఁడు 290
పాధించి యాహరిశ్చంద్రభూవిభునిఁ
క్రోధకాళికి బారిగొఱియగాఁ జేసి
పలుకుపంతము చెల్లుబడి గాఁగ నతనిఁ
జలపట్టి బొంకింపఁ జాలక యున్న
సిద్ధచారణమునిసేవితం బైన

అంకంబు=గుఱుతు-బొట్టు అనుట, గార్ద్ధభము = గాడిద, ఏ
గింపఁగఁ = అసహ్యపడు కొనఁగా, అనిమిషవల్లభుఁడు
దేవేంద్రుఁడు, క్రోధకాళికిఁ = నాకోపము అనెడికాళి
దేవికి, బారిగొఱియ = బలికొఱ్ఱైనగొట్టె, పలుకుపంతము
మాటాడినప్రతిజ్ఞ, చెల్లుబడి గాఁగఁ=సాఁగిన దగునట్లు

సిద్ధా శ్ర మంబున శివుని నేఁ గూర్చి
గాలి యాహారంబు గాఁ గ్రోలి యొక్క-
కా లూఁది యూర్ధ్వముఖంబు గా నిలిచి
రెండుచేతులు నెత్తి తెప్పలు విచ్చి
చండాంశుపై దృష్టి చక్కఁగా నిలిపి 300
యొన్నంగఁ బెక్కువే లేండ్లు తపంబు
మున్ను నేఁ జేసినపుణ్యంబులోన
సగ మిచ్చి భువనప్ర శ స్తంబు గాఁగ
యుగములు నాలుగు నొగి పదునాలు
వరుసలు వ ర్తింప వసుధ నేలింతు

చలపట్టి=చలముతో, సిద్ధా శ్ర మము=ఇది విశ్వామిత్ర ముని యా శ్ర మమునకు పేరు. ఊర్ధ్వ ముఖముగా = మొగము 'యి కెత్తి యుంచుకొని - సూర్యుని చూచుచు నటు, చండాంశుపైఁ = సూర్యునిమీఁద, భువన ప్ర శ స్తంబు గాఁగ = లోకములందు ప్రసిద్ధమగునట్లుగా, యుంగములు నాలుగు = నాలుగుయుంగములు గల ఒకమహాయుంగము, గిఁ = క్రమముగా, పదునాల్గువరుసలు వ ర్తింపఁ = పదు నాలుగుమహాయుంగములు వరుసగాచెల్లు నంతవఱకును,

మఱి చతుర్దశమహామన్వంతరమున
నింద్రునిసరిగద్దె నీస్వర్గమందుఁ
జంద్రకళామౌళి సాక్షిగా ననుతు
నని భయంకరముగా నమ్మహామునులు
చెనఁటిప్రతిజ్ఞలు సేసిన బెదరి 310
పన్నగేంద్రునివేయుపడగలు గ్రుంగె
మిన్ను బిట్టదరె నిమ్మేదిని దిరిగె
జలధులు గలఁగె నక్షత్రముల్ రాలెఁ
గులగిరు లగలె దిక్కులు ప్రక్కలయ్యెఁ
బెల్లుగాఁ గావిరి బెరసి యద్దంపు
బిళ్లపోలికి రవిబింబంబు దోఁచె
గుండె జల్లనఁ జేతికులిశంబు వైచి

వసుధ = భూమిని, చంద్రకళామౌళి = ఈశ్వరుఁడు
చెనఁటి=వ్యర్థము, పన్నగేంద్రుని = ఆదిశేషుని, మిన్ను=
కాశము, బిట్టు=అధికముగా, మేదిని=భూమి, జలధులు=
సముద్రములు, అగలెన్ =పగిలెను, ప్రక్కలు = తునుకలు
కావిరి=నలుపు, బెరసి=వ్యాపించి, రవిబింబము = సూ

పండెఁ బొ మ్మని దేవపతి గొల్వు విచ్చె
జొన్ను రేచినరీతి సురలెల్ల బెదరి
కన్నవా రేఁగిరి కన్నత్రోవలకు 320
నుదరి తాపసు లెల్ల నొండొరు గడవఁ
బద పదం డిదె మహాప్రళయంబు వచ్చెఁ
జిఱిమి వసిష్ఠకౌశికులకోపాగ్ను
లుఱుక లోకంబు లావహంతి గొను ననుచు

మండలము, పండెక్ = ఫలము ఒనఁగూడినది ప్రో-
ఇదిసంతాపార్థక మైనమాట - అనర్థము పుట్టినదనిభావము.
దేవపతిగొలువు = ఇంద్రునిసభ, జొన్ను రేచినరీతిక్ = తేనె
తుట్టెనుకదల్చినట్లు-దానిని కదల్పఁగా తేనెటీఁగలు చెల్లా
చెదరగునట్లు అనుట, సురలు = దేవతలు, కన్నవారేఁగిరికన్న
త్రోవలక్ = వారువారు ముందువెనుకలు చూడక వారివారికి
తోఁచినదారులను బోయిరనుట, ఉదరి = బెదరి, తాపసులు =
ఋషులు, ఒండొరుక్ = ఒకరినొకరు, కడవక్ = దాఁటు
ఁగాని-ఇది తొందరపాటును సూచించుచున్నది, చిఱిమి =
మిలరేఁగి, కోపాగ్నులు = కోపము లనెడినిప్పులు, ఉఱుక =
మీఱుక, ఆహుతి గొనును = ఆహుతిగా కాల్చివైచును,

జడలు వీడఁగఁ గళాసములు విదిల్చి
మడిచి చంకల నిడి మరలి చూచుచును
జనిరి దిగ్గున నిజాశ్రమముల కట్లు
చనిరి వసిష్ఠవిశ్వామిత్రు లంతఁ
దొలఁగె హిమంబు చంద్రుఁడు మెఱుఁగెక్కఁ
వెలిఁగెఁ దియ్యనివిల్లు వెస నెక్కుఁ వెట్టి
మెలఁగెఁ గంతుఁడు సుబ్బ మీఁటి నల్లడలఁ
జెలరేఁగి కోవెలల్ చెలఁగె ఝుమ్మనుచు
మ్రోసెఁ దుమ్మెదలు గుంపులు గట్టి అంతుఁ
జేసె రాచిలుకలు చెలువగ్గలముగఁ
గ్రాలె జక్కవలు చెంగల్వదీర్ఘికల
వ్రాలె నంచలు ముద్దువగఁ గ్రొత్తనడలు
దోఁచెఁ బొన్నలఁ దఱితో నటమున్నె

కళాసములు = చర్మములు, హిమంబు = మంచు, తియ్యనివిల్లు = చెఱకువిల్లు, కంతుఁడు = మన్మథుఁడు, అంతు = కలకలధ్వని చెలువు = అందము, అగ్గలముగఁ = మిక్కుటముగా, దీర్ఘికలఁ = నడబావులను, ముద్దువగఁ = సొగసైన విధము, పవలు = పూవులు, తఱితోఁ = తగినకాలమురాఁగా, చూ

నలఁకువ వచ్చిన నవ్వులకైనఁ
గులసతిఁ బాసినఁ గొడుకు వోయినను
దలమీఁద వచ్చినఁ దాలిమి దూలి
మఱచి తా నాడినమాట బొంకినను
మఱి నీవు నవ్వ బ్రాహ్మ్యమునకుఁ దొలఁగి
తపమును వేదశాస్త్రములును మఱచి
యుపవీతసూత్రంబు లొగిఁ బుచ్చివైచి
జపమును సంధ్యాదిసత్క్రియ లుడిగి
వపన మై యధ్యాత్మ వాసన మాని 280
విపులవల్కలములు విడిచి నెన్నుదుట
నపవిత్ర మైనట్టియంకంబు దాల్చి

గశము, చేఁతలందున్ = కార్యములందు, నలఁకువ=పీడ, తల
ఁదవచ్చినన్ = తలపోవునంత సంకటము గలిగినను,
బ్రహ్మ్యమునకున్ = బ్రాహ్మణత్వమునకు, ఉపవీత సూత్రము
ం=జంధెము, ఒగిన్ =క్రమమున, వపనమై = క్షౌరముచేసి
ని, అధ్యాత్మవాసన=ఆత్మస్వరూప విషయమైన సంస్కా
ము, విపులవల్కలములు=వెడలు మైన నారచీరలు, నెన్ను
న్ = ఫాలమునందు, అపవిత్రము = పరిశుద్ధముకానిది;

నమ్మునిచంద్రున కర్ఘ్యపాద్యమ్ము
లిమ్ములఁ గావించి యిలఁ జూఁగి మ్రొక్కి
ఘనతపోవైభవ గాధేయ నీవు
ననుఁ బ్రీతి మున్నించి నాయాగమునకు
శ్రీ విలసిల్ల వేంచేసితి గాన
భావింప నీయాగఫల మబ్బె నాకుఁ
బంపుఁ డేపనికైన బరఁగఁ గావింతు
నింపార మీకు నభీష్ట మెయ్యదియొ
యనిన విశ్వామిత్రుఁ డారాజుఁ జూచి
యనఘాత్త నీ కసాధ్యంబు లేపనులు
కల్పవృక్షముఁ [1]జేరి కా యడ్డినట్లు
లల్పదానం బొకం డడుగ వచ్చితిమి
యది చెప్పెదను విను మధ్వరం బిపుడు

కాయడ్డినట్లు = కల్పవృక్షమును సార్థకమునైనపండ్లను అడుగక కొఱమాలిన కాయను అడిగినట్లు మహాదాతవగు నిన్ను పసలేని యొకయల్పదానమును అడిగెద ననుట, ఒకండు= ఒకటి, విదితంబుగాఁ = ప్రసిద్ధముగా, కొడ=కొదువ

1 గాయక్రయ మడ్డినట్లు.

సిద్ధా శ్ర మంబున శివుని నేఁ గూర్చి
గాలి యాహారంబు గాఁ గ్రోలి యొక్క-
కా లూఁది యూర్ధ్వముఖంబు గా నిలిచి
రెండుచేతులు నెత్తి తెప్పలు విచ్చి
చండాంశుపై దృష్టి చక్కఁగా నిలిపి 300
యొన్నంగఁ బెక్కువే లేండ్లు తపంబు
మున్ను నేఁ జేసినపుణ్యంబులోన
సగ మిచ్చి భువనప్ర శ స్తంబు గాఁగ
యుగములు నాలుగు నొగి పదునాలు
వరుసలు వ ర్తింప వసుధ నేలింతు

చలపట్టి=చలముతో, సిద్ధా శ్ర మము=ఇది విశ్వామిత్ర ముని యా శ్ర మమునకు పేరు. ఊర్ధ్వ ముఖముగా = మొగము 'యి కెత్తి యుంచుకొని - సూర్యుని చూచుచు నటు, చండాంశుపైఁ = సూర్యునిమీఁద, భువన ప్ర శ స్తంబు గాఁగ = లోకములందు ప్రసిద్ధమగునట్లుగా, యుంగములు నాలుగు = నాలుగుయుంగములు గల ఒకమహాయుంగము, గిఁ = క్రమముగా, పదునాల్గువరుసలు వ ర్తింపఁ = పదు నాలుగుమహాయుంగములు వరుసగాచెల్లు నంతవఱకును,

శంకరునాన త్రిశంకునియాన
పోయి వచ్చెద నింక భూపాలచంద్ర
యాయురారోగ్యంబు లయ్యెడి సిరు 380
ననుచుఁ గా లూఁదక యచ్చోటువానీ ।
చనియె నమ్మని నిజాశ్రమమున కంత
నాహరిశ్చంద్రుండు నంతరంగమున
నూహించి యిటమీఁద నొప్పమి వుట్టు
వెసఁ బామునఁ జంపి పై వేసినరీతి
మసలక పోయె నమలకలతపసి
యాఁప నెవ్వరివశ మమ్మహామహాండు
శాపించెనేని ముజ్జగములుఁ గాలుఁ
బోయినజగడంబు పోవని మ్రుచ్చు

జంపి పైవేసినరీతిక్ = చచ్చిన పామును మీఁద వైచినట్టు-
డూరకభయపెట్టినాఁడుగాని నిజముగా బాధసేయలేదనుట.
అమ్మలకలతపసి = వంకరనడబుషితల, ఆఁపక్ = అడ్డగింప,
పోయినజగడంబుపోవనిమ్ము = విశ్వామిత్రుఁడు రచ్చగాఁడు
అతఁడు పోగా రచ్చయుం పోయినది. అట్లు పోయినరచ్చ
అట్లై పోవుఁగాని మరల రాకుండుఁగాక యనుట. ఆయత

పండెఁ బొ మ్మని దేవపతి గొల్వు విచ్చె
జొన్ను రేచినరీతి సురలెల్ల బెదరి
కన్నవా రేఁగిరి కన్నత్రోవలకు 320
నుదరి తాపసు లెల్ల నొండొరు గడవఁ
బద పదం డిదె మహాప్రళయంబు వచ్చెఁ
జిఱిమి వసిష్ఠకౌశికులకోపాగ్ను
లుఱుక లోకంబు లావహంతి గొను ననుచు

మండలము, పండెక్ = ఫలము ఒనఁగూడినది ప్రో-
ఇదిసంతాపార్థక మైనమాట - అనర్థము పుట్టినదనిభావము.
దేవపతిగొలువు = ఇంద్రునిసభ, జొన్ను రేచినరీతిక్ = తేనె
తుట్టెనుకదల్చినట్లు-దానిని కదల్పఁగా తేనెటీఁగలు చెల్లా
చెదరగునట్లు అనుట, సురలు = దేవతలు, కన్నవారేఁగిరికన్న
త్రోవలక్ = వారువారు ముందువెనుకలు చూడక వారివారికి
తోఁచినదారులను బోయిరనుట, ఉదరి = బెదరి, తాపసులు =
ఋషులు, ఒండొరుక్ = ఒకరినొకరు, కడవక్ = దాఁటు
ఁగాని-ఇది తొందరపాటును సూచించుచున్నది, చిఱిమి =
మిలరేఁగి, కోపాగ్నులు = కోపము లనెడినిప్పులు, ఉఱుక =
మీఱుక, ఆహుతి గొనును = ఆహుతిగా కాల్చివైచును,

మేటికాల్వల మిట్టమిట్లుగాఁ ద్రవ్వి
తోఁటలఁజెఱుకుఁ [1]దుత్తుమురుగాఁ జేసి
మదమునఁ జెలరేఁగి మందలఁ బాఁడి
మొదవులఁ దిని వృషభముల బెట్టు విఱిచి
పల్లెలమనుజులఁ బట్టి చెండాడ
హల్లకల్లోల మై యఖిలభూజనము
లడరి కూయుచు వచ్చి యాహరిశ్చంద్రుఁ
బొడగాంచి యందంద భువిఁ జాఁగి మ్రొక్కి

మిట్టమిట్లుగా = మిక్కిలి మిట్టగా మన్ను త్రవ్వివోసి కాలు వలనెల్ల పెద్దమిట్టలుగా జేసినవనుట. తుత్తుమురు=మిక్కిలియం తునుకలు, పాఁడిమొదవులు = పాలు పిదుకనట్టి యావులు, వృషభములు=ఎద్దులు, బెట్టు=మిక్కిలి, చెండాడక=చంపఁగా, హల్లకల్లోలమై = తాఱుమాఱై, బొడగాంచి = చూచి, ఎగ్గులు = సెబ్బరలు, అవగ్రహము= కఱవు, మున్ను...సస్యములు=మొదటనొకతూరి విత్తి పయిరైన యెన్నులనుండి రాలినవిత్తనములే మరల పంటలు పండుచుండును గాన మరలదున్నకయుం విత్తకయుంనే పంటలు

1 లు తుంటలుసేసి.

భూమీశ నీ రాజ్యమున నేఁటిదనుక
నేమూర్ధమున నెగ్గు నెఱుఁగ మెన్నండు 410
నిల నవగ్రహదోష మెన్నఁడు లేక
వలసినయప్పుడు వానలు గురియు
మున్ను రాలినధాన్యములు తిర్గ మొలచి
పన్నుగా దున్నక పండు సస్యములు
గోవులు పిదుకక గురియుచునుండు
నేవేళనైనఁ బా లేఱులు గాఁగ
జారచోరులు నసాచారులు లేరు
మూరి సంకటములు మరణముల్ లేవు
విరసంబు తిరిపెంబు వెఱపును లేదు
మఱి యిప్పు డొదవినమాపాటు వినుఁడి 420
యిన్ని చెప్పఁగ నేల నిపు డొకలాగు
వన్నెలపులుఁగులు వాల్తెకంబులును

ఫలించు ననుట. మూరి=మసూచికారోగము, విరసంబు = వ్యర్థత=పసలేమి, తిరిపెంబు = బిచ్చము, వెఱపు=భయము, ఒదవిన=కలిగిన, ఒకలాగు వన్నెలపులుఁగులు=ఒక విధమైన వింతరంగులు గల పక్షులు, వాల్తెకములు=క్రూరమృగములు,

నమ్మునిచంద్రున కర్ఘ్యపాద్యమ్ము
లిమ్ములఁ గావించి యిలఁ జూఁగి మ్రొక్కి
ఘనతపోవైభవ గాధేయ నీవు
ననుఁ బ్రీతి మున్నించి నాయాగమునకు
శ్రీ విలసిల్ల వేంచేసితి గాన
భావింప నీయాగఫల మబ్బె నాకుఁ
బంపుఁ డేపనికైన బరఁగఁ గావింతు
నింపార మీకు నభీష్ట మెయ్యదియొ
యనిన విశ్వామిత్రుఁ డారాజుఁ జూచి
యనఘాత్త నీ కసాధ్యంబు లేపనులు
కల్పవృక్షముఁ [1]జేరి కా యడ్డినట్లు
లల్పదానం బొకం డడుగ వచ్చితిమి
యది చెప్పెదను విను మధ్వరం బిపుడు

కాయడ్డినట్లు = కల్పవృక్షమును సార్థకమునైనపండ్లను అడుగక కొఱమాలిన కాయను అడిగినట్లు మహాదాతవగు నిన్ను పసలేని యొకయల్పదానమును అడిగెద ననుట, ఒకండు= ఒకటి, విదితంబుగాఁ = ప్రసిద్ధముగా, కొడ=కొదువ

1 గాయక్రయ మడ్డినట్లు.

భవచండతాండవభ్రమణవేగమున
దివి నుండి పడినయందియ యనఁ బోలి
కిరణజాలంబులకెంపు సొం పెసఁగ
నరుణబింబము పశ్చిమాంబుధిఁ గ్రుంకెఁ 440
గొమరారునభ మనుకొలనులో విరియు
కుముదజాలంబుబాగునఁ జుక్క లెసఁగె

భవ = శివునియొక్క, చండ = ఉద్భటమైన, తాండవ = నృత్యమునియొక్క, భ్రమణ=తిరుగుటయందలి, వేగమునన్ = వడిచేత, దివినుండి = ఆకాశమునుండి, అందియ = అందె-శివుఁడుసంధ్యాకాలమందు నృత్యము సేయుచునుగాన అపుడు నాట్యవేగమున ఆతనికాలియందె యూడిపడినదో యను నట్లు సూర్యుని గుండ్రని బింబము క్రుంకిన దనుట, కెంపు సొంపు = ఎఱుపుయొక్క అతిశయము, అరుణబింబము = సూర్యబింబము, పశ్చిమ అంబుధి = పడమటిసముద్రము, కొమరు ఆరు=అందము మీఱుచున్న, నభము అను కొలను లోన్ = ఆకాశము అనెడు కొలఁకునందు, విరియు కుముద జాలంబుబాగునన్ = వికసించుచున్న తెల్లగలువలసమూహమురీతిని-చుక్కలు కొలఁకున పూచిన తెల్లగలువలవలె

సురుచిరలీలమై సురరాజుదేవి
ధరియించుకర్పూరతాటంక మునఁగ
మెల్లనె ననలొత్తు మించులఁ బొదలి
చల్లనై వర్తుచంద్రుఁడు వొడిచె
మనసిజుం డనియెడుమటుమాయదొంగ
జనులపై మంత్రించి చల్లినయట్టి
మోహనభస్మంబుమురువున విరహి

ఆకాశమున ప్రకాశించిన వనుట. సురుచిర లీలమైక్ = మిక్కిలి సొగసైన విలాసముతో, సురరాజుదేవి = దేవేంద్రుని భార్య యగుశచీదేవి, ధరియించు కర్పూరతాటంక మున= తాల్చునట్టికప్పురపుకమ్మ, ననలొత్తుమించులక్ = మొలకొత్తుచున్న కాంతులతో - తలసూపుచున్న కిరణములతో, పొదలి = వర్ధిల్లి-చంద్రుఁడు గుండ్రనై కిరణములం ప్రకాశింపఁగా శచీదేవితాల్చినగుండ్రని కప్రపుకమ్మవలె తూర్పు దిక్కున పొడిచెను-తూర్పుదిక్కున నుదయించుటచే ఆదిక్కుననుండు శచీదేవిని కవిగ్రహించినాఁడు. మనసిజుండు=మన్మథుఁడు, మటుమాయదొంగ = మిక్కిలి మాయకాఁడైన దొంగ, మోహనభస్మంబుమురువునక్ = చొక్కుపొడివిధ

నాయతశ క్తి రాజ్యము సేయుచుండె
నట నంత నొకయుపాయంబు చింతించి
కుటిలవిచారదక్షుఁడు గాధిసుతుఁడు
చిత్రవర్ణంబులు చిత్రరూపములు
చిత్రలంఘనములు చిత్రసత్వములు
గలమహాహ్యగముల ఘనపక్షితతుల
బలువడిఁ బుట్టించి పంచిన నవియు
నొండొండ కదుపు లై యురవడిఁ బఱచి
పండినచే లెల్ల బయలు గా మేసి
కొమ్ములఁ గట్టలు గ్రొచ్చి కోరాడి
చిమ్మి తటాకముల్ చెడ నవయించి

శక్తిక = అధికమైన సామర్థ్యముతో, కుటిల...వక్షుఁడు-కుటిల=కపటముతోఁ గూడిన-సరిగాని, విచార=ఆలోచనలయందు-కుట్రలందు, దక్షుఁడు=నేర్పరి, గాధిసుతుఁడు = గాధికి కొడుకైన విశ్వామిత్రుఁడు, లంఘనములు=దాఁట్లు, సత్వములు=దేహములు, బలువడిక = అతివేగముగా, ఒండొండ = ఒకటొక్కటిగా - వేఱువేఱ యనుట, కదుపులై=గుంపులై, ఉరవడిక=వేగముగా, నవయించి = స్రుక్కించి,

మేటికాల్వల మిట్టమిట్లుగాఁ ద్రవ్వి
తోఁటలఁజెఱుకుఁ [1]దుత్తుమురుగాఁ జేసి
మదమునఁ జెలరేఁగి మందలఁ బాఁడి
మొదవులఁ దిని వృషభముల బెట్టు విఱిచి
పల్లెలమనుజులఁ బట్టి చెండాడ
హల్లకల్లోల మై యఖిలభూజనము
లడరి కూయుచు వచ్చి యాహరిశ్చంద్రుఁ
బొడగాంచి యందంద భువిఁ జాఁగి మ్రొక్కి

మిట్టమిట్లుగా = మిక్కిలి మిట్టగా మన్ను త్రవ్వివోసి కాలు వలనెల్ల పెద్దమిట్టలుగా జేసినవనుట. తుత్తుమురు=మిక్కిలియం తునుకలు, పాఁడిమొదవులు = పాలు పిదుకనట్టి యావులు, వృషభములు=ఎద్దులు, బెట్టు=మిక్కిలి, చెండాడక=చంపఁగా, హల్లకల్లోలమై = తాఱుమాఱై, బొడగాంచి = చూచి, ఎగ్గులు = సెబ్బరలు, అవగ్రహము= కఱవు, మున్ను...సస్యములు=మొదటనొకతూరి విత్తి పయిరైన యెన్నులనుండి రాలినవిత్తనములే మరల పంటలు పండుచుండును గాన మరలదున్నకయుం విత్తకయుంనే పంటలు

1 లు తుంటలుసేసి.

భూమీశ నీ రాజ్యమున నేఁటిదనుక
నేమూర్ధమున నెగ్గు నెఱుఁగ మెన్నండు 410
నిల నవగ్రహదోష మెన్నఁడు లేక
వలసినయప్పుడు వానలు గురియు
మున్ను రాలినధాన్యములు తిర్గ మొలచి
పన్నుగా దున్నక పండు సస్యములు
గోవులు పిదుకక గురియుచునుండు
నేవేళనైనఁ బా లేఱులు గాఁగ
జారచోరులు నసాచారులు లేరు
మూరి సంకటములు మరణముల్ లేవు
విరసంబు తిరిపెంబు వెఱపును లేదు
మఱి యిప్పు డొదవినమాపాటు వినుఁడి 420
యిన్ని చెప్పఁగ నేల నిపు డొకలాగు
వన్నెలపులుఁగులు వాల్తెకంబులును

ఫలించు ననుట. మూరి=మసూచికారోగము, విరసంబు = వ్యర్థత=పసలేమి, తిరిపెంబు = బిచ్చము, వెఱపు=భయము, ఒదవిన=కలిగిన, ఒకలాగు వన్నెలపులుఁగులు=ఒక విధమైన వింతరంగులు గల పక్షులు, వాల్తెకములు=క్రూరమృగములు,

వీక్షింప వెఱపును వెఱఁగును గాఁగ
లక్షలు రెండేసి లక్షలుఁ గూడి
యుడి తోఁట కళ్లంబు యుందప ట్టనెడి
యడియాసఁ బోకార్చి యంతటుఁ బోక
యుసలి పల్లెలఁ జొచ్చి మనుజులఁ బట్టి
మెసఁగఁ జొచ్చిన నిండ్ల మెదలంగ వెఱచి
వెసఁ గాఁపురంబులు విడిచి వచ్చితిమి
వసుధేశ రక్షింప వలయు మ మ్మనినఁ 430
గరుణామృతముఁ జిల్కుకడకంటిచూపు
పరఁగ వారలమీఁదఁ బరఁగించి పలికె
నీపాటిపనికిఁ గా నేల భీతిల్ల
రేపు మాన్పెద నింతవ్రేఁగును మీకు
నని యుహీప్రజ నెల్ల నాదరం బెసఁగఁ
జనుఁ డని వీడొక్కల్వ జననాథుఁ డంత

వెఱపు=భయము, వెఱఁగు=వింత - ఆశ్చర్యము, యందపట్టు=పశువులకొట్టము, అడియాసఁబోకార్చి = వ్యర్థమైనయాశను, పోకార్చి=పోఁగొట్టి, మెదలంగఁ = వర్తించుటకు, పరఁగించి=నిగిడించి, వ్రేఁగు = భారమును, భవ... వేగమునఁ -

భల్లాతకీ పారిభద్ర మధూక
సల్లకీ కురవక సాల హింతాల
కుటజ కుచందన కుంభీ పలాశ
వట పీలు పాటలీ వజ్రి ఖర్జూర
ఖదిర శమీ బిల్వ కకు భాశ్వకర్ణ
బదరి తిందుక శింశుపా నక్తమాల 490
పాటలా తింత్రిణీ ప్రముఖవృక్షములు

భల్లాతకీ=జీడిచెట్టు, పారిభద్ర = దేవదారువులు-లేక వేప చెట్టు, మధూక=ఇప్పచెట్టు, సల్లకీ=అందుగుచెట్టు, కురవక= ఎట్టిగోరంటలు, సాల=మద్దిచెట్టు, హింతాల=గిరక తాటిచెట్టు, కుటజ = కొండమల్లెలు, కుచందన = బుజపత్రి, కుంభీ=పిన గుమ్మడు, పలాశ = మోదుగుచెట్టు, వట=మఱ్ఱిచెట్టు, పీలు= గొలుగుచెట్టు, పాటలీ= మొకపుడెట్టు, వజ్రి=ఆకుజేయుడు, ఖర్జూర = పేరీదు, ఖదిర=చంద్రచెట్టు, శమీ = జమ్మి చెట్టు, బిల్వ = బిల్వము, కకుభ=ఏఱుమద్దిచెట్టు, అశ్వకర్ణ= ఇసుమద్దిచెట్టు, బదరీ = రేగుచెట్టు, తిందుక = తుమ్మికిచెట్టు, శింశుపా = ఇరుగుడుచెట్టు, నక్తమాల = కానుగుచెట్టు, పాటలా=కలిగొట్టుచెట్టు, తింత్రిణీ=చింతచెట్టు, ప్రముఖ = మొదలయిన, వృక్షములన్, గాటము = దట్టపై నది, ఆకు

సురుచిరలీలమై సురరాజుదేవి
ధరియించుకర్పూరతాటంక మునఁగ
మెల్లనె ననలొత్తు మించులఁ బొదలి
చల్లనై వర్తుచంద్రుఁడు వొడిచె
మనసిజుం డనియెడుమటుమాయదొంగ
జనులపై మంత్రించి చల్లినయట్టి
మోహనభస్మంబుమురువున విరహి

ఆకాశమున ప్రకాశించిన వనుట. సురుచిర లీలమైక్ = మిక్కిలి సొగసైన విలాసముతో, సురరాజుదేవి = దేవేంద్రుని భార్య యగుశచీదేవి, ధరియించు కర్పూరతాటంక మున= తాల్చునట్టికప్పురపుకమ్మ, ననలొత్తుమించులక్ = మొలకొత్తుచున్న కాంతులతో - తలసూపుచున్న కిరణములతో, పొదలి = వర్ధిల్లి-చంద్రుఁడు గుండ్రనై కిరణములం ప్రకాశింపఁగా శచీదేవితాల్చినగుండ్రని కప్రపుకమ్మవలె తూర్పు దిక్కున పొడిచెను-తూర్పుదిక్కున నుదయించుటచే ఆదిక్కుననుండు శచీదేవిని కవిగ్రహించినాఁడు. మనసిజుండు=మన్మథుఁడు, మటుమాయదొంగ = మిక్కిలి మాయకాఁడైన దొంగ, మోహనభస్మంబుమురువునక్ = చొక్కుపొడివిధ

దాహక మై పర్వో దభ్ర్కవెన్నెలలు 450
పదపడి యుడురాజుపై దిననాథుఁ
డదె వచ్చెనని చెప్ప నరుదెంచురీతి
వేఁగువాఁడునుబోలె వేగురుఁజుక్క
బాగుగాఁ బొడిచిన బలబల వేగె
నలిఁ దమం బనెడుదానవుమీఁద నలిగి
జలశాయి ప్రేసినచక్ర మో యనఁగఁ

మున, విరహిదాహకమై=విరహిజనులను తపింపఁజేయుంనవై న, X
తభ్ర్కవెన్నెలలు=తలతలలాడువెన్నెలలు, పర్వెఁ=వ్యాపిం
చెను. ఉడురాజు=నక్షత్రరాజు-చంద్రుఁడు, దిననాథుఁడు=
సూర్యుఁడు, అరుదెంచురీతిఁ = వచ్చెడువిధమున, వేగురుఁ
జుక్క, సూర్యుఁడు చంద్రునిపైనెత్త వచ్చుచున్నాఁడని
చెప్పుట కై వచ్చిన వేగువాఁడువలెనుండె ననుట-వేఁగుచుక్క
సూర్యోదయము త్వరలో కలుగునని సూచించినదనుట.
తమం బనెడుదానవుమీఁదఁ = చీఁకటియనెడు రాక్షసుని
పయిని, జలశాయి = సముద్రమునందు పవ్వళించియుంన్న
విష్ణువు, ప్రేసిన చక్ర మో=ప్రయోగించిన చక్రాయుధయో
సూర్యుఁడు తూర్పుదిక్కున సముద్రమునుండి పైకిపొడుచు
నట్లు కనఁబడుటచే సముద్రమున పరుండియున్న విష్ణువు

X

గలువలు మూయ నక్షత్రముల్ మాయ
జలజముల్ వికసింప జను లుత్సహింపఁ
దటుచు మెఱుంగులు తళతళ మనఁగ
నెఱిఁ దూర్పుఁగొండపై నిలిచె నాదిత్యుఁ 460
డట మున్ను మేలొ్కొని యాచక్రవర్తి
తటుకున నిత్యకృత్యకుఁ లెల్లఁ దీర్చి
పాటించి కన్నులపండువు గాఁగ
వేఁట సింగారంబు వెలయఁ గావించి
తనయుండు మంత్రియుఁ దనకూర్మి సతియుఁ
దనతోడఁ గూడి రాఁ దగురథం బెక్కి
[1]ఘోరమీసలు జుంజుగొప్పులు బిరుసు

వైచిపచక్రాయమానమువలె గుండ్రనై చూపట్టెననుట-సూర్యుఁడుదయింపఁగా చీఁకటి విరిసె నని భావము. మూయన్ = ముకుళింపఁగా, మాయన్ = కాంతిమాసిపోవఁగా, జలజముల్ = తామరలు, ఆదిత్యుఁడు = సూర్యుఁడు, వేఁటసింగారంబు = వేఁటకుఁ దగినవేషాలంకారము, ఘోరమీసలు = పెద్దమీసలు, జుంజుగొప్పులు = చింపిఱికొప్పులు, బిరుసు

1. చోఱమీసలును జుంజురుగొప్ప బిరుసు

నత్తఱి రోఁతయు నలసట వొడమ 520
వేఁటఁ జాలించి యావిపులాధిపుండు
వేఁటకాండ్రను జేరఁ బిలిచిన నార్చి
వలలోనఁ బడఁ దార్చి వడి వధియించి
కలయ ఖండించియుఁ గాఁడ నేసియును
లోవల వెడలక లోఁగిన వాని
లోవక చొచ్చి లోలోనఁ గ్రుమ్మియును
సురుఁగఁగ నడుగులచొప్పునఁ దగిలి
యురవడిఁ గుక్కల నుసిగొల్పి కొల్పి
సందుగొందులఁ దప్పి చనుమెకంబులను

చితుకఁ గొట్టినట్లుగా, అత్తఱిఁ = అసమయమున, రోఁత యంఁ = అసహ్యాతయం, ఆర్చి సింహనాదముచేసి, వల లోనఁ బడఁ దార్చి=వలయందు తగులుకొనునట్లుగాఁ జేసి, వడిఁ వధియించి = వేగముగా చంపి, కలయఁ ఖండించియంఁ=అంతటనుతునిమియం, గాఁడనేసియం = తూపులు దిచ్చిపోవునట్లు ప్రయోగించియం, లోవలఁ =లోయలందు-గొండపగుళ్లను, లోఁగినవానిఁ = దాఁగినవానిని, లోవక=వెనుదీయక, లోలోనఁ =దానిలోపలనే, క్రుమ్మియంఁ = యంధముతోఁ బొడిచియంను, సురుఁగఁగఁ = కనఁబడక

బందిపోటులఁ బాటు పఱిచియు మఱియు
జాలెడేగల మంచిజావడంబులను
సాళువంబుల మంచిజలకట్టియలను
బెద్దసారణముల బెట్టుగా విడిచి
గ్రద్ధ యులూకంబు కాకంబు కౌఁజు
గొక్కొర బెగ్గురు కొంగ రాపులుఁగు
కక్కెర యాడెలు కన్నియలేడి
కలిచె లావుక లాది వేర్వేఱుజాతి
పులుఁగులు నన్నిటిఁ బొరివుచ్చి తనిసి
వేఁటఁ జాలించి యుర్వీవల్లభునకు
మేటిదంతములును మేటిజల్లులును
గరివరాహాజమౌక్తికములుఁ గస్తూరిఁ

పోఁగా, అడుగులజాడను వెంబడించి, బందిపోటులన్ = దారియడ్డగించుటలచేత, పాటుపఱిచి = బాధపెట్టి, జాలె, జావడము, సాళువము, జలకట్టె, సారణము, అనునివి డేగ జాతిభేదములు. మేటిదంతములును=మేలయినదంతములును మేటిజల్లులును=మంచిచామరములను, కరి=ఏనుఁగులవలనను వరాహ = పందులవలనను, జ=పుట్టిన, మౌక్తికములు=ముత్త

బరఁగ నిచ్చినఁ దనభామిని కిచ్చి
పరువడి వారికిఁ బసదనం బొసఁగి
సరసంబుగాఁ దనసచివునిఁ జూచి
యరు దైనయీమహావ్యసనంబుకతనఁ
దరమిడి యెంతయు దవ్వు వచ్చితిమి
యిదె జాహ్నవీనది యీచెంతఁ దపము
వదలక యొనరించువరతపోధనుని
గురుని వసిష్ఠునిఁ గోరి దర్శించి
మరలి పోదము గాక మనపురంబునకు 550
ననుచు నజ్జననాథుఁ డామంత్రివరుని
యనుమతితోఁ గూడి యచ్చటికేఁగి
యమ్మునివరుఁ గాంచి యడుగుల కెరఁగి
సమ్మదంబునఁ గరజలజముల్ మొగిచి

ములు, భామినికిన్ = కాంతకు = చంద్రమతికి, పసదనము = పారితోషికము, సచివునిన్ = మంత్రిని, మహావ్యసనము= వేటయనుగొప్పవ్యసనము, తరమిడి=మితిమీఱి, జాహ్నవీ నది=గంగానది, అడుగులకున్ ఎరఁగి=పాదములకు మ్రొక్కి, కరజలజముల్ = హస్తపద్మములు, అతివ్యసనంబు=మిక్కుటి

గాట మౌనడవులఁ గలసి రాఁ బ్రబలి
మొలదీగెల నంటి ముడిపడి యిసుకఁ
జల్లి రాలక చల్లగాఁ బ్రబలు
నాకుఁజప్పరములయం దినరశ్మి
లేక చీఁకటు లగ్గలించుచు నెఱయఁ
* బొరిగొనునఱు గన్నపులుఁగులు దక్కఁ
బరు లెఱుంగనియొకపాటికాఱడవి
నురవడి జొచ్చి బిట్టుఱేమినరీతి

జప్పరము=ఆకులు పెనఁచుకొని నలుచదరముగా తీరిన పందిరి-మొల్లతీగలతోఁగూడ పెనఁగొని యిసుక చల్లినను రాలనట్లు, దట్టముగా నున్నచెట్లయాకుల పండిళ్ళయందనుట-మొల్లతీగెలతో పెనఁచుకొనుటచే అవి యిసుకచల్లినను రాలనంతగుత్తముగాదట్టములైనవనితెలియఁనగు, కనరశ్మిలు= సూర్యకిరణములు, అగ్గలించుచుక = అతిశయించుచు, బొరి గొనునఱు గన్నపులుఁగులు తక్క = చంపనట్టి మెడగల పక్షులుతప్ప, ఒకపాటికాఱడవి = ఒకవిధమై దట్టపుఅడవి,

*బొరుగున నరిగిన బొలపరిదక్క. పాఠా.

నుడుగక ముక్కున నుండుఁ గోపంబు
ననుచు వీడొక్కటుప విశ్వామిత్రుఁ డెఱిఁగి
యనుజేసు నలయించుమార మూహించి
తనతపోమహిమచే దత్క్షణంబునఁ
మునిశిఖామణి జగంబుల లేనిదాని 570
ముత్తెంపుఁజిప్పల మురళించుమోమునఁ
గ్రొత్తనీలపురంగు గులుకుకన్దోయి
పగడంబు నునుఁగెంపుఁ బచరించుచెవులు
థగథగ మనుపైఁడితళుకులమేను
ఱుచువజ్రములతోఁ దడఁబడుతొడలు
మెఱుఁగుఁబచ్చలడాలు మీఱుగొన్నెలును

ాంతి సార్థకమ గా జడలుదాల్చినవాఁడు గాఁ డనుట, అల
యించుమార్గమ=శ్రమపెట్టు నుపాయమ, పగడంపునునుఁ
గెంపు = పగడముల నిద్దమైన యెఱ్ఱనికాంతిని, రంగు =
ాంతిని, మురళించు = తిరస్కరించు, పచరించు=ప్రసరింపఁ
కేయఁ, పైఁడితళుకులమేను=బంగారుతళుకులు తలతలలాడు
హమ, వజ్రములతో తడఁబడు తొడలు=వజ్రములవలె
ాంతిని గలిగించుతొడ లనుట, డాలు=కాంతి, ఒఱపు

నొఱపువెన్నెలఁ గాయనుదరంబు గలిగి
వెఱచినగతి దిశల్ వీక్షించికొనఁగఁ
జెలువును బలువును జిగియును బిగియు
బలమును జలమును బటులంఘనములు
దత్తఱిమును మేనితళుకును బెళుకు
నుత్తమమణిరుచి నొప్పెడుపొడలు
మురువును బరువును ముదమును మదము
మురిపెంబునొఱపును ముద్దును వింత
ఖచరంబు నచరంబు గబ్బును గుబ్బఁ

వెన్నెలఁ గాయం = చక్కనివెన్నెల కాయంనట్లు తెల్లని కాంతు లీనునట్టి, ఎలయించి = ప్రక్కకు మరల్చి, వెఱచిన గతిఁ = బెదరినట్లు, చెలువు=అందము, బలువు=అతిశయము జిగి=కాంతి, బిగి=బిగువు, చలము=పట్టు, పటులంఘనములు= పెద్దదాఁట్లు, తత్తఱిమును = సంభ్రమము, మేనితళుకు = మేనియొక్కతళుక్కును కాంతి, బెళుకు = కన్నులబెళుకును, ఉత్తమమణిరుచిఁ = మేలయినరత్నములకాంతితో, మురువును = శృంగారపుసిక్కు, పరువును = పరుగెత్తుటయు ముదము=ఱొమ్ము, మురిపెంబు=నడలయొయ్యారమునొయ్యక్క ఒఱపును=ఒప్పిదమును, వింతఖచరంబు=ఆశ్చర్యమైన ఆకా

నత్తఱి రోఁతయు నలసట వొడమ 520
వేఁటఁ జాలించి యావిపులాధిపుండు
వేఁటకాండ్రను జేరఁ బిలిచిన నార్చి
వలలోనఁ బడఁ దార్చి వడి వధియించి
కలయ ఖండించియుఁ గాఁడ నేసియును
లోవల వెడలక లోఁగిన వాని
లోవక చొచ్చి లోలోనఁ గ్రుమ్మియును
సురుఁగఁగ నడుగులచొప్పునఁ దగిలి
యురవడిఁ గుక్కల నుసిగొల్పి కొల్పి
సందుగొందులఁ దప్పి చనుమెకంబులను

చితుకఁ గొట్టినట్లుగా, అత్తఱిఁ = అసమయమున, రోఁత యంఁ = అసహ్యాతయం, ఆర్చి సింహనాదముచేసి, వల లోనఁ బడఁ దార్చి=వలయందు తగులుకొనునట్లుగాఁ జేసి, వడిఁ వధియించి = వేగముగా చంపి, కలయఁ ఖండించియంఁ=అంతటనుతునిమియం, గాఁడనేసియం = తూపులు దిచ్చిపోవునట్లు ప్రయోగించియం, లోవలఁ =లోయలందు-గొండపగుళ్లను, లోఁగినవానిఁ = దాఁగినవానిని, లోవక=వెనుదీయక, లోలోనఁ =దానిలోపలనే, క్రుమ్మియంఁ = యంధముతోఁ బొడిచియంను, సురుఁగఁగఁ = కనఁబడక

బందిపోటులఁ బాటు పఱిచియు మఱియు
జాలెడేగల మంచిజావడంబులను
సాళువంబుల మంచిజలకట్టియలను
బెద్దసారణముల బెట్టుగా విడిచి
గ్రద్ధ యులూకంబు కాకంబు కౌఁజు
గొక్కొర బెగ్గురు కొంగ రాపులుఁగు
కక్కెర యాడెలు కన్నియలేడి
కలిచె లావుక లాది వేర్వేఱుజాతి
పులుఁగులు నన్నిటిఁ బొరివుచ్చి తనిసి
వేఁటఁ జాలించి యుర్వీవల్లభునకు
మేటిదంతములును మేటిజల్లులును
గరివరాహాజమౌక్తికములుఁ గస్తూరిఁ

పోఁగా, అడుగులజాడను వెంబడించి, బందిపోటులన్ = దారియడ్డగించుటలచేత, పాటుపఱిచి = బాధపెట్టి, జాలె, జావడము, సాళువము, జలకట్టె, సారణము, అనునివి డేగ జాతిభేదములు. మేటిదంతములును=మేలయినదంతములును మేటిజల్లులును=మంచిచామరములను, కరి=ఏనుఁగులవలనను వరాహ = పందులవలనను, జ=పుట్టిన, మౌక్తికములు=ముత్త

ఖురపుల నౌదలఁ గోఁకి కేడించు
బరులతీటకుఁ దరుపం క్తితో నొరయు
మరిగినగతిఁ జేరి మలయు నంతంత 610
నెఱిఁ గల్వ రేకులు నెఱిపినపోల్కి
వెఱపునఁ దననీడ వీక్షించి డాఁటుఁ
గుఱుచవాలము ద్రిప్పుఁ గొమ్ముల బయలుఁ
జిఱిమి చిత్రములు గాఁ జిమ్ము నీరీతి
నెడపక నారాజు నెలయించిగొనుచు
వడిఁ గౌశికునితపోవనము సొ త్తెంచి
కనుఁ బ్రాపు పోఁ జూచుకపటమృగంబు

నట్లు-నిడుదడాఁట్లతో, ఖురపులక్ =గొరిజల, కౌదల=నడి నెత్తి, బరుల తీటకుక్ =ప్రక్కల దురదకు, తరుపం క్తితో = చెట్లవరుసతో, మరిగిన గతిక్ =మచ్చికపడినట్లు, చేరి=కదియ వచ్చి,మలయుఁక్ =క్రమ్మఱును, కల్వ...వీక్షించి=కలువరేకుల వాలు నిగిడ్చినట్లు చూపులు నిగిడ్చి తననీడను జూచి, కుఱుచ వాలము=పొట్టితోఁక, బయలుక్ చిఱిమి = వట్టిబయలను డాడించి, ఎడపక=విడువక, సొత్తెంచి = ప్రవేశించి, కనుఁ బ్రాపు = కనుచూపును మోసపుచ్చి - మఱుఁగై, కొద

యున్నయారాజేంద్ర నుచితసత్కృతుల
మున్నించి మునిశిఖామణి యిట్లు లనియె
ననఘాత్మ పతి కతివ్యసనంబు చనదు
మనువంశమునఁ బుట్టి మఱతురే నీతిఁ
గ్రూర మృగ వ్యాళ ఘోరనిశాట
భేరుండసంచారభీకరం బైన .
గహనభూములఁ గులకాంతయు నీవు
విహరించు టిది యవివేక మింతయును
బురి కేఁగు మిం కొక్కబుద్ధిఁ జెప్పెదను
జొరకు మెన్నఁడు గాధిసుతతపోవనము
జడలు గట్టుట వృథాశ్రాంతి యీతనికి

మైనవ్యసనము-మిక్కిలిగా వేఁటయనుట, క్రూర=క్రూర-
మైన, మృగ = మృగములయం, వ్యాళ=పీనుఁగులయం-
లేక సర్పములయం, ఘోర = భయంకరమైన, నిశాట =
రాక్షసులయం, భేరుండ = గండభేరుండముల యొక్కయం
సంచార=తిరుగుటలచేత, భీకరము=భయంకరమైనది, గహన=
చొరరానియడవి, గాధిసుతు=విశ్వామిత్రునియొక్క, జడల
గట్టుట=జటాబంధనము, వృథాశ్రాంతి = వ్యర్థమైనశ్రాంతి

సురుగుల మూకేళ్లఁ జూతపోతములఁ
గురవకంబుల గేదఁగుల సశోకములఁ
బొగడలఁ బొన్నలఁ బోఁక మ్రాఁకులను
బొగ డొందుఖర్జూరములఁ జందనములఁ
బుల్లమామిళ్లఁ గర్పూరభూజముల
నల్లనియరఁటుల సారికేళములఁ
గమ్మకేఁగులను బ్రేంకణముల నలరుఁ
గొమ్మలఁ బెనఁగొన్నకొదమురుద్రాక్ష
ఁగెల గురువెందతీఁగెల జాజి
ఁగెల మిరియంపుఁదీఁగెల నాగ 640
ల్లీల తైలా లవంగాదిలతల
ల్లికాలతలసంపద నొప్పుపొదలఁ
ల్లనినీడల జాతివైరంబు

లతా=తములపాకు తీఁగెలచేతను, ఏలా లవంగ ఆది
లక్ = ఏలకితీఁగలు, లవంగపుతీఁగలు మొదలైనవాని
ను, మల్లికాలతలసంపదక్ =మల్లెతీఁగల పెంపునను, ఒప్పు
నలక్ =అందము అతిశయింపఁగా, జాతివైరము=జాతిభేద
వలనగలిగినపగ, పేరు ఎలమి = మిక్కిలి సంతోషము'

నొఱపువెన్నెలఁ గాయనుదరంబు గలిగి
వెఱచినగతి దిశల్ వీక్షించికొనఁగఁ
జెలువును బలువును జిగియును బిగియు
బలమును జలమును బటులంఘనములు
దత్తఱిమును మేనితళుకును బెళుకు
నుత్తమమణిరుచి నొప్పెడుపొడలు
మురువును బరువును ముదమును మదము
మురిపెంబునొఱపును ముద్దును వింత
ఖచరంబు నచరంబు గబ్బును గుబ్బఁ

వెన్నెలఁ గాయం = చక్కనివెన్నెల కాయంనట్లు తెల్లని కాంతు లీనునట్టి, ఎలయించి = ప్రక్కకు మరల్చి, వెఱచిన గతిఁ = బెదరినట్లు, చెలువు=అందము, బలువు=అతిశయము జిగి=కాంతి, బిగి=బిగువు, చలము=పట్టు, పటులంఘనములు= పెద్దదాఁట్లు, తత్తఱిమును = సంభ్రమము, మేనితళుకు = మేనియొక్కతళుక్కును కాంతి, బెళుకు = కన్నులబెళుకును, ఉత్తమమణిరుచిఁ = మేలయినరత్నములకాంతితో, మురువును = శృంగారపుసిక్కు, పరువును = పరుగెత్తుటయు ముదము=ఱొమ్ము, మురిపెంబు=నడలయొయ్యారమునొయ్యక్క ఒఱపును=ఒప్పిదమును, వింతఖచరంబు=ఆశ్చర్యమైన ఆకా

బచరింప వన్నెలపై ఁడిమ్మృగంబు
నలవడఁ బుట్టించి యాహరిశ్చంద్ర
నెలయించి చయ్యన నిందుఁ దెమ్మనుచుఁ
బంచిన నిజదేహభాసురప్రభలు
ముంచి దిక్కులఁ బర్వ ముదియుచు నేఁగి 590
యాచిత్రమృగరత్న మమ్మహారాజు
లోచనోత్సవము గా లోలత నిలిచె
నిలిచినఁ గనుఁగొని నివ్వెఱ వొంది
తలయూఁచి మెచ్చులు దలకొన విభుఁడు
నీయొప్పు గలదీని నిటు చూచి చూచి
యేయఁ బూనఁగఁ జేతు లేగతి నాడు

మున చరించుటయు - వింతదాఁట్లు అనుట, అచరంబు = మిన్నకుండుటయు, గబ్బ=వాసన, గుబ్బ=ఎగపు, వన్నెల పైఁడిమృగంబు = రంగులు గులుకు బంగారుజింకను, అల వడఁ = పొందికగా, చయ్యనఁ = శీఘ్రముగా, నిజ... ప్రభలు=తనదేహముయొక్క ప్రకాశించుచున్నకాంతులు, ముంచి=ఆవరించి, పర్వఁ=వ్యాపింపఁగా, ముదియుచుఁ = పలుకుచు, లోచనోత్సవము గాఁ = కన్నులపండువుగా, లోలతఁ=ఆసక్తితో, మెచ్చులు = మెచ్చుకొనుటలు, తల

వేయు దెఱంగుల వెనుకొని పట్టి
యీయిట్టి నిచ్చెద సీకొమారునకు
ననుచు సారథిఁ జూచి యాపైఁడిమృగము
మనకు లోఁబడునట్టిమతముఁ జింతించి 600
క్రిందట గాలిగాఁ గేడించి రథము
నందుపాటుగఁ దోలు మనుచుఁ దోలించి
కదియఁ బోవుటయు నక్కపటమృగంబు
బెదరి పట్టీక కుప్పించి బిట్టెగసి
చెరలాడు జిఱుకొట్టు చెలఁగి పేరెంబుఁ
దిరుగుఁ బర్వీడుఁ దీఁగె దీసినరీతి
గిరగిర మైఁ ద్రిప్పుఁ గెరలు నల్గడల

కొనక్ = కలుగఁగా, క్రిందటక్ గాలిగాక్ = క్రిందుప్రక్క వాసన పొలయునట్లుగా-అనఁగా మృగమువంక తమగాలి ప్రసరింపనట్లుగా - తమగాలి వీచినయెడ మృగము తమ జాడ తెలిసికొను ననుట, కేడించి=తొలఁగించి అందుపాటు గా=అందుకొనుటకు అయితిగా, కుప్పించి=ఱోపిరిఁ బట్టి, చెర లాడుక్ = తిరుగాడును, జిఱుకొట్టుక్ = జిట్టునఁదిరుగును. పేరెమ్మతిరుగుక్ = పరుగిడును, తీఁగెతీసిన కతిక్ = తీఁగసాఁగి

కలహాంస బక బిసకంఠికా క్రౌంచ
సరస టిట్టిభ మద సారసప్రముఖ
వరజలఖగకులధ్వనుల నిం పెసఁగ
సారలామజ్జక జలద కచ్ఛోర
సౌరభ వాసితసలిల మై చైత్ర
దర్పితవన దేవతాకరస్పటిక

వాకములు, కలహాంస = రాజహాంసములు, బక = కొం
గలు, బిసకంఠికా = పెంటికొక్కెరలు, క్రౌంచ = కొంచ
పిట్టలు, సరస = సొగసైన, టిట్టిభ = లకుముకులు, మద =
మత్తిల్లిన, సారస = బెగ్గురుపిట్టలు, ప్రముఖ = మొదలైన,
వర = శ్రేష్ఠములైన, జలఖగ - జలపక్షులయొక్క, కుల=
సమూహములయొక్క, ధ్వనులచే = ధ్వనులచేత, ఇంపు
ఎసఁగఁగ =సంతోషము అతిశయింపఁగా, సార = శ్రేష్ఠమైన,
లామజ్జక = వట్టివేళ్ళు, జలద = ముస్తెలు, కచ్ఛోర = గం
దకచోరములు, వీనియొక్క, సౌరభ = వాసనచేత, వాసిత=
పరిమళించునట్లు చేయఁబడిన, సలిలమై = జలముగలదై,
చైత్ర...బోలె - చైత్ర = చైత్రమాసముచేత, దర్పిత =
విజృంభించినట్టి - చైత్రమున పల్లవించియుం పుష్పించియుం ఫలిం
చియుం నుండునట్టి సొంపు పెంపుగలిగినట్టియనుట, వర

మనుజేశుఁ డలుక నెమ్మనమునఁ గదురఁ
గొదమసాగముఁ బోలెఁ గోలమిడ్డుఱులు
నెదరంగ దొనఁ దీసి శింజిని దొడిగి
తెగ గింగు రనఁ బాపి దృష్టి సంధించి
తెగ నేయుటయు దానఁ దెగక యాహృగము
వడి నెత్తుటను దోఁగి వడఁకుచు గాధి
కొడుకుముందటి కేఁగి గొబ్బున నడఁగె
నప్పార్థివేంద్రుండు నమ్మాయమృగము
త్రిప్పుల నడవులఁ ద్రిమ్మరి యలసి
వదనపద్మంబు కైవ్రాలంగ దప్పి
గదిరి చల్లనినీటికందువ నరసి
చని చని ముందటఁ జంపకంబులను
బనసల నిమ్మలఁ బొటలంబులను

మనాగము = పసిపాము, కోల = బాణము, మిడ్డుఱులు = నిప్పుకలు, దొనఁదీసి = పొదినుండి ఎత్తి, తెగ = ఎక్కు గింగురన్ = గింగు అని శబ్దించునట్లుగా, దృష్టి సంధించి చూపు గూర్చి - గుఱిపెట్టి, వదనపద్మము=ముఖారవిందము కైవ్రాలంగన్ =సోలఁగా, నీటికందువ=నీ రున్నచోటు, న

పర పైనగురువెందపందిరిక్రింద
నొఱపైనచిగురాకు లొనరించి తీర్చి
పఱచినమృదు వైనపానుపుమీఁదఁ
దిలకించి చంద్రమతీదేవితొడలు
దలగడ గాఁగను దగ విశ్రమించి
మరువంబు గొనల నమర్చినయట్టి
సురఁటివట్రువగాలి సుడియంగఁ ద్రిప్పి
తనమంత్రివరుమోమునఁ దప్పక జూచి
కనుఁగొంటివే యిందుఁ గలవిశేషములు 690
వెఱఁగును వెఱపును వేడ్కయుఁ బెనిచి

గొని, పరపుఅయిన = విరివిగాంచిన, గురివెందపందిరి=బండి గురిగింజతీఁగలతో పైనపందిరి. చుట్టును లేఁతపొన్నచెట్లు, వానిపైని బండిగురిగింజతీఁగలు సురుగులతోఁ గలసి దట్టమొగానలమికొని పందిరిగా నేర్పడినదనుట, ఒఱపు అయిన చిగురు+ఆకులు = సొగసైన చిగుళ్లు, ఒనరించి = సమకట్టి తీర్చి = పొందికవఱచి, త్రిలకించి = సంతసించి, మరువంబు= మరువమును, కొనలన్ అమర్చినయట్టిసురఁటి = కొనల యందు అమరికగాఁ గట్టిన గుండ్రని వీవన, సుడియం

వఱలు నేమునితపోవన మొకో యనుచు
ననఁగఁ బండ్డును గోయ నచ్చోటి కొక్క
మునికుమారుఁడు వచ్చి మునిసింహుఁ డైన
యాగాధినందనునాశ్రమం బనిన
వేగంబె వదనంబు వెలువెలఁ బాఱి
యేడ వన్నెలమృగం బెక్కడివేఁట
యీడకు వచ్చితి మిది మోస మయ్యో
*గురుమతి నాకులగురు వసిష్ఠుండు
పరఁగంగఁ జిలుకకుఁబలె బుద్ధిఁ జెప్పి 700
పొ మ్మన్న నూరికిఁ బో నేర మైతి

గక్ = వీచునట్లు, ఏడ...వేఁట = వింతరంగులు గలమృగ మెక్కడ! వేఁటాడుట ఎక్కడ! ఈవిశ్వామిత్రునాశ్రమ మునకు వచ్చుట ఎక్కడ! అని శేషము - వేఁటయనివచ్చి మృగమును తఱుముచు పోయి తప్పి విశ్వామిత్రాశ్రమమునఁ జొచ్చితిమే. దానికిని దీనికిని సంబంధ మెట్లు కలిగినదో యని ఖేదముతోఁ గూడినయాశ్చర్యము. గురుమతిక్ = గొప్పబుద్ధితో, కులగురు = కులగురుఁడు, గురు అని దుర్వ్యర్థ

---

*గురుడు వసిష్ఠుండు గురుమతినాకు.

వానికి నీడగా వ్రాలునెమిళ్లు
వానివీఁపులమీఁద వచ్చుపిల్లులును
వానిప్రక్కలఁ గూర్కువరమూషికములు
వీనుల కెంతయు విన నింపు గాఁగ
సామంబు లలవడఁ జదువుకోవెలలుఁ
గామించి మినుకులఁ గఱపుచిల్కలును
గలయఁ గస్తూనియాజ్యగంధములఁ మేన
నొలయంగ వెదచల్లుహోమధూమములుఁ 660

నేలపై జరుగు మేలిసర్పములు, వానికి నీడగా వ్రాలునెమిళ్లు=ఆ పాములకు నీడ గలుగునట్లు పయిని పించెలు విరియించి వ్రాలు నట్టి నెమిళ్లు, వానివీఁపులమీఁదన్=ఆ నెమిళ్ల వీఁపులపైనెక్కి, కూర్కు=నిదురించు, వరమూషికములు = మేలయిన ఎలుకలు - ఇంతవఱకు జాతివైరము లేకుండుటను జెప్పినాఁడు. సామంబులు=సామగీతములు, అలవడన్=అభ్యాసముకాఁగా లేక - పొందికగా - ఆశ్రమప్రదేశమగుటచే మునులసామగానములు విని నేర్చి యట్లే యందలి కోవెలలును పాడుచుండుట, కామించి=కోరి, మినుకులన్ = వేదములను, కఱపు=నేర్పునట్టి, కలయన్=అంతటను, కస్తూని ఆజ్య గంధములన్ = కస్తూరియనెడి నేతి వాసనలు, మేనన్ ఒలయంగన్ = మేనికిఁ

నేల నీతలపోఁత లినకులాధీశ
పోలించి చూడుమీ బుద్ధిఁ గార్యంబు
మనసులు చల్ల నై మదమత్సరములు
మునుపడ దిగనాడి మోహాంబు విడిచి
పొగడినఁ దెగడిన ముదమునుఁ దాపంబు
నిగుడక నడవుల నిలిచి యెం తేని
కూరలు గాయలుఁ గూళ్లుగాఁ గుడిచి
వారక తపసు లై వర్తించునట్టి
వారికి మనతోడివైరంబుఁ బూని
పోరాడ నేధనంబులు పొత్తు వోవు 720

మెఱియంచి, ఈతలపోఁతలు=ఈ ఆలోచనలు, పోలించి... కార్యంబుఁ - నీ మనస్సులో చేయఁదగినపని యిది యని పోల్చిచూడుమీ, మనసులు చల్లనై = మనస్సులు శాంతి గలిగి, మునుపడఁ = ముందుగా, మోహము = అజ్ఞానము, పొగడిన...తాపంబుఁ = స్తోత్రముచేయఁగా సంతోషమును, నిందింపఁగా పరితాపమును, నిగుడక = సాఁగక-కలుగక, ఎంతేని = మిక్కిలి, వారక=ఎడతెగక, మనతోడి,.. పోవు = అట్టివిరక్తతాపసులకు ధనమూలతోఁ బని గలుగదు-

కలహాంస బక బిసకంఠికా క్రౌంచ
సరస టిట్టిభ మద సారసప్రముఖ
వరజలఖగకులధ్వనుల నిం పెసఁగ
సారలామజ్జక జలద కచ్ఛోర
సౌరభ వాసితసలిల మై చైత్ర
దర్పితవన దేవతాకరస్పటిక

వాకములు, కలహాంస = రాజహాంసములు, బక = కొం
గలు, బిసకంఠికా = పెంటికొక్కెరలు, క్రౌంచ = కొంచ
పిట్టలు, సరస = సొగసైన, టిట్టిభ = లకుముకులు, మద =
మత్తిల్లిన, సారస = బెగ్గురుపిట్టలు, ప్రముఖ = మొదలైన,
వర = శ్రేష్ఠములైన, జలఖగ - జలపక్షులయొక్క, కుల=
సమూహములయొక్క, ధ్వనులచే = ధ్వనులచేత, ఇంపు
ఎసఁగఁగ =సంతోషము అతిశయింపఁగా, సార = శ్రేష్ఠమైన,
లామజ్జక = వట్టివేళ్ళు, జలద = ముస్తెలు, కచ్ఛోర = గం
దకచోరములు, వీనియొక్క, సౌరభ = వాసనచేత, వాసిత=
పరిమళించునట్లు చేయఁబడిన, సలిలమై = జలముగలదై,
చైత్ర...బోలె - చైత్ర = చైత్రమాసముచేత, దర్పిత =
విజృంభించినట్టి - చైత్రమున పల్లవించియుం పుష్పించియుం ఫలిం
చియుం నుండునట్టి సొంపు పెంపుగలిగినట్టియనుట, వర

చెప్ప నూఁకొన వినఁ జింతింపఁ జాల
నొప్పనికలఁ గాంచి యులుకుచు లేచి
విన్న నై దిక్కులు వెదకి వీక్షించి
కన్నీరు దొరుఁగ నంగము గంప మొంద
మూనక వడఁకునమ్మనుజేంద్రుఁ జూచి
మూనినీమణి చంద్రమతి సంభ్రమమునఁ
దరుణపల్లవకాంతిఁ దళు కొత్తుముద్దు
గరమునఁ జెలు వొందఁగా వీఁపుఁ జఱచి
నూత్నమయూఖనోహరం బైన
రత్నకంకణ మూడ్చి రక్తి గాఁ గట్టి 740

మనస్సుఁదేర్చుకొని యతుట, మోడ్చి = మూసి, ఉలుకుచు = అదరుచు, కంపము = వడఁకు, తరుణపల్లవకాంతిక్ = లేత చిగురుయొక్క కాంతితో, తళుకొత్తుముద్దుగరమునక్ = ప్రకాశించుచున్న సొగసైనచేతితో, చెలువు ఒందఁగాక్ = అందము గలుగునట్లుగా-సిప్పిదముగా, నూత్నమయూఖమనోహారము = కొత్తకిరణములచే మనోజ్ఞమైనది, అంతకుందు = యమునిదు, అయ్యొద్దొక్కి = మెడనుద్దొక్కి, యమునిబారిఁ బడిన జంతువునుగూడఁ గాపాడనేర్చినంత పరోపకారిని,

పర పైనగురువెందపందిరిక్రింద
నొఱపైనచిగురాకు లొనరించి తీర్చి
పఱచినమృదు వైనపానుపుమీఁదఁ
దిలకించి చంద్రమతీదేవితొడలు
దలగడ గాఁగను దగ విశ్రమించి
మరువంబు గొనల నమర్చినయట్టి
సురఁటివట్రువగాలి సుడియంగఁ ద్రిప్పి
తనమంత్రివరుమోమునఁ దప్పక జూచి
కనుఁగొంటివే యిందుఁ గలవిశేషములు 690
వెఱఁగును వెఱపును వేడ్కయుఁ బెనిచి

గొని, పరపుఅయిన = విరివిగాంచిన, గురివెందపందిరి=బండి గురిగింజతీఁగలతో పైనపందిరి. చుట్టును లేఁతపొన్నచెట్లు, వానిపైని బండిగురిగింజతీఁగలు సురుగులతోఁ గలసి దట్టమొగానలమికొని పందిరిగా నేర్పడినదనుట, ఒఱపు అయిన చిగురు+ఆకులు = సొగసైన చిగుళ్లు, ఒనరించి = సమకట్టి తీర్చి = పొందికవఱచి, త్రిలకించి = సంతసించి, మరువంబు= మరువమును, కొనలన్ అమర్చినయట్టిసురఁటి = కొనల యందు అమరికగాఁ గట్టిన గుండ్రని వీవన, సుడియం

వఱలు నేమునితపోవన మొకో యనుచు
ననఁగఁ బండ్డును గోయ నచ్చోటి కొక్క
మునికుమారుఁడు వచ్చి మునిసింహుఁ డైన
యాగాధినందనునాశ్రమం బనిన
వేగంబె వదనంబు వెలువెలఁ బాఱి
యేడ వన్నెలమృగం బెక్కడివేఁట
యీడకు వచ్చితి మిది మోస మయ్యో
*గురుమతి నాకులగురు వసిష్ఠుండు
పరఁగంగఁ జిలుకకుఁబలె బుద్ధిఁ జెప్పి 700
పొ మ్మన్న నూరికిఁ బో నేర మైతి

గక్ = వీచునట్లు, ఏడ...వేఁట = వింతరంగులు గలమృగ మెక్కడ! వేఁటాడుట ఎక్కడ! ఈవిశ్వామిత్రునాశ్రమ మునకు వచ్చుట ఎక్కడ! అని శేషము - వేఁటయనివచ్చి మృగమును తఱుముచు పోయి తప్పి విశ్వామిత్రాశ్రమమునఁ జొచ్చితిమే. దానికిని దీనికిని సంబంధ మెట్లు కలిగినదో యని ఖేదముతోఁ గూడినయాశ్చర్యము. గురుమతిక్ = గొప్పబుద్ధితో, కులగురు = కులగురుఁడు, గురు అని దుర్వ్యర్థ

---

*గురుడు వసిష్ఠుండు గురుమతినాకు.

మిమ్ముల విధి దాఁట నెవ్వరివశ మము
పలుకు లేటికి మహాప్రళయంబు వచ్చెఁ
దలఁగ మైతిమి వేఁటతమకంబుకతన
నేమి సేయుదు మింక నేది విచార
మామహామునివరుఁ డలుగక మున్నె
పొడగాంచి మ్రొక్కంగఁ బోదమో లేక
వెడలి పోదమొ కడు వేగమె పురికి
ననియిట్లు చింతింప నా సత్యకీర్తి
తనసేర్పు మెఱసి భూధవున కిట్లనియె 710

కము లేకుండుట విచార్యము, ఇమ్ములక్ = చక్కఁగా, విధిక్ దాఁటక్ = దైవమును అతిక్రమించుటకు, పలుకు లేటికి = మాటలాడుచుండుట వలన ప్రయోజనము లే దనుట, మహాప్రళయంబు వచ్చె = మహాప్రళయమువంటి విపత్తు సంభవించెను - వేఁటతమకంబుకతనక్ = వేఁటయందలి మిక్కిలి యాసక్తిచేత, తలఁగ మైతిమి = తొలఁగిపోవక పోతిమి - ఆతమకమువలనఁ గొంకు లేక ఈ యాశ్రమ మును జొచ్చితి మనుట, పొడగాంచి = దర్శించి, మెఱసి =

నేల నీతలపోఁత లినకులాధీశ
పోలించి చూడుమీ బుద్ధిఁ గార్యంబు
మనసులు చల్ల నై మదమత్సరములు
మునుపడ దిగనాడి మోహాంబు విడిచి
పొగడినఁ దెగడిన ముదమునుఁ దాపంబు
నిగుడక నడవుల నిలిచి యెం తేని
కూరలు గాయలుఁ గూళ్లుగాఁ గుడిచి
వారక తపసు లై వర్తించునట్టి
వారికి మనతోడివైరంబుఁ బూని
పోరాడ నేధనంబులు పొత్తు వోవు 720

మెఱియంచి, ఈతలపోఁతలు=ఈ ఆలోచనలు, పోలించి... కార్యంబుఁ - నీ మనస్సులో చేయఁదగినపని యిది యని పోల్చిచూడుమీ, మనసులు చల్లనై = మనస్సులు శాంతి గలిగి, మునుపడఁ = ముందుగా, మోహము = అజ్ఞానము, పొగడిన...తాపంబుఁ = స్తోత్రముచేయఁగా సంతోషమును, నిందింపఁగా పరితాపమును, నిగుడక = సాఁగక-కలుగక, ఎంతేని = మిక్కిలి, వారక=ఎడతెగక, మనతోడి,.. పోవు = అట్టివిరక్తతాపసులకు ధనమూలతోఁ బని గలుగదు-

సంతాప మంద విశ్వామిత్రుఁ డకట
యింతక మున్ను మీకె గ్గేమి సేసెఁ
జన భవజ్జనకుఁ డ్రిశంకుభూపాలు
ననుపఁడే బొందితో నమరేంద్రపురికి
వలదు మీ కిది లేనివట్టిదుశ్చింత
దలఁకక యొక్కింతదడవు నిద్రింపు
మని కార్య మేర్పడ నాడిన మంత్రి
వినుతవాక్యంబులు విని సంతసిల్లి
కలఁగినచిత్త మొక్కటి గా నమర్చి
యెలమి కక మోడ్చి యొక్కింతయుఁ గూర్క 130

కనుక అట్టివారు మనతో కలహించిరేని వారికి మనధనము లేమియం పాళ్లపోవుట కలుగదని భావము. వారివిరోధము వలన మనకేమియం ధనహాని లేదుగాన అందులకై భయ పడవల దనుట. సంతాప మంద...నేసె - అకట విశ్వా మిత్రుఁడు ఇంతకు మున్ను మీకు సంతాపమంద ఏమి ఎగ్గు సేసెను అని అన్వయము. చనక = ఒప్పునట్లు, అమరేంద్ర పురికిక = స్వర్గమునకు. తలఁకక = కలఁత లేక. కలఁగి... నమర్చి = చెదరినమనస్సు నొక్కటిగాఁజేర్చి కుదుటఁబెట్టి -

చెప్ప నూఁకొన వినఁ జింతింపఁ జాల
నొప్పనికలఁ గాంచి యులుకుచు లేచి
విన్న నై దిక్కులు వెదకి వీక్షించి
కన్నీరు దొరుఁగ నంగము గంప మొంద
మూనక వడఁకునమ్మనుజేంద్రుఁ జూచి
మూనినీమణి చంద్రమతి సంభ్రమమునఁ
దరుణపల్లవకాంతిఁ దళు కొత్తుముద్దు
గరమునఁ జెలు వొందఁగా వీఁపుఁ జఱచి
నూత్నమయూఖనోహరం బైన
రత్నకంకణ మూడ్చి రక్తి గాఁ గట్టి 740

మనస్సుఁదేర్చుకొని యతుట, మోడ్చి = మూసి, ఉలుకుచు = అదరుచు, కంపము = వడఁకు, తరుణపల్లవకాంతిక్ = లేత చిగురుయొక్క కాంతితో, తళుకొత్తుముద్దుగరమునక్ = ప్రకాశించుచున్న సొగసైనచేతితో, చెలువు ఒందఁగాక్ = అందము గలుగునట్లుగా-సిప్పిదముగా, నూత్నమయూఖమనోహారము = కొత్తకిరణములచే మనోజ్ఞమైనది, అంతకుందు = యమునిదు, అయ్యొద్దొక్కి = మెడనుద్దొక్కి, యమునిబారిఁ బడిన జంతువునుగూడఁ గాపాడనేర్చినంత పరోపకారిని,

బయలుదామరలఁ గీడ్పఱుచుపాదములు
నయమారఁ గల్గి క్రొన్నవిలుకాని
మరిగించుమోహనమంత్ర దేవతల
మురువునఁ త్రైలోక్యమోహిను లైన
తరళలోచనల మతంగకన్యకల
నిరువురఁ బుట్టించి యి ట్లని పలికె 810

ధుని పొదులను, నగెడుజింఫులను = పరిహసించుపిక్కలు, బయలుదామరలన్ = మెట్టదామరలను, కీడ్పఱుచు=తక్కువ పఱుచు, నయము = మెలపు-నైపుణ్యపుఁబచరింపు, ఆరన్ = పూర్ణముగా, క్రొన్నవిలుకానిన్ =మన్మథుని, మరిగించు= మచ్చికపఱుచు - మన్మథునికి లోఁబడఁజేయునట్టి యనుట, మోహన మంత్ర దేవతల మురువునన్ = మోహింపఁజేయుం ట్టి మంత్రమునకు అధిదేవతలైన వారివిధమున - ఆయా మంత్రములకు అధిదేవత లుండునట్లు మన్మథుఁడు జగత్తును మోహింపఁజేయుటకై జపించుమంత్రమునకు అధిదేవతలై గమునెల్ల వానికి లోఁబఱుచునట్టి వారివలెననుట, త్రైలోక్య మోహినులు = మల్లోకములను మోహింపఁ జేయువారు - రళలోచనలన్ = బెళుకుకన్నులు గలవారిని, మతంగకన్య

మీఱు విభ్రమములు మెఱయంగ నేఁగి
సారవర్తను హరిశ్చంద్రునిఁ గాంచి
యాటలఁ బాటల నమృతంబు లొలుకు
మాటలఁ దేటల మరిపి మెప్పించి
యీరానివస్తువు లే మైన వేఁడి
కారించి తాలిమిఁ గలఁచి బొంకించి
చనుదెండు నావుడు సంభ్రమం బెసఁగఁ
బనిపూని కౌశికుపదముల కెరఁగి
కలికిరాచిల్కలో కాయజునల్ల
గలువపూఁదూపులో కవ గూడి మెలఁగు 820
నీలంపుబొమ్మలో నెలఁత లై మించు

కలక్ = మూలకన్నెలను, విభ్రమములు = విలాసములు, సార
వర్తన్ = మేలయిన నడవడిగలవానిని, మరిపి = మరి
గించి, కారించి = బాధించి, తాలిమి = ఓర్పు - ధైర్యము,
చనుదెండు = రండు, కలికిరాచిల్కలో = సొగసైనరాచ
చిలుకలలో, కాయజు = మన్మథునియొక్క, నల్ల కలువ
పూఁదూపులో = నల్లకలువల పూవులబాణములో, కవ గూ
మెలఁగు = జోడుపాయక వర్తించునట్టి, నెలఁతలై = స్త్రీ?

నది యూది గా దైన్య మడరి యందంద
పొదువునాపదలచేఁ బొక్కి క్రమ్మఱిను
నిటలాక్షుకరుణ ననేకకాలంబు
పటుతరరాజ్యశ్రీ భవ ముందఁ గంటి
నని యిట్లు దుస్స్వప్న మధిపతి సెప్ప
విని చాల వెఱచియు వెఱవనిరీతి
నిచ్చను జింతింప నేటికి మీకుఁ
జెచ్చెర గల విప్పి చెప్పెద వినుఁడి 770
యలుకమై వచ్చినయాపిప్రవరుఁడు
తలపోయఁగా గాధితనయుఁ డాతండె
మఱి నేలఁ బడఁ దన్నె మకుటంబుఁ గాన
చెఱిచి యాతఁడు మనసిరిఁ దొలఁగించు
నది గారణంబు గా నఁజడి నొంది
పదపడి మనరాజ్యపదవి నొందెదము
గావున నెటువంటిఘనులకు నైన

ఆడరి = దీనత్వము కలిగి, అందంద=అచ్చటచ్చట, పొక్కి= తపించి, క్రమ్మఱిను = మరల, నిటలాక్షుకరుణ = శివుని కృపచేత, ఇచ్చను = మనస్సునందు, విప్పి = వివరించి, అల

భావింప నిత్యసంపద లెట్లు గలుగు
ధర్మ మెయ్యెడ నైనఁ దనుఁ గాచు ననెడి
నిర్మలవాక్యంబు నీబుద్ధి నిలిపి
సత్యంబు దప్పక చరియింపు మవని
నిత్యంబు లనరాదు నిఖిలసంపదలు
నని చంద్రమతి తనయాప్తేశుచింత
ననునయించుచు నుండె నచ్చట నంత
మఱియుఁ గౌశికుఁ డొక్కమతమునఁ జింతించి
నెఱి నంద మై నల్వ నెఱిసినకురులు
గొఱనెలయొఱపు గైకొన్నఫాలములు
జెఱకుసింగిణివిండ్లఁ జెనకెడుబొమలు

జడి = కష్టము, నిత్యసంపదలు = ఎడతెగని సంపత్తులు, ఆప్తేశుచింత = ప్రాణనాథునివగపును, అనునయించుచు = ఓఅడించుచు, నెఱిసిన = నిండిన - వ్యాపించిన, కురులు = తలవెండ్రుకలు, గొఱనెలయొఱపు = అర్ధచంద్రునిసౌందర్యము, చెఱకు సింగిణి విండ్ల = చెఱకుతోఁజేయఁబడిన - అనఁగా మన్మథునివైన - సింగాణి విండ్లను, చెనకెడు బొమలు = ఎదిరించెడు కనుబొమలు, వేడిసతళుకుల వెడఁగు

మదవిమిశ్రితవక్త్రమలయజతిలక
నవఘుర్మకణముల నఖరాంకురములు
నివురుచు సాంజననేత్రాంచలముల 840
సొలపునఁ బోవుచు సోలి యంతంత

నిలుచుచుఁ జనుదెంచి నృపవరుఁ గాంచి
రాజ హరిశ్చంద్ర రాజ దేవేంద్ర
రాజీవహితకులార్ణవపూర్ణచంద్ర
దిక్కులవా రెల్ల దేవర కీర్తి

జవ్వాజితోను, విమిశ్రిత = మిక్కిలిహార్పఁబడిన, వక్త్ర = మొగమునందలి, మలయజతిలక = చందనపుబొట్టునందలి, నవ = క్రొత్తగాఁబుట్టిన ఘర్మకణములన్ = చెమటబొట్లను, నఖర+అంకురములన్ = గోటిమొనలతో, నివురుచున్ = పాయగీఱుచు, సాం...సొలపునన్ - సాంజన = కాటుక తోఁగూడిన, నేత్ర+అంచలముల = కనుఁగొలుకులయొక్క, సొలపునన్ = పారవశ్యమున, సోలి = బడలికచే నొఱిగి, రాజీ...చంద్ర - రాజీవహితకుల = సూర్యవంశమనెడి, ర్ణవ = సముద్రమునకు, చంద్ర = పూర్ణచంద్రుఁడైన

వెక్కసంబుగఁ జెప్ప విని చూడఁ గోరి
పని విని నేఁడు మాభాగ్యంబుకతనఁ
గనుఁగొంటి మిటు భవత్కళ్యాణమూర్తిఁ
దివిరి మీకృప నేర్చితిమి వీణె మీఁట
నవధారు నృప చిత్త మవధారు దేవ 850
యని సన్నుతింపుచు నాకళావేది
మనసువేడుక గని మాతంగసతులు
పవడంబు గలయుంచిపసిఁడివీణియల
గవుసెనల్ వెడలించి కాంతి రాఁ దుడిచి
బాగుగాఁ గుచముల పై మోపి తగిన
రాగసంగతులకు రా సారె లొత్తి

వాఁడా, వెక్కసంబుగాఁ = మిక్కిలిగా, పనివిని = వచ్చి
అవధారు = చిత్తగింపుము, కళావేది = సంగీతాదివిద్యల
దెలిసినవాఁడు, మనసువేడుక = మనస్సాయొక్క ఉల్లాసము
పసిఁడి = బంగారు, గవుసెనల్ = ఒఱలు, కాంతిరాఁ =
మెఱుఁగు ఎచ్చునట్లుగా, తగినరాగసంగతులకు = తగిన
రాగములయొక్క పొందికలకు - రాగములు ఒకటి కొక
తగునట్లుగా పొందికపడుటకు, సారెలు ఒత్తి=మెట్లుకుదిర్

తుదగోటికొనలఁ దంతులు గూడ మీటి
ముదమున జీవాళి మొరయఁ బుట్టించి
నవరత్న కాంతులు నన లొ త్తఁ గ్రొ త్త
రవలకంకణములరవరవ లెసఁగ 860
నలరునంగుళము లల్లార్పుచు వీణె
వెలయ వాయించి ప్రవీణతఁ జూపి
మఱి మయూరాదులు మహి నెలుఁగింపఁ
బరఁగుషడ్జాదిసప్తస్వరంబులును
గ్రామత్రయములు మూర్ఛనలు ముయ్యేడు

జీవాళి = ప్రాణస్వరసమూహము, మొరయఁ = శబ్దించు నట్లు, ననలొ త్తఁ = పుట్టఁగా, క్రొ త్తరవలకంకణముల = క్రొ త్తవజ్రాలకడియములయొక్క, రవరవలు = శబ్దములు, అంగుళములు = వ్రేళ్లు, అల్లార్పుచుఁ = ఆడించుచు, మయూరాదులు = నెమిళ్లు మొదలైనవి, ఎలుఁగింపఁ = మాఱుశబ్దింపఁగా, షడ్జా...స్వరములు - షడ్జము మొదలైన ఏడుస్వరములు - షడ్జము మొదలైనవానికి వరుసగా నెమిళ్లు మొదలైనవి ఎలుఁగించుట తెలియంనది, గ్రామత్రయములు = మూఁడుగ్రామములు, మూర్ఛనలుముయ్యేడు = స్వరముల

నాముప్పదియు రెండు నైనరాగములు
వానిమిత్రంబులు వానిభేదములు
వానికి వేళలు వరుసతోఁ దెలిసి
తగ మంద్రమధ్యమతాళమానములఁ
మొగియుఁగాయకదోషములు దొలఁగించి 870
యాలాపములు సేసి యారాజువిూఁది
సూళాదు లింపు గ సొగియఁ బాడుటయు
నానవ్య మైనగీతామృతలహరి
నూని మహాశ్చర్య మొదవె నవ్వేళ
మొరయువీణాదండమును బిగు రొత్తె

ఆరోహణము మొదలుకొని అవరోహణమువఱకుఁ గల క్రమము లిరువదియొకటి. మంద్ర...మానములఁ - మంద్ర=గంభీరస్వరము, మధ్య=మధ్యస్వరము, తాళమానము లఁ = తాళములకొలఁదులందు, మొగియం = కలుగునట్టి, సూళ+ఆదులు = స్తోత్రములు మొదలైనవి, సొగియఁ = హాయిగానుండునట్లు, నవ్యము = మనోజ్ఞము, గీతామృతల హరి = గానమనెడి అమృతప్రవాహము, వీణాదండమును = వీణకొయ్యయం, చిగురొత్తెఁ = చిగిర్చెను. నిరుపమ =

నిరుపమహారమాణిక్యముల్ గరఁగె
వలనుల వ్రాసినవన్నెచిత్రములు
దలలు గదల్చి [1]చైతన్యతం బొదలి
తోఁజీవిభుండును తుద దీరినట్లు
రాణించుటకు ననురాగంబు నొంది 880
వేయుభంగుల రసావేశంబు దాల్చి
మాయుఁ రే యని పలుమాఱును మెచ్చి
మరకతనీలనిర్మలపుష్యరాగ
వరవజ్రవిద్రుమవైడూర్యలలిత
కురవిందమౌక్తిక గోమేధికములు

ాటి లేనిది, వలనులక్ = దిక్కులందు, వన్నెచిత్రములు= రంగులతో వ్రాయఁబడిన చిత్తరువులు, చైతన్యక్ = ప్రాణములకలిమి - ప్రాణములువచ్చినట్లు చిత్తరుబొమ్మలు ల లూఁచెనుట - మ్రొక్కు చిగుర్చుట, మణులు కరఁగుట, త్తరువులు తలలూఁచుట ఆఁకలితీఱుట మొదలైనవి గాన హత్వముచేఁ గలుగులక్షణములు, రాణించుటకుక్ = ప్పుటకు, రసావేశము = రసపారవశ్యము, మాయుఁ రే =

---

1 చైతన్యముం బొదలి

గర మొప్పుసొమ్ములు కనకాంబరములుఁ
జెలు వారునునుఁబట్టుఁజీరలు జీబు
వలువలు వీడెంబు పన్నెపుట్టములు
భుగభుగ వలచుగర్పూరంబుఁ బునుఁగు
నగరుగంధముతో సమస్తంబు నిచ్చి
యాదరం బెసఁగఁ బొ మ్మనుటయు నవ్వి
మేదినీవిభునకు మెలఁత లి ట్లనిరి
'ఈరత్నభూషాదు లేటికి మాకు
నీరువ ట్టాఱునే నెయి ద్రావికొనిన
నింగితం బెఱుఁగని దేఁ జాణతనము

సెబాసు, కనకాంబరములు=సరిగవస్త్రములు, చెలువు ఆరు = ఆందము నిండు, నునుకాంతిగల, జీబువలువలు = కట్టు కోకలు, వీడెము = తాంబూలము, వన్నెపుట్టములు = పలు రంగులవస్త్రములు, నీరువట్టు=దప్పి, నీరు...ద్రావికొనినక్ = నేయిరుచ్యముగా నున్న దని త్రాగినయెడల దప్పి తీఱునా యనుట-నీవిచ్చిసభూషణాదులు మెలయినవి తీసికొన్ననెడఁ నీయందలి మఱులు మాకు తీఱునా యని భావము. ఇంగి తంబు = మొగముజాడ, ఏఁజాణతనము = ఏమిసేర్పు

మదవిమిశ్రితవక్త్రమలయజతిలక
నవఘుర్మకణముల నఖరాంకురములు
నివురుచు సాంజననేత్రాంచలముల 840
సొలపునఁ బోవుచు సోలి యంతంత

నిలుచుచుఁ జనుదెంచి నృపవరుఁ గాంచి
రాజ హరిశ్చంద్ర రాజ దేవేంద్ర
రాజీవహితకులార్ణవపూర్ణచంద్ర
దిక్కులవా రెల్ల దేవర కీర్తి

జవ్వాజితోను, విమిశ్రిత = మిక్కిలిహార్పఁబడిన, వక్త్ర = మొగమునందలి, మలయజతిలక = చందనపుబొట్టునందలి, నవ = క్రొత్తగాఁబుట్టిన ఘర్మకణములన్ = చెమటబొట్లను, నఖర+అంకురములన్ = గోటిమొనలతో, నివురుచున్ = పాయగీఱుచు, సాం...సొలపునన్ - సాంజన = కాటుక తోఁగూడిన, నేత్ర+అంచలముల = కనుఁగొలుకులయొక్క, సొలపునన్ = పారవశ్యమున, సోలి = బడలికచే నొఱిగి, రాజీ...చంద్ర - రాజీవహితకుల = సూర్యవంశమనెడి, ర్ణవ = సముద్రమునకు, చంద్ర = పూర్ణచంద్రుఁడైన

వెక్కసంబుగఁ జెప్ప విని చూడఁ గోరి
పని విని నేఁడు మాభాగ్యంబుకతనఁ
గనుఁగొంటి మిటు భవత్కళ్యాణమూర్తిఁ
దివిరి మీకృప నేర్చితిమి వీణె మీఁట
నవధారు నృప చిత్త మవధారు దేవ 850
యని సన్నుతింపుచు నాకళావేది
మనసువేడుక గని మాతంగసతులు
పవడంబు గలయుంచిపసిఁడివీణియల
గవుసెనల్ వెడలించి కాంతి రాఁ దుడిచి
బాగుగాఁ గుచముల పై మోపి తగిన
రాగసంగతులకు రా సారె లొత్తి

వాఁడా, వెక్కసంబుగాఁ = మిక్కిలిగా, పనివిని = వచ్చి
అవధారు = చిత్తగింపుము, కళావేది = సంగీతాదివిద్యల
దెలిసినవాఁడు, మనసువేడుక = మనస్సాయొక్క ఉల్లాసము
పసిఁడి = బంగారు, గవుసెనల్ = ఒఱలు, కాంతిరాఁ =
మెఱుఁగు ఎచ్చునట్లుగా, తగినరాగసంగతులకు = తగిన
రాగములయొక్క పొందికలకు - రాగములు ఒకటి కొక
తగునట్లుగా పొందికపడుటకు, సారెలు ఒత్తి=మెట్లుకుదిర్

వినుతవస్తువు లేడ విద్యావా రేడ
లేరొ విద్యలవారు లేరొ భూనాథు
లీరితి వేఁడిరో యిచ్చిరో తొల్లి
గోరెడివారికిఁ గొఱఁత లెం దుండు
నీరానివస్తువు లీరాదు గాన
తనుతాపములు మాన్పఁ దని వైనవానిఁ
గొనుఁ డిత్తు నీవెలిగొడుగును దక్క 920
ధనుటయు నామాట కలరి యారాజుఁ
గనుఁగొని మాతంగకన్య లిట్లనిరి
కమలినీ మలయజ కర్పూర హార

ిన ఛత్రము మొదలైనపదార్థములు, విద్యావారు=గానాది
ద్యలు నేర్చినవారు, కోరెడి...లెందుండున్ = యాచించు
ారికి తక్కువలెక్కడను గలిగియేయుండును; అట్లు గలవని
ోరికివచ్చినట్లు అడుగవచ్చు నాయనుట, తనుతాపములు =
తాపములు, తనివైనవానిన్ = తృప్తికరమైనవానిని,
ిగొడుగు=శ్వేతచ్ఛత్రము, మాతంగకన్యలు = మూలపడు
లు, కమలినీ...గృహాదులు - కమలినీ=తామరతూండ్లు,
యజ = చందనము, హార = ముత్యాలహారములు, కమ

కమనీయ కల్హార కదళీ మృణాళ
హిమజల వాలుకా హితకర కాంత
కుముదాప్త చందనకుధరసమీర
ధారాగృహోదులదనువునఁ గొంత
వారింప వచ్చు దివాకరువేఁడి
దిరముగాఁ గరసానఁ దీడినవాఁడి
మరునిపూఁదూపుల మర్మముల్ గాఁడి 930
విరవిరఁ బోవుచు విరహాగ్నిఁ గుందు

నీయ = మనోజ్ఞమైన, కల్హార=ఇంచుకయెఱుపును తెలుపున
గలసి పరిమళించుగలువలు, కదళీ = అరటులు, మృణాళ=
తూండ్లు, హిమజల = పన్నీరు, వాలుకా = ఇసుక, హిమ
కరకాంత = చంద్రకాంతశిలలు, కుముదాప్త=చంద్రుఁడు
చందనకుధరసమీర = మలయపర్వతమునుండి పొలయుంగాలి
ధారాగృహము = గొట్టములు మొదలైనవానిచే జలధా
లొలికెడుగృహముచేత, దివాకరువేఁడి = సూర్యునిఉష్ణమ
కరసాన=రత్నాలుసానఁబట్టిడి చక్రాకారమైనసాన, తీడిన
సానఁబట్టివ, మరునిపూఁదూపులు = మన్మథుని పుష్పబా
ములు, కాఁడి = గ్రుచ్చుకొని, విరవిరఁబోవుచుఁ =విలవి

నిరుపమహారమాణిక్యముల్ గరఁగె
వలనుల వ్రాసినవన్నెచిత్రములు
దలలు గదల్చి [1]చైతన్యతం బొదలి
తోఁజీవిభుండును తుద దీరినట్లు
రాణించుటకు ననురాగంబు నొంది 880
వేయుభంగుల రసావేశంబు దాల్చి
మాయుఁ రే యని పలుమాఱును మెచ్చి
మరకతనీలనిర్మలపుష్యరాగ
వరవజ్రవిద్రుమవైడూర్యలలిత
కురవిందమౌక్తిక గోమేధికములు

ాటి లేనిది, వలనులక్ = దిక్కులందు, వన్నెచిత్రములు= రంగులతో వ్రాయఁబడిన చిత్తరువులు, చైతన్యక్ = ప్రాణములకలిమి - ప్రాణములువచ్చినట్లు చిత్తరుబొమ్మలు ల లూఁచెనుట - మ్రొక్కు చిగుర్చుట, మణులు కరఁగుట, త్తరువులు తలలూఁచుట ఆఁకలితీఱుట మొదలైనవి గాన హత్వముచేఁ గలుగులక్షణములు, రాణించుటకుక్ = ప్పుటకు, రసావేశము = రసపారవశ్యము, మాయుఁ రే =

---

1 చైతన్యముం బొదలి

మిముఁ జూడఁగా రాదు మిము ముట్ట రాదు
మిముఁ బొందు మున నెట్లు మిాకు నో రాడె
నడుగ వచ్చినఁ జంద మణుమాత్ర మైనఁ
బొడమదు మిాయందు బుద్ధి నూహింపఁ
గరుణమై నీతప్పుఁ గాచితి నింక
నరుగక దుర్భాష లాడితి రేని
వాలినకిన్కమై వాలునీవాఁడి
వాలున జిహ్వాలు వాలుతు ననినఁ
జందనగంధులు చలము రెట్టింప
మండె మేలమున నమ్మను జేశుఁ డున్న
సురపొన్న నీడకు స్రుక్కక డాసి
సరసకేళీసరోజములు ద్రిప్పుచును
దివిరి క్రేఁగన్నులదీప్తులు నిగుడ

వాలినకిన్కమైక్ = అతిశయించిన కోపముతో, వాల
నీవాఁడివాలునక్ = అతిశయంచుచున్న యీవాఁడిక త్తితో
వాలుతుక్ = కోసిపడవైతును. మండెమేలమునక్ = చ
వుతో, స్రుక్కక = వెనుదీయక, సరసకేళీసరోజములు
సొగసైన లీలాకమలములు, క్రేఁగన్నులదీప్తి = కడగన్ను

శ్రవణభూషణములు సక్కఁ ద్రోయుచును
గమనీయకటిభాగద్యుతు లెసఁగఁ
గొమరారు మొగలిరేకులఁ జెక్కుకొనుచు
మెఱుఁగుఁజన్నులు దోఁప మించుపయ్యెదల
చెఱఁగులు దీసి లేఁజెమట లార్చుచును
వాలారుకొనగోళ్ళవన్నెలు నిగుడ
నీలాలకంబులనెఱులు దీర్చుచును 96C
జిందులు ద్రొక్కుచుఁ జెలఁగి నవ్వుచును
గ్రందుగాఁ గరతాళగతుల నాడుచును
బహువిధవిభ్రమభంగు లేపార
మహనీయయయూవనోన్మాదంబు దనర

ాంతి, కమనీ...ద్యుతులు = మనోహరములై చంకపట్టుల
ాంతులు - చేయెత్తి మొగలిరేఁకులు చెక్కుకొనునపుడు
ంకల మెఱుఁగులు నిగిడింతు రనుట. వాఁరు = వాఁడి,
న్నెలు=కాంతులు, నెఱులు=వక్రతలు, చిందులుద్రొక్కు
= వర్తనములు సేయుచు, చెలఁగి=కేరి, క్రందుగా =
మ్మిగా, విభ్రమభంగులు=విలాసప్రకారములు, మహనీయ
ావన ఉన్మాదము=మంచియౌవనమువలని వెల్లి-యౌవనంపు

నఱు గ్రమ్మి మఱియు నిట్లనిరి నరేంద్ర
గిఱిగొన్నప్రేమ భోగినులఁ గూడుంబు
వెలయుంగఁ గైకొని వివిధసౌధములఁ
జెలు వారు చున్నపసిండియుయ్యెలలఁ
బరఁగ నాగర కూర్మ పద్మక ప్రముఖ
సురతబంధంబుల సొరిదిఁ బెనంగి 970
కళ లున్న గుఱుతులఁ గరఁచి చొక్కించి
వెల లేనిసుఖములు వేడ్కఁ గైకొనుఁడి
యీతడ వేటికి నీతీఁగెయింటి
కేతేర నిది వేళ యేల రా వనుచు
వరమణిముద్రికావలయకేయూర

మిడిసిపాటు, అఱిగ్రమ్మి = అడ్డముగా నిలిచి, గిఱిగొన్న ప్రేమ = స్థిరమైన ప్రీతితో, భోగినులఁ = బోగమువారిని, సౌధము = మేడ, నాగర...బంధములు-నాగరము, కూర్మము పద్మకము, మొదలైన రతికేళిబాధములు. సొరిదిఁ = క్రమముగా, పెనంగి = రతిక్రీడసలిపి, కళలున్న గుఱుతులఁ కళాస్థానములను, వరమణిముద్రికా = మేలయిన రతనాల ముద్దుటుంగరము, వలయ = కడియము, కేయూర = బాహ

వినుతవస్తువు లేడ విద్యావా రేడ
లేరొ విద్యలవారు లేరొ భూనాథు
లీరితి వేఁడిరో యిచ్చిరో తొల్లి
గోరెడివారికిఁ గొఱఁత లెం దుండు
నీరానివస్తువు లీరాదు గాన
తనుతాపములు మాన్పఁ దని వైనవానిఁ
గొనుఁ డిత్తు నీవెలిగొడుగును దక్క 920
ధనుటయు నామాట కలరి యారాజుఁ
గనుఁగొని మాతంగకన్య లిట్లనిరి
కమలినీ మలయజ కర్పూర హార

ిన ఛత్రము మొదలైనపదార్థములు, విద్యావారు=గానాది
ద్యలు నేర్చినవారు, కోరెడి...లెందుండున్ = యాచించు
ారికి తక్కువలెక్కడను గలిగియేయుండును; అట్లు గలవని
ోరికివచ్చినట్లు అడుగవచ్చు నాయనుట, తనుతాపములు =
తాపములు, తనివైనవానిన్ = తృప్తికరమైనవానిని,
ిగొడుగు=శ్వేతచ్ఛత్రము, మాతంగకన్యలు = మూలపడు
లు, కమలినీ...గృహాదులు - కమలినీ=తామరతూండ్లు,
యజ = చందనము, హార = ముత్యాలహారములు, కమ

కమనీయ కల్హార కదళీ మృణాళ
హిమజల వాలుకా హితకర కాంత
కుముదాప్త చందనకుధరసమీర
ధారాగృహోదులదనువునఁ గొంత
వారింప వచ్చు దివాకరువేఁడి
దిరముగాఁ గరసానఁ దీడినవాఁడి
మరునిపూఁదూపుల మర్మముల్ గాఁడి 930
విరవిరఁ బోవుచు విరహాగ్నిఁ గుందు

నీయ = మనోజ్ఞమైన, కల్హార=ఇంచుకయెఱుపును తెలుపున
గలసి పరిమళించుగలువలు, కదళీ = అరటులు, మృణాళ=
తూండ్లు, హిమజల = పన్నీరు, వాలుకా = ఇసుక, హిమ
కరకాంత = చంద్రకాంతశిలలు, కుముదాప్త=చంద్రుఁడు
చందనకుధరసమీర = మలయపర్వతమునుండి పొలయుంగాలి
ధారాగృహము = గొట్టములు మొదలైనవానిచే జలధా
లొలికెడుగృహముచేత, దివాకరువేఁడి = సూర్యునిఉష్ణమ
కరసాన=రత్నాలుసానఁబట్టిడి చక్రాకారమైనసాన, తీడిన
సానఁబట్టివ, మరునిపూఁదూపులు = మన్మథుని పుష్పబా
ములు, కాఁడి = గ్రుచ్చుకొని, విరవిరఁబోవుచుఁ =విలవి

గరిమతో వీరలకర్ణపత్రములు
సరవిఁ ద్రిప్పెడురిపుచక్రాయుధములె 1000
వలపులు గుల్కునీవనితలమోడలు
వెలయువిద్వేషులవిజయశంఖములె
పెరిఁగి క్రొవ్వినవీరిబిగిచన్నుఁగవలు
పరఁగ నీశత్రులు పాటించుగిరులె
సడలి తూఁగాడెడిసతులపర్య్యదలు
బెడిదంపుమార్తురబిరుదుపెక్కులె
యనఘ వీరలనాభు లరులు నీ కెగ్గు
లొనరించునభిచారహోమగుండములె
మిసమిస మనువీరి మెఱుఁగుఁబెందొడలు
గసి మసంగెడువైరికరటితుండములె 1010

ద్దవిండ్లా, కర్ణపత్రములు=చెవికమ్మలు, సరవిఁ=ఒప్పుగా పు=శత్రువు, వలపులు = సొగసులు, తూఁగాడెడి = తూఁగి యాడెడి-ఒల్లలాడెడియనుట, బెడిదంపుమార్తుర = భయం యమైన శత్రువులయొక్క, అరులు = పగవారు, అభిచార నఁగా పగవానిని మడియించుటకైన హోమక్రియా శేషము, కసిమసంగెడి = వీర్యము అతిశయించునట్టి, కరటి

రూపింప వీరివట్టువచిఱుదొడలు
నీపరిపంథులనీలికాహళులె
యడరునీపడఁతులయందెలమ్రోఁత
దొడరునీపగతులదుందుభిధ్వనులె
యర్థులు గాని ప్రత్యర్థులు గారు
పార్థివేశ్వర వీరిపైఁ గోప మింక
వల దని చెప్పి మూవంతుఁ డేనుఁగును
మలఁగించుగతి మంత్రి మరలించె విభునిఁ
దలఁపులోఁ బాయక దలకొన్న యలుకఁ
దెలుపుచుఁ జంద్రమతీదేవి పలికె 1020
నిది యేమి నాథ నీహృదయంబు లోన
వెదకి కార్యంబు వివేకింపఁ జూడ
వాపైఁడిమృగ మేడ యడియాస లేడ

తుండమూలె = ఏనుఁగుతొండములో, పరిపంథుల నీలికాహ
ళులె=శత్రువులనల్లకాహళవాద్యములా, దుందుభిధ్వనులె
భేరీశబ్దములా, అర్థులు = యాచకులు, ప్రత్యర్థులు = శ
వులు, మూవంతుఁడు = మూవటివాఁడు, తలంపులోఁ
మనస్సునందు, తలకొన్న = కలిగిన, లలిత...మహిమ

యీపుష్పవన మేడ యొలనాగ లేడ
కలుగునే మాతంగకన్యల కిట్టి
లలితవిభ్రమనవలావణ్యమహిమ
యేయుపాయంబుల నిది నమ్మరాదు
మాయురే కౌశికుమాయ గాఁబోలు
గురునివాక్యము తలకూడెనో యేమొ
సొరిది నూరక చూడఁ జూడ నెల్లెడలఁ 1030
బనుగొని బహుమహోత్పాతంబు లొదవె
ననుచుండ నబ్బోటు లచ్చోటు వాసి
నెరసినయలకలనెఱులుఁ జి క్కొదవి
విరిసినజడలును విన్న నై ముఱువు
వాడినమోమములు వన్నెయుఁ దూలి

లలిత=మనోజ్ఞమైన, విభ్రమ = విలాసముగల, నవ=క్రొత్త యైన, లావణ్య = ముత్తెపుతేటవంటి కాంతియొక్క, లేక సౌందర్యముయొక్క, మహిమ=అతిశయము, తలకూడెనో = ఒనఁగూడెనో, పనుగొని = స్థిరముగా, నెరసిన = వ్యాపించిన, నెఱులు = వంకరలు, విరిసిన = ప్రిదిలిన, ముఱువు వాడిన = అందమణఁకుండిన, వన్నెయుఁ దూలి = రంగుతగ్గి, తూలెడు =

వీడినవలువలు విరవిరఁ బోయి
తూలెడు మేనులుఁ దునిసి ముత్యములు
రాలెడుసరులును రాగంబు దొఱఁగి
వ్రేలెడు పెదవులు విభ్రమం బెడలి
సోలెడుచూపులు జొబ్బిల్లఁ గరఁగి 1040
కలఁగినపూఁతయుఁ గంపుసొం పేది
నలఁగినవిరులును నలిఁ గపోలముల
వడిసినకన్నీరు వడియునెత్తురులఁ
దడిసినఱవికలుఁ దాముఁ జూపఱికు
జొత్తుపాపలఁబోలె శోకంబు నిగుడ
నత్తఱి నేడ్చుచు నరిగి కౌశికుని
యడుగులఁ బడి మేను లందంద పడఁక
నుడుగక వగచుచు నుర్వీశుఁ డలిగి
వరువుల నడిచినవడువున నేలఁ

సోలెడు, రాగంబు = ఎఱుపు, సోలెడు = సొలసివ్రాలెడు, జొబ్బిల్లన్ = నిండారఁగా, కంపుసొంపు = వాసనయొక్క అతిశయము, ఏది=మాలి, జొత్తుపాపలు = దేహమందు నెత్తురుదేఱుచున్న లేఁతబిడ్డలు, వరవుల్ = దాసికత్తెల,

బొరలఁ జేతులకసి వోవంగ నడిచి
ది క్కెవ్వా రట చెప్పి తెం డన్న మాకు
దిక్కు నీ వని చనుదెంచితి మనిన
నలుకమై మిట్టి మీనై పడి కెరలి
వలచేతిజపమాల వసుధపై వైచి
ముఱిముఱి మని బొమల్ ముడిపాటు గదురఁ
జుఱచుఱ నిప్పు లక్కుల నుప్పతిల్లఁ
పొటపొట చెమట మైఁ బొడమ నాసికయు
బుటపుట గటకుములుఁ బొరిఁబొరి నదర
మొగమున జేవురుమురువు నటింప
భుగభుగ నిగుడునూర్పులపొగ లెగయఁ
గటకటఁ బడి యాడు గఱచి హుం మ్మనుచుఁ
దటముఁ దాటించి చిందఱ వేఁగినట్లు

అడిచినవపువునక్ = కొట్టినవిధమున, కసి = తీట, మిట్టిమీనై = చేఁపవలెమిట్టిపడి, కెరలి = విజృంభించి, ముడిపాటుగదురక్ = ముడిపడఁగా, కటములు = చెక్కులు, జేవురు = ఎఱుపు, కొడుగఱచి = క్రిందిపెదవికొఱికి, తటముదాఁటించి = మితిమీఱునట్లుగా, చిందఱవేఁగినట్లు = ఆవేశ మెల్లినట్లు,

వేఁడివేలుపు డిగి వెచ్చి ద్వీపంబు
లే డేర్చురీతి నింతిం తన రాని
పటురౌద్రరేఖ చొప్పడ ముడి వీడి
కుటిలజటావలి గునిసి తూఁగాడ
బ్రమిసి యచ్చటిమునిప్రవరులు వడఁకఁ
దిమిరి దండము కేలఁ ద్రిప్పుచు లేచి
ఫాలనేత్రాభీలపావక జ్వాల
లోలిఁ గ్రాలఁగ శూల ముద్ధతిఁ బూని
ధూళి గా భువనపంక్తులఁ గాల్పఁ గడఁగు
కాలరుద్రుఁడో లయకాలుఁడో యనఁగ
మూఁడగ్నులును మునిమూర్తి యైనట్లు
వాఁడితేజముతోడ వచ్చు కౌశికునిఁ

వేఁడివేలుపు = సూర్యుఁడు, వెచ్చి = తపింపఁజేసి, వీడ్చు రీతిఁ = కాల్చువిధమున, రేఖఁ =విధమున, కుటిల=వంకర లైన, జటు=ఆవలి-జడలసమూహము, తిమిరి = విజృంభించి, ఫాలనేత్ర = నెత్తికంటియొక్క, ఆభీల = భయంకరమైన, పావకజ్వాలలు = అగ్నిసెగలు, భువనపంక్తులు = లోక షష్కసమూహములు, లయకాలుఁడో=ప్రళయకాలపురుషుఁడో,

గనలెడు తెంపు మొక్కలమును జలముఁ
గనుఁగొని చిత్తంబు గలఁగి భూవిభుఁడు
ముప్పుగురాజ్య మిమ్మునిచేత మునకుఁ
దప్పదు బ్రహ్మశతం బడ్డుపడిన
ననుచుఁ దేవియుఁ దాను నతిభీతి నెదురు
చని బహురత్న పుష్పములఁ బూజించి 1030
మ్రొక్కిన దట్టించి మునినాథుఁ డతనిఁ
దక్కక దల వట్టి తన్నెఁ దన్నుటయు
నదరక బెదరక నాత్మలోఁ దాల్మి
వదలక వగవక వనజాప్తకులజుఁ
డనఘాత్మ నీకోమలాంఘ్రిపద్మము
ఘనవజ్రమకుటసంగత మైనయట్టి

కనలెడు తెంపు = కోపాతిశయము, మొక్కలమును=ముమ్మరమును, రత్వము - మోటుదనము, ముప్పగు=నాశమగును, బ్రహ్మశతంబు = నూఱుబ్రహ్మలు, దట్టించి = అదల్చి, తాల్మి = ఓర్పు, కోమల అంఘ్రిపద్మము = మెత్తని అడుగుదామర, ఘనవజ్రమకుట సంగతము = గొప్పవైన మగరాలుచెక్కిన

రూపింప వీరివట్టువచిఱుదొడలు
నీపరిపంథులనీలికాహళులె
యడరునీపడఁతులయందెలమ్రోఁత
దొడరునీపగతులదుందుభిధ్వనులె
యర్థులు గాని ప్రత్యర్థులు గారు
పార్థివేశ్వర వీరిపైఁ గోప మింక
వల దని చెప్పి మూవంతుఁ డేనుఁగును
మలఁగించుగతి మంత్రి మరలించె విభునిఁ
దలఁపులోఁ బాయక దలకొన్న యలుకఁ
దెలుపుచుఁ జంద్రమతీదేవి పలికె 1020
నిది యేమి నాథ నీహృదయంబు లోన
వెదకి కార్యంబు వివేకింపఁ జూడ
వాపైఁడిమృగ మేడ యడియాస లేడ

తుండమూలె = ఏనుఁగుతొండములో, పరిపంథుల నీలికాహ
ళులె=శత్రువులనల్లకాహళవాద్యములా, దుందుభిధ్వనులె
భేరీశబ్దములా, అర్థులు = యాచకులు, ప్రత్యర్థులు = శ
వులు, మూవంతుఁడు = మూవటివాఁడు, తలంపులోఁ
మనస్సునందు, తలకొన్న = కలిగిన, లలిత...మహిమ

చెలఁగి యి ట్లుపహాతి సేయరు గాక 1100
వదలక బంగారువంటినాయిట్టి
నదటు దూలఁగ నేసి యరిగాఁపుతోఁట
మరిగి చొచ్చినయట్లు మత్తపోవనము
సురుఁగక చొచ్చి [1]కాసుకు నన్నుఁ గొనక
నా పెంపుఁగూఁతుల నలినలోచనల
నీపోఁడిమగువల నీపువ్వోఁబోండ్ల
నడుగ వచ్చినవారి నక్కటా యనక
కడు నల్గి గజిబిజి గాఁగ మోఁదితివి
మెచ్చు మింగిత మన్న మేకొని పోరి

ఉపహాతి = ఉపద్రవము, అరిగాఁపుతోఁటన్ = పన్నుగట్టు వానితోఁటను, సురుఁగక = వెనుదీయక, కాసుకు నన్నుఁ గొనక=నన్ను కాసంతకూడ సరకుసేయక, పెంపుఁగూఁతులన్ = పెంచినకూఁతుండ్రను, నలినలోచనలన్ = తామరలవంటికన్నులు గలవారిని, పోఁడిమగువలన్ = అందత్తెలను, మెచ్చుమింగితమన్నన్ = మాయింగితమును మెచ్చుకొనుము అనగా, మేకొని = పూని, పోరి=కలహించి, ఏఁచు

---

1 కాసుగ.

మచ్చెకంటుల నేఁచుమగఁటిమి యేల
బలిమిమై నార్చి నీబలములు పేర్చి
యలబలంబు గఁ జొచ్చి యరఁటులు ద్రచ్చి
రావులఁ గొట్టి వారణములఁ గట్టి
మావులఁ బట్టి క్రొమ్మావులఁ గట్టి
యుటజపంక్తులఁ జొచ్చి యూపముల్ గ్రొచ్చి
వటముల మెట్టి తీవల నూఁగఁ గట్టి
తలిరుల రాల్చి పత్రంబుల డుల్చి
యలరు లవల్చి కాయలఁ జెడ నుల్చి
ఫలరసంబులఁ గ్రోలి బావులఁ దేలి
కలయ జొన్నుల రేపి ఖగములఁ జోఁపి
కలయఁ గ్రేఁపులఁ బాఁడికపిలల వీడి

మగఁటిమి = బాధించుపరాక్రమము, నీబలములు = నీసైన్యములు, పేర్చి=విజృంభించి, అలబలంబుగఁ=కలకలముగా, రావులఁ = రాగిచెట్లను, వారణముల్=ఏనుఁగులను, మావులఁ = మామిడిచెట్లను, ఉటజపంక్తులు = గుడిసెలవరుసలు, తలిరులు = పూవులు, ఖగములఁ=పక్షులను, క్రేఁపులఁ = దూడలను, పాఁడికపిలలఁ = పాఁడికపిలయావులను, పలు

లలిఁ గ్రొవ్వి కందమూలంబులఁ ద్రవ్వి
పలుగాకులై బహుభంగుల నిట్లు
పులుగాకు లొనరింపఁ బోలదే మాన్ప
బ్లు గాలియును జండభానురశ్మియును
బొలయ లోఁగెడు మత్తపోవనంబునకు
నోపి నీవెక్కడనుండి వచ్చితివి
భూపకీటమ వేరుపురుగ వైతీవు
నెఱిఁగెదు గాక నేఁ డింక నాకొలఁది
కొఱవి నౌదలఁ గోకికొంటివి క్రొవ్వి 1130
నీ వేమి చెప్పిన నీకు నిచ్చకము
గా వినుతించుచుఁ గడుపుఁగూటికిని
బాయక నీయింట బడువ నై పనులు
సేయుచు నుండ వసిష్ఠుండఁ గాను

గాకులై = ధూర్తులై, పులుగాకులు=ఉపద్రవములు, చండ భానురశ్మి = సూర్యకిరణము, బొలయక = వ్యాపించుటకు, భూపకీటమ=రాచపురువా - పురువువలె నీచుఁడవగు రాజా, వేరుపురుగవు = పురువుచెట్టువేరుదిని దానిని నశింపఁజేయం నట్లే మాయాశ్రమమును అడుగంటనాశము సేసినవాఁడ

వేఁడివేలుపు డిగి వెచ్చి ద్వీపంబు
లే డేర్చురీతి నింతిం తన రాని
పటురౌద్రరేఖ చొప్పడ ముడి వీడి
కుటిలజటావలి గునిసి తూఁగాడ
బ్రమిసి యచ్చటిమునిప్రవరులు వడఁకఁ
దిమిరి దండము కేలఁ ద్రిప్పుచు లేచి
ఫాలనేత్రాభీలపావక జ్వాల
లోలిఁ గ్రాలఁగ శూల ముద్ధతిఁ బూని
ధూళి గా భువనపంక్తులఁ గాల్పఁ గడఁగు
కాలరుద్రుఁడో లయకాలుఁడో యనఁగ
మూఁడగ్నులును మునిమూర్తి యైనట్లు
వాఁడితేజముతోడ వచ్చు కౌశికునిఁ

వేఁడివేలుపు = సూర్యుఁడు, వెచ్చి = తపింపఁజేసి, వీడ్చు రీతిఁ = కాల్చువిధమున, రేఖఁ =విధమున, కుటిల=వంకర లైన, జటు=ఆవలి-జడలసమూహము, తిమిరి = విజృంభించి, ఫాలనేత్ర = నెత్తికంటియొక్క, ఆభీల = భయంకరమైన, పావకజ్వాలలు = అగ్నిసెగలు, భువనపంక్తులు = లోక షష్కసమూహములు, లయకాలుఁడో=ప్రళయకాలపురుషుఁడో,

గనలెడు తెంపు మొక్కలమును జలముఁ
గనుఁగొని చిత్తంబు గలఁగి భూవిభుఁడు
ముప్పుగురాజ్య మిమ్మునిచేత మునకుఁ
దప్పదు బ్రహ్మశతం బడ్డుపడిన
ననుచుఁ దేవియుఁ దాను నతిభీతి నెదురు
చని బహురత్న పుష్పములఁ బూజించి 1030
మ్రొక్కిన దట్టించి మునినాథుఁ డతనిఁ
దక్కక దల వట్టి తన్నెఁ దన్నుటయు
నదరక బెదరక నాత్మలోఁ దాల్మి
వదలక వగవక వనజాప్తకులజుఁ
డనఘాత్మ నీకోమలాంఘ్రిపద్మము
ఘనవజ్రమకుటసంగత మైనయట్టి

కనలెడు తెంపు = కోపాతిశయము, మొక్కలమును=ముమ్మరమును, రత్వము - మోటుదనము, ముప్పగు=నాశమగును, బ్రహ్మశతంబు = నూఱుబ్రహ్మలు, దట్టించి = అదల్చి, తాల్మి = ఓర్పు, కోమల అంఘ్రిపద్మము = మెత్తని అడుగుదామర, ఘనవజ్రమకుట సంగతము = గొప్పవైన మగరాలుచెక్కిన

మునిరూపమునఁ జేర్చి మూఁడులోకములఁ
బెనఁచి పొంపిరి గాఁగఁ బెడచేత వ్రేయ
మొనసి హు మ్మనఁగ మోమున మంట లెగయ
నున్న విశ్వామిత్రు నుగ్ర తేజమునఁ
గన్నుల మిఱుమిట్లు గవిసి దిమ్మెసఁగి
వారక తలపోయ వాక్రువ్వఁ జాల
నేరక రావేల్పు నిలిచినరీతి
నిలిచినభూపాలు నివ్వెఱపాటుఁ
దెలియుట నుచితోపదేశంబు సేసి
హితవు గావింప నా కిది వేళ యనుచు
మతిలోన నూహించి మంత్రి యిట్లనియె

భించి, పెనఁచి = ఒకటిగా పెనఁచి, పొంపిరిగాఁగఁ = ముప్పిరిగా, పెడచేతఁ = వెనుకచేత, మొనసి = ఉద్యుక్తుఁడై- ప్రళయసూర్యులప్రతాపము మొదలైనవి ఒకటిగాఁ గూడి ఋషియాకారమెత్తి మూఁడులోకములను ఒకటిగా పెనఁచి కట్టి పెడచేత వ్రేయఁ జూచినట్లు విశ్వామిత్రుఁడు గనఁ బడెననుట, దిమ్ము = తిరుగుడు-భ్రమ, వాక్రువ్వఁ = చెప్ప టకు, రావేల్పు = జాతిదేవవిగ్రహము, నివ్వెఱపాటు =

చెలఁగి యి ట్లుపహాతి సేయరు గాక 1100
వదలక బంగారువంటినాయిట్టి
నదటు దూలఁగ నేసి యరిగాఁపుతోఁట
మరిగి చొచ్చినయట్లు మత్తపోవనము
సురుఁగక చొచ్చి [1]కాసుకు నన్నుఁ గొనక
నా పెంపుఁగూఁతుల నలినలోచనల
నీపోఁడిమగువల నీపువ్వోఁబోండ్ల
నడుగ వచ్చినవారి నక్కటా యనక
కడు నల్గి గజిబిజి గాఁగ మోఁదితివి
మెచ్చు మింగిత మన్న మేకొని పోరి

ఉపహాతి = ఉపద్రవము, అరిగాఁపుతోఁటన్ = పన్నుగట్టు వానితోఁటను, సురుఁగక = వెనుదీయక, కాసుకు నన్నుఁ గొనక=నన్ను కాసంతకూడ సరకుసేయక, పెంపుఁగూఁతులన్ = పెంచినకూఁతుండ్రను, నలినలోచనలన్ = తామరలవంటికన్నులు గలవారిని, పోఁడిమగువలన్ = అందత్తెలను, మెచ్చుమింగితమన్నన్ = మాయింగితమును మెచ్చుకొనుము అనగా, మేకొని = పూని, పోరి=కలహించి, ఏఁచు

---

1 కాసుగ.

కుపితకౌశికుపటుకుటిలకఠోర
విపులశాపాగ్నులవేఁడిమి ఘనము
కిన్నరగంధర్వ గీర్వాణ యక్ష
పన్నగా రాక్షసపతు లితఁ డన్న
జలదరింపుదు రుర్వి జను లన నెంత
పలుకుల కెడ లేదు ప్రార్థింపు మునినఁ
దెలివొంది మదిలోనిదిమ్ముఁ బోవిడిచి
వెలయఁ జేతులు మోడ్చి విభుఁ డిట్టు లనియె
దీనవిధేయ గాధేయ మీకిన్క
మూని నాదెసఁ గృపామతిఁ జూడు మింకఁ 1190
బెఱికి బ్రహ్మాస్త్రంబు పిచ్చుక మీఁద

భూతకృతులచే భయంకరమైనగొప్ప విషాగ్నియొక్కసెగలు, కుపిత...వేఁడిమి = కోపమునొందిన విశ్వామిత్రునియొక్క మిక్కిలి వక్రస్వభావముతోఁ గూడినవై కఠినములై మిక్కిలియగు శాపాగ్నులవేఁడిమి, ఘనము = హెచ్చు, జలదరింపుదురు = వడఁకుదురు, ఉర్వీజనులు అన నెంత = భూప్రజలనఁగా ఎంతమాత్రము. ఎడలేదు = అవకాశము లేదు, దీనవిధేయ = దీనులైనవారికి వశమైనవాఁడా, కీలు

లలిఁ గ్రొవ్వి కందమూలంబులఁ ద్రవ్వి
పలుగాకులై బహుభంగుల నిట్లు
పులుగాకు లొనరింపఁ బోలదే మాన్ప
బ్లు గాలియును జండభానురశ్మియును
బొలయ లోఁగెడు మత్తపోవనంబునకు
నోపి నీవెక్కడనుండి వచ్చితివి
భూపకీటమ వేరుపురుగ వైతీవు
నెఱిఁగెదు గాక నేఁ డింక నాకొలఁది
కొఱవి నౌదలఁ గోకికొంటివి క్రొవ్వి 1130
నీ వేమి చెప్పిన నీకు నిచ్చకము
గా వినుతించుచుఁ గడుపుఁగూటికిని
బాయక నీయింట బడువ నై పనులు
సేయుచు నుండ వసిష్ఠుండఁ గాను

గాకులై = ధూర్తులై, పులుగాకులు=ఉపద్రవములు, చండ భానురశ్మి = సూర్యకిరణము, బొలయక = వ్యాపించుటకు, భూపకీటమ=రాచపురువా - పురువువలె నీచుఁడవగు రాజా, వేరుపురుగవు = పురువుచెట్టువేరుదిని దానిని నశింపఁజేయం నట్లే మాయాశ్రమమును అడుగంటనాశము సేసినవాఁడ

బరికించి కావంగఁ బంత మెయ్యెడల
నెఱుఁగక చేసితి నెల్లతప్పులను
మఱచి లోఁగొని నన్ను మన్నింపు మనుచు
నోలిఁ బుత్రుఁడు దాను నువిదయు నేల
లీలఁ జూఁగిలి మ్రొక్కి లేవక నీవ
దిక్కు మా కనుచుఁ బ్రార్థింపఁ బ్రార్థింప
నెక్కొన్నకోపంబునెపమునఁ దాల్మి 1210
గడఁగి మాటాడక కరమునఁ దొలఁగ
జడియుమ త్తేభంబుజాడ న త్తపసి
చేచాఁచి యారాజుశిర మెత్తి లేవఁ
బ్రోచి వెండియు వానితోడ ని ట్లనియె
నీచెయ్వు లన్నియు నీకు సిద్ధించె
నేచేటు పాటు మా కెసఁగిన నేమి

అరసి, పంతము = పాడి, నెక్కొన్న=నెలకొన్న - పాదు
కొన్న, పాదుకొన్న, కరమునక్ = తొండముచే, జడియుఁ=
బ్రోయుఁ, ఏచెయ్వులు సిద్ధించె = నీవుచేసిన కార్యవ
లన్నియుఁ నీకు ఫలించినవి, ఏచేటు...నేమి=మా కేమి చేటు
గాని పాటుగాని కలిగిన నీకేమి - నీవుతలఁచిన కార్యము

గోవిందుబీరంబుఁ గొల్ల లాడింతు
నాసరోజాక్షునికై రేఁగ నేని
వాసుకికంకణు వశము గావింతుఁ
గా దని నీ విట్లు గారింప మతీయు
మీఁద గల్గినవారి మ్రింగుదు ననుచు 1150
విలయకాలమునాఁడు వెలయుసూర్యులకుఁ
గలప్రతాపంబును గాలకూటమున
బలిసిన చుఱుకును బడబాగ్ని శిఖలఁ
దలకొన్న వేఁడియు దంభోళిధారఁ
గలిగినవాఁడియుఁ గాలదండమున
నలరెడు బెడిదంబు నలవీరభద్ర
ఘనతరరౌద్రరేఖయు నైక్యమంది

గొల్లలాడింతున్ = చూఱపుత్తును - పోఁగొట్టుదు ననుట, వాసుకికంకణున్ = శివుని, కాలకూటమునన్ = హాలాహాల విషమునందు, బలిసినచుఱుకును = అతిశయించిన వేండ్ర మును, తలకొన్న = కలిగిన, దంభోళిధారన్ = వజ్రాయుధ ప్రవాదరయందు, కాలదండమునన్ = యమునిదండాయుధమునందు, బెడిదంబు = భయంకరత్వము, పేర్చి = విజృం

జూడినయ ట్లైన స్రుక్కి భూభర్త 1230
యేవిధంబున నింక నీనేల గడచి
పోవ నీఁ డీపలుపోకలతపసి
తొలఁగునె నాకన్నదుస్స్వప్నఫలము
కళవళించిన ననికౌశికుఁ జూచి
నీచపిసాళియీనెలఁతల నేలి
యేచినరతికేళి నేప్రొద్దుఁ దేలి
నగుఁబాటు నగు జాలి నమిక దూలి
తగవులు వోఁ దోలి ధర్మంబు మాలి
యొలయుబాధల వీలి యొండొండ సోలి

కొఱవితోఁ గాల్చినట్లు, స్రుక్కి = విన్నై, ఈనేలక్ ఈయాశ్రమప్రదేశమును, పలుపోకలతపసి = పెక్కువిమాలై కపటమార్గముల వర్తించుమని, తొలఁగు...ఫలము నేను గన్నట్టి చెడుకలయొక్క ఫలము తొలఁగునా-తొలఁగదనుట, నీచపిసాళి = హీనమైనకటకటొంకులుగల, యేచినర కేళిక్ = అతిశయించిన మన్మథక్రీడయందు, నమ్మికదూలి విశ్వాసముచెడి, తగవులు = న్యాయములు, ఒలయం=వాసి

'జగదీశ నీ వొకజడునిచందమున
గగనంబు పైఁ గూలఁగాఁ దలంచెదవు
నెగు లొందినప్పుడు నెఱిఁ దూల పోక
వగవక విద్యలు పదలక తన్ను
మఱవక వెఱవక మూఁటి వాతప్పి
తఱిలక విసువక తాలిమి గలిగి
యోపినరీతిఁ బ్రియోక్తుల నెదిరి
కోపము వదిలించి కుశలంబు మీఱి
నేచినయాపద నెరియక తన్నుఁ
గాచుకోఁ దగు నైవగతి యటమీఁద
స్ఫుటరోష శేషాహిఫూత్కార ఘోర
చటులవిషానలజ్వాలలకంటెఁ

మిక్కిలి భయపడుట, గగనంబు...తలంచెదవు = ఆకాశము పయిని పడ్డట్లు తలంచుచున్నావు, నెగులు = బాధ, నెఱి= పాడి-నీతి-లేక క్రమము, దూలపోక=చిన్నఁబోక, మాటవా తప్పి=నోటమాటతప్పి, తఱిలక = తొట్రుపడక, తాలిమి = ఓర్పు, ఏచినయాపద = విజృంభించిన విపత్తు, స్ఫుట... జ్వాలలు=ప్రకాశమానమైన కోపముగల ఆదిశేషునియొక్క

కుపితకౌశికుపటుకుటిలకఠోర
విపులశాపాగ్నులవేఁడిమి ఘనము
కిన్నరగంధర్వ గీర్వాణ యక్ష
పన్నగా రాక్షసపతు లితఁ డన్న
జలదరింపుదు రుర్వి జను లన నెంత
పలుకుల కెడ లేదు ప్రార్థింపు మునినఁ
దెలివొంది మదిలోనిదిమ్ముఁ బోవిడిచి
వెలయఁ జేతులు మోడ్చి విభుఁ డిట్టు లనియె
దీనవిధేయ గాధేయ మీకిన్క
మూని నాదెసఁ గృపామతిఁ జూడు మింకఁ 1190
బెఱికి బ్రహ్మాస్త్రంబు పిచ్చుక మీఁద

భూతకృతులచే భయంకరమైనగొప్ప విషాగ్నియొక్కసెగలు, కుపిత...వేఁడిమి = కోపమునొందిన విశ్వామిత్రునియొక్క మిక్కిలి వక్రస్వభావముతోఁ గూడినవై కఠినములై మిక్కిలియగు శాపాగ్నులవేఁడిమి, ఘనము = హెచ్చు, జలదరింపుదురు = వడఁకుదురు, ఉర్వీజనులు అన నెంత = భూప్రజలనఁగా ఎంతమాత్రము. ఎడలేదు = అవకాశము లేదు, దీనవిధేయ = దీనులైనవారికి వశమైనవాఁడా, కీలు

కా నిమ్ము నీకు నీకరకరి యేల
భూనుతం బగుమ త్తపోవనంబునను
మందార మంజరీ మంజు మరంద
నంద దిందిందిర నందనారామ
కమనీయ వికసిత కనకారవింద
కమలినీ తట లతాగార లతాంత
చిత శయ్యాతల రతిరయ గళిత

భియమున కూడుదినక చచ్చునట్టి పెట్టితనముతో సాటి
యగును. కానిమ్ము = నేను చెప్పినట్లు జరుగనిమ్ము, కరకరి =
ద్వేషము, మందార...సౌధపాళికలన్ —మందార =
కల్పవృక్షములయొక్క, మంజరీ=పూగుత్తులవలని, మంజూమ
ంద = ఇంపైన పూఁదేనెచేత, నందత్ =ఆనందించుచున్న,
ందిందిర = తుమ్మెదలుగల, నందన ఆరామ = నందన వనమం
లి, కమనీయ = సొగసైన, వికసిత = విరిసిన, కనక అర
ంద = బంగారు తామరలుగల, కమలినీ=సరస్సులయొక్క,
ట = తీరమందలి, లతాగార = తీఁగయింటియందలి,
తాంత = పువ్వులచేత, రచిత = రచింపఁబడిన, శయ్యా
ల = పడుకబట్టునందు, రతిరయ = రతికేళియొక్క ఊర
డిచేత, గళిత = జాఱినట్టి, కచభర = కొప్పుల పెంపుగల,

బరికించి కావంగఁ బంత మెయ్యెడల
నెఱుఁగక చేసితి నెల్లతప్పులను
మఱచి లోఁగొని నన్ను మన్నింపు మనుచు
నోలిఁ బుత్రుఁడు దాను నువిదయు నేల
లీలఁ జూఁగిలి మ్రొక్కి లేవక నీవ
దిక్కు మా కనుచుఁ బ్రార్థింపఁ బ్రార్థింప
నెక్కొన్నకోపంబునెపమునఁ దాల్మి 1210
గడఁగి మాటాడక కరమునఁ దొలఁగ
జడియుమ త్తేభంబుజాడ న త్తపసి
చేచాఁచి యారాజుశిర మెత్తి లేవఁ
బ్రోచి వెండియు వానితోడ ని ట్లనియె
నీచెయ్వు లన్నియు నీకు సిద్ధించె
నేచేటు పాటు మా కెసఁగిన నేమి

అరసి, పంతము = పాడి, నెక్కొన్న=నెలకొన్న - పాదు
కొన్న, పాదుకొన్న, కరమునక్ = తొండముచే, జడియుఁ=
బ్రోయుఁ, ఏచెయ్వులు సిద్ధించె = నీవుచేసిన కార్యవ
లన్నియుఁ నీకు ఫలించినవి, ఏచేటు...నేమి=మా కేమి చేటు
గాని పాటుగాని కలిగిన నీకేమి - నీవుతలఁచిన కార్యము

చేకొని మ్రొక్కఁగఁ జేతులు గోయ
రాక గదా నిన్ను రక్షింప వలసెఁ
దప్పు గాచినవిాఁదఁ దగ దెగ్గు లెన్నఁ
జెప్పెద నొక మాటఁ జేసెద వేని 1220
నాముద్దుకూఁతుల నలినలోచనల
నీమూలమగువల నిచ్చితి నీకుఁ
బ్రేమ మిాఱఁగ వీరిఁ బెండ్లి యై వివిధ
కామోపభోగసౌఖ్యంబులఁ బొందు
మిాచన విచ్చిన నినకులాధీశ
యీచిత్తమున నున్నయంట చల్లారు
నోడక నీధైర్య మొత్తి చూచుటకు
కూడినమాట గాదని యిట్లు దన్ను
వేఁడినయాపల్కు వేఁడి యై కొఱివిఁ

వేసి తీర్చితివనుట - నీవు తలఁచినట్లు మాయాశ్రమమును
నిలిపితివనుట, ఎగ్గులు = నేరములు' చనవు = స్వాతం
త్ర్యము, నీధైర్య.....మాటగాదు=నీధైర్యమును నిర్బం
ంచి పరీక్షించుటకై చెప్పినమాటగాదు-నిజముగానే చెప్పిన
ది, వేఁడియై = వేండ్రమై, కొఱివిఁ చూడిన యట్లు=

జూడినయ ట్లైన స్రుక్కి భూభర్త 1230
యేవిధంబున నింక నీనేల గడచి
పోవ నీఁ డీపలుపోకలతపసి
తొలఁగునె నాకన్నదుస్స్వప్నఫలము
కళవళించిన ననికౌశికుఁ జూచి
నీచపిసాళియీనెలఁతల నేలి
యేచినరతికేళి నేప్రొద్దుఁ దేలి
నగుఁబాటు నగు జాలి నమిక దూలి
తగవులు వోఁ దోలి ధర్మంబు మాలి
యొలయుబాధల వీలి యొండొండ సోలి

కొఱవితోఁ గాల్చినట్లు, స్రుక్కి = విన్నై, ఈనేలక్ ఈయాశ్రమప్రదేశమును, పలుపోకలతపసి = పెక్కువిమాలై కపటమార్గముల వర్తించుమని, తొలఁగు...ఫలము నేను గన్నట్టి చెడుకలయొక్క ఫలము తొలఁగునా-తొలఁగదనుట, నీచపిసాళి = హీనమైనకటకటొంకులుగల, యేచినర కేళిక్ = అతిశయించిన మన్మథక్రీడయందు, నమ్మికదూలి విశ్వాసముచెడి, తగవులు = న్యాయములు, ఒలయం=వాసి

నొడల నూటాడునాయువు నమ్మి మూల
పడఁతులతోఁ గూడి బతిమాలి పడయు
సుమహితసామ్రాజ్యసుఖము నే నొల్ల
నమరలోకం బొల్ల నమరత్వ మొల్ల
బుద్ధి యొండొకత్రోవఁ బోవదు నాకు
వృద్ధరాజులు సన్నవిధిని బోయెదను 1290
వేయుఁ జెప్పినఁ జెప్పి విడువఁ గులంబు
నాయేలురాజ్య మైనను విడ్తుఁ గాని
యునినఁ దథాస్తు మూ కంతియ చాలు
జననాథ విడువు నీసకలరాజ్యముల
ల నేడుదీవులు నేలెడువేడ్క
ల దది మూకు మీకతన సిద్ధించె

ఱుగా, ఒడలక = దేహమున, డోటాడు=చలించుచున్నట్టి,
డయం...సుఖము = పొందునట్టి మిక్కిలి గొప్పదైన
ాజ్యభోగము, అమరత్వము = దేవత్వము, ఒండొకత్రోవ=
ఱియొకదారి - అక్రమమార్గమనుట, వృద్ధ...పోయె,
య = పూర్వులైన రాజులు ఆచరించిన మార్గమునే

వరుసఁ దోరణ గట్ట వలయ ముర్వీశ్వ
వరులఁ బంపెదము నీవలకేలివ్రేలి
ముద్ర యుంగర మిచ్చి పుచ్చుము నీకు
భద్ర మయ్యెడు మని పలికెఁ గౌశికుఁడు 1300
పలికిన నాకు మీపంపు గావింపఁ
గలుగుట మిగులభాగ్యము గాదె తల:ప
వినుతతపోరాజ్యవిఖ్యాతి నెసఁగు
మునులరాజవు నీవు మున్ను నీ వేలి
నది గాదె యీసకలావనీవలయ

వర్తించెద ననుట. తోరణగట్టవలయం = తోరణములు గట్ట
వలయంను - మాకు నీరాజ్యమంతయుం ప్రాప్తించిన మహో
త్సవమునకు సూచకముగా తోరణములు గట్టవలయంనను
ముద్రయుంగరము = నామముద్రగలయుంగరము, పంపు
ఆజ్ఞ, వినుత...విఖ్యాతిక్ = బొగడ్తకెక్కిన తపస్సుఅనె
రాజ్యముచేఁగలిగిన కీర్తిచేత - రాజ్యముచే పుష్కలవైభ
వనుభవించునట్లు పుష్కలమైన తపోవైభవమును అనుభవిం
ప్రఖ్యాతిగనుటచేత ననుట:-నీవు మునులకు రాజవు,నీరాజ్య
తపస్సు, ఇట్టినీకు నరులకు రాజైన శాకేవలభూరా
మెంతమాత్ర మని యాశయము. సకల అవనీవలయము

కా నిమ్ము నీకు నీకరకరి యేల
భూనుతం బగుమ త్తపోవనంబునను
మందార మంజరీ మంజు మరంద
నంద దిందిందిర నందనారామ
కమనీయ వికసిత కనకారవింద
కమలినీ తట లతాగార లతాంత
చిత శయ్యాతల రతిరయ గళిత

భియమున కూడుదినక చచ్చునట్టి పెట్టితనముతో సాటి
యగును. కానిమ్ము = నేను చెప్పినట్లు జరుగనిమ్ము, కరకరి =
ద్వేషము, మందార...సౌధపాళికలన్ —మందార =
కల్పవృక్షములయొక్క, మంజరీ=పూగుత్తులవలని, మంజూమ
ంద = ఇంపైన పూఁదేనెచేత, నందత్ =ఆనందించుచున్న,
ందిందిర = తుమ్మెదలుగల, నందన ఆరామ = నందన వనమం
లి, కమనీయ = సొగసైన, వికసిత = విరిసిన, కనక అర
ంద = బంగారు తామరలుగల, కమలినీ=సరస్సులయొక్క,
ట = తీరమందలి, లతాగార = తీఁగయింటియందలి,
తాంత = పువ్వులచేత, రచిత = రచింపఁబడిన, శయ్యా
ల = పడుకబట్టునందు, రతిరయ = రతికేళియొక్క ఊర
డిచేత, గళిత = జాఱినట్టి, కచభర = కొప్పుల పెంపుగల,

కచ భర సురపుర గణికా కపోల
కలిత ఘుర్మోదక కణగణ మిళిత
మలయ సమీర కోమల కంపితాగ్ర
మహిత చిత్రధ్వజ మాలా సహస్ర
సహితచింతామణిసౌధపాళికల 1270

సురపురగణికా = దేవలోక వేశ్యలయొక్క, కపోల చెక్కిళ్ళయందు, కలిత = ఒప్పుచున్న, ఘుర్మోదక = చెమట నీటియొక్క, కణగణ = కణముల సమూహముతోడ, మిళిత = కూడిన, మలయసమీర = మలయమారుతము చేత కోమల = మృదువుగా, కంపిత = ఆడింపఁబడిన, అగ్ర = మొనలుగల, మహిత = గొప్పవైన, చిత్రధ్వజ = వింతలగు టెక్కెములయొక్క, మాలాసహస్ర = వేలకొలఁది వరుసల తోడ, సహిత = కూడినట్టి, చింతామణి = చింతామణుల చేత చెక్కఁబడిన, సౌధపాళికల్ = మేడల సమూహము లందు - అనఁగా ఈలోకమందు బొగ్గడకెక్కిన సా తపో వనమంచైనను, లేక పూర్వోక్తములైన యతిమనోజ్ఞలక్షణ ములుగల దేవలోకమందలి మేడలయంచైనను ఈమాలెతల గూడి క్రీడింప నాసపడుదువేని నిన్ను బొందితోనే దే లోకమునకు పంపెదననుట - దేవలోకము నందవననమం

నందంద డెందంబునందు నెయ్యంబు
పొందొంద నీయిందుముఖులతో గూడి
వేడుక సలిపెద వేని నీ బొంది
కోడనే నిన్ను నింద్రునిపురి కనుతు
నీఖీతి నీమేర కింతకు మున్ను
సాక్షి మీతండ్రి త్రిశంకుభూనాథుఁ

కల్పవృక్షముల పూఁదేనెలుగ్రోలి తుమ్మెద లానందించుచుండు
నియం, అట్టి యింపైన వనమున బంగారు తామరలు
గూచెడి సరస్సుగట్టునందలి తీఁగయిండ్లలో పూవుసెజ్జలపై,
వవేశ్యలు కొప్పువీడునట్లు నిబ్బరముగారతిక్రీడ సలుపు
చే వారి చెక్కిళ్లను గ్రమ్మిన చెమ్మట బొట్లతోఁ గలసి
ందమారుత మతిభోగ్యమై వీచుచుండునని యం, అట్లాగాలి
వఁగా నందలి మేడలపైని గట్టఁబడిన వింతవింతల టెక్కెము
ల్లలాడుచుండు ననియం, ఇట్టి నిరతిశయమనోజ్ఞ లక్షణము
తోఁ గూడిన యామేడలయందుఁ గ్రీడింపఁ గోరినను
ను అట్లే గావింతు ననియం భావము. ఈమేరకు=ఈకొలఁ
- ఇట్లు బొండితో దేవలోకమున కంపు నంతవట్టునకు,
తండ్రి సాక్షి = అనఁగా మీతండ్రి త్రిశంకుని ఇట్టి
ందితో దేవలోకమున కంపియుంన్నానుగాన ఇదియె

డనిన నజ్జననాథుఁ డమ్ముని కనియెఁ
గనుఁగొని నీపెంపు గణుతింప నరిది
తెలిసి చూడఁగఁ దల్లిఁ దెగ నమ్మి దాసిఁ
బిలిచి [1]పా లిచ్చినప్రియము చింతింప 1280
నలయల్పసుఖమున కై పాలవంటి
కులము మూలగఁ జేసి కొని మను చుంట
చలదళపల్లవాంచలమున వ్రేలు
జలకణభాతి సాశ్చర్యంబు గాఁగ

నిన్నును అట్లు పంపఁగలననుటకు నిదర్శనము అనుట, పెంపు=
గొప్పతనము, తల్లి...మనుచుంట = పాలవలె నిర్మలమైన
గొప్పకులమును అతి నీచముగాచేసికొని మాలెతలతో
యల్పసుఖము లనుభవించుట చూడఁగా బిడ్డకు దానినిక
తల్లిని తుదమొట్ట అమ్మివేసి దాదినిపెట్టి పాలిచ్చిపెంచిన
ప్రేమముతో సాటియే యగుననుట. మూలగఁ =మూలకులవ
వలె అతినీచముగా, మనుచుంట = బ్రతుకుచుండుట, చ
దళ పల్లవాంచలమునఁ = మట్టిచిగురు కొనయందు, జ
కణభాతి = నీటిబొట్టు విధమున - అనఁగా, అంతనశ

---

1 పాలించిన

నొడల నూటాడునాయువు నమ్మి మూల
పడఁతులతోఁ గూడి బతిమాలి పడయు
సుమహితసామ్రాజ్యసుఖము నే నొల్ల
నమరలోకం బొల్ల నమరత్వ మొల్ల
బుద్ధి యొండొకత్రోవఁ బోవదు నాకు
వృద్ధరాజులు సన్నవిధిని బోయెదను 1290
వేయుఁ జెప్పినఁ జెప్పి విడువఁ గులంబు
నాయేలురాజ్య మైనను విడ్తుఁ గాని
యునినఁ దథాస్తు మూ కంతియ చాలు
జననాథ విడువు నీసకలరాజ్యముల
ల నేడుదీవులు నేలెడువేడ్క
ల దది మూకు మీకతన సిద్ధించె

ఱుగా, ఒడలక = దేహమున, డోటాడు=చలించుచున్నట్టి,
డయం...సుఖము = పొందునట్టి మిక్కిలి గొప్పదైన
ాజ్యభోగము, అమరత్వము = దేవత్వము, ఒండొకత్రోవ=
ఱియొకదారి - అక్రమమార్గమనుట, వృద్ధ...పోయె,
య = పూర్వులైన రాజులు ఆచరించిన మార్గమునే

కాననభూమికిఁ గదలి వే పోదు
మనిన గొబ్బునఁ గ్రమ్మున శ్రుపూరముల
ననయంబు జెప్పల నప్పళింపుచును
వసుధీశుపదముల వ్రాలి చిత్తమున
నెసఁగుశోకముల వా రేడ్చుచు ననిరి
వరుస నిక్ష్వాకుభూవరునాఁటనుండి
పరిణామ మెసఁగ మీపదములచెంతఁ
జల్లఁగా మహి నెల్లఁ జనవులు మీకుఁ
జెల్లఁగా నుంటిమి చెల్లఁబో వేఁడు
మది లోన నిటు దయ మాలి కుయ్యిడఁగ
వదలక యీమునివ్యాఘ్రంబు వాతఁ
బొదివి ద్రోచెదు పశుపుంజంబపోలె
మదిమది నుండి సామ్రాజ్యవైభవము

పనులుతప్పక, కాననభూమి = అరణ్యప్రదేశము, ఎల్లచ
వులు=సకల అధికారములు, చెల్లఁగా=సాఁగఁగా, చెల్లఁబో
అక్కటా, పొదలి = నిరాకరించి, మదిమది = నెమ్మ
ఈఁ ఏల తపసికిఁ ఈనేలఁ ఏలఁ అని, సంధి-
భూమిని ఏలుటకై ఋషికియ్య నేల, వెక్కుఱు = వి

పోనేల విపినభూములకేఁగ నేల
యీ నేల తపసికి నీ నేల నేలఁ 1380
గడఁగి పేరడవులఁ గాయ పం డేఁటి
కుడిచి వర్తించు పెక్కుతాపసులకుఁ
బొడలకళాసంబొ బూతిబొక్కణమొ
జడలొ రుద్రాక్షలో సంపద లేల
తొలుత వేఁదుఱు గన్న దుష్టమర్కటము
సొలువక భూతంబు సోఁకినరీతిఁ
జెనఁటి మూర్ఖున కిట్టి సిరి వచ్చె నింకఁ
జెనకి యెవ్వారి నేమి సేయునో రేఁగి
గజిబిజి నొంది యిక్కడఁ దల్లి లేని
ప్రజల మై బాములఁ బడఁజాల మేము 1390
వత్తుము విరా వెంట నల దంటిరేని

మైన, పొడల కళాసంబొ = వ్యాఘ్రచర్మమో, బూతి బొక్కణమొ = విభూది సంచియో, వేఁదుఱు = పిచ్చి, తొలుత...రీతిఁ = మొదటనే పిచ్చిపట్టిన చెడుకోఁతిని దయ్యము ఆవేశించినట్లు, చెనఁకి=ముట్టి, గజిబిజి=తబ్బిబ్బు, తల్లిలేని ప్రజలము = తల్లిలేని బిడ్డలము, బాములఁ =

నీరా ప్రమును నిన్ను నీటు గావింతుఁ
గాదేని యీయిఱుకటములు మాని
లేదు బొంకితి నని లెమ్మను నంత
మునిశాపభయమున మునిఁగి యొం డాడ
మొనయక యూఁగొట్టి మ్రొక్కుచు నున్న
సారవర్తను హరిశ్చంద్రునిఁ గదిసి
ధీరతఁ జంద్రమతీదేవి వలికె 1320
నిలలోనఁ గౌశికునింద్ర జాలంబు
వలకు లోనైతిమి వసుధాతలేంద్ర
గొనకొని వడిఁబెట్టుకోకచందమునఁ
బని లేనినెఱుసులు వట్టఁ దొడంగె

కిపుడు = ఇంత కింతలోనే, ఇఱుకటములు = సంకటములు
కులము చెఱుపుకొనరాదు మాలెతలతోఁ గూడరాదు రాజ్
మును బోఁగొట్టుకొనరాదు అనెడి నిర్బంధములను, ఇంద్ర
జాలంబు వలకు = ఇంద్రజాలమనెడి వలకు, వడిఁబెట్టుకో
చందమున = మెలి పెట్టిన కట్టుకోకవిధమున - బిగువై
నేఁతయు పురివిండఁ గలచీర కట్టుకొనఁగా లేనిపోనిచీఁదఱి
బెట్టునట్లు, పనిలేని నేరములు = ప్రయోజనమూ లేని వ

సేవింపుఁ డీతని స్థిరబుద్ధి మీఁకు
భావింప నిహామును బరమును గల్గు
వలవనిఱవ్వ నెవ్వారి నేమి సేసె
నలిగి యమ్మునిచంద్రుఁ డదియును గాక
నాఁకలి ఘన మైన నదరి సింహాంబు
మేఁకలఁ బొరిపుచ్చి మెస గునే యటీయు 140
నడిగినఁ బ్రాణంబు లైన నిచ్చుటయు
నొడివి క్రమ్మఱిఁ దప్ప నొడువ కుండుటయు
శర ణన్నఁ గాచుట శత్రువు నైనఁ
గర మొప్ప మర్కొ లాగతవ ర్తనంబు

ఱవ్వ్ = అక్క ఱ లేని రచ్చతో, అమ్మని చంద్రుఁడు అలిగి వలవనిఱవ్వఁ బెట్టుకొని యెవ్వరి నేమిసేసెననుట. ఒక వేళ నతఁడు అలిగి ఱవ్వఁ బెట్టుకొనునేని సింహము ఎంత యాఁకలి గొన్నను మేఁకలను జంసి తినట్లు తనఱవ్వ మీఁబోఁటి వారితోఁ బెట్టుకొనఁడు సుఁడీయని యర్థము. పొరిపుచ్చి = చంపి, నొడివి...కుండుటయుం = మాటచెప్పి మరల నది తప్పిపోవునట్లు చెప్పుట. మర్కొ...వ ర్తనంబు = నాకులము నుండి పరంపరగా వచ్చుచున్నట్టి నడవడి, సరకు సేయందునే

యష్టభోగైశ్వర్య యది మీకుఁ గలుగు
నిష్ట మేర్పడ దాన మిచ్చిన ననుచు
ధారుణీపతి గాధితనయుహస్తమున
దార వోసిన జలధారకు మున్నె 1340
తొరిఁగెఁ బువ్వులవాన తోడనే మ్రోసె
సురదుందుభులు మునిస్తుతులుఁ జెలంగె
గెలిచె వసిష్ఠుఁ డంకిలి లే దటంచు
వలనొప్ప నాకాశవాణి భాషించె
నావేళఁ గౌశికుఁ డాహరిశ్చంద్రు
దీవించి నేఁ డింకఁ దీఱిదు మీకుఁ
బోయి వచ్చెద నెల్లిప్రొద్దున ననుచుఁ
బోయెు భూవిభుఁడును బురి కేఁగె నంత
మఱునాఁడు సంధ్యాదిమహితకర్మములు
డెఱఁ గొప్ప వేవేగ దీర్చి కౌశికుఁడు 135
బహుశిష్య గణములు బలసి తక్ గొల్వఁ

పాషాణాదులైన ఎనిమిదిభోగములతోఁ గూడినయేలుబ

అంకిలి = అడ్డ, కుహకబుద్ధులు = కుచ్చితపు ఆలోచనల

గుహాక బుద్ధులను దా గుణింపించు కొనుచు
వడి నయోధ్యకుఁ జని వనజా ప్తకులునిఁ
బొడగని దీనింపఁ బొడమినభీతి
వడఁకుచు నెదురుగా వచ్చి యారాజు
పుడమిఁ జాఁగిలి మ్రొక్కి పూజ లొనర్చి
కొని వచ్చి తనపెద్దగొలువున రుచులు
నన లొత్తుసింహాసనంబున నునిచి
దొరల భృత్యుల నమాత్యులను రప్పించి
యరుదార వారితో నంతయుఁ జెప్పె 130
నాకు మీకును భువనములకుఁ బూజ్యుఁ
డీకౌశికుఁడు భ క్తి నిమ్మునిచంద్ర
చరణాంబుజములు నిచ్చలును సేవించి
పరిణామ మెసఁగ మీపనులమై బ్రతుకుఁ
డేను బుత్రుండు నీయింతియుఁ గూడి

గుణింపించుకొనుచు = వల్లెవేసికొనుచు, రుచులు = కాం
తులు, ననలొత్తు = ఊప్పతిల్లుచున్న, నిచ్చలును = యథే
ష్టముగా, పరిణామము = అభివృద్ధి, పనులమైక్ = మీమీ

కాననభూమికిఁ గదలి వే పోదు
మనిన గొబ్బునఁ గ్రమ్మున శ్రుపూరముల
ననయంబు జెప్పల నప్పళింపుచును
వసుధీశుపదముల వ్రాలి చిత్తమున
నెసఁగుశోకముల వా రేడ్చుచు ననిరి
వరుస నిక్ష్వాకుభూవరునాఁటనుండి
పరిణామ మెసఁగ మీపదములచెంతఁ
జల్లఁగా మహి నెల్లఁ జనవులు మీకుఁ
జెల్లఁగా నుంటిమి చెల్లఁబో వేఁడు
మది లోన నిటు దయ మాలి కుయ్యిడఁగ
వదలక యీమునివ్యాఘ్రంబు వాతఁ
బొదివి ద్రోచెదు పశుపుంజంబపోలె
మదిమది నుండి సామ్రాజ్యవైభవము

పనులుతప్పక, కాననభూమి = అరణ్యప్రదేశము, ఎల్లచ
వులు=సకల అధికారములు, చెల్లఁగా=సాఁగఁగా, చెల్లఁబో
అక్కటా, పొదలి = నిరాకరించి, మదిమది = నెమ్మ
ఈఁ ఏల తపసికిఁ ఈనేలఁ ఏలఁ అని, సంధి-
భూమిని ఏలుటకై ఋషికియ్య నేల, వెక్కుఱు = వి

పోనేల విపినభూములకేఁగ నేల
యీ నేల తపసికి నీ నేల నేలఁ 1380
గడఁగి పేరడవులఁ గాయ పం డేఁటి
కుడిచి వర్తించు పెక్కుతాపసులకుఁ
బొడలకళాసంబొ బూతిబొక్కణమొ
జడలొ రుద్రాక్షలో సంపద లేల
తొలుత వేఁదుఱు గన్న దుష్టమర్కటము
సొలువక భూతంబు సోఁకినరీతిఁ
జెనఁటి మూర్ఖున కిట్టి సిరి వచ్చె నింకఁ
జెనకి యెవ్వారి నేమి సేయునో రేఁగి
గజిబిజి నొంది యిక్కడఁ దల్లి లేని
ప్రజల మై బాములఁ బడఁజాల మేము 1390
వత్తుము విరా వెంట నల దంటిరేని

మైన, పొడల కళాసంబొ = వ్యాఘ్రచర్మమో, బూతి బొక్కణమొ = విభూది సంచియో, వేఁదుఱు = పిచ్చి, తొలుత...రీతిఁ = మొదటనే పిచ్చిపట్టిన చెడుకోఁతిని దయ్యము ఆవేశించినట్లు, చెనఁకి=ముట్టి, గజిబిజి=తబ్బిబ్బు, తల్లిలేని ప్రజలము = తల్లిలేని బిడ్డలము, బాములఁ =

చత్తుము మీపాదజలజంబు లాన
యనిన హరిశ్చంద్రుఁ డాపురజనులఁ
గనుఁగొని మది నిర్వికారుఁ డై పలికె
ఘనపుణ్యుఁ డై నయాగాధేయు పెంపు
విని యెఱుంగనియవివేకుల మిమ్ముఁ
గనుకనిఁ దెలుప శక్యము గాదు నాకుఁ
గనలుశూలమునఁ జంద్రకళయును దాఁచి
మునివేషమున నున్నముక్కంటి యితఁడు
కినుక మై నిమ్మునికేసరి యిపుడు 1400
కనుఁగవ నునుఁగెంపు గదుర నొక్కింతఁ
గనుఁగొన నొక్కటఁ గమరు లోకమ్ము
లెదిరి యొడ్డారింప నెవ్వరివశము
బ్రదికెద రేని దుర్భాషలు మాని

బాధలను, పెంపు = అతిశయము, కనుకనిక్ = శీఘ్రముగా, కనలు = వెలుఁగుచుండెడి, శూలమును చంద్రకళయంను లేనిశివుఁ డితఁడనుట, నునుఁగెంపు = నిద్దమైనయొఱుపు - ఆనఁగాకోపము, ఒక్కటక్ కమరుక్ = ఒక్కసారినే కాలిపోవును, ఒడ్డారింపక్ = మాఱు పన్నుటకు, వలవని

మరయుట గాదు మహాదేవునాన'
యనిన హరిశ్చంద్రుఁ డత్తపోధనుని
గనుఁగొని వెఱచుచుఁ గడుభక్తిఁ దాల్మి 1470
వదలక తత్పాదవనజముల్ నుదురు
గదియఁ జాఁగిలి మ్రొక్కి కరములు మోడ్చి
'దాసుఁ డే మైనను దప్పుఁ జేసినను
వ్రేసి కారించుట విహితంబు గాదు
ఖోప మేటికి మునికుంజర నీకు
రూపించి కొమ్మని ప్రోవు గాఁ బోయ
ధనము లే దని గాని తడవునఁ గొన్ని
దినములు సైరింపు తీర్తు నీఋణము

తీసికొనుమని, ప్రోవుగా=రాశిగా, తడవునక్ = ఆలస్యమున, తప్ప...కాకలేదు = ఆడితప్పినయెడల పెనుపుతప్పిపోవుటే కాని మఱేమియుఁ లేదనుట, చిక్కులు వెట్టక్ =మిమ్ము చిక్కులలోఁ బెట్టను. లేదని చెప్పక్ = ఇచ్చుటలేదనియుఁ చెప్పను. కాదని...దుయ్యకుము=అట్లు చేయంట గూడదని ముక్కుఁ ద్రాటితో కాలునుదూర్చికట్టకుము-పశువులను ముకుఁద్రాటితో కాలునుదూర్చి బంధించునట్లు నన్ను మిక్కిలియుఁ గష్టపెట్ట

సరకు సేయుదునె యీసామ్రాజ్యపదవి
మెరమెరపా టేల మీకుఁ జిత్తముల
నిర వొంద మీరు మీయిండ్లనే యుండి
గురుబుద్ధి నామేలుఁ గోరుండు చాలు
నని వార లందఱి నడ లాఱుఁ బలికి
తనదేవియును దానుఁ దనతనూజుండు 1420
మునినాథునకు భక్తి మ్రొక్కి 'యే నింకఁ
బనివినియెద' నన్నఁ బకపక నవ్వి
'యవని కింతకు రాజ నై యున్ననాకు
నవిరళగతిఁ బూన నర్ఘంబు గాక
మకర కుండల హార మంజీర వలయ

...పదవి = ఈసామ్రాజ్యపదవిని లక్ష్యపెట్టి ఇందులకై ఆడినమాట తప్పుదునాయనుట, మెరమెరపాటు = ఆఱిట, ఇరవొందక = నిలుకడఁగా, గురుబుద్ధిక = గొప్పమతితో, అడలు ఆఱిక = దుఃఖము ఉపశమించునట్లు, పనివిని యెదక = పోయెదను, అవిరళగతిక = దట్టమైనవిధమున-దృఢప్రకారముగాననుట, మకరకుండల= మొసలివాయొంట్లు, మంజీర = అందెలు, అంగదములు = పురులు, మోమునఁ

దెఱఁ గొండు లే కున్నఁ దెఱవయు నేను
జెఱ నుండి యైనను సెలవు దీర్చెదము'
నావుడు నగు నని నరలోకనాథు
దీవించి చనిచని తిరిగి యే తెంచి
'మగుడి పోవఁగఁ దోఁచె మా కొక్కబుద్ధి
జగదీశ లేమికిఁ జాలక నీవు
కూడినధన మెల్లఁ గూటివెచ్చంబు
వాడిన మఱి యెట్లు వచ్చు మాధనము 1500
చదరంబుగా దిద్దుజాడఁ గైకొనక
తుదిఁ బోయి వడిఁబెట్టు దొసఁ గగునను చుఁ

గడువునకు, తెఱఁగుఁగుఁడుఁక = అప్పుతీర్చుటకు వేఱొక్క విధమైనను, చెఱుక = నిర్బంధమునందు - దాస్యము చేసియైన ననుట, లేమికిఁ = లేమిడికి, చాలక = తాళలేక, కూటివెచ్చంబు వాడిన = కూటికిఁగాను వెచ్చము సేసికొన్నయెడల, చదరం బుగాఁ = కొఱఁతలేక నేర్పుగా - యుక్తముగా, దిద్దుజాడఁ గైకొనక = నిన్ను వెచ్చింపకుండ నట్లు దిద్దుపాటు చేయు పద్ధతిని ఆవలఁ బిఁపసియెడల, తుదిఁబోయి = కడపట, వడిఁబెట్టుదొసఁగ గను = పురిపెట్టుకొన్నట్టి కీడగును, తొడిఁబడకుండఁ -

దనశిష్యగణములోఁ దనకన్న మూర్ఖు
ననలసన్నిభతేజు నత్యంతకుటిలుఁ
గ్రూరుని నక్షత్రకుం డనువానిఁ
జేర రమ్మని పిల్చి చెవిఁ గొన్నిఁ జెప్పి
'యలయక నీవు మాయందులభక్తి
చెలయంగ నీరాజు వెసువెంటఁ దగిలి
దొరికినధన మెల్లఁ దొడిఁబడకుండ
నరవీస మాది గా నప్పుడే కొనుచు 1510
నాఁకట క్రుక్కించి యలఁత సొక్కించి
వ్యాకుల మొందించి వ్యథలఁ గుందించి
మానంబుఁ దప్పించి మనసు నొప్పించి
దీనత రప్పించి దిగులు దెప్పించి
దినములు ముప్పది దీఱునంతకును
గనలుచుఁ దరువుండి కడమ గాకుండ
ధనము 'తె' మ్మని పల్కి ధరణీశుఁ జూచి

తొట్రుపడినట్లు = చలింపనట్లు, కనలుచు = మండిపడుచు,
తరువుడుండి = ఇయ్యవలసిన ధనాదికము నిమ్మనిచేయం

'జనసాథ నీతోడఁ జనుదెంచు నితఁడు
సోమ కోర్వ్యంగ లేఁడు సుకుమారమూర్తి
నామాఱుఁగా జూచి నయమునఁ బ్రోచి
నవసిన నలసిన నడవ లే కున్న
సవరించికొని పోవఁ జనుఁ గృప మీర'
లని యప్పగించుచు నట వోయి యుగుడఁ
జనుదెంచి మునిపతి జనిపతి కనియె
'వినుము నీ కొకమాట వివరంబు గాను
మునుపె చెప్పక యున్న మోస మా మీఁదఁ
దెరలక నీవు మా దేశంబులోనఁ
దిరుగుచు నూరూర దీనత దోఁపఁ
బ్రజల నిమ్ముల వేఁడి పడసినధనము
నిజముగాఁ బోఁకయు నీకు మే మిమ్ము
చెడిపోక మామాటఁ జేసి యామాల
పడఁతులఁ బెండ్లి యై బ్రతుకు మిం కైన'
ననిన హరిశ్చంద్రుఁ డామునిచంద్రుఁ

నిర్బంధము, సోమకుఁ = శ్రమమునకు, నవసిఁ = కృశించి

గనుఁగొని ధైర్యంబు గలఁగక పలికె
'దేవసీమలకు భూదేవసీమలకు
భావింపఁ దొల్లి యేపని లేదు మీకుఁ
గావున నేలాగొ కడమ లే కుండ
మీవిత్త మిచ్చెద మీ ప్రజ నడుగ
నీచభామల నొల్ల నీరాజ్య మెల్లఁ
ద్రోచి పో ని మ్మింకఁ దుకతుక మూని' 1540
సావుడు నమ్మునినాథుఁ డారాజు
భావశుద్ధికి మెచ్చి బాపురే యనుచు
నురవడి మగుడి యయోధ్యకు వచ్చి

నను, పోఁకయం = పోఁకంతమాత్రమైనను, దేవసీమలు = దేవతలకంకితము సేసినమాన్యములు, భూదేవసీమలు = బ్రాహ్మణమాన్యములు, ఏపనిలేదు మీకు = ఆమాన్యములతో మీకేమియుఁబనిలేదు - అవితప్పకక్కిన వెల్లమాత్రమె మీసొంతమనుట, కడమ = కొఱఁత - మిగులు, తుకతుక = తపించుట యందగుధ్వన్యనుకరణము - తుకతుక తపింపక మమ్ముఁ ద్రోచి పోనిమ్మనుట, భావశుద్ధి = మనస్సునియొక్క నిర్మలత్వమునకు, బాపురే=సెబాసు, పరిపాటి = క్రమము,

పరిపాటి దప్పక ప్రజలఁ బాలింప
వలను మీఱినమంత్రివరుల ఁగొపించి
కలయఁ బౌరులు గువ్వకరిగొని దూఱఁ
దలవంచుకొని వీడు దడయక వెడలి
వెలయ నదృశ్యఁ డై విభునివెన్వెంట
నింతింతఁ జనుచు వా రేఁగెడిత్రోవ
నంతంత శిలలు మహాకంటకములు 1550
వుట్టలు గుట్టలు వొదలునీరములు
ఘట్టంబులును బెక్కు గల్పించి మఱియు
వెలిరుంటగతిఁ బేర్చువేసవియొండ
నొలయువేఁడిమికి నత్యుష్ణంబు నెఱపి
యవిరళగతి నాకు లల్లాడ కుండఁ

వలను = నేర్పు, ఒప్పించి = ఒప్పగించి, కలయఁ = అంత టను, పౌరులు = పట్టణజనులు, గువ్వకరిగొని = చుట్టుకొని, వెనువెంట = వెనుక వెనుక నే, కంటకములు = ముండ్లు, పొదలు ఈఁగములు = పెరుఁగుచున్న పొదరిండ్లు, ఒలయం... నెఱపి = వేసవికాలమండలి యొండచే వ్యాపించువేఁడిమి కన్న మిక్కుటమైనయాపాయవిరి కలిగించి, అవిరళగతిఁ =

బవనసంచార మేర్పడ మట్టుపఱిచి
మడువుల నున్న నిర్మలసలిలంబు
లెడపక యే కొంకు లింకి పోఁజేసి
యాఁకటివేళల నలసి యే మైనఁ
జేకొని భక్షింపఁ జేఁదు గావించి
తెరువులు దొలఁగించి ధృతులు గీడ్పఱిచి
పరువుల నలయించి భయ మొదవించి
నడపుల సొలయించి నయము దూలించి
తడఁబడ రెట్టించి దప్పిఁ బుట్టించి
కైకొని మది నింతకనికరం బైన
లేక కారించె నీలీలల నఘుడు
వీడినక్రొమ్ముడివిరులనెత్తావిఁ

దట్టమైన విధమున, ఆకులు...మట్టుపఱిచి = ఆకులుకూడఁ గదలకుండునట్లుగా గాలిని వీవకుండ నడఁచి, ఎడపక = ఎడ పడక, కొంకులు=నీళ్లుండెడుపట్టులు, తెరువులుతొలఁగించి= దారులుతప్పించి, ధృతులుగీడ్పఱిచి = ధైర్యములుచెఱిపి, నయము = మెత్తన - సౌకుమార్యము, కారించెన్ = బాధ పెట్టెను. క్రొమ్ముడివిరులనెత్తావిన్ = కొప్పునందలి

దెఱఁ గొండు లే కున్నఁ దెఱవయు నేను
జెఱ నుండి యైనను సెలవు దీర్చెదము'
నావుడు నగు నని నరలోకనాథు
దీవించి చనిచని తిరిగి యే తెంచి
'మగుడి పోవఁగఁ దోఁచె మా కొక్కబుద్ధి
జగదీశ లేమికిఁ జాలక నీవు
కూడినధన మెల్లఁ గూటివెచ్చంబు
వాడిన మఱి యెట్లు వచ్చు మాధనము 1500
చదరంబుగా దిద్దుజాడఁ గైకొనక
తుదిఁ బోయి వడిఁబెట్టు దొసఁ గగునను చుఁ

గడువునకు, తెఱఁగుఁగుఁడుఁక = అప్పుతీర్చుటకు వేఱొక్క విధమైనను, చెఱుక = నిర్బంధమునందు - దాస్యము చేసియైన ననుట, లేమికిఁ = లేమిడికి, చాలక = తాళలేక, కూటివెచ్చంబు వాడిన = కూటికిఁగాను వెచ్చము సేసికొన్నయెడల, చదరం బుగాఁ = కొఱఁతలేక నేర్పుగా - యుక్తముగా, దిద్దుజాడఁ గైకొనక = నిన్ను వెచ్చింపకుండ నట్లు దిద్దుపాటు చేయు పద్ధతిని ఆవలఁ బిఁపసియెడల, తుదిఁబోయి = కడపట, వడిఁబెట్టుదొసఁగ గను = పురిపెట్టుకొన్నట్టి కీడగును, తొడిఁబడకుండఁ -

లఱుగక వెసఁ గ్రక్కునట్టిచందమునఁ
బలుమాఱుఁ గ్రస్తమైడి బాష్పబిందువులు
వలుఁదచన్నులమీఁద వాన లై తొరుఁగ 1580
నురిఁ బడి తూఁగాడు చున్నసారంగి
కరణి జాఱినవీవి గదియ డాకేల
నొదుఱుచు నందను నొకచేతఁ బట్టి
పద నింకి బీఁటలు వాఱుకెమ్మోవిఁ
దడుపుచు నున్నత స్తనభారమునకు
నడు మోర్వ దనుభీతి నడవదో యనఁగ
నడు గెత్త కున్న ప్రియాంగనఁ జూచి

చేఁపలు మత్స్యములను క్రింగి అఱుగనందున వానిని వెడలఁ గ్రక్కునట్లు అనుట - ఇచట మీనములకును కన్నులకును మెఱుఁగుమత్స్యములకును బాష్పబిందువులకును సామ్యము తెలియంనది. సారంగి = ఆఁడుజింక, నీవి = పోఁకముడి, ఒదుఱుచు = పొదుఱుచు, పదను ఇంకి=కడితీసిపోయి, బీఁటలు వాఱు కెమ్మోవి=పగిఱ్ఱుపాఱు ఎఱ్ఱనిపెదవి, ఉన్నత స్తన... నడుగెత్తకున్న-చంద్రమతి యడుగెత్తి పెట్టఁజాలకుండుటను జూడఁగా పొడవులైన చన్నులబరువునకు తననడుము తాళ

పుడమిజేఁ డాత్మలోఁ బురపురఁ బొక్కి
'మును సౌధసోపానముల నెక్కి లేని
వనజాక్షి యెల్లి క్కెక్కి వరుస శైలములు
పటికంపురాకట్టుపై నెక్కి సలయు
కుటిలకుంతలి యెట్లు గుట్టలు గడచె
ననువొంద రత్న దేహాళి దాఁట నలఁగు
ఘనకుచ యేరీతిఁ గడచె ఘట్టములు
కేళివనంబులఁ గ్రీడింప బడలు
లోలాక్షి యడవులలో నెట్లు మెలఁగెఁ
జిలుక నక్కునఁ బెట్టఁ జెక్కు సెమర్చు
నెలనాగ నందను నెట్లెత్తి తెచ్చె

బాలదని భయపడి నడవకున్నదో యనునట్లు తోఁచెననుట-
బడలిక చేత నడవలేకుంటకు స్తనభారమే నట్లుండుటగా
ఊహ్యోక్తి, సౌధసోపానములు=మేడమెట్లు, పటికంపురా
కట్టుపైక్=పటికపురాళ్లచేఁ గట్టఁబడిన నేలమీఁద, గుట్టలు =
చిన్నదిబ్బలు, రత్నదేహాళి=మణులు చెక్కినగడప, అక్కు-
నక్=ఒడియందు, చెక్కుచెమర్చు=చెక్కులం జెమటఁగార్చు-

గనుఁగొని ధైర్యంబు గలఁగక పలికె
'దేవసీమలకు భూదేవసీమలకు
భావింపఁ దొల్లి యేపని లేదు మీకుఁ
గావున నేలాగొ కడమ లే కుండ
మీవిత్త మిచ్చెద మీ ప్రజ నడుగ
నీచభామల నొల్ల నీరాజ్య మెల్లఁ
ద్రోచి పో ని మ్మింకఁ దుకతుక మూని' 1540
సావుడు నమ్మునినాథుఁ డారాజు
భావశుద్ధికి మెచ్చి బాపురే యనుచు
నురవడి మగుడి యయోధ్యకు వచ్చి

నను, పోఁకయం = పోఁకంతమాత్రమైనను, దేవసీమలు = దేవతలకంకితము సేసినమాన్యములు, భూదేవసీమలు = బ్రాహ్మణమాన్యములు, ఏపనిలేదు మీకు = ఆమాన్యములతో మీకేమియుఁబనిలేదు - అవితప్పకక్కిన వెల్లమాత్రమె మీసొంతమనుట, కడమ = కొఱఁత - మిగులు, తుకతుక = తపించుట యందగుధ్వన్యనుకరణము - తుకతుక తపింపక మమ్ముఁ ద్రోచి పోనిమ్మనుట, భావశుద్ధి = మనస్సునియొక్క నిర్మలత్వమునకు, బాపురే=సెబాసు, పరిపాటి = క్రమము,

పటుమాయ విధిఁ బట్టి మలకలఁబెట్టు' 1610
నని తలపోయుచు నా లేమఁ గదిసి
యనునయించుచు నిజహ సంబుచేత
నెలమిమై నూతఁగా నిచ్చి పుత్రకుని
వలమూఁపుపై నిడి వసుమతీనాథుఁ
డటు చనుచుండ మిథ్యాపథిశ్రాంతి
నటియించి సోలుచు నక్షత్రకుండు
గుది ద్రోచినట్లు హా గురునాథ యనుచుఁ
జదికిలంబడి హరిశ్చంద్రుతో ననియెఁ
'బొగిలె నంగంబులు వొక్కెఁ బాదములు
నొగిలె నెమ్ములు చాల నొచ్చె మస్తకము 1620
కన్నులఁ జీఁకట్లు గవిసె జిహ్మనుచు
నున్నవి వీను లె ట్లోర్వంగ వచ్చు
నొదవినకరుణమై నొక మ్రానినీడఁ
గదియించి ప్రాణముల్ గావు' నావుడును

బెట్టు = చిక్కులఁబెట్టును, మిథ్యాపరిశ్రాంతి = లేనిబడలిక, గుదిత్రోసినట్లు=కాళ్లుకట్టితోసినట్లు, పొగిలెఁ=మంటలెత్తెను, నొగిలెఁ=నొచ్చెను, వగచి=విచారించి, పరిశ్రాంతి = మారా

బవనసంచార మేర్పడ మట్టుపఱిచి
మడువుల నున్న నిర్మలసలిలంబు
లెడపక యే కొంకు లింకి పోఁజేసి
యాఁకటివేళల నలసి యే మైనఁ
జేకొని భక్షింపఁ జేఁదు గావించి
తెరువులు దొలఁగించి ధృతులు గీడ్పఱిచి
పరువుల నలయించి భయ మొదవించి
నడపుల సొలయించి నయము దూలించి
తడఁబడ రెట్టించి దప్పిఁ బుట్టించి
కైకొని మది నింతకనికరం బైన
లేక కారించె నీలీలల నఘుడు
వీడినక్రొమ్ముడివిరులనెత్తావిఁ

దట్టమైన విధమున, ఆకులు...మట్టుపఱిచి = ఆకులుకూడఁ గదలకుండునట్లుగా గాలిని వీవకుండ నడఁచి, ఎడపక = ఎడ పడక, కొంకులు=నీళ్లుండెడుపట్టులు, తెరువులుతొలఁగించి= దారులుతప్పించి, ధృతులుగీడ్పఱిచి = ధైర్యములుచెఱిపి, నయము = మెత్తన - సౌకుమార్యము, కారించెన్ = బాధ పెట్టెను. క్రొమ్ముడివిరులనెత్తావిన్ = కొప్పునందలి

గూడి జొమ్మని మ్రొ్రాయుకొదమదేఁటులకు
నులికి ముఖాంభోజ మోరగాఁ ద్రిప్పి
మలఁగఁ బోయిన నీలమణులు నా మెఱయు 1570
కురులు దీఁగెలు వట్టికొనిన మొమ్మునుచుఁ
గరపల్లవము సాఁప కలగొన రేఁగి
కడుఁదురు లదరంటఁ గఱవ విభ్రాంతి
పడఁకుచు వీవఁగాఁ బయ్యెదకొంగు
దాసినకంపలు దగిలినఁ దొలఁగఁ
దీసి రానేరక దీనత నొంది

మెఱుఁగుముత్యంబుల మ్రింగమొనమ్ము

భూవుల మంచివాసనచేత, కొదమతేఁటులకున్ = తేఁటి పిల్లలకు, మలఁగఁబోయిన = మోము ఓరగాత్రిప్పుకొని కురలఁ జూడఁగా, కరపల్లవము = చిగురువంటిచేయి, కలఁగొనన్ = చొల్లచెదరుగా, కడుఁదురులు = కందిరీఁగలు, అదరంటన్ = మిక్కిలి యదరునట్లుగా, వడఁకు...కొంగు = పడఁకుచుఁ బయ్యెదకొంగును వీవఁగాన్' అని యన్వయము- కుఁదురీఁగలు తొలఁగిపోవునట్లు పైఁటకొంగును విసరు నఁగా ననుట, దాసిన కంపలు=దగ్గఱిగానున్న మొండ్ల పలు, తొలఁగఁదీసి=విడిపించుకొని, అఱుగక = జీర్ణింపక-

లఱుగక వెసఁ గ్రక్కునట్టిచందమునఁ
బలుమాఱుఁ గ్రస్తమైడి బాష్పబిందువులు
వలుఁదచన్నులమీఁద వాన లై తొరుఁగ 1580
నురిఁ బడి తూఁగాడు చున్నసారంగి
కరణి జాఱినవీవి గదియ డాకేల
నొదుఱుచు నందను నొకచేతఁ బట్టి
పద నింకి బీఁటలు వాఱుకెమ్మోవిఁ
దడుపుచు నున్నత స్తనభారమునకు
నడు మోర్వ దనుభీతి నడవదో యనఁగ
నడు గెత్త కున్న ప్రియాంగనఁ జూచి

చేఁపలు మత్స్యములను క్రింగి అఱుగనందున వానిని వెడలఁ గ్రక్కునట్లు అనుట - ఇచట మీనములకును కన్నులకును మెఱుఁగుమత్స్యములకును బాష్పబిందువులకును సామ్యము తెలియంనది. సారంగి = ఆఁడుజింక, నీవి = పోఁకముడి, ఒదుఱుచు = పొదుఱుచు, పదను ఇంకి=కడితీసిపోయి, బీఁటలు వాఱు కెమ్మోవి=పగిఱ్ఱుపాఱు ఎఱ్ఱనిపెదవి, ఉన్నత స్తన... నడుగెత్తకున్న-చంద్రమతి యడుగెత్తి పెట్టఁజాలకుండుటను జూడఁగా పొడవులైన చన్నులబరువునకు తననడుము తాళ

వింతగా జడలెల్ల ప్రేలాడ విడిచి
దొంతిబుట్టులకాయ దొడల పై నునిచి
ఘనకమండలువుఁ జెంగట నట్టు వెట్టి
తనకారుదండంబు తరువునఁ జేర్చి
నలువారుకృష్ణాజినంబుపై నడుము
నలి నిక్కఁ బద్మాసనమునఁ గూర్చుండి
కొనముక్కువిూఁదఁ జూడ్కులు సక్క నిలిపి
మునుకొని జపమాలవూస లెన్నుచును
నురునిష్ఠ నున్నట్టు లుండఁగాఁ జూచి
ధరణీశుఁ డమ్మునిదగ్గఱఁ జేర
నడచి సాష్టాంగప్రణామంబుఁ జేసి
కడుభక్తి మైఁ గరకమలముల్ మొగిచి
ముదమొప్పఁ బలికె 'నోమునిచంద్ర వేఁడి

పెద్ద, పేరులు = సరులు, బుట్టులకాయ = సొఱకాయబుట్టి, చెంగటన్ = సమీపమున, అట్టువెట్టి = అట ఒక ప్రక్కగాఁ బెట్టి, తరువునఁజేర్చి = చెట్టునకొఱిగించి, నడుమునలి నిక్కన్ =నడుముమిక్కిలి నిక్కునట్లుగా, కొనముక్కు... నిలిపి = నాసాగ్రముపైదృష్టినిలుపుట-యోగసమాధి సూచ

నద్దంబు తెర వుచ్చిన ట్లుండుదీని
ముద్దులనెమ్మోము మురిపెంబు దూలె 1600
నీఁగ పైఁ బడ జాఱునీయిందువదన
బాగైనపాపట పై బీఱువాఱె
మిటినఁ బగులునీమెలఁతచన్దోయి
పాటనబయ లయ్యెఁ పయ్యెద దొలఁగి
చిలుక వాలినఁ గందుచెలువమైదీఁగ
దళ మైనకట్టెండతాఁకున వాఁడె
నానిమి త్తంబున నారీలలామ
కీనీచదుర్దశ నిటు వేఁగ వలసె
నిట్లువ లెఁ జెలరేఁగి యొవ్వారి నైన

బడలునట్టియానుట, అద్దంబు తెరవుచ్చినట్లు=అద్దమువలుగు దీసినట్లు - దమ్ము పైనితగులకుండునట్లు గవుసెన వేయఁబడి యుండు నద్దము గవుసెనతీయఁగానే నిర్మలమై తళతళలాడు నట్లు, మురిపెంబు=సొగసు, బీఱువాఱెక=వ్యర్థమయ్యెను, మిటినక పగలు=తాఁకఁగానేవిచ్చునట్టి, పాటనబయలయ్యె=బట్ట బయలుగా పెలువడెను; పైదీఁగ = తీఁగవంటిమేను, దళమైన కట్టెండ=దట్టమైనకటికిఎండ, వేఁగక = తపింప, మలఁకలఁ

చక్రవర్తివి హరిశ్చంద్రాహ్వాయుఁడవు
తుకతుక లేక కీర్తులు మిన్ను ముట్ట
సకలరాజ్యము లొకసంయమి కిచ్చి
యొలమి నాతనికి ము న్నిచ్చితి ననుచుఁ
బలికినధనము సంపాదింపఁ బూని
నీవు నీసుతుఁడును నీవధూమణియు
నీవిధి నలమరి యేఁగుచుండఁగను
గురువాక్య మొనరింపఁ గోరి మీమీఁదఁ
దరువు వచ్చినమునితనయుఁ డిచ్చోట
నొదవినదప్పిమై నుర్వ్యిపై బడిన
నుదకంబు లరయుచు నున్నాఁడ' వనుడు
విని మనంబునఁ జాల విస్మయం బంది
మనుజేశుఁ డత్తఱి మఱియు ని ట్లనియె
'సతియు నేనును భవచ్చరణపద్మంబు

గొంటినను ట, హరిశ్చంద్రాహ్వాయుఁడు = హరిశ్చంద్రుఁడను పేరు గలవాఁడు, తుకతుక = కొందలమూ, మున్నిచ్చితి... నము = రాజ్యమంతయుం నిచ్చుటకు మునుపు నీవిచ్చినట్లు ప్పినధనమనుట, అలమరి = కొల్లఁది తప్పి, దరువు=తెరువు

భూపాలుఁ డెంతయు బుద్ధిలో వగచి
'యీపథిశ్రాంతి నేఁ డింతయుఁ దీఱఁ
బల్లేప మ్రైనను బసులయుం బైన
నుల్ల మూరఁగఁ జేర నున్నదే ప్రొద్దు
నీమునిపుత్రున కీవిధి మూఁడె
నీమహాటవిలోన నీయొడఁ బ్రొద్దు
కాలిసంకెల గాఁగఁ గాళికుఁ డితని
నీలీల వెనుకొంట నేల వుత్తెంచె'
నని మదిఁ దలపోయునాత్తేశుఁ జూచి
మున మూర సాచంద్రమతి యిట్టు లనియెఁ
'గడు దూపటిల్లె నక్షత్రకుఁ డింక
నడవ నోపఁడు సుమ్ము నరనాథచంద్ర
యొలమిమై నిచ్చట నీరాత్రి మనము
నిలుచుట గార్య్యంబు నిక్క మూహింపఁ
జయ్యన నింక నెచ్చట నైన వెదకి

యాసము, ఉల్లమూరఁగా = మనసునిండునట్లుగా-నెమ్మదిగా, చేరనున్నదే ప్రొద్దు=చేరుటకు ప్రొద్దుకలదా-లేదనుట, కాలి సంకెలవలెనాకు స్వేచ్ఛగా నుండనీని నిర్బంధముగా, దూప

పూని తపోవిఘ్నమున కిది త్రోవ
తరలాక్షు లన్న మాతల కంటగించు
నొరులు సన్నిధి నున్న నొదవు నాగ్రహము
వదలక మీరిందు వసియింపఁ వలదు
బెదరు చిత్తము నాకుఁ బిట్టి బుట్టినిన
నలినాప్తకులనాథ నాకమండలువు
జలము లల్పంబు నక్షత్రకుం డెట్లు
బ్రదుకు నీయల్పాంబుపానంబువలన
నిది బుద్ధి గాదు నీ విటు విను మింకఁ
జెలువార నిచటికిఁ జేవాటు నేలఁ
గల దొకనిర్మలకమలాకరంబు

నెక్కడ, నీవెక్కడ-పూర్వకవిప్రయోగములందు 'ఏడ'కు మాఱుగా 'ఏల' యనియే చూపట్టుచున్నది. కంటగించుకు= నొచ్చుకు. ఒరులు...నాగ్రహము=మఱియొకరు దగ్గఱ నుండిరేని నాకు అగ్రహముపుట్టును, పిట్ట బుట్టినన్=పక్షి బుట్టునని కూయఁగా, అల్పాంబుపాదంబు అల్పమైనజలమును పానముచేయంట, చేవాటునేల=చేతితో రాయి విసరివేయం నంతదూరపుచోటు, కమలాకరము=సరస్సు, అత్తటంబునన్=

పొలు పొందున త్తటంబున మహోవటము
బలసినశాఖల బయ లెల్ల గప్పి
యిరవొందు నచ్చట కిందఱఁ గొనుచు
నరిగి పథిశ్రము మంతయుఁ దీఱి
నుదకంబు గ్రోలి యాయుర్వీరుహాంబు
వదలక చేరుఁ డెవ్వరితావుఁ గాదు
చనుము నీ వచటి కీజాడగా' ననుచుఁ
జనియె నదృశ్యుఁ డై చయ్యన నంత
రవిబింబ మపరాంబురాశిలో మునిఁగె
గవఁ బాసి చక్రవాకంబులు గుందెఁ 1740
గొఱఁకులు మాని పక్షులు గూండ్లు సేరెఁ
గుఱుకులు గట్టి చీకురువాయు లడరెఁ
బొలిచి తారలు మింటఁ బొడసూపఁ దొడఁగె

దానిగట్టున, ఇరవొందుఁ = నెలకొనియుండును, ఊర్వీరు హాంబు = చెట్టు, ఎవ్వరితావుఁగాదు = అదియొక్కరిచోటును గాదు, ఈజాడఁగా = ఈచాయగా, అపరాంబురాశి = ఉత్తరసముద్రము, కవబాసి = జోడుపీడి. కొఱఁకులు = పక్షులుపైరు మేసెడిపొలములు, కుఱుకులు=గుంపులు, జిలుగు

వింతగా జడలెల్ల ప్రేలాడ విడిచి
దొంతిబుట్టులకాయ దొడల పై నునిచి
ఘనకమండలువుఁ జెంగట నట్టు వెట్టి
తనకారుదండంబు తరువునఁ జేర్చి
నలువారుకృష్ణాజినంబుపై నడుము
నలి నిక్కఁ బద్మాసనమునఁ గూర్చుండి
కొనముక్కువిూఁదఁ జూడ్కులు సక్క నిలిపి
మునుకొని జపమాలవూస లెన్నుచును
నురునిష్ఠ నున్నట్టు లుండఁగాఁ జూచి
ధరణీశుఁ డమ్మునిదగ్గఱఁ జేర
నడచి సాష్టాంగప్రణామంబుఁ జేసి
కడుభక్తి మైఁ గరకమలముల్ మొగిచి
ముదమొప్పఁ బలికె 'నోమునిచంద్ర వేఁడి

పెద్ద, పేరులు = సరులు, బుట్టులకాయ = సొఱకాయబుట్టి, చెంగటన్ = సమీపమున, అట్టువెట్టి = అట ఒక ప్రక్కగాఁ బెట్టి, తరువునఁజేర్చి = చెట్టునకొఱిగించి, నడుమునలి నిక్కన్ =నడుముమిక్కిలి నిక్కునట్లుగా, కొనముక్కు... నిలిపి = నాసాగ్రముపైదృష్టినిలుపుట-యోగసమాధి సూచ

నసహాయశూరుఁడై యరుగు చున్నంత
*వసుమతీనాథుభావంబు గలంప
ననువు విచారించి యప్పటిమాయ
దనుజుండు తనవికృతపురూపు మాని
యొలమి వసిష్ఠమునీశ్వరాకార
ములవడఁ గైకొని యధిపుకట్టెదుర
నిలిచి దీవించిన నీరజమిత్ర
కులదీపకుండును గొబ్బునఁ బొడము
ముదమున హస్తముల్ మోడ్చి ఫాలమునం
గదియించి పలికె 'నక్కట గురునాథ
యిచ్చటి కీవేళ నేమికారణము
విచ్చేసితిరి జగద్విఖ్యాతచరిత'
నావుడు 'వినవయ్య నరనాథచంద్ర
పావనసత్యసంభాషణతిలక

ఉపాయము, పావన...చరిత = పవిత్రమైన సత్యమును

* ఇది మొదలుగా 1885 వ పాదమువఱకుఁగల పాఠము పెక్కుప్రతులఁ గానిపింపదు. పద్యకావ్యములను సంస్కృతమూలమునను; లేదు.

కపటనాటకుఁ డైనకౌశికుఁ డాత్మఁ
గృప మాలి నినుఁ బట్టి కీటుకులు వెట్టి
యూలయక వడిఁ బేర్చి యదలించి గుండె
జళుకు పుట్టించి నీసకలరాజ్యంబు
గోడు గుడువఁ బుచ్చుకొని యొక జిల్లి
ద్రాడుగా మరువనిడావలఁ బెనఁచి
కొడుకు నిన్నును నాలి ఘోరాటవులకు
వెడలఁ ద్రోచినవార్త విని మదిఁ గుంది
చనుదెంచితిని హరిశ్చంద్ర నీ విట్టి
యనదచందమున ని ట్లుడవులఁ దిరుగఁ 1780
జెనఁటి యి నిన్నింతఁ జేసినగాధి
తనయుని మతోపదావాగ్ని శిఖలఁ

పలుకువారిలోమేటి వైనవాఁడా, కీటుకులు = చిక్కులు,
జళుకు = బెడరు, గోడు కుడువఁ = దుఃఖమనుభవించు
నట్లుగా, జిల్లిద్రాడుగాఁ = పురియొక్కించినత్రాడుగా,
మరువనిడావలు = మచ్చిక పడనిత్రిప్పులు - అనుభవించి;
యొఱుగని కడగండ్లు, పెనఁచి = చుట్టి - పెట్టి యనుట,
అనదచందము = అసాధునివిధము, చెనఁటి = దుష్టుఁడు,

లతి భక్తిఁ గొలిచి రే పగునంత దాఁక
నిలిచెద మీచోట నీసమీపమున
సొలపు దీఱఁగ మునిసుతునితోఁ గూడి
ఘన మైనమత్పుణ్యకర్మంబుకతన
నెనయుమాదుశ్చింత లిన్నియుఁ బాసె
మునినాథ నేఁ బోయి ముద మొప్ప జలము
గొని వచ్చు నీలోనఁ గుత్తుక మిడికి 1710
మునికుమారుఁడు దాహమునఁ జచ్చె నేని
యనఘాత్మ మఱి బ్రహ్మహత్య సిద్ధించు
నెలకొన్నకరుణమై నీకమండలువు
సలిలంబు లీ బ్రహ్మచారికిఁ బోసి
ప్రాణదానము సేయు' మనుటయు నవ్వి
క్షోణీశుతోడ నక్కుటిలాత్ముఁ డనియె
'నేకాకి నై తగు లేమిటివలన
లేక కాఱడవుల లీల నిట్లున్న
నే నేల నీ వేల నెలఁతుక యేల

కాఁడు, మిడికి = ఎండి, నెలకొన్న = స్థిరమైన, తగులు = సంబంధము, ఏమిటివలన = దేనియొడలను, నేనేల నీవేల =

జెన్నొంద ధార వోసినరాజ్య మెల్ల
దాన మిచ్చుట లేదు తప్పితి ననుచు
నేనేల నేలుదు నిలను గ్రమ్మఱఁగఁ 1800
దలకొని నామేలు తలఁపుట నాకు
నిల యెల్ల మీ రేల నిచ్చుట'యనినఁ
జిఱునవ్వు నవ్వి యాక్షితిపతితోడ
ముతియు నిట్లనియె నమ్మాయవసిష్ఠుఁ
'డనఘాత్మ నీతలం పట్టిద యేని
విను మింక నొక బుద్ధి వివరంబు గాఁగ
నందనుండును నీవు సాతియు వెతలఁ
బొంద నోపరు పుట్టుభోగులు మీరు
మునమార మాయాశ్రమమునకు వచ్చి
దినదినమును హోమధేనువు గురియు 1810
బహువిధాన్నంబులఁ బరితృప్తిఁ బొంది

నిచ్చుట-నాకు మేలొనువలఁచుటయే నన్ను భూమినంతయుం
నేలనిచ్చుట-కావున నిట్టిచెడ్డబోధనలు చేయవలదనిభావము,
పుట్టుభోగులు = ఆగర్భశ్రీమంతులు, అభిమత...కలాప

విహరింప నభిమతవికసితకమల
కమలినీస్థలరుహకమలవనాంత
విమలచంద్రోపలవేదికాప్రాంత
పరిపక్వబహుఫలభారావనమ్ర
సరససాలరసాలసాలాగ్ర కలిత
కలకంఠ శుక నీలకంఠ చకోర
కలకలశారికా కలకలాపములు

ములు-అభిమత = ఇష్టములైన, వికసిత = విరిసిన, కమల= తామరలుగల, కమలిని = సరస్సులయందు, స్థలరుహకమల = మెట్టదామరలయొక్క, వన = తంపరయొక్కయు, అంత= కడపల, విమలచంద్రఉపల = నిర్మలములైన చంద్రకాంతపురాళ్ళ, వేదికా=తిన్నెలయొక్క, ప్రాంత=ఓరలయందు, పరిపక్వబహుఫలభార = పండినపెక్కుపండ్లబరువుచే, అవనమ్ర=వంగిన, సరస=మనోజ్ఞములైన, సాల=ఏపెచెట్లయు, రసాలసాల = మామిడిచెట్లయొక్కయు, అగ్ర = కొనలయందు, కలిత = ఒప్పుచున్న, కలకంఠ శుక నీలకంఠ చకోర = కోవెలలు, చిలుకలు, నెమళ్లు చకోరములు వీనియొక్క, కలకల = కలకలములును, శారికా = గోరువంకలయొక్కయు, కలకలాపములు = అవ్యక్తమధురధ్వనుల

ఫలిత పుష్పిత లతాభవనాంతరాళ
చలితమరందనిష్ఝరకణాశిశిర 1820
కలితమిళిందసంగతపికకీర
లలితగీతామృతలహరీవిలోల
కిన్నరకరవల్లకీనాదముదిత
సన్నుతసారంగశాబక ప్రముఖ
కోమలవానీరకుంజపుంజములు

సమూహాములు, ఫలిత...పుంజములు ఫలితపుష్పిత = పండియంపూచియంనున్నట్టి, లతాభవన అంతరాళ = తీగయిండ్లలోపలి, చలిత = పాటుచున్న, మరందనిష్ఝర = పూదేనెవాకలయొక్క, కణ = బొట్టుచేత, శిశిర=చల్లనై; కలిత = ఒప్పుచున్న, మిళింద = తుమ్మెదలతో, సంగత = కూడిన, పికకీర = కోవెలలయం చిలుకలయం, లలితగీత అమృత = ఇంపయినపాటలనెడి అమృతమయొక్క, లహరీ= ప్రవాహాముచేత, విలోల = చలితమై=వ్యాప్తమై; కిన్నర= కిన్నరులయొక్క, వల్లకీవాద = వీణాధ్వనిచే, ముదిత = సంతసిల్లిన, సన్నుత = పొగడ్తకెక్కిన, సారంగశాబక = జింకపిల్లలు, ప్రముఖ = మొదలైనవానిచేత, కోమల = మనోజ్ఞము నైన, వానీర = ప్రబ్బలితీగల, కుంజ=పొదల

సేమ మెలర్ప [1]నచ్చికఁ గల' వనిన
జననాథుఁ డాధూ ర్తసంయమితోడఁ
దనమది ధైర్యంబు దప్పక పలికె
'ననిచిన భ క్తిమై నాకు నీ వెనుకఁ
జనుదేర నది రెట్లు సమకూరు వినుము 1830
పరిపాటి నే మున్ను పలికినమితికి
స్థిరమతిఁ దీర్చి కౌశికమునిచేత
ననఘాత్మ నీబుణం బంతయుఁ జెల్లె
ననిపించి పిదపఁ బొమ్మనిపించుకొనక
నప్పు పై నుండంగ నన్ను పోనాదు
లెప్పాటఁ జివి యగు నెన్ని చందముల
నేగతి నిం పగు నింక నొం డనక
పాగి విచ్చేయుఁ డాశ్రమమున' కనిన

యొక్క, పుంజములు = సమూహములు, అచ్చుగ = రూఢిగా, ధూర్తసంయమి = దుష్టుడైనముని, ననిచినభక్తి మైఁ = అతిశయించినభక్తితోడ, పరిపాటి=క్రమము, ఎప్పా

---

1 అచ్చిగఁ

కపటనాటకుఁ డైనకౌశికుఁ డాత్మఁ
గృప మాలి నినుఁ బట్టి కీటుకులు వెట్టి
యూలయక వడిఁ బేర్చి యదలించి గుండె
జళుకు పుట్టించి నీసకలరాజ్యంబు
గోడు గుడువఁ బుచ్చుకొని యొక జిల్లి
ద్రాడుగా మరువనిడావలఁ బెనఁచి
కొడుకు నిన్నును నాలి ఘోరాటవులకు
వెడలఁ ద్రోచినవార్త విని మదిఁ గుంది
చనుదెంచితిని హరిశ్చంద్ర నీ విట్టి
యనదచందమున ని ట్లుడవులఁ దిరుగఁ 1780
జెనఁటి యి నిన్నింతఁ జేసినగాధి
తనయుని మతోపదావాగ్ని శిఖలఁ

పలుకువారిలోమేటి వైనవాఁడా, కీటుకులు = చిక్కులు,
జళుకు = బెడరు, గోడు కుడువఁ = దుఃఖమనుభవించు
నట్లుగా, జిల్లిద్రాడుగాఁ = పురియొక్కించినత్రాడుగా,
మరువనిడావలు = మచ్చిక పడనిత్రిప్పులు - అనుభవించి;
యొఱుగని కడగండ్లు, పెనఁచి = చుట్టి - పెట్టి యనుట,
అనదచందము = అసాధునివిధము, చెనఁటి = దుష్టుఁడు,

నెలమిఁ గైకొని యితం డెవ్వఁడో యొక్క
మాయకాఁ డేతెంచి మనలను గల్ల
సేయుచున్నాఁ డెడ సేయక వీనిఁ
దెగటార్పు'మను నంత దిగ్గన వాఁడు
మగిడె నదృశ్యుఁ డై మాయ పెంపునను
నలికేఁగి యట మూఁడునాల్గువాలములు
గల వృశ్చికంబులు గ్రమమునఁ బడియె
నిరువది యేనూఱు నిన్నూఱుతలల
నరుగుపన్నగము లుద్ధతి వేనవేలు 1860
మెఱుఁగుఁగోఱలను వల్మీకముల్ వెడలి
యుఱుపుట్టకోఱల నుఱికి [1]యగ్ర్యగ్ర
మడరంగ జిహ్వా లల్లార్చి బుస్సనుచు

కాఁడు = మాయలు పన్నువాఁడు, కల్ల సేయఁచున్నాఁడు= నిజము తప్పించుచున్నాడు, ఎడసేయక = ఆలస్యము సేయక, తెగటార్పుము = చంపుము, పన్నగములు = సర్పములు, ఉఱుపుట్టకోమలక్ = ఒప్పుచున్నపుట్ట చివరలనుండి, అల్లార్చి = ఆడించి, అఱిముఱిక్ =సంభ్రమమున, పిరిగొన్న

---

1 యగ్రగ్ర్య

జెన్నొంద ధార వోసినరాజ్య మెల్ల
దాన మిచ్చుట లేదు తప్పితి ననుచు
నేనేల నేలుదు నిలను గ్రమ్మఱఁగఁ 1800
దలకొని నామేలు తలఁపుట నాకు
నిల యెల్ల మీ రేల నిచ్చుట'యనినఁ
జిఱునవ్వు నవ్వి యాక్షితిపతితోడ
ముతియు నిట్లనియె నమ్మాయవసిష్ఠుఁ
'డనఘాత్మ నీతలం పట్టిద యేని
విను మింక నొక బుద్ధి వివరంబు గాఁగ
నందనుండును నీవు సాతియు వెతలఁ
బొంద నోపరు పుట్టుభోగులు మీరు
మునమార మాయాశ్రమమునకు వచ్చి
దినదినమును హోమధేనువు గురియు 1810
బహువిధాన్నంబులఁ బరితృప్తిఁ బొంది

నిచ్చుట-నాకు మేలొనువలఁచుటయే నన్ను భూమినంతయుం
నేలనిచ్చుట-కావున నిట్టిచెడ్డబోధనలు చేయవలదనిభావము,
పుట్టుభోగులు = ఆగర్భశ్రీమంతులు, అభిమత...కలాప

విహరింప నభిమతవికసితకమల
కమలినీస్థలరుహకమలవనాంత
విమలచంద్రోపలవేదికాప్రాంత
పరిపక్వబహుఫలభారావనమ్ర
సరససాలరసాలసాలాగ్ర కలిత
కలకంఠ శుక నీలకంఠ చకోర
కలకలశారికా కలకలాపములు

ములు-అభిమత = ఇష్టములైన, వికసిత = విరిసిన, కమల= తామరలుగల, కమలిని = సరస్సులయందు, స్థలరుహకమల = మెట్టదామరలయొక్క, వన = తంపరయొక్కయు, అంత= కడపల, విమలచంద్రఉపల = నిర్మలములైన చంద్రకాంతపురాళ్ళ, వేదికా=తిన్నెలయొక్క, ప్రాంత=ఓరలయందు, పరిపక్వబహుఫలభార = పండినపెక్కుపండ్లబరువుచే, అవనమ్ర=వంగిన, సరస=మనోజ్ఞములైన, సాల=ఏపెచెట్లయు, రసాలసాల = మామిడిచెట్లయొక్కయు, అగ్ర = కొనలయందు, కలిత = ఒప్పుచున్న, కలకంఠ శుక నీలకంఠ చకోర = కోవెలలు, చిలుకలు, నెమళ్లు చకోరములు వీనియొక్క, కలకల = కలకలములును, శారికా = గోరువంకలయొక్కయు, కలకలాపములు = అవ్యక్తమధురధ్వనుల

ఫలిత పుష్పిత లతాభవనాంతరాళ
చలితమరందనిష్ఝరకణాశిశిర 1820
కలితమిళిందసంగతపికకీర
లలితగీతామృతలహరీవిలోల
కిన్నరకరవల్లకీనాదముదిత
సన్నుతసారంగశాబక ప్రముఖ
కోమలవానీరకుంజపుంజములు

సమూహాములు, ఫలిత...పుంజములు ఫలితపుష్పిత = పండియంపూచియంనున్నట్టి, లతాభవన అంతరాళ = తీగయిండ్లలోపలి, చలిత = పాటుచున్న, మరందనిష్ఝర = పూదేనెవాకలయొక్క, కణ = బొట్టుచేత, శిశిర=చల్లనై; కలిత = ఒప్పుచున్న, మిళింద = తుమ్మెదలతో, సంగత = కూడిన, పికకీర = కోవెలలయం చిలుకలయం, లలితగీత అమృత = ఇంపయినపాటలనెడి అమృతమయొక్క, లహరీ= ప్రవాహాముచేత, విలోల = చలితమై=వ్యాప్తమై; కిన్నర= కిన్నరులయొక్క, వల్లకీవాద = వీణాధ్వనిచే, ముదిత = సంతసిల్లిన, సన్నుత = పొగడ్తకెక్కిన, సారంగశాబక = జింకపిల్లలు, ప్రముఖ = మొదలైనవానిచేత, కోమల = మనోజ్ఞము నైన, వానీర = ప్రబ్బలితీగల, కుంజ=పొదల

సేమ మెలర్ప [1]నచ్చికఁ గల' వనిన
జననాథుఁ డాధూ ర్తసంయమితోడఁ
దనమది ధైర్యంబు దప్పక పలికె
'ననిచిన భ క్తిమై నాకు నీ వెనుకఁ
జనుదేర నది రెట్లు సమకూరు వినుము 1830
పరిపాటి నే మున్ను పలికినమితికి
స్థిరమతిఁ దీర్చి కౌశికమునిచేత
ననఘాత్మ నీబుణం బంతయుఁ జెల్లె
ననిపించి పిదపఁ బొమ్మనిపించుకొనక
నప్పు పై నుండంగ నన్ను పోనాదు
లెప్పాటఁ జివి యగు నెన్ని చందముల
నేగతి నిం పగు నింక నొం డనక
పాగి విచ్చేయుఁ డాశ్రమమున' కనిన

యొక్క, పుంజములు = సమూహములు, అచ్చుగ = రూఢిగా, ధూర్తసంయమి = దుష్టుడైనముని, ననిచినభక్తి మైఁ = అతిశయించినభక్తితోడ, పరిపాటి=క్రమము, ఎప్పా

---

1 అచ్చిగఁ

విరియఁ బోసినతలవెండ్రుకల్ గాఁగ
గులిశదుస్సహాఘూక ఘూంకృతిధ్వనులు
పెలుచ హాహు మని వెఱపించుట గాఁగఁ
దఱిమి మిన్నులతుదఁ దాఁక బి ట్టెగసి
కొఱివిధయ్యెము నెట్టుకొని యున్నకరణి
నున్న జేతాళవటోర్వీరుహంబు
నన్న రేంద్రుఁడు గాంచి యా మ్రానిక్రింద 1910
నునుపారఁ బూరిఁ బానుపు రచియించుఁ
గొనకొని నక్షత్రకుఁడు శయనించె
ముసినందనునడుగులక్రేవ
భూమిపైఁ గట్టినపుట్టంబుకొంగు
మడతగాఁ బఱచి కుమారుఁడుఁ దాను
నడచినయలఁతఁ బేరాఁకట మునిఁగి

శిష్యకలు, కులిశ...ధ్వనులు - కులిశ = వజ్రాయుధమువలె, దుస్సహా = సహింపరాని, ఘూక = గూబలయొక్క, ఘూంకృతిధ్వనులు = ఘూం అనుశబ్దములు, మిన్నులతుదక్ = నికాశమునను, నెట్టుకొని = నెలకొని, వటుర్వీరుహము = టవృక్షము, నునుపురక్ = నున్నగానుండునట్లు, మృగాక్షి =

నెలమిఁ గైకొని యితం డెవ్వఁడో యొక్క
మాయకాఁ డేతెంచి మనలను గల్ల
సేయుచున్నాఁ డెడ సేయక వీనిఁ
దెగటార్పు'మను నంత దిగ్గన వాఁడు
మగిడె నదృశ్యుఁ డై మాయ పెంపునను
నలికేఁగి యట మూఁడునాల్గువాలములు
గల వృశ్చికంబులు గ్రమమునఁ బడియె
నిరువది యేనూఱు నిన్నూఱుతలల
నరుగుపన్నగము లుద్ధతి వేనవేలు 1860
మెఱుఁగుఁగోఱలను వల్మీకముల్ వెడలి
యుఱుపుట్టకోఱల నుఱికి [1]యగ్ర్యగ్ర
మడరంగ జిహ్వా లల్లార్చి బుస్సనుచు

కాఁడు = మాయలు పన్నువాఁడు, కల్ల సేయఁచున్నాఁడు= నిజము తప్పించుచున్నాడు, ఎడసేయక = ఆలస్యము సేయక, తెగటార్పుము = చంపుము, పన్నగములు = సర్పములు, ఉఱుపుట్టకోమలక్ = ఒప్పుచున్నపుట్ట చివరలనుండి, అల్లార్చి = ఆడించి, అఱిముఱిక్ =సంభ్రమమున, పిరిగొన్న

---

1 యగ్రగ్ర్య

నొడిసియుఁ బ్రాణంబు లుడుగక మొత్తి
యటిమునటి మర్మంబు లందంద నొవ్వఁ
గఱచియుఁ బదములు గదియఁ జుట్టియును
బెడిదంపుఁగోఱలఁ బిరిగొన్న మెఱుఁగు
లడరంగ వదనగహ్వారములు విచ్చి
ఘోటించి నేలతోఁ గొట్టి వాలములు
దాటించి మిగుల దిక్కటములు వగులఁ 1870
బదివేలపిడుగులు పడిన చందమునల
నుదరి రొప్పుచు మీఁద నుటికియు నిట్లు
చేకొని యలఁచువృశ్చికముల నుగ్ర
కాకోదరంబుల ఘనమృగావళులఁ
జదియఁ ద్రొక్కియు నేలఁ జరురియు ముష్టిఁ
జదిమియుఁ గటములు చదియలు గాఁగఁ

మెఱుఁగులు = ఒండొంటితోఁ గలసినకాంతులు, వదన గహ్వారములు = నోళ్లు, ఘోటించి = ఆఱిచి, ఉదరి = చలించి, కాకోదరములన్ = సర్పములను, చదియన్ = చితుకునట్లు, నేలన్ చమరి = నేలమీదఁబడఁగొట్టి, ముష్టిన్ దిమియం = పిడికిళ్లతోఁ గ్రుద్దియు, కటములు = దౌడలు,

యసిగోఁతలుగ గోయ నంత నవ్విభుని
యసికోఁత లసిఁబోవ నప్పిశాచములు
బేతాళపతికిఁ జెప్పిన వాఁడు నడరి
భూతభయంకరస్ఫూర్తి మైఁ బేర్చి
పోరిఁ దారకలు మొలపూసలు గాఁగఁ
బెరిఁగి బ్రహ్మాండంబు భేదిల్ల నార్చి
భీకరడాకినీప్రేతబేతాళ
శాకినీగణము లసంఖ్యముల్ గొలువఁ
బసుసనై పెరిఁగిన పల్ల వెంద్రుకలు
గరువలిచే భయంకరముగాఁ దూల
వడిఁ ద్రావ జొమ్ముపై వఱిదలు వాఱ

చిన్నకోఁతలుగా, అసికోఁతలు=కత్తికోఁతలు, అసిఁబోవక = తప్పిపోవఁగా, భూతభయంకరస్ఫూర్తి = ప్రాణులకు భయంకరమైనతోఁపికతో, పోరిక = మాటికిని, తారకలు = నక్షత్రములు, మొలపూసలు = మొలగట్టుకొనెడి తెల్లపూసలు-అంతపొడవుగా పెరిఁగినాఁడనుట, పసుసనై = బిఱుసై, పల్ల వెంద్రుకలు = పాటలవర్ణముగల వెండ్రుకలు, కరువలి = గాలి, తూలక = చలింపఁగా, వఱిదలు = వెల్లువలు, కాలఁ

పటు నక్ర కర్కటోద్భట శింశుమార
ఘనకమఠాది భీకరజలగ్రాహ
జనక మై వనగజజలపానజనిత 1890
ఘుమఘుమశబ్దసంకుల మైన మడువు
కనులా ప్తకులుఁ డంతఁ గదిసి యచ్చోటఁ
దనయుని మునిపుత్రుఁ దనకూర్మపత్ని
నను వొంద డించి తోయములు ద్రావించి
వెనుకఁ దా సంధ్యాదివిధు లందుఁ దీర్చి
తని వార జలములు దావి యాకేవ

మొసళ్లు, పటు = భయంకరములైన, వక్ర=కుటిలములైన, కర్కట = ఎండ్రకాయలు, ఉద్భటశింశుమార=బెడిదమైన నీరుకోఁతులు, ఘనకమఠ = గొప్పతాఁబేళ్లు, ఆది = మొద లైన, భీకర = భయంకరములగు, జలగ్రాహ = జలజంతువు లకు, జనకమై = పుట్టించునదియై, వనగజ...సంకులము = అడవియేనుఁగులు నీళ్లుత్రాగుటచేత పుట్టిన ఘుమఘుమయను శబ్దముచేత వ్యాప్తమైనది; తనివు ఆరక = తృప్తి పూర్ణ ముగాఁ గలుగునట్లుగా, ఆక్రేవక = దానిప్రక్కను, ఇట బేతాళవటమును కొఱివిదయ్యముగా రూపించుచున్నాఁడు =

మెదట వట్లును గట్టి మెలికలు గొన్న
ముదురుజొంజుఱుమీసముల నులికొల్పి
ఘనతరలయకాలకాలమేఘుంబు
మునుకొని బేతాళమూర్తి వహించి
చటులరౌద్రాకృతిఁ జనుదెంచులీలఁ
బటువజ్రనిష్ఠుర పాదఘట్టనల
లవలవ లై కుతలంబు గ్రక్కదలఁ
దవిలి యేతెంచుబేతాళునిఁ జూచి
యప్పుడు భయ మించు కైనను లేక
తెప్పిఱి నిద్రఁ జెందినచంద్రమతిని 1970
దనతనూభవు మునితనయునిఁ జూచి

గట్టి = మెదడు అంటియొండుటచే పక్కలుగట్టి, మెలికల
గొన్న = ఒకటొకటితోఁ బెనఁచుకొని చిక్కుగొన్న
ముదురుజొంజుఱుమీసములు = దట్టమైన చింపిఱిమీసలు
నులికొల్పి=వంకరగాదీర్చి, ఘనతరలయకాల కాలమేఘుంబు
మిక్కిలి గొప్పదైన ప్రళయకాలమేఘమును, పటువజ్రనిష్ఠు
పాదఘట్టనలన్ = దృఢమైనవజ్రమువలె దెప్పరమై
యడుగుతాటింపులచేత, లవలవలై = భేదిల్లినదై, తెప్పిఱి

విరియఁ బోసినతలవెండ్రుకల్ గాఁగ
గులిశదుస్సహాఘూక ఘూంకృతిధ్వనులు
పెలుచ హాహు మని వెఱపించుట గాఁగఁ
దఱిమి మిన్నులతుదఁ దాఁక బి ట్టెగసి
కొఱివిధయ్యెము నెట్టుకొని యున్నకరణి
నున్న జేతాళవటోర్వీరుహంబు
నన్న రేంద్రుఁడు గాంచి యా మ్రానిక్రింద 1910
నునుపారఁ బూరిఁ బానుపు రచియించుఁ
గొనకొని నక్షత్రకుఁడు శయనించె
ముసినందనునడుగులక్రేవ
భూమిపైఁ గట్టినపుట్టంబుకొంగు
మడతగాఁ బఱచి కుమారుఁడుఁ దాను
నడచినయలఁతఁ బేరాఁకట మునిఁగి

శిష్యకలు, కులిశ...ధ్వనులు - కులిశ = వజ్రాయుధమువలె, దుస్సహా = సహింపరాని, ఘూక = గూబలయొక్క, ఘూంకృతిధ్వనులు = ఘూం అనుశబ్దములు, మిన్నులతుదక్ = నికాశమునను, నెట్టుకొని = నెలకొని, వటుర్వీరుహము = టవృక్షము, నునుపురక్ = నున్నగానుండునట్లు, మృగాక్షి =

నమ్మల వచ్చు నెటు మైనపుదంతములకు
నిప్పులఁ జెద లంట నేర్చునే మాకు
నిప్పాడు నీచేయు నెగ్గు లేమౌను
జెలఁగి విశ్వామిత్రు శిష్యుఁ డావడుగు
నలినలోచన యిది నాకులకాంత
యమ్ముద్దులాఁడు న న్నలరించుపుత్రుఁ
డిమ్మెయి నిద్ర పోయెడుచోటి కిపుడు 1990
నిద్ర వారింపఁ బూనిన నిన్ను దీర్ఘ
నిద్రఁ బొందించి నే నీగర్వ మడఁతు'
ననుటయు వాఁ డట్టహాసంబుఁ జేసి
కన్నుఁగవఁ గోపాగ్నికణములు రాల
వేఁడినుంటలు నోర వెడలంగ నిలిచి
వాఁడికోఱలఁ దీడి వడి నౌడు గఱచి
ఘుమ్మని ఘనగిరిగుహలు మార్మ్రోరయ
హుమ్మని మ్రోయుచు నుర్వీశుఁ జూచి

మైనపుదంతములుగలవానికి-ఆఁకలియని లోహశోధనములు మలపచ్చినాయసుట, దీర్ఘనిద్ర = మరణము, ఘనగిరి నహాలు = గొప్పకొండలబిలములు, మార్మ్రోరయ = ప్రతి

'దౌరి నా ముందఱి నోడక నిలిచి
ధీరతఁ జూవఁగఁ దెగుదెంపుఁ జేసి
రజ్జు లాడెదవు నారాయిడిఁ గలఁగి
ముజ్జగంబులు బెల్లు మురియుచు నుండు
దేవతులకు నైన దృష్టింప రాని
నావటిమూలంబునకు వచ్చు నెట్లు
వచ్చి యీ స్త్రీనికావలిభూతములను
జెచ్చెర ముక్కులు సెక్కుట యెట్లు
చెక్కి యంతటఁ బోక చేరి నాయెదుటఁ
బెక్కులు ప్రేలి దర్పించుట యెట్లు
కడఁగి మహామారికడుపుఁ బొట్టేలు
వడిఁ జొచ్చి నట్లు నావనముఁ జొచ్చితివి
చచ్చితి గా' కని చదలఁ గ్రొమ్మించు
లచ్చుగాఁ జెదర మహారభసమున

ధ్వనింపఁగా, రజ్జులు = దురుక్తులు, రాయిడిక్ = ఉప
ద్రవముచేత, మురియుచుండు = తపించుచుండును,
మహామారి = మారిదేవత, క్రొమ్మించులు = క్రొత్తమెఱుఁ
పులు, అచ్చుగక్ = ఉఱుదిగా, రభసము = త్రొక్కిపాటు,

యసిగోఁతలుగ గోయ నంత నవ్విభుని
యసికోఁత లసిఁబోవ నప్పిశాచములు
బేతాళపతికిఁ జెప్పిన వాఁడు నడరి
భూతభయంకరస్ఫూర్తి మైఁ బేర్చి
పోరిఁ దారకలు మొలపూసలు గాఁగఁ
బెరిఁగి బ్రహ్మాండంబు భేదిల్ల నార్చి
భీకరడాకినీప్రేతబేతాళ
శాకినీగణము లసంఖ్యముల్ గొలువఁ
బసుసనై పెరిఁగిన పల్ల వెంద్రుకలు
గరువలిచే భయంకరముగాఁ దూల
వడిఁ ద్రావ జొమ్ముపై వఱిదలు వాఱ

చిన్నకోఁతలుగా, అసికోఁతలు=కత్తికోఁతలు, అసిఁబోవక = తప్పిపోవఁగా, భూతభయంకరస్ఫూర్తి = ప్రాణులకు భయంకరమైనతోఁపికతో, పోరిక = మాటికిని, తారకలు = నక్షత్రములు, మొలపూసలు = మొలగట్టుకొనెడి తెల్లపూసలు-అంతపొడవుగా పెరిఁగినాఁడనుట, పసుసనై = బిఱుసై, పల్ల వెంద్రుకలు = పాటలవర్ణముగల వెండ్రుకలు, కరువలి = గాలి, తూలక = చలింపఁగా, వఱిదలు = వెల్లువలు, కాలఁ

గప్పిన చలమునఁ గరుణఁ బో విడిచి
నిగిడి ప్రే రేచిననీలమేఘములు
గగనమండల మెల్లఁ గప్పి యొప్పార 2030
నెఱరంగునీలాలనెలకట్టువిరాఁద
గిఱిగొన గాజు నిగిడ్చి పై నిల్పి
కలయంగఁ బట్టించి కాటుక రొంపి
నలికినగతి నొ ప్పె నంధకారంబు
నంతకంతకు దట్టమై చెట్టు గుట్ట
గుంత మి ట్టినుచుఁ గన్గొన రాక యపుడు

మంచివన్నెగల, నీలాలనెలకట్టు = నీలములతోఁ బొందిఁగి కట్టిన నేల, గిఱిగొనఁ = నిలుకడఁగా, గాజు = గాజుమన్ను - నల్లనియొకదినుసుమన్ను - దానితోఁ జేయఁబడిన, నిగిడ్చి = తట్టి, కలయంగఁ = అంతటను, పట్టించి = కాటుకనుపట్టు నట్లుచేసి, ఆకాటుకతో, అలికినగతిఁ = అంతయుం నలికిన విధముగా, ఇట ఆకాశము నీలాలనెలకట్టుగాను, మేఘములు గాజునిగిడిగాను, చీఁకటి కలయంగఁబట్టించి యలికినకాటుక గాను సామ్యము కలియంనది, గుంత=పల్లము, మిట్టు = మిట్ట,

మున్ను జెప్పలు డాయ మూసిన మ్రుగుడ
గన్నులు విప్ప నొక్కటి గాఁగ నుండెఁ
గాలమేఘుంబునఁ గాలభైరవుని
ఫాలలోచన తీవ్ర పావక శిఖలఁ 2040
బొగిలెడుదిగధీశపురములు నెల్ల
నెగసి భుగు ల్లనునెఱిమంట లనఁగ
మెఱుపులు ధళధళ మెఱుగక మున్నె
యురుములు బెళబెళ నుఱిమె నయ్యురుము
లట మిన్నుదల మ్రోయునంతకు మున్నె
పెటపెట పెటలి పెచ్చిడుగులు వడియెఁ
బిడుగులు నురుములుఁ బృథులవేగమునఁ
బడఁబడ పడగండ్లు వడియె నెల్లెడల
వడగండ్లకంటెను హాన మున్నాడి

డాయ...నుండె = జెప్పలుమూసినను తెఱచినను రెండు సమముగానే యుండెను. కాలభైరవునిఫాలలోచనతీవ్ర పావకశిఖల్ = ప్రళయకాలరుద్రుని నొసటికంటికడి నిప్పునెగలచేత, పొగసెడు = రాఁజెడు, దిగధీశ...నెగసి దిక్పాలకుల పట్టణములన్నింటినుండి పైకిలేచి, మిన్నుతల

తనలోన వగచి 'యిత్తఱి వీరినిద్ర
సెడకుండ వీని నిర్జించుట కర్జ
మడరంగ' ననుచుఁ జయ్యన నెదురేగి
యట ద్రొంచి రాకుండ నడ్డమై నిలిచి
టు ఖడ్గ మంకించి పలికె భూవిభుఁడు
నెందుండి వచ్చెద వేల నీవేళ
నెందటు దవ్వుగా నేఁగువిరా తొలఁగి
డిఁ ద్రొంచి యిటు క్రమ్మి వచ్చితి వేని
డుము రెండుగ నిన్ను నటికి పోవైతుఁ 1980
యాలక్రచ్చ లై కడఁగి యీవచ్చు
యాలముక్కులు దఱిఁగి ఖండింతుఁ
మకించి లోహశోధనము లాఁకటికి

టి, నిర్జించుట = గెలుచుట, కర్జము = చేయఁదగినపని,
ద్రొంచిరాకుండఁ = పైపడిరాకుండునట్లుగా, అంకించి =
తఁబట్టి, ద్రొంచి = పైపడి, క్రమ్మి=కవిసి, కయ్యాలక్ర
లై = జగడగొండ్లయి, తమకించి = ఆతురపడి, లోహ
ధనములు = ఇనుపనిమ్మపండ్లు, లోహ...దంతములకు =

కరుణ లేక సృజింప కలగొన రేఁగి
నలి రెండు మూఁడును నాల్గు వాలములు
గల వృశ్చికములును గ్రమ్మన మఱియు
నిరువదియును నూఱు నిన్నూఱు తలలఁ
బరఁగుపన్నగములు పది నూఱు వేల
వాఁడికోఱలు గలవన్యమృగములుఁ
బోఁడిమి బవారికోట్లఁ బుట్టించి పెక్కు
భూతగణంబులఁ బొరి నంప నవియు
భూతలాధీశు సంపూర్ణ ప్రతాపు
నటిమునకి మెయి ముట్టి యందంద గుట్టి
కఱచి కాటులను రక్తముఁ గ్రమ్మఁ జేసి
వెఱపించుచును బహువిధముల నొంపఁ
సరభసోద్వృత్తి జర్ఝరితాంగుఁ డగుచు
భుజగకంకణుఁ దలపోసి మహోగ్ర

తనయొడి, కలగొనక = సందడిగా, సరభస ఉద్వృత్తి = ఉరవడితోఁ గూడినయుద్ధతి, జర్ఝరితాంగుఁడు = ప్రిదిలిన-అనఁగా పటుత్వముతప్పిన యవయవములుకలవాఁడు, భుజగ కంకణుఁ = సర్పములుకడియములుగాఁగలశివుని, మహోగ్ర

'దౌరి నా ముందఱి నోడక నిలిచి
ధీరతఁ జూవఁగఁ దెగుదెంపుఁ జేసి
రజ్జు లాడెదవు నారాయిడిఁ గలఁగి
ముజ్జగంబులు బెల్లు మురియుచు నుండు
దేవతులకు నైన దృష్టింప రాని
నావటిమూలంబునకు వచ్చు నెట్లు
వచ్చి యీ స్త్రీనికావలిభూతములను
జెచ్చెర ముక్కులు సెక్కుట యెట్లు
చెక్కి యంతటఁ బోక చేరి నాయెదుటఁ
బెక్కులు ప్రేలి దర్పించుట యెట్లు
కడఁగి మహామారికడుపుఁ బొట్టేలు
వడిఁ జొచ్చి నట్లు నావనముఁ జొచ్చితివి
చచ్చితి గా' కని చదలఁ గ్రొమ్మించు
లచ్చుగాఁ జెదర మహారభసమున

ధ్వనింపఁగా, రజ్జులు = దురుక్తులు, రాయిడిక్ = ఉప
ద్రవముచేత, మురియుచుండు = తపించుచుండును,
మహామారి = మారిదేవత, క్రొమ్మించులు = క్రొత్తమెఱుఁ
పులు, అచ్చుగక్ = ఉఱుదిగా, రభసము = త్రొక్కిపాటు,

వడి శూల మల్లార్చి వైచిన భీతి
యడరక జనపాలుఁ డడి ద్రవ్వ వేసె
వెండియు వాఁ డొక్కవృక్షంబుఁ బెఱికి
చండాంశుకులునివహ్నిం బిటడిచె
దానఁ గంపింపక తరువుతోఁ గూడ
వానికరంబు భూవరుఁడు ఖండించె
మిగుల నొచ్చియు వాఁడు మిడివోనికడిమి
బెగడొందఁ బెడచేతఁ బెనుఁగాల రువ్వ 2020
నవి యెల్లఁ జిద్రుపలై యవనిపై రాలఁ
దివిరి ఖడ్గము కేలఁ ద్రిప్పుచుఁ గదిసి
వడిఁ బేర్చి నీలపర్వతశిఖరంబుఁ
బుడమి డొల్లఁగ నేయుపురుహూతులీల
భూతముల్ భయమంది పోరిఁబోరిఁ బఱవ
బేతాళుతలఁ ద్రవ్వ వ్రేసె భూనాథుఁ
డప్పుడు కౌశికుఁ డంతరంగమునఁ

మిడివోనికడిమిక్ = తూలిపోవనట్టిబలిమితో, బెగడు = భయము, చిద్రుపలై=తునియలై, నీలపర్వతశిఖరంబు = నల్ల కొండకొన, పురుహూతుఁడు = ఇంద్రుఁడు, నెఱరంగు =

మనసు ద్రిప్పక పెక్కుకృతముల వీని
వెనువెంట నంటి యేవిధమున నైన
బొంకునంతకు మ్రుల్లి పోరుదుఁ గాక
నింక నేమైనఁ బో నీ'ననునంతఁ 2100
గలువలపగవాఁడు గామునితేఁడు
జలజంబులకుఁ బొందు జక్కవ విందు
మూఁడుమూర్తుల నిట్టి మ్రొక్కుల గుట్టి
వేఁడివేలుపు ప్రభవించెఁ దూర్పునను
బటుబుద్ధి నప్పు డాపార్థివేశ్వరుఁడు
వటమూల కుటు వాసి వలనొప్పఁ జనుచు

మితిమీఱిజరగిపోయినకార్యమునకనుట, పెక్కుమతములక్ = అనేకమతములైనవిధముల, కలువలపగవాఁడు = కలువ పూవులకు విరోధి, గామునితేఁడు = గ్రహాధిపతి, జలజంబులకుఁ బొందు = తామరలకు భోంపయినవాఁడు, జక్కవ విందు = చక్రవాకములకు పండుగువంటివాఁడు, మూఁడు మూర్తులనిట్టి = త్రిమూర్తులస్థానము, మ్రొక్కులగుట్టి = నమస్కారముల కొండ - నమస్కారములు ప్రోవులుగాఁ జేయుఁబడుదేవుఁ డనుట, వేఁడివేలుపు = సూర్యుఁడు, అని

ముందట నళిబృందములు భ్రమియింపఁ
గెందమ్మికొలను వీక్షించి మోదించి
వెస వొప్ప సంధ్యాదివిధు లందుఁ దీర్చి
పరువడి నాయాఁయిపల్లెల నడిగి
భిక్షాశనముఁ దెచ్చి ప్రేమతోఁ దొలుత
నక్షత్రకునకుఁ బూర్ణంబుగా నొసఁగి
కడమయన్నము దానుఁ గాంతయు సుతుఁడు
నెడపక ప్రతిదినం బిట్లు భుజించి
పురములు దేశములో పుణ్యతీర్థములు
నరనుతం బగునూళ్లు నాళ్లును గడచి
చనుచున్న నారాజుఁ జలపట్టి చెఱుప
మునమునఁ దలపోసి మఱియుఁ గౌశికుఁడు
నమితతపశ్శక్తి నయ్యగ్ని దేవు
నమర నాకర్షించి యతనితో ననియె

బృందములు = తుమ్మెదగుంపులు, భ్రమియింపఁ = తామఁ
లందలి తేనెకుఁగానుచుట్టిచుట్టితిరుగఁగా, నరనుతంబు
మనుష్యులచేస్తోత్రముచేయఁబడినది. నాళ్లను = దేశములన
చెలపట్టి = చలముపట్టి, ఆకర్షించి = బలాత్కారము

'నోపావకుఁడ నీ మహోగ్రప్రతాప
మేహారఁ జుట్టిరా నెరగలి ముట్టి
సుదతితోఁ గూడ నీయోణీత లేశుఁ
బ్రిఁలి పోవఁగ నీక పేర్చి దహింపు
మనీలుని నీకు సహాయ మై యొసఁగ
బనుపుదుఁ జను'మన్నఁ బనిపూని పేర్చి
యురవడి విసరుమహోగ్రవాయువుల
గరగర నొరయుళాఖలకాఁకఁ బొడమి
నెరయుఁ గాలినచిఱునిప్పులు నెరసి

రావించి, పావకుఁడ = అగ్నిదేవుఁడా, మహోగ్రప్రతాప= మిక్కిలిభయంకరమైనమగఁటిమి - లేక వీఁడిమి, ఏపు ఆరఁ = విజృంభించునట్లు, చుట్టిరాఁ = నలుప్రక్కలక్రమ్ముకొని పయినిరాఁగా, ఎరగలిముట్టి = కార్చిచ్చుతగిలి, సుదతితో కూడఁ = స్త్రీ - అనఁగాభార్యతోఁగూడ, ప్రిదిలి=తాఁజీ, పేర్చి = చెలరేఁగి, గరగరఁ = గరగరయని, ఒఱియు ళాఖలకాఁకఁ = ఒఱిసికొనుటచే కొమ్మలయందుఁబుట్టిన వీఁడిమిచేత, నెఱియఁ గాలినచిఱునిప్పులు = పూర్ణముగా కాలి అయినట్టిచిన్ననిప్పులు, నెరసి = వ్యాపించి - వ్యాపిం

పొరిఁబొరిఁ గాఁగాకుఁబ్రోవులు పొగిలి
కుఱుచమంటల జీబుకొని యున్నకసపు
చుఱిచుఱిఁ గమరంగ సురసుర పుట్టి
దరికొని పొదరిండ్లు దళముగా మండి
తరుపంక్తులకు నిక్కి దళములు మునుఁగఁ
గమరి పువ్వులు మ్రందఁగాఁ జివ్వు రనుచుఁ
జిమిడి కాయలు నేలఁ జిటపొట రాల
నురుధూమతతులు బిట్టూఁదర లిడిన

పఁగాననుట, పొరిఁబొరిఁ = మాటిమాటికి, కాకాకు ప్రోవులు = ఎండాకులకుప్పలు, పొగిలి = రాఁజుకొని, కుఱుచమంటలఁ = ఆయెండాకులు రాఁజుకొని పుట్టినచిన్న మంటలచేత, జీబుకొని యున్నకసవు = జొంపముగానున్నట్టి కసవు, చుఱిచుఱిఁ కమరంగ = చుఱిచుఱిమనికాలఁగా, సురసుర = సుడిగాలి, దరికొని = నిప్పంటుకొని, దళము గాఁ = దట్టముగా, తరుపంక్తులకు = చెట్లవరుసలకు, దళ ములు = ఆకులు, మునుఁగఁ కమరి = పూర్ణముగా కాలి, మ్రందఁగా = సోలినశింపఁగా, చివ్వురనుచు...రాలఁ = కాయలుచివ్వురనిమాఁడి చిటపొటయని క్రిందరాలఁగా, ఊధ ధూమతతులు = గొప్పపొగలసమూహములు, బిట్టు=మిక్కి

భుజగవృశ్చికములస్ఫురణ వారించి
శరభదేవునిఁ గొరి సన్నుతిఁ జేసి
శరభాదిమృగములసంరంభ మడచి
భూతనాయకుపాదములు సంస్మరించి
భూతసంఘములయుబ్బలు జబ్బ నేసి 2080
విసుకు పెల్లుసఁ గ్రాఁగి వేగ యీరీతి
నెసఁగుకౌశికు మాయలెల్లను గడచి
బలసినసీహారపటలంబుఁ బాసి
వెలుఁగుబాలార్కనివిధమున వెలుఁగు
మునిజినాథునిధైర్యమహిమకు గాధి
తనయుండు వెఱఁగంది తనలోనఁ గుంది

= మిక్కిలిభయంకరములైన, భుజగవృశ్చికములస్ఫురణ = పాములయం తేళ్లయం తోఁపిక, శరభ = ఎనిమిదికాళ్ల మృగము, సంరంభము = అదటు, శరభదేవుఁడు = శివుడు, భూతనాయకుఁడు = శివుఁడు, భూతసంఘములయంబ్బలు = పిశాచసమూహములనిక్కులు, జబ్బనేసి = మట్టుపఱిచి, విసుకు పెల్లునఁ = విసుగుటయొక్కఅతిశయము చేత, క్రాఁగి = తపించి, బలసినసీహారపటలంబుఁ = క్రమ్మినమంచుసమూహా

పుడమియు దిశలు నభోమండలంబుఁ
గప్పి యుండుచు వచ్చుకార్చిచ్చు రాక
తప్పక వీక్షించి ధరణివల్లభుఁడు
జాలి నెక్కొన్న నక్కజంబునఁ జింతఁ
దూలుచుఁ దనదేవితోడ నిట్లనియె
'నీవనవహ్ని నిం కేవిధిఁ గడచి
పోవచ్చుఁ జావక పోరాదు మనకు
నంకించి మునితోడ నాడినమాట

డెనో - సముద్రపునీళ్ళంతయుం త్రాగి తీఱఁగా పిదపలోక ములనెల్ల చుట్టుక్రమ్మి నీఱుసేయంటకు బడబాగ్ని తలపడినదో యన్నట్లు, నభోమండలము = ఆకాశము, కారుచిచ్చు పుట్టినవిధ మెట్లనఁగా;— మొదటబిట్టుగా వాయువ్యము వీవఁగా చెట్టుకొమ్మలు ఒరపికొని వేఁడిమిపుట్టి దానివలన చిఱునిప్పులు గలిగి యవి కారాకుగుంపులంబడి రాఁజి చిన్నమంటలు పుట్టి యామంటలు కసవుజొంపమనంబడి కాలక్రమముగా బొదరిండ్లు రగులుకొని మండి చెట్లకుఁదగిలి పెనుజ్వాలలుగా చుట్టుక్రమ్ముకొన్నడయ్యెనను టం. నెక్కొనక = కలుగఁగా, అక్కజంబు = మిక్కుటమైనది, అంకించి = పూని, నా

బొంకు గాకుండ నాపూనిన నాఁటి
మితికి ఋణం బెల్ల మేలుగాఁ దీర్చి
మృతిఁ బొంద లే నైతి మృగనేత్రి వినుము
వావిరిఁ బుట్టినవారికి నెల్లఁ
జావక పో రాదు చర్చించి చూడ 2160
ధరణీశుఁ డగునాకు దర్ప మేర్పడఁగఁ
బఁబలంబులు సొచ్చి బలువిడిఁ గడచి
వెస నురస్థలిఁ గాఁడి వీఁపున వెడలు
నిశితాస్త్రములఁ జిచ్చి నెఱి నిందు నందు
వినుతి కెక్కుట మూని విన నైఁప రాని
వనవహ్నిఁ గాలంగ వలసె నీరీతి
నాతి నాదుర్హరణమునకు వగవ
బ్రాఁతి యైనట్టియాపట్టికి వగవ
గురుభక్తి మేకొని భూరిఘాటవులకు
నరుదెంచి మునతోడ నలజడిఁ బొంది 2170

భూసినసాఁటిమితికి = నేను ప్రతిజ్ఞ చేసినసాఁటిగడువునకు,
కాఁడి=దూసికొని, నిశితఅస్త్రములచే = వాఁడిబాణములచే,
బ్రాఁతి = గారాము, పట్టి = బిడ్డఁడు, మేకొని = సమ్మతించి,

కడపట నేఁ డిట్లు కాలాగ్ని చేత
నుడివడు మునితనూజునకు నే వగతు
నీమహాపాతకం బేమిటఁ బాయుఁ
గావిని నా కింక గతి యొండు లేదు
కన్నుల నీపాతకము గనుంగొనక
మున్నె యిచ్చెదఁ బ్రాణముల వహ్ని కనుచు
మనసులో శివు నిల్పి మంటకు నెమరు
చను చున్న యాహరిశ్చంద్రు నిఁ జూచి
నిగుడుశోకము మది నిల్పి నవ్వుచును
దెగువమైఁ జంద్రమతీదేవి వలికె 2180
'దేవ మీ కిట్లుల ధృతి దూలి పలుక
భావింప నసమానభాగ్యసంపదల
లలిత మంగళసూత్రలక్ష్మి నిక్కముగఁ

నుడివడు = చిక్కుకొన్న - తబ్బిబ్బుపడు, మునితనూజున కుఁ = మునికుమారునకు, నిగుడుశోకము = పయిపయి రేఁగుచున్నదుఃఖము, మదినిల్పి = మనస్సులోనేయడఁచి, నవ్వుచును = దుఃఖాతిశయము పట్టలేక నవ్వుచును, లలిత మంగళసూత్రలక్ష్మి = ఒప్పుచున్న మంగళసూత్రముయొక్క

దలఁచెదుచో నాకు దైవ మెంతయును
బగ గొని యిటు నగుఁబాటు గావింప
వగల నొక్కించుక వడి నిన్నుఁ బాసి
కడులోల నై యుండఁగా నెట్టు లోర్తు
జడియక పదివేలజన్మంబులంచుఁ
బతి నీవ కాఁ గోరి పుడి వహ్నిఁ గాలి
మృతిఁ బొంది పొందుదు మిాఁద నీపొందు 2190
సమ్మద మూర నీచన విచ్చి నన్నుఁ
బొమ్మని యానతీ పోదు వే వేగ'
యనిన భుగాలున నడరుశోకాగ్ని
మనసు సుఱు క్కని మనుజేశుఁ డనియె
'జలజాక్షి నీకిట్టిసాహసక్రియ
మలవడ నోపునే యక్కటా నీవు

సంపత్తిని మంగళసూత్రపుబలిమి నచట, నగుఁబాటు = నవ్వు
లాటసేయఁగా-నామంగళసూత్రము వ్యర్థముకానిదని తలఁచి
యుండఁగా దైవమే యిట్లునన్ను అగడుసేయఁనేని యనుట,
వగలక్ = దుఃఖములచే, సమ్మదము ఆరక్ = సంతోషము
నిండఁగా, ఈచనవు = నేను ముం దగ్నిలోఁబడి మృతిఁ

పొరిఁబొరిఁ గాఁగాకుఁబ్రోవులు పొగిలి
కుఱుచమంటల జీబుకొని యున్నకసపు
చుఱిచుఱిఁ గమరంగ సురసుర పుట్టి
దరికొని పొదరిండ్లు దళముగా మండి
తరుపంక్తులకు నిక్కి దళములు మునుఁగఁ
గమరి పువ్వులు మ్రందఁగాఁ జివ్వు రనుచుఁ
జిమిడి కాయలు నేలఁ జిటపొట రాల
నురుధూమతతులు బిట్టూఁదర లిడిన

పఁగాననుట, పొరిఁబొరిఁ = మాటిమాటికి, కాకాకు ప్రోవులు = ఎండాకులకుప్పలు, పొగిలి = రాఁజుకొని, కుఱుచమంటలఁ = ఆయెండాకులు రాఁజుకొని పుట్టినచిన్న మంటలచేత, జీబుకొని యున్నకసవు = జొంపముగానున్నట్టి కసవు, చుఱిచుఱిఁ కమరంగ = చుఱిచుఱిమనికాలఁగా, సురసుర = సుడిగాలి, దరికొని = నిప్పంటుకొని, దళము గాఁ = దట్టముగా, తరుపంక్తులకు = చెట్లవరుసలకు, దళ ములు = ఆకులు, మునుఁగఁ కమరి = పూర్ణముగా కాలి, మ్రందఁగా = సోలినశింపఁగా, చివ్వురనుచు...రాలఁ = కాయలుచివ్వురనిమాఁడి చిటపొటయని క్రిందరాలఁగా, ఊధ ధూమతతులు = గొప్పపొగలసమూహములు, బిట్టు=మిక్కి

పరుసునఁ దొఱటలఁ బొమలు మడియుఁ
బృథులశాఖలు గాలి పెళపెళ విఱిగి
పృథివిపై ప్రాఁకులు పెల్లుగాఁ గూలఁ 2140
బులుఁగులు బిట్టు వాపోవుచు నెగసి
పెలుచ తొక్కలు మూఁడి పెటపెటఁ బ్రేలఁ
గరి సింహ శరభాది ఘనమృగపంక్తి
లురువడి జ్వాలల నొరలుచు మడియ
నలవార్ధిజలము చుం యున నింకఁ గ్రోలి
బలసి లోకము లెల్ల భస్మీకరింప
సడరెనో బడబాగ్ని యనఁ జుట్టు ముట్టి

ఱోఁదరలు = (ఎలుకలు మొదలైన వి చొచ్చి కొఱుకు వేనెడి) పొగలు, ఇడినపరుసునక్ = వేసినవిధమున, తొఱటులక్ = చెట్లతొఱ్ఱలందు, మడియక్ = చావఁగా-పెకిలేచినభాగలు చెట్లతొఱ్ఱలలోనుండు పాములకు ఱోఁదర వేసినట్లుండెనను, పృథులశాఖలు = పెద్దకొమ్మలు, వాపోవుచుక్ = కూయుచు, ప్రేలక్ = పేలఁగా, ఒరలుచుక్ = ఱోలుచు, వార్ధిజలము = సముద్రపునీరు, 'చుం'అనక్ = చుం అని, ఇంకక్రోలి = ఇంకిపోవునట్లుత్రాగి, సడరెనో = తలప

గొంకక వెస నెత్తుకొని వెర వైన
వంకగా నీవహ్నావలయంబు గడపు
మీవు గల్గినఁ దీఱు నీమునిబుణము
నీవు గల్గినఁ గల్గు నెలఁతలపొందు
నీవు గల్గినఁ బుత్ర నివహంబు గలుగు
నీవు గల్గినఁ గల్గు నిత్యసౌఖ్యములు
నీవు గల్గినఁ గల్గు నిత్యధర్మములు
నీవు గల్గినఁ గల్గు నిఖిలభోగములు
నీవు గల్గినఁ గల్గు నిత్యసంపదలు
నీవు గల్గినఁ గల్గు నిఖిలరాజ్యములు
నెడ లేదు భాషింప నిదె చేర వచ్చె
మిడుఁగుఱు లడరంగ మిన్నంది వహ్ని
తెగువ లే కున్నను దెగుట నిక్కంబు

పెదవులు, వెరవైనవంకగా = వీలయినదిక్కుగా, నివహము= సమూహము, ఎడలేదుభాషింప = మాటలాడుటకు అవకాశము లేదు, మిన్నంది = ఆకాశముముట్టి - మిక్కిలిపొడవుగా పెరిఁగియనుట, తెగువలేకున్నను తెగుటనిజంబు = సాహసము చేయనియెడల చచ్చుటనిశ్చయము, తొలుక...

సుగుణాత్త తొలుత నేఁ జొచ్చినపిదప
భగవంతుఁ డొనరించుపద్ధతి జరుగు
తగవు మీఱఁగఁ దెంపు దయ సేయు' మనుచు
వేఁడినఁ దల వ్రేల వ్రేసి నిట్టూర్పు
వేఁడి యై నృపతి నివ్వెఱ నూర కున్న
వసుధీశు నతిభక్తి వలగొని మ్రొక్కి
మసలక చనుచంద్రమతివెంటఁ దగిలి
'యమ్మమ్మ నీ విపు డగ్నిలో నుఱుక
సమ్మదం బొడవంగఁ జనియెద వేని
వత్తు నేనును నన్ను వదలక తిగిచి
యొత్తికొ' మ్మనుచుఁ బెల్లెసఁగుదైన్యమునఁ 2240
గిదుకుచుఁ జిన్ని కెంగేలఁ బైకొంగుఁ
గదియఁబంచి బుడిబుడి కన్నీరు దెచ్చి

జరుగు = మొదట నేర్పగ్నిలోఁ బ్రవేశింపఁగా పిదప దైవము కావించుదారి కాఁగలదు, తెంపుదయ సేయుఁము = తెగువచేసి యగ్నిలోఁబడుటకు అనుమతియిమ్ము, నివ్వెఱ = మిక్కిలి భయము, వలగొని = ప్రదక్షిణముసేసి, కిదుకుచు = మెల్లగా శబ్దించుచు, చిన్ని కెంగేల = సొగసైన చిన్నయొట్టిచేతితో,

మోహ మేర్పడఁ గుచంబుల మోము రాచు
లోహితాస్యునిఁ జూచి లోనన పొక్కి
యక్కునఁ గదియించి యాదల నివిరి
చెక్కిలి నొక్కి యాచిన్నారిబొజ్జఁ
బుడికి చక్కిలిగింత పుచ్చి కన్నీరు
దుడిచి ముద్దులచుంచు దువ్వి మూరొక్కనుచు
'నాయన్న నాకూన నాముద్దుపట్టి
మాయయ్య యీవేర్చుమంటఁ జల్లార్చి
వత్తు వేవేగ రావలదు నా తోడఁ
జిత్త మారఁగ నీకుఁ జేకూరు శుభము'
లని యొట్టకేలకు నాలోహితాస్యు
మనుజేశుకడ నిల్చి మఱి యొండుదలఁపు
మది లేక నిల్చి యమ్మగువ ప్రాణేశుఁ
బదిలంబుగా మనఃపద్మంబునందు
ధృతి నిల్చి చంద్రమతీదేవి భక్తిఁ
బ్రతిముఖం బై యగ్నిభట్టారకునకుఁ
దరుణప్రవాళసుందరకాంతిఁ దనరు

తరుణప్రవాళసుందరకాంతి = లేత చిగుళ్ల వంటిసొగసైన

కరపల్లవంబులు గర మొప్ప మొగిచి
'వరద వై శ్వానర వరదయూలోల
దురితసముత్కరతూలవాతూల
మదిలోన వాక్కున మతి చేతలందు
వదలక పతిభక్తి వఱలుదు నేని
నరలోకనుతుఁ డైననాకూర్మవిభుఁడు
పరమసత్కీంబు దప్పక మను నేని
పరమశీతలుఁడ వై ప్రాణదానంబుఁ
గరుణమైఁ దొలుత నక్షత్రున కొసఁగి
మునినాథుబుణమున మునిఁగి పోకుండ
మనుజేశుఁ గొడుకును మతి కావు' మనుచుఁ
జెచ్చర రాయంచ చెంగల్వకొలనుఁ
జొచ్చినగతిఁ జిచ్చుఁ జొచ్చి యానడుమఁ

కాంతితో, దురిత...తూల - దురితసముత్కర=పాపసమూహమునెడి, తూల = దూదికి, వాతూల = గాలియైనవాఁడాగాలి దూదిని పింజేలుగా నెగురఁగొట్టునట్లు పాపసమూహమును నాశమునేయువాఁడాయనుట, కలయఁబూసినకింశుకములు - అంతటనుఎఱ్ఱిగా పూచియున్న మోదుగుచెట్లు,

గలయఁ బూసినకింశుకంబులలోనఁ
జెలువారు చున్నరాచిలుక చందమునఁ
బ్రబలసంధ్యారాగపటలంబునందు
సొబ గొందుక్రొన్నెలసోగ బాగునను
మలసి మండెడు పెనుమంటలలోన
నిలిచి మ్రోదీఁగెకాంతికి వన్నె నిగుడ
దీపింప రానిపాతివ్రత్యమహిమ
కేపార వెఱఁ గంది యొల్ల దేవతలుఁ 2280
బొరిఁ బొరి నుతియింపఁ బువ్వులవాన
గురిసె నప్పుడు వహ్నా గొబ్బున నడఁగ

ప్రబల...పటలమునందు = దట్టమైన సంజకెంజాయలసమూహమునందు, సొబగు ఒందు = అందగించునట్టి, క్రొన్నెల సోగబాగునను = లేతయగు నిడుదగానున్న చంద్రరేఖవిధమున - ఇటచెంగల్వకొలను, పూచిన మోదుగుచెట్లు, దట్టంపు సంజకెంజాయలు అగ్నికిని, రాయంచ, రాచిలుక, క్రొన్నెల సోగయనునివి చంద్రమతికిని జెప్పికూఁడని తెలియంనది. మ్రోదీఁగె...నిగుడ - తీఁగవంటి మేనికాంతికి యాయగ్ని యందు మఱింతకాంతి హెచ్చఁగా, నిగుడుకీలలక =

ఘన మైనభక్తితో గరములు మొగిచి
'నలినాప్తకులనాథ నావిన్నపించు
పలుకు వేఱొకటి గా భావింప వలదు 2210
దలముగా నలుదిశల్ దలకొని మండఁ
జలిచీమ కొఱవిపై జనుదెంచినట్లు
వలయంబుగా మండి వచ్చు కార్చిచ్చు
కులికి యొందును వెళ్లి నుఱికి పో రాక
సుడి వడి మనలోనఁ జొచ్చి వాతెఱలు
దడుపుచు నున్నయీతపసికుమారుఁ

అన్వయము, దలముగా...చనుదెంచినట్లు = నలుప్రక్కల దట్టముగా కార్చిచ్చుక్రమ్ముకొని వచ్చుచుండఁగా చలిచీమ తప్పించుకొనుటకై నమడునున్న యొకకొఱవిపైనెక్కి ప్రాణ నట్లు నక్షత్రకుఁడు తమ్ము నండగొని యొడిగియుండ్నాఁ డనుట. తమ్ము కొఱవిగా రూపించుటచే తామును ఆకార్చి చ్చులో కొఱవివలెఁగాలనుండుట సూచితము. చలిచీమ కొఱవి నాశ్రయించుట యెట్లువ్యర్థమో అట్లేకాలనున్న తమ్మాశ్రయించుటయం వ్యర్థమనుట, ఉలికి = భయపడి, వెళ్లి నుఱికి = వెడలదూకి, సుడివడి = తబ్బిబ్బుపడి, వాతెఱలు =

యాపద లెడఁబాసి యలరంగఁ గలిగె
నీపుణ్యవర్తన నెగడె లోకముల
నే రట్టుఁ దిట్టు నా కెసఁగక యుండ
బోరన మునిపుత్రుఁ బ్రోచితి గాన 2300
నీనిమిత్తంబున నెలఁత నా కింకఁ
బూని కౌశికుబుణంబును దీర్పఁ గలుగు'
నని యుచితోక్తుల నమ్మహీవిభుఁడు
తనదేవి ప్రియ మూరఁ దగ గారవింప
నప్పు డాకౌశికుం డవ్విధం బెల్ల
దప్పక వీక్షించి తద్దయు నలిగి
'కాలాగ్నిఁ బోనియీకార్చిచ్చుచేతఁ
గాలి వే భస్మంబు గాక తా నిలిచి
పతియును దాను నెప్పటియట్ల కలసి
సుతుని ముద్దాడుచు సురలు నుతింప 2310
నున్నది కళ్యాణి కొక్కింత యైనఁ
జెన్నుఁ జే యుండదు సీమంతవీథి

అపవాదము, సీమంతవీథి = పాపటరేక, అలికము = నెత్తి,

సుగుణాత్త తొలుత నేఁ జొచ్చినపిదప
భగవంతుఁ డొనరించుపద్ధతి జరుగు
తగవు మీఱఁగఁ దెంపు దయ సేయు' మనుచు
వేఁడినఁ దల వ్రేల వ్రేసి నిట్టూర్పు
వేఁడి యై నృపతి నివ్వెఱ నూర కున్న
వసుధీశు నతిభక్తి వలగొని మ్రొక్కి
మసలక చనుచంద్రమతివెంటఁ దగిలి
'యమ్మమ్మ నీ విపు డగ్నిలో నుఱుక
సమ్మదం బొడవంగఁ జనియెద వేని
వత్తు నేనును నన్ను వదలక తిగిచి
యొత్తికొ' మ్మనుచుఁ బెల్లెసఁగుదైన్యమునఁ 2240
గిదుకుచుఁ జిన్ని కెంగేలఁ బైకొంగుఁ
గదియఁబంచి బుడిబుడి కన్నీరు దెచ్చి

జరుగు = మొదట నేర్పగ్నిలోఁ బ్రవేశింపఁగా పిదప దైవము కావించుదారి కాఁగలదు, తెంపుదయ సేయుఁము = తెగువచేసి యగ్నిలోఁబడుటకు అనుమతియిమ్ము, నివ్వెఱ = మిక్కిలి భయము, వలగొని = ప్రదక్షిణముసేసి, కిదుకుచు = మెల్లగా శబ్దించుచు, చిన్ని కెంగేల = సొగసైన చిన్నయొట్టిచేతితో,

మోహ మేర్పడఁ గుచంబుల మోము రాచు
లోహితాస్యునిఁ జూచి లోనన పొక్కి
యక్కునఁ గదియించి యాదల నివిరి
చెక్కిలి నొక్కి యాచిన్నారిబొజ్జఁ
బుడికి చక్కిలిగింత పుచ్చి కన్నీరు
దుడిచి ముద్దులచుంచు దువ్వి మూరొక్కనుచు
'నాయన్న నాకూన నాముద్దుపట్టి
మాయయ్య యీవేర్చుమంటఁ జల్లార్చి
వత్తు వేవేగ రావలదు నా తోడఁ
జిత్త మారఁగ నీకుఁ జేకూరు శుభము'
లని యొట్టకేలకు నాలోహితాస్యు
మనుజేశుకడ నిల్చి మఱి యొండుదలఁపు
మది లేక నిల్చి యమ్మగువ ప్రాణేశుఁ
బదిలంబుగా మనఃపద్మంబునందు
ధృతి నిల్చి చంద్రమతీదేవి భక్తిఁ
బ్రతిముఖం బై యగ్నిభట్టారకునకుఁ
దరుణప్రవాళసుందరకాంతిఁ దనరు

తరుణప్రవాళసుందరకాంతి = లేత చిగుళ్ల వంటిసొగసైన

నక్షత్రకునకుఁ దిన్నఁగ నిట్టు లనియెఁ
'జయ్యన బహువేదశాస్త్రపారీణు
లయ్యున్నసా శిష్య లందఱిలోన
వెలయునట్టాదశవిద్యలయందు
బలవంతుఁ గావించి పాటించు నిన్ను
నేచందమున నైన నీ వధూమణికి
నీ చక్రవర్తిపై నెసఁగినకూర్మి
వీడి పోవఁగఁ బల్క విరిపోటు నేసి
జోడుఁ బాపుము దాన సురసమై జరుగుఁ
గైకొని నాసేయుకపటకృత్యములు
లేకున్నఁ గొన సాఁగ లేవు నిక్కువము
సేయు మీపని కార్యసిద్ధి నా కొదవు
పోయి వచ్చెద'ననిపోయె నమ్మౌని
యంత నక్షత్రకుం డామహారాజు
కాంతాశిరోమణిఁ గాంచి దీవించి

వధూమును ఒండొంటికి తగులునట్లుగా, విరిపోటు=వీడ్కాటు - ఎడఁబాటు, జోడు=జంట 'దాన నాచేయంకపటకృత్యములు సురసమై జరగు' ననియన్వయము. సురసమై = మిక్కిలి రస

గలయఁ బూసినకింశుకంబులలోనఁ
జెలువారు చున్నరాచిలుక చందమునఁ
బ్రబలసంధ్యారాగపటలంబునందు
సొబ గొందుక్రొన్నెలసోగ బాగునను
మలసి మండెడు పెనుమంటలలోన
నిలిచి మ్రోదీఁగెకాంతికి వన్నె నిగుడ
దీపింప రానిపాతివ్రత్యమహిమ
కేపార వెఱఁ గంది యొల్ల దేవతలుఁ 2280
బొరిఁ బొరి నుతియింపఁ బువ్వులవాన
గురిసె నప్పుడు వహ్నా గొబ్బున నడఁగ

ప్రబల...పటలమునందు = దట్టమైన సంజకెంజాయలసమూహమునందు, సొబగు ఒందు = అందగించునట్టి, క్రొన్నెల సోగబాగునను = లేతయగు నిడుదగానున్న చంద్రరేఖవిధమున - ఇటచెంగల్వకొలను, పూచిన మోదుగుచెట్లు, దట్టంపు సంజకెంజాయలు అగ్నికిని, రాయంచ, రాచిలుక, క్రొన్నెల సోగయనునివి చంద్రమతికిని జెప్పికూఁడని తెలియంనది. మ్రోదీఁగె...నిగుడ - తీఁగవంటి మేనికాంతికి యాయగ్ని యందు మఱింతకాంతి హెచ్చఁగా, నిగుడుకీలలక =

నిగుడుకీలలు మాని నివురు పైఁగప్పి
పొగులుట లుడిగి నిప్పుకలు సల్లారె
నావిథంబునను దావాగ్ని సల్లారి
పోవుటయును ముహూర్తభ్రమఁగా మెఱసి
తలపువ్వు వాడక తరుణీలలామ
యెలనవ్వు సిగురొత్త నెప్పటి యట్టు
లలవడఁ జేతు లల్లార్చుచు నెదుర
నలరి యానందనృత్యముఁ జూపు చున్న 2290
యాలోహితాస్యుని నక్కునఁ జేర్చి
పాలు చన్నులఁ జేఁపి పయ్యెద దడియ
జడిగొని హర్షాశ్రుజలముల మేనిఁ
దడిపి ముద్దాడుచు ధవునకు నర్థి
నిలఁ జూఁగి మ్రొక్కిన 'నింతి నీ యట్టి
కులసతి నాకుఁ గల్గుటఁ గాదె యిట్టి

సాఁగుచున్నజ్వాలలను, నివురుపైఁగప్పి = మండుటతీసి పైని నివురుగ్రమ్మి, పొగులుట = కుములుట. తలపువ్వువాడక = తలయందలి పువ్వుసైతము కందక - ఇంచుకైనను కనుగందక యనుట - ఇది భాషాశైలి; ఎలనవ్వు = చిఱునవ్వు, రట్టు=

యాపద లెడఁబాసి యలరంగఁ గలిగె
నీపుణ్యవర్తన నెగడె లోకముల
నే రట్టుఁ దిట్టు నా కెసఁగక యుండ
బోరన మునిపుత్రుఁ బ్రోచితి గాన 2300
నీనిమిత్తంబున నెలఁత నా కింకఁ
బూని కౌశికుబుణంబును దీర్పఁ గలుగు'
నని యుచితోక్తుల నమ్మహీవిభుఁడు
తనదేవి ప్రియ మూరఁ దగ గారవింప
నప్పు డాకౌశికుం డవ్విధం బెల్ల
దప్పక వీక్షించి తద్దయు నలిగి
'కాలాగ్నిఁ బోనియీకార్చిచ్చుచేతఁ
గాలి వే భస్మంబు గాక తా నిలిచి
పతియును దాను నెప్పటియట్ల కలసి
సుతుని ముద్దాడుచు సురలు నుతింప 2310
నున్నది కళ్యాణి కొక్కింత యైనఁ
జెన్నుఁ జే యుండదు సీమంతవీథి

అపవాదము, సీమంతవీథి = పాపటరేక, అలికము = నెత్తి,

యలికంబు సెమరింప దలకలు గమర
వెలనవ్వు గడివోవ దెసఁగదు దప్పి
చిలుకదు కన్నీరు జిగి దప్పి మేను
సొలయ దేమియుఁ బొగచూరదు వలువ
పసిమి దప్పదు కమ్మపసపు లేఁబూఁత
కసుగంద వడుగులుఁ గమురవ్ఁ జేతు
లీతగ వీతెంపు నీపెంపు సొంపు
లీకెఱుం గిమేర లీదిట్టతనము 2320
లెందు మహాశ్చర్య మేమున వచ్చు
నిందుకళా ధరుం డెఱుఁగు నొక్కఁడు
బాపురే నా తపోబలమునకంచె

ఆలకలు = ముంగురులు, కమరవు = కాలవు, కడివోవను = వాసనపోవదు - చెడిపోదు. చిలుకదు = తొరఁగదు - కన్నీరుకాఁజిదనుట. సొలయదు = బడలదు, పొగచూరదు వలువ = వస్త్రము మాఁడిపొగయదు, కమ్మపసపు లేఁబూఁత = మంచిపసపు పలుచగాఁబూసినభ్రూఁత, కసుగందవు = కొంచె మైనను వాఁడవు, ఇందుకళాధరుఁడు = శివుఁడు, బాపురే = సెబాసు, వెఱపింపఁబోయి... తెఱఁగయ్యె - ఒకరిని భయ

దేవి నక్షత్రకు దెసఁ జూచి పలికె
'సతి కేడుగడయును జర్చింపఁ బతిరొ
పతియ చూ డైవ మెబ్భంగుల సతికి
బలవంత మగువిధి ప్రాణేశుఁబాప
వలవంత జెందినవరవధూమణికి
భారంబు హారంబు భాసురగంధ
సారం బసారంబు సారకాసార
తీరంబు దూరంబు తీవ్రసల్లాప
కీరంబు క్రూరంబు కిన్నరమంజు

ఆవశ్యకతకు - లేక-ఆవశ్యకకార్యమునకు, ఏడుగడ=స్వామి, చర్చింపక = విచారింపఁగా, పాపక = ఎడఁబాపఁగా, వలవంతక = దుఃఖమును, వరవధూమణికిక = ఉత్తమురాలైన స్త్రీరత్నమునకు, హారము, భారంబు = బరువు, భాసుర గంధసారంబు = మనోజ్ఞమైనచందనము, అసారంబు = పస లేనిది, సార కాసారతీరంబు = శ్రేష్ఠమైనసరస్సుయొక్క గట్టు, దూరంబు = దవ్వయినది - పోవనొప్పనిది, తీవ్ర సల్లాపకీరంబు = వడిగలపలుకులుగలచిలుక, క్రూరంబు = కొటువైనది, కిన్నరమంజుసాదంబు = కిన్నరవీణయొక్క

సాదంబు ఖేదంబు నవచంద్రకాంత
వేదులు సూదులు విరచితోద్యాన
చూతంబు భూతంబు సురభికస్తూరి
పూఁతలు రోఁతలు పూర్ణచంద్రికల
మెఱుపులు వెఱుపులు మెత్తని దూది
పఱుపులు మఱుపులు పరభృతసమితి
కూఁతలు ఘాతలు గొదమతుమ్మెదల

యింపయినధ్వని, ఖేదము = దుఃఖము - దుఃఖకరమనుట. నవచంద్రకాంతవేదులు = క్రొత్తలై చంద్రకాంత శిలల యరుఁగులు, సూదులు = సూదులవలె నొప్పించునవి, విరచిత ఉద్యానచూతము = చక్కఁగానేర్పరుపఁబడిన ఎల తోఁటయందలి మామిడి, భూతంబు = భూతమువలె భయం కరమైనది, సురభి కస్తూరి పూఁతలు = వాసనగల కస్తూరి పూఁతలు, రోఁతలు = అసహ్యములు, పూర్ణచంద్రికల మెఱుపులు = పండువెన్నెలప్రకాశములు, వెఱుపులు=భయం కరములు, మఱుపులు = మఱపునకుపాత్రములు - మఱచి పోవఁబడునవియనుట, పరభృతసమితి = కోవెలలసమూ హము, ఘాతలు = దెబ్బలు - దెబ్బల వలెగడుసైనవి, ప్రేఁ

'దేవి నీ వైనపాతి వ్రత్యకుహిము
వేవేలదెఱఁగుల విసుతింప నరిది
యనలకీలావళి కావహుతి యైన
ననుఁ బ్రాణములు గాచి నయమునఁ బ్రోచి
తీక్షితి స్త్రీలలో నెన్నఁగా మొదలి
పట్ట మేర్పడఁగ లోపాముద్ర నెన్ని 2360
యాయరుంధతిఁ జెప్పి యనసూయఁ బొగడి
శ్రీ యలకార శచీదేవిఁ దలఁచి
యలవడఁ గొనియాడ నగుఁ గాక యున్న
పొలఁతులు నీతోడఁ బురుడింప గలరె
కరుణామై నీ యుపకారంబు నాకుఁ
బరఁగఁ జేసిననీకుఁ బ్రత్యుపకార

వంతముగా, అనల కీల ఆవళికిన్ = అగ్ని జ్వాలలవరుసకు, ఆహుతి = బలి, మొదలిపట్టము = మిక్కిలి మేలయినతర గతి, ఏర్పడఁగాన్ = తేటపడునట్లు, మొనటఅరుంధతి మొదలుగా శచీదేవివఱకుఁ గలపతివ్రతల నెన్ని వారితో పాటిగా నిన్నును ఎన్నవలయుఁనుగాని, ఉన్నపొలఁతులు = తక్కియున్న కేవలస్త్రీలు, పురుడింపన్ = సరిపోల, కౌశిక

రసములు విసములు రమ్యహిమాంబు
పూరంబు గాదు కర్పూరంబు నేఁదు
వీరుండు మూరుఁ డీవిధమును గాక
ముదమునఁ గులశీలములు మదిఁ గోరి
బ్రదుకుపతి ప్రతారత్నంబులకును
బతి లేనిరాజ్యసంపద లవి యేల
పతి లేనిసుతు లేల బంధువు లేల 2430
పతి లేనిహితు లేల ప్రాణంబు లేల
మతిఁ దలపోయ నీ మానవేశ్వరుఁడు
నా కూర్మి నిలుకడ నా తోడునీడ

నుసములు = కనరులు, పృథుమకరందరసములు = గొప్ప పూఁదేనెద్రవములు, రమ్యహిమాంబుపూరంబు = మేలైన పన్నీటిముంపు, కాదు = ఇష్టముగాదు, మారుఁడు వీరుఁడు = మన్మథుఁడో పరాక్రమశాలి - పురుషునిఁ బాసినస్త్రీకి మన్మథునిపరాక్రమమునోర్చుట కష్టమనుట, ఈవిధమునుగాక = ఈప్రకారమేకాక - అనఁగా నింకవఱకు పలినిబాసిన స్త్రీకి వలపుచేఁగలుగఁనట్టిబాధలు చెప్పి యిప్పుడు పాతివ్రత్యధర్మమునుబట్టి కలుగు నభోగ్యములను జెప్పుచున్నది, నాకూర్మి

గమరక పోవచ్చుఁ గాక కల్పాంత
డమరు నిష్ఠుర ధమధమ రవ స్ఫురిత
పటుతర బ్రహ్మాండ భాండ చండీశ
చటుల రౌద్రాకృతి సమకొనఁ బేర్చు
కుటిలకౌశికుతీవ్ర కోపాగ్ని శిఖలఁ
బెట పెటఁ బ్రేలక ప్రిదిలి పో వశమె
యదియంబును గాక నేఁ డాదిగా నింకఁ

మిడుఁగుఱులచేత, కల్పాం...రౌద్రాకృతి - కల్పాంత = ప్రళయమందలి, డమరు = డమరువాద్యమునొక్క, నిష్ఠుర = కఠోరమైన, ధమధమరవ = ధమధమయనుశబ్దముచేత, స్ఫురిత = ఆల్లలార్ఫుబడిన, పటుతర = మిక్కిలిపటుమైన, బ్రహ్మాండభాండ = కుండలవంటి బ్రహ్మాండములుగలవాఁడైన - తనడమరు మ్రోత లచేత బ్రహ్మాండముల నల్లలార్చువాఁడైనయనుట, చండీశ = శివునియొక్క, చటుల = మిక్కుటమైన, రౌద్రఆకృతి = భయంకరమైన ఆకారము, సమకొనక = జతపడునట్లుగా, కుటిలకౌశికు = వంచకుఁడైనవిశ్వామిత్రునియొక్క, పెటపెటఁబ్రేలక = పెటపెటమని మాఁడక, ప్రిదిలిపోక = జాఱిపడ్డించుకొనిపోవుటకు నేఁడాదిగాక = నేఁడు మొదలుకొని, చిక్కిక = మిగి

జగ మెఱుంగఁగ హరిశ్చంద్ర భూవిభుఁడు
నెగడుసత్కీర్తి నియతిఁ బెం పొంది
వెలయ నష్టాదశద్వీపసంధులను
నెలమిమైఁ గ్రమ్మజి నేలు నిక్కముగ'
ననుటయు 'నిది తథ్య' మని వినువీథి
ననఁ వొంద భాషించె నశరీరవాణి
యది విని ముదిని నత్యాశ్చర్య మంది
కొదుకుచు నత్రకుం డూరకుండె.

ప్రథమభాగము సమాప్తము

నియతిక్ = ప్రకాశించుచున్న సత్యమేపలికెడి నియమమును యొక్క నిలుకడచేత, పెంపు = ఐశ్వర్యము, కొదుకుచుక్ = సంకోచించుచు.

హరిశ్చంద్రోపాఖ్యానము

ద్వి ప ద

ద్వి తీ య భా గ ము

మును జేసుఁ డంత నమ్మగువ నీక్షించి
'మనకు నేఁ డిచ్చోట మసలుట దగదు
ముందటి నున్నది ముయ్యేఱు నేల
యం దున్న జనులు మహాజను' లనిన
వనిత యి ట్లనుఁ బ్రాణవల్లభుఁ జూచి
'పెను పొందుతత్పురిపే రేమి దేవ
యొనరంగ నేలెడియొడయుఁ డెవ్వాఁడు
మన కె ట్ల రందు సంబంధ బాంధవులు

ముయ్యేఱు నేల = 'త్రిస్రోతా' అన్నట్టిమూఁడు ప్ర వా
హములుగా గంగానది ప్రవహించు స్థలము, మహాజనులు =
గొప్పవారు - పుణ్యాత్ములనఁట, ఒనరంగ = ఒప్పునట్లుగా,
ఒడయుఁడు = ఏలిక - ప్రభువు, ఇందుకళాధరుఁడు =

సాదంబు ఖేదంబు నవచంద్రకాంత
వేదులు సూదులు విరచితోద్యాన
చూతంబు భూతంబు సురభికస్తూరి
పూఁతలు రోఁతలు పూర్ణచంద్రికల
మెఱుపులు వెఱుపులు మెత్తని దూది
పఱుపులు మఱుపులు పరభృతసమితి
కూఁతలు ఘాతలు గొదమతుమ్మెదల

యింపయినధ్వని, ఖేదము = దుఃఖము - దుఃఖకరమనుట. నవచంద్రకాంతవేదులు = క్రొత్తలై చంద్రకాంత శిలల యరుఁగులు, సూదులు = సూదులవలె నొప్పించునవి, విరచిత ఉద్యానచూతము = చక్కఁగానేర్పరుపఁబడిన ఎల తోఁటయందలి మామిడి, భూతంబు = భూతమువలె భయం కరమైనది, సురభి కస్తూరి పూఁతలు = వాసనగల కస్తూరి పూఁతలు, రోఁతలు = అసహ్యములు, పూర్ణచంద్రికల మెఱుపులు = పండువెన్నెలప్రకాశములు, వెఱుపులు=భయం కరములు, మఱుపులు = మఱపునకుపాత్రములు - మఱచి పోవఁబడునవియనుట, పరభృతసమితి = కోవెలలసమూ హము, ఘాతలు = దెబ్బలు - దెబ్బల వలెగడుసైనవి, ప్రేఁ

మ్రోఁతలు వ్రేఁతలు ముద్దురాయంచ
మురువులు పరువులు మోహాంపుఁజెలుల
సరసమ్ముల్ విరసమ్ముల్ చందనానిలపు
మెలఁకువ యలఁకువ మేల్మి చెంగావి
జిలుగులు సిలుగులు చివురుఁజప్పరపుఁ 2420
బొంతలు వింతలు పూఁబొదరిండ్లు
క్రొంతలు వంతలు కనుసీయసరసి
బిసములు నుసములు పృథుమకరంద

తలు = దెబ్బలు, మురువులు = నడలమారిపమ్ములు, పరువులు = పరుగెత్తిపోవునవి - దూరముగా పలాయితములగునటు, చందనఅనిలపు = చందనపుఁగొండనుండి వీచుగాలియొక్క-, మెలఁకువ = సంచారము - వీచుట, అలఁకువ = ఆయాసము - ఆయాసకరమనుట - జిలుగులు = సన్నవస్త్రములు, సిలుగులు = ఉపద్రవమ్ములు, చివురు చప్పరపు బొంతలు = చిగురుటాకులతోపన్నినచౌకపుపందిరియొక్క- సమీపములు, వింతలు = ఆశ్చర్యము - అనుభవించుట యరుదనుట, క్రొంతలు = రచ్చలు - స్థానములనుట, వంతలు = దుఃఖములు - దుఃఖకరములనుట. కమనీయసరసి = మనోహరమైనకొలనుయొక్క-, బిసములు = తామరతూండ్లు,

రసములు విసములు రమ్యహిమాంబు
పూరంబు గాదు కర్పూరంబు నేఁదు
వీరుండు మూరుఁ డీవిధమును గాక
ముదమునఁ గులశీలములు మదిఁ గోరి
బ్రదుకుపతి ప్రతారత్నంబులకును
బతి లేనిరాజ్యసంపద లవి యేల
పతి లేనిసుతు లేల బంధువు లేల 2430
పతి లేనిహితు లేల ప్రాణంబు లేల
మతిఁ దలపోయ నీ మానవేశ్వరుఁడు
నా కూర్మి నిలుకడ నా తోడునీడ

నుసములు = కనరులు, పృథుమకరందరసములు = గొప్ప పూఁదేనెద్రవములు, రమ్యహిమాంబుపూరంబు = మేలైన పన్నీటిముంపు, కాదు = ఇష్టముగాదు, మారుఁడు వీరుఁడు = మన్మథుఁడో పరాక్రమశాలి - పురుషునిఁ బాసినస్త్రీకి మన్మథునిపరాక్రమమునోర్చుట కష్టమనుట, ఈవిధమునుగాక = ఈప్రకారమేకాక - అనఁగా నింకవఱకు పలినిబాసిన స్త్రీకి వలపుచేఁగలుగఁనట్టిబాధలు చెప్పి యిప్పుడు పాతివ్రత్యధర్మమునుబట్టి కలుగు నభోగ్యములను జెప్పుచున్నది, నాకూర్మి

గనుఁగొని హస్తపంకజములు మొగిచి
నుదుటఁ గీలించి సన్నుతు లొప్ప భక్తిఁ
గదిసి నందనుఁడును గాంతయుఁదాను
నాపుణ్యవాహినియం దవగాహ
మోపికఁ గావించి యుచితాహ్నికములఁ
గ్రమమునఁ దీర్చి యక్కడఁ గొంతసేపు
శ్రమము దీరఁగ నిల్చి జననాథతిలకుఁ
డట చని ముందట నా వేల్పు చేటి
తటమున నురుతరద్వారకవాట
వాపీతటాకోపవనసమున్నత్తుంగ
గోపుర ధ్వజ మణి కుడ్య విచిత్ర

బుట్టినది, నందనుఁడు = కొడుకు, పుణ్యవాహిని = పవిత్ర మగునది, అవగాహము = స్నానము, ఉచిత ఆహ్నికముల= తగినట్టిపగటికర్మములను, వేల్పుచేటితటము = దేవనదియైన గంగగట్టు, ఉరుతర...సామగ్రి - ఉరుతర = మిక్కిలి గొప్పదైన, ద్వారకవాట = ద్వారపుతలుపులును, వాపీ = నడబావులును, తటాక = చెఱువులును, ఉపవన = తోటలును, సముత్తుంగగోపుర=పొడవైన గోపురములును, ధ్వజ=

తోరణ ప్రాసాద తురగ మదాంధ
వారణ రథ భట వ్రాత సామగ్రిఁ
జెన్నొందు చున్న కాశీపురిఁ జేరి
కన్నులు విలసిల్లఁగా మహీవిభుఁడు
ముదమునఁ దనదేవిమోము వీక్షించి
మదిరాక్షి యిందులమహిమ వర్ణింపఁ
బనిమూఁడుముఖములఫణియును జాలఁ
డిది వేదవిఖ్యాత మిది ముక్తిమార్గ
మిది స్వర్గసోపాన మిది సిద్ధసేవ్య
మిది దోషచయదూర మిది తీర్థసార 60

ధ్వజములును, మణికుడ్య=రత్నమయమైనగోడలును, విచిత్ర = వింతలైన, తోరణ = ముఖద్వారములును, ప్రాసాద = మేడలును, తురగ = గుఱ్ఱములు, మదాంధవారణ = మద ముచే కన్నుఁగానని యేనుఁగులు, రథ = రథములును, భట వ్రాత = బంట్లసమూహములును, సామగ్రి = వీనియొక్క సంపూర్ణతచేత, దోషచయదూరము = దోషసమూహములకు దవ్వయినది = దోషములసెల్లపోఁగొట్టునది. తీర్థసారము =

మిది భుక్తిముక్తిద మిది సత్యచరిత
మిది శంకరక్షేత్ర మిట్టిచిత్రంబు
కంతునికొఱి రోసి కన్నులు మూసి
చింత లొక్కటిఁ జేసి శివుఁ దలపోసి
యల సంతతోల్లాస మందెడువాసి
గలిగించునీకాశి ఘనపుణ్యరాశి
వామాక్షి విప్రుని వధియించునతఁడు
కామాంధుఁ డై తల్లిఁ గదిసినయతఁడు
నుడుగక సురఁ ద్రాగు చుండెడునతఁడుఁ
దొడరి సువర్ణంబు దొంగిలునతఁడు 70
వనితల శిశువుల వధియించునతఁడుఁ
గినుకమై ధేనువుఁ గెడపినయతఁడుఁ
గొండీఁడు గృహదాహకుఁడు గరదుండుఁ

శ్రేష్ఠమైనతీర్థము. భుక్తిముక్తిదము = భోగమోక్షముల నొసఁగునది. కంతునికొఱి = మన్మథునితక్కువ, సంతతోల్లాసము = ఎడతెగని యానందము, వాసి = మేలిమి - ఆధిక్యము, సుర = కల్లు, సువర్ణము = బంగారు, కెడపిన = చంపిన, కొండీఁడు = కొండెము చెప్పువాఁడు, గృహదాహ

ఘనయప్ప తెగటార్ప మది వేఁడువారి
వినిపింపు వారల వినులాత్మ' యనినఁ
జందనగంధి కాజననాథుఁ డనియె
'నిందుకళాధరుం డేలు నప్పురము
నావిశ్వనాథుఁడే యాత్మ బాంధవుఁడు
దైవంబుఁ ద్రాతయు దాతయు మనకు
నగలక మునినాథునప్పున కొక్క
తెగసేయ వలయు నో దేవి యెట్లైన'
నని కుమారునిఁ దనయంస మెక్కించు
కొని యట పోవుచోఁ గొంత దవ్వులకు
నరుణారవిందంబు లడుగులు గాఁగ
దరుల గ్రుమ్మరువనదంతావళముల
యురుతరతుండంబు లూరులు గాఁగ

శివుఁడు, త్రాత = రక్షకుఁడు, అగలక = వెనుదీయక, తెగ= విధము, అంసము = మూఁపు, అరుణారవిందంబులు = ఎఱ్ఱి దామరలు, దరులన్ = గట్టులందు, వనదంతావళములు = అడవియేనుఁగులయొక్క, ఉరుతరతుండములు = మిక్కిలి గొప్పవైన తొండములు, ఊరులుగాగన్ = తొడలు

సరససై కతసీమ జఘనంబు గాఁగ
సురుచిరం బగుమేటిసుడి నాభి గాఁగఁ
గర మొప్పుచిఱుతరఁగలు వళుల్ గాఁగ
నునుఁదీఁగనాచు లేనూఁగారు గాఁగ
నెనయ జక్కఁవులు పాలిండ్లును గాఁగఁ
జెలువంపుబిసములు సేతులు గాఁగ
వెలిదమ్మి వదనారవిందమ్ము గాఁగఁ
గలికిబేడిసలు వాల్గన్నులు గాఁగ
నెలకొన్నజలవేణి నెఱివేణిగాఁగ 30

గాఁగా, సరససైకతసీమ = ఒప్పిదమైనయిసుకదిబ్బపట్టు, జఘనము = కటి, సురుచిర = అందమైన, మేటి = గొప్ప, చిఱుతరఁగలు = చిన్నయలలు, వళుల్ = కడుపుమీఁది ముడుతలును, నునుఁదీఁగనాచు = నిద్దమైనపాఁచితీఁగ, లేనూఁగారు = లేఁతయైననూఁగారు, చెలువంపుబిసములు = అందమైనతామరతూండ్లు, వెలిదమ్మి = తెల్లదామర, కలికి బేడిసలు = ప్రకాశించున్న బేడిసచేఁపలు, వాల్గన్నులు = నిడుదలైనకన్నులు, నెలకొన్నజలవేణి = నిశ్చలముగానున్న నీటిపెల్లువ, నెఱివేణిగాఁగ = నిండారుజడగాఁగా, పెల్లు=

సరవిఁ బెల్లైసఁగెడు జలకణ పంక్తు
లరు దారమౌక్తికహారముల్ గాఁగ
నవలఁ గ్రీడించు రాయంచలరవము
నవహేహునూపురనాదంబు గాఁగఁ
బెనుపొంద నెరసిన ఫేనంబు దెలుపు
దనరారు చున్న చందనచర్చ గాఁగఁ
గూలావనీరుహాకుసుమపరాగ
జాలంబు చిత్రవస్త్రంబుగా మెఱయ
జనలోకపావని జాహ్నవి గంగఁ

మిక్కిలిగా, జలకణపంక్తులు = నీటిబొట్లవరుసలు, అరుదారు మౌక్తికహారముల్ = వింతయైనముత్తెపుసరులు, నవహేమ నూపురనాదము = క్రొత్తబంగారంబియచప్పుడు, పెనుపు = పెంపు, నెరసిన ఫేనంబు దెలుపు = వ్యాపించిన నురుగు తెల్లఁదనము, చర్చ = పూఁత, కూలా...జాంము - కూల = గట్టునందలి, అవనీరుహ = చెట్లయొక్క, కుసుమపరాగ = పుప్పొడియొక్క, జాలంబు = సమూహము, గంగనుఇంత వఱకొక స్త్రీగావర్ణించినాఁడు. జనలోకపావని = భూలోకమును పవిత్రముచేయునది, జాహ్నవి - జహ్నుమునివలన

పటహా భేరీ శంఖ పణవ మృదంగ
పటు ఘుంటికా నేకబహువాద్యరవము
కాంతాసమర్పితకర్పూరశకల
కాంతనీరాజన కాంతి శోభితము
నగణితకనకకుంభాభిరామంబు
నగు విశ్వనాథమహాదేవునగరుఁ
జేరి యాదేవుని శ్రీలింగమూర్తిఁ
గోరి సద్భక్తి నెక్కొనఁగ దర్శించి

తము = వాసనగలదిగాచేయఁబడినది. పటహా...రవము - పటహా = తప్పెట, భేరీ = నగారాలు, శంఖ = చిందములు, పణవ = చిన్నతప్పెటలు, మృదంగ = మద్దెలలు, పటుఘుంటికా = గొప్పగంటలు, అనేక = పెక్కులైన, బహు = నానావిధములైన, వాద్య = వాద్యములయొక్క, రవము = ధ్వని, గలది. కాంతా...శోభితము - కాంతా = స్త్రీలచేత, సమర్పిత = అర్పింపఁబడిన, కర్పూరశకల = కప్పురపు తును కలచేత, కాంత = మనోజ్ఞమైన, నీరాజన = నివ్వాళుల యొక్క, కాంతి = ప్రకాశముచేత, శోభితము = ఒప్పునది. అగణిత...రామంబు - అగణిత = లెక్కింపరాని, కనక కుంభ = బంగారుకలశముల చేత, అభిరామంబు = మనోజ్ఞ

ధరణిఁ జాఁగిలి మ్రొక్కి తనమోఁదువ్వఁగేలు
గర మొప్ప ఫాలభాగంబునఁ జేర్చి 110
జయ భక్తమందార సజ్జనోద్ధార
జయ సద్గుణాధార సంసారదూర
జయ సత్కృపాలోల శాతత్రిశూల
జయ హుతాశననేత్ర జలజాక్షమిత్ర
జయ మేరుకోదండ జయ విష్ణుకాండ
జయ నిర్జితానంగ శశిధవళాంగ
చారుకోమలహాస చతురవిలాస
గౌరీమనోల్లాస కాశీనివాస

మైనది, భక్తమందార = భక్తులకు కల్పవృక్షమువంటివాఁడా, సజ్జన ఉద్ధార = సత్పురుషులను ఉద్ధరించువాఁడా, శాత = వాఁడియైన, హుతాశననేత్ర = నిప్పుకన్నుగలవాఁడా, జలజాక్షమిత్ర = విష్ణువునకు చెలికాఁడా, మేరుకోదండ = మేరుపర్వతము విల్లుగాఁగలవాఁడా, విష్ణుకాండ = విష్ణువు బాణముగాఁగలవాఁడా, నిర్జితానంగ = జయింపఁబడిన మన్మథుఁడుగలవాఁడా, శశిధవళాంగ = చంద్రునివలె తెల్లని అంగములు గలవాఁడా, చారుకోమలహాస = సొగసై మృదు

యీకౌశికునిబుణం బీకాశిలోన
దీనొని తీర్పఁగాఁ దెరువు గల్పింపు' 120
మని సన్నుతులు సేసి యచ్చోటు వాసి
మనమూర నా చంద్రమతిఁగొను దాను
భుక్తి ముక్తులు రెండుఁ బోలంగ నొసఁగు
భక్తవత్సలుఁ గాలభైరవుఁ గొలిచి
భసితత్రిపుండ్రంబు ఫాలలోచనము
నిశితత్రిశూలంబు నీలకంఠంబు
భోగీంద్రహారంబుఁ బునుకక ప్పెర యు
నాగకంకణమును నల్లనిమేను
మరులుకొండలును మణికుండలములుఁ

వైన నవ్వుగలవాఁడా, దీనొని = ఎదోక్కని - భ్రూని, తెరువు = మార్గము ఉపాయము, భసితత్రిపుండ్రంబు = బూదిమూఁడురేకలు, ఫాలలోచనము = నొసటికన్ను, నిశితత్రిశూలంబు=వాఁడియైనత్రిశూలము,భోగీంద్రహారంబు = సర్పశ్రేష్ఠుఁడైన వాసుకి అనెడుహారము, పునుకక ప్పెర = కపాలపాత్ర, నాగకంకణము = సర్పములకడియము,మరులు కొండలును = మోహముగొలిపెడు ఎట్టినిజటలును, చితి

జిఱుగజ్జెమొలనూలు సింగిసాదంబు 130
డాకాలిపెండెంబు డమరుపుఁ గత్తి
రాకసితలలతోరపువనమాల
సెలవిపైఁ జిఱునవ్వు చిలికెడుమోమునఁ
గలిగి యుజ్జ్వలరత్నఖచితంబు లైన
యోగవాగలు మెట్టి యొకపాద మూఁది
బాగుగా నొకపరిబాగు నటించు
నాదేవదేవుని యానందమూర్తి
మోదంబుతోఁ జిత్తమున నిల్పి మ్రొక్కి
ముఱియు నచ్చట మణిమంత్రౌషధములఁ

గజ్జె = చిన్నగజ్జెలు, సింగిసాదంబు = పొడదుప్పికొమ్ములతో చేయఁబడిన యోగుల సుషిరవాద్యవిశేషము, డాకాలిపెండెంబు = ఎడమకాలిపెండేరమును, డమరుగము, రాకాసి ...వనమాల - రాకాసితలల = రాక్షసుల శిరస్సులచేతనైన, తోరపు = పెద్ద, వనమాలయం, సెలవి = పెదవిమూల, ఉజ్జ్వలరత్నఖచితము = ప్రకాశించురత్నములచే పొదుగఁబడినది. యోగవాగలు = యోగసిద్ధులు మెట్టుపాదుకలు, ఒసపరిబాగు = శృంగారవంతునివిధము, వాటి = నేరుబా

నతులవిమానంబు నందు దన్నెలమిఁ
బ్రతిదినంబును ససంభ్రమముగాఁ గదిసి
యొసపరివన్నెలు నోరచూపులును
ముసిముసినగవులు మొగడచన్నులును
నసియాడునడుములు నలసయానములు
రస మొల్కుబింబాధరంబులుఁ గలిగి
యలరువిల్తుని మోహనాస్త్రంబు లనఁగ
నలరారురుద్రకన్యాసహస్రములు 90
వివిధభంగులఁ గొల్వ వినుతికి నెక్కి
శివలోకమున సుఖస్థితి నుండఁ గాంచు'

ననుచుఁ జిత్రంబుగా నచ్చటివహిమ
మున మార నాచంద్రమతికిఁ జెప్పుచును

తలఁచుకొన్నచోట్లనే, ఒనపరి వన్నెలు = సింగారపువగలు, మొగడచన్నులు = మొగ్గలవంటిపాలిండ్లు, అసియాడు = జవ్వాడు, అలసయానములు = మెల్లనినడలు, బింబాధరములు = దొండపండువంటి పెదవులు, అలరువిల్తుని మోహనాస్త్రములు = మన్మథుఁడు జగత్తును మోహింపఁజేయుం

నిచ్చినమితి నేఁడు నెల్లియుఁ జిక్కెఁ
బచ్చ పైకము గూడఁ బడినది లేదు
తచ్చలు పచరించి తటమటించెదవో
యిప్పు డేమఱిపాట నిటకు నేతెంచి
ముప్పిరి గొనుకోపమునఁ గొళికుండు
నన్ను వీక్షించి యీనరసాథువిూఁద
మిన్నక తరువుండి మితివోక మున్నె
పన్నుగాఁ దెమ్మన్న పఁడిచౌకముల
నెన్నుము నీవన్న నెచట నేఁ దెత్తుఁ 160
ఎసిఁడిఁ దెమ్మనుచు నేఁ బలుమాఱు వేఁడ

పిత్తఁదనమూ, ఇచ్చినమితిక్ = పెట్టినగడువులోపల, నేఁడును ఎల్లియంక్ చిక్కెను = నేఁడు రేపును మిగిలెను, బచ్చపైకము = బంగారుపైకము, కూడఁబడినది = కూడినది స్వార్థమునఁబడు. తచ్చలుపచరించి = జిత్తులు నెఱపి, తటమటించెదవు = మోసపుచ్చెదవు, ఏమఱిపాటు = పరాకుగా అదాటున, పన్నుగాక్ = ఒప్పిదముగా, పసిండిచౌక ములు కటికపరాలు = నాలుగురూపాయలవరా చౌకమనఁ

మిసుగ వేనుఁగుగ్వ్వా మొటినయట్లు
చదువు నంతరమాయెఁ జాలు నీజాగు
తుద లేదు పీనుఁగుతోడిజాగరము
బోయబొంకులు బొంకి పోయెదో లేక
మాయప్పా నేఁటితో మాన్పి పుచ్చెదవొ
నిను నేఁడు ముఖమున నెత్తురు బ్రామిఁ
గొని గుల్ల పఱుపక కొలికిక రావు
పట్టి గుత్తని నిన్నుఁ బ్రజలు వీక్షింపఁ

బడును. మిసుకవు = కదలవు, వీనుఁగుగవ్వమొటినయట్లు = పెద్దగవ్వను ఎగఁజిమ్మినను కవలనట్లు కదలకున్నావనుట. చదువును అంతరమాయె = విద్యాభ్యాసమునకును అడ్డికలిగెను, పీనుఁగుతోడిజాగరము = పీనుఁగుతోఁగూడ మేలుకొనుట - పీనుఁగుతో ఎంతసేపు మేలుకొవ్వను తుదిలేనట్లు నీజాగునకును తుదిలేదనుట. బోయబొంకులు = కటికిబొంకులు, నెత్తురుఁ బ్రామికొని = మొగమున నెత్తురులేకుండునట్లు చేసి - అవమానభయాదులవలన మొగమున నెత్తురు లేకపోవుట. ప్రసిద్ధము. గుల్లపఱుపక = గుల్లవలె తెల్లఁబాఱనీయక, కొలికి రావు = పరిపాకమునకు రావు - కార్యము తీర్పవనుట.

ధరణిఁ జాఁగిలి మ్రొక్కి తనమోఁదువ్వఁగేలు
గర మొప్ప ఫాలభాగంబునఁ జేర్చి 110
జయ భక్తమందార సజ్జనోద్ధార
జయ సద్గుణాధార సంసారదూర
జయ సత్కృపాలోల శాతత్రిశూల
జయ హుతాశననేత్ర జలజాక్షమిత్ర
జయ మేరుకోదండ జయ విష్ణుకాండ
జయ నిర్జితానంగ శశిధవళాంగ
చారుకోమలహాస చతురవిలాస
గౌరీమనోల్లాస కాశీనివాస

మైనది, భక్తమందార = భక్తులకు కల్పవృక్షమువంటివాఁడా, సజ్జన ఉద్ధార = సత్పురుషులను ఉద్ధరించువాఁడా, శాత = వాఁడియైన, హుతాశననేత్ర = నిప్పుకన్నుగలవాఁడా, జలజాక్షమిత్ర = విష్ణువునకు చెలికాఁడా, మేరుకోదండ = మేరుపర్వతము విల్లుగాఁగలవాఁడా, విష్ణుకాండ = విష్ణువు బాణముగాఁగలవాఁడా, నిర్జితానంగ = జయింపఁబడిన మన్మథుఁడుగలవాఁడా, శశిధవళాంగ = చంద్రునివలె తెల్లని అంగములు గలవాఁడా, చారుకోమలహాస = సొగసై మృదు

యీకౌశికునిబుణం బీకాశిలోన
దీనొని తీర్పఁగాఁ దెరువు గల్పింపు' 120
మని సన్నుతులు సేసి యచ్చోటు వాసి
మనమూర నా చంద్రమతిఁగొను దాను
భుక్తి ముక్తులు రెండుఁ బోలంగ నొసఁగు
భక్తవత్సలుఁ గాలభైరవుఁ గొలిచి
భసితత్రిపుండ్రంబు ఫాలలోచనము
నిశితత్రిశూలంబు నీలకంఠంబు
భోగీంద్రహారంబుఁ బునుకక ప్పెర యు
నాగకంకణమును నల్లనిమేను
మరులుకొండలును మణికుండలములుఁ

వైన నవ్వుగలవాఁడా, దీనొని = ఎదోక్కని - భ్రూని, తెరువు = మార్గము ఉపాయము, భసితత్రిపుండ్రంబు = బూదిమూఁడురేకలు, ఫాలలోచనము = నొసటికన్ను, నిశితత్రిశూలంబు=వాఁడియైనత్రిశూలము,భోగీంద్రహారంబు = సర్పశ్రేష్ఠుఁడైన వాసుకి అనెడుహారము, పునుకక ప్పెర = కపాలపాత్ర, నాగకంకణము = సర్పములకడియము,మరులు కొండలును = మోహముగొలిపెడు ఎట్టినిజటలును, చితి

జిఱుగజ్జెమొలనూలు సింగిసాదంబు 130
డాకాలిపెండెంబు డమరుపుఁ గత్తి
రాకసితలలతోరపువనమాల
సెలవిపైఁ జిఱునవ్వు చిలికెడుమోమునఁ
గలిగి యుజ్జ్వలరత్నఖచితంబు లైన
యోగవాగలు మెట్టి యొకపాద మూఁది
బాగుగా నొకపరిబాగు నటించు
నాదేవదేవుని యానందమూర్తి
మోదంబుతోఁ జిత్తమున నిల్పి మ్రొక్కి
ముఱియు నచ్చట మణిమంత్రౌషధములఁ

గజ్జె = చిన్నగజ్జెలు, సింగిసాదంబు = పొడదుప్పికొమ్ములతో చేయఁబడిన యోగుల సుషిరవాద్యవిశేషము, డాకాలిపెండెంబు = ఎడమకాలిపెండేరమును, డమరుగము, రాకాసి ...వనమాల - రాకాసితలల = రాక్షసుల శిరస్సులచేతనైన, తోరపు = పెద్ద, వనమాలయం, సెలవి = పెదవిమూల, ఉజ్జ్వలరత్నఖచితము = ప్రకాశించురత్నములచే పొదుగఁబడినది. యోగవాగలు = యోగసిద్ధులు మెట్టుపాదుకలు, ఒసపరిబాగు = శృంగారవంతునివిధము, వాటి = నేరుబా

జగములు దపములు సకలదానమ్ము
లుపవాసవిధులు దేవోపచారములుఁ
గ్రతుఫ్రలు నొనరించి కాంచుపుణ్యంబు
లతులితసత్యవాక్యమునకు సరియొ
కావున నిప్పు డక్కటి వాపి కొనఁగ
నేవిధంబున వెర వేమియుఁ గాన
మెడపక ననుఁ విక్రయించి చెల్లింపు
కడఁబడుఁ గొంతైనఁ గౌశికుఋణము 210
కడమకు నొకతెగ గల్గు నెల్లిటికి
గుడిఁ జుట్టి వచ్చినకొలఁదిమే లొదవు
నటమటలేక లెమ్మనుటయు గుండె
మెఱుఁగుఁగైదువుఁ గ్రుచ్చి మెఱమి నచ్చిన

వారు విడిచిపెట్టిపోదురా, అక్కటి = నిర్బంధము, ఎడపక = ఆలస్యముచేయక, కడఁబడుట కొంతైనఁ కౌశికుఋణము = విశ్వామిత్రునియప్పు కొంచెమైనను తగ్గును, కడమకు = మిగతయప్పునకు, ఒకతెగ = ఒకదారి, గుడి...కొలఁది = గుడి ప్రదక్షిణముచేసినంతమాత్రముననుఁ దగినట్టి, మేలు = శ్రేయము, గుండెకు = గుండెయందు, మెఱుఁగుఁగైదువు :

నులికి భూపాలుఁ డాయుగ్మలిఁ జూచి
పలికె బాష్పములు తెప్పల నప్పళింప
'మదికాతీ యీవేఁడిమాట నా చెవులఁ
గదియించి పాపంబు గట్టుకోఁ దగునె
పతి యొట్టికష్టంపుఁబని సేసి యైన
సతిఁ బ్రోచు టిది ధర్మశాస్త్రసమ్మతము 220
యాలి నమ్మినకష్టుఁ డనుచు నెల్లెడలఁ
జాల నిందించుచు జనులేవగింప
వదనాంబుజము వంచి వసుధఁ బెక్కేండ్లు
బ్రతికెడియామాలబ్రతు కేటిబ్రతుకు
పడతి నేఁ డిట్టు నిఁ బతిమాలి యమ్మి
పడయఁగాఁ దగు నింద్రప దవైన నొల్ల
లెక్కింప నపకీర్తి లేనిజీవనము

వదనపెట్టఁగా తళతళమెఱయం వాఁడియాయుధము
మెఱిమినట్లు = నాటినదానిని ఇటు నటు మెదల్చినట్లు,
ఊలికి = అదిరిపడి, ఉగ్మలి = స్త్రీ, అప్పళింప = ఆక్ర
మింపఁగా, కదియించి = పొందించి=వినిపించి, ఏవగింప =
అసహ్యపడుకోఁగా, మాలబ్రతుకు = అతినీచపుబ్రతుకు,

మిసుగ వేనుఁగుగ్వ్వా మొటినయట్లు
చదువు నంతరమాయెఁ జాలు నీజాగు
తుద లేదు పీనుఁగుతోడిజాగరము
బోయబొంకులు బొంకి పోయెదో లేక
మాయప్పా నేఁటితో మాన్పి పుచ్చెదవొ
నిను నేఁడు ముఖమున నెత్తురు బ్రామిఁ
గొని గుల్ల పఱుపక కొలికిక రావు
పట్టి గుత్తని నిన్నుఁ బ్రజలు వీక్షింపఁ

బడును. మిసుకవు = కదలవు, వీనుఁగుగవ్వమొటినయట్లు = పెద్దగవ్వను ఎగఁజిమ్మినను కవలనట్లు కదలకున్నావనుట. చదువును అంతరమాయె = విద్యాభ్యాసమునకును అడ్డికలిగెను, పీనుఁగుతోడిజాగరము = పీనుఁగుతోఁగూడ మేలుకొనుట - పీనుఁగుతో ఎంతసేపు మేలుకొవ్వను తుదిలేనట్లు నీజాగునకును తుదిలేదనుట. బోయబొంకులు = కటికిబొంకులు, నెత్తురుఁ బ్రామికొని = మొగమున నెత్తురులేకుండునట్లు చేసి - అవమానభయాదులవలన మొగమున నెత్తురు లేకపోవుట. ప్రసిద్ధము. గుల్లపఱుపక = గుల్లవలె తెల్లఁబాఱనీయక, కొలికి రావు = పరిపాకమునకు రావు - కార్యము తీర్పవనుట.

నని చెప్పి 'నీతివాక్యస్థితిఁ గొంత
మనమునఁ దలపోయుమా చలమేల
సతి నమ్మియైన దోషముఁ బాసి పుణ్య
గతి కేఁగుసద్విధి గలిగినఁ జాలుఁ
బంకజహితవంశ పాఱున కిచ్చి
బొంకినపాపంబు పోలియ దేమిటను
బొంకిన మొగసిరి వోలియు నాయుష్య
మింకుఁ దేఁకువ దప్పు నెడ తెగుఁ గీర్తి

వలయంను - తనకే బాధకలిగెనేని తనభార్యనైనను వెలకు నమ్మి దానిని తప్పించుకొనవలయంను. జట్టి = వెల, సతి... జాలు - భార్యనువిక్రయించిచియైనను తనకుఁగలుగు దోషమును దొలఁగించుకొను పుణ్యాగతికిఁబోయెదు మంచివిధి ఆచరించినఁ జాలునఁ-భార్యనైనను అమ్మవచ్చునుగాని సద్గతి గూర్చు ధర్మనిధిని దప్పరాదనుట. పాఱు...పాపంబు - బ్రాహ్మణునకిచ్చెదననిచెప్పి పెనుక లేదని కల్లలాడుటవలనఁ గలుగుపాపము. పోలియదు ఏమిటను = ఎద్దానిచేతఁగాని నశింపదు, మొగసిరి = పురుషత్వపుబొంపు, తేఁకువ=బెట్టు, ఎడతెగు = విచ్ఛిన్నమగును - నడుమ నశించిపోవును. నమ్మిక

నమ్మిక మూలు మానము దూలపోవు
వమ్మగుఁ బుణ్యంబు వచ్చు నాపదలు
ధర నానృతాద్దుష్కృతం పర మనుచు
నురువడి మ్రొగ్గాయుచు నుండు వేదములు
నాలును బిడ్డలు నర్థంబు నెపుడుఁ
గాలీసంకెల లెల్లకడలను బతికి
మఱచియు వీనిపై మక్కువ సేయ
రెఱుక గల్గినధీసు లెల్లకాలంబు
వక్రంబుగా నాడ వలదు నన్నిపుడు
విక్రయింపఁగ వేళ విచ్చేయు' మనుచు
ముదమునఁ జాఁగిలి మ్రొక్కి హస్తములు
గదియ మొగుడ్చునాకళ్యాణిఁ జూచి
వనజాక్షీ నిను నాఁడు వనవహ్నిఁ గూల
ననుమతించిననాకు నవఘళం బెద్ది

మూలు = తనయందు ఇతరులకుఁ గలనమ్మకము చెడిపోవును, తూలపోవు = చెడును, వమ్ము = వ్యర్థము, నానృతాత్ దుష్కృతంపరమ్ = అబద్ధమునకంటె మించిన పాపము లేదు, వక్రంబుగాక = ఏనగా, అవఘళంబు = లక్ష్యము, నలఁ

నాకతంబున నిట్టి నలఁకువ వచ్చె
నాకతంబున నిట్టి నగుఁబాటు వుట్టె
సొరిదిఁ బెం పెసఁగు రాజులదేవు లెల్లఁ
బరువడిఁ గనుసన్నఁ బనులు గావింప
నురువైభవంబుల నుండుని న్నిట్టి
వరవుగ నమ్ముకో వలసె నేరుండు
నీయట్టికులసతి నీయట్టిసాధ్వి
నీయట్టిప్రియురాలి నేఁటితోఁ బాప 270
సుకట్టినే పాపజాతిదై వంబు
కమలాక్షి నావూర్వకర్మ మెట్టిదియొ
లక్కాయె కరఁగదు లలన నాకిట్టి

కువ = పీడ, నగుఁబాటు = అపహాసమూ, కనుసన్నన్ పనులు గావింపన్ = నీయొక్కకనుసైగలచేతనే తెలిసికొని నీకు వలయం డూడిగములు చేయఁగా, ఉరువైభవంబునన్ = గొప్పయైశ్వర్యముతో, వరవు = దాసీత్వమూ, 'లక్కాయె... నాచిత్తంబు'-లలన నాచిత్తంబు నాకిట్టి చిక్కువచ్చుటకో లక్కాయెకరఁగదు-నామనస్సులక్కవలె కరఁగకున్నది; నేనిట్టి చిక్కుపడవలసియఁన్నందులకలనచేతో అదియట్లు కరఁగ

జగములు దపములు సకలదానమ్ము
లుపవాసవిధులు దేవోపచారములుఁ
గ్రతుఫ్రలు నొనరించి కాంచుపుణ్యంబు
లతులితసత్యవాక్యమునకు సరియొ
కావున నిప్పు డక్కటి వాపి కొనఁగ
నేవిధంబున వెర వేమియుఁ గాన
మెడపక ననుఁ విక్రయించి చెల్లింపు
కడఁబడుఁ గొంతైనఁ గౌశికుఋణము 210
కడమకు నొకతెగ గల్గు నెల్లిటికి
గుడిఁ జుట్టి వచ్చినకొలఁదిమే లొదవు
నటమటలేక లెమ్మనుటయు గుండె
మెఱుఁగుఁగైదువుఁ గ్రుచ్చి మెఱమి నచ్చిన

వారు విడిచిపెట్టిపోదురా, అక్కటి = నిర్బంధము, ఎడపక = ఆలస్యముచేయక, కడఁబడుట కొంతైనఁ కౌశికుఋణము = విశ్వామిత్రునియప్పు కొంచెమైనను తగ్గును, కడమకు = మిగతయప్పునకు, ఒకతెగ = ఒకదారి, గుడి...కొలఁది = గుడి ప్రదక్షిణముచేసినంతమాత్రముననుఁ దగినట్టి, మేలు = శ్రేయము, గుండెకు = గుండెయందు, మెఱుఁగుఁగైదువు :

తొలఁగి పోయినరీతి దోఁచుచున్నదియు'
ననుచు నాందోళింప నతనిఁ గ్రోధమునఁ
గనుఁగొని యతీయు నక్షత్రకుం డనియె
'భూమిపాల మూటలఁ బ్రొద్దుఁ బుచ్చెదవు
కామసం బేల నిత్తఱి వెరవేది
తరుణిఁ బాయఁగ లేక తల్లడించినను
మరి యుపాయమునఁ జెప్పు మాధనంబునకు
జాగు సేయక పత్ని జట్టిగా నిచ్చి
నాగురునాథుధనంబుఁ జెల్లింపఁ
జెచ్చెర లేచి వచ్చెదొ మానికడకు
వచ్చెదవో రావు వైళంబె' యనుచు
'నాసల బెట్టి నన్నడఁగింప వలదు
వేసాలు సేయక వేగ లె'మ్మనుచుఁ
జేపట్టి తివియ వచ్చిన వానితెగువ
కావసుధాధీశుఁ డాత్మలో రోసి
నిమిషంబు నచ్చోట నిలువక కదలి

చందనమువంటి వాసనగలదానా, ఆందోళింపక = మిణక

రమణి నమ్ముటకునై రాజమార్గమునఁ
జనుదెంచు నప్పు డాజానుబాహులును
బెను పొందుమూఁపులుఁ బీనవక్షంబు
నురుతరస్కంధంబు నొఱపు పగుమేను
నరనుతసింహాసనస్థితుభంగి
నరుదార జెప్ప లల్లార్పక చూచి
పురజను లాత్మలోఁ బొదలువేడుకల 310
నీచంద మీరాయంద మీరాజసంబు
నీచూపు నీయేపు నిట్టితేజంబు
నీపెంపు నీసొంపు నీ ప్రతాపంబు
నీపోఁడి మీవాఁడి మీభుజాబలము
నెందు నెవ్వరియందుఁ నెన్నఁడుఁ గాన

రింప, ఆజానుబాహులును = మోఁకాలివఱకు నందుచేతు
లును, పెనుపుఁజిందు మూఁపులు = బలుపుగల భుజశిరస్సులు,
పీనవక్షంబు = బలుపుగలయొగ్గు, ఉరుతరస్కంధంబు =
మిక్కిలి గొప్పమూఁపు, ఒఱపు = అందము, నరనుత...
స్థితుభంగిన్ = మనుష్యులచే కొనియాడఁబడు సింహాసనమం
దున్నవానివలె, ఏపు = విజృంభణము, పోఁడిమి=రూపము,

నని చెప్పి 'నీతివాక్యస్థితిఁ గొంత
మనమునఁ దలపోయుమా చలమేల
సతి నమ్మియైన దోషముఁ బాసి పుణ్య
గతి కేఁగుసద్విధి గలిగినఁ జాలుఁ
బంకజహితవంశ పాఱున కిచ్చి
బొంకినపాపంబు పోలియ దేమిటను
బొంకిన మొగసిరి వోలియు నాయుష్య
మింకుఁ దేఁకువ దప్పు నెడ తెగుఁ గీర్తి

వలయంను - తనకే బాధకలిగెనేని తనభార్యనైనను వెలకు నమ్మి దానిని తప్పించుకొనవలయంను. జట్టి = వెల, సతి... జాలు - భార్యనువిక్రయించిచియైనను తనకుఁగలుగు దోషమును దొలఁగించుకొను పుణ్యాగతికిఁబోయెదు మంచివిధి ఆచరించినఁ జాలునఁ-భార్యనైనను అమ్మవచ్చునుగాని సద్గతి గూర్చు ధర్మనిధిని దప్పరాదనుట. పాఱు...పాపంబు - బ్రాహ్మణునకిచ్చెదననిచెప్పి పెనుక లేదని కల్లలాడుటవలనఁ గలుగుపాపము. పోలియదు ఏమిటను = ఎద్దానిచేతఁగాని నశింపదు, మొగసిరి = పురుషత్వపుబొంపు, తేఁకువ=బెట్టు, ఎడతెగు = విచ్ఛిన్నమగును - నడుమ నశించిపోవును. నమ్మిక

నమ్మిక మూలు మానము దూలపోవు
వమ్మగుఁ బుణ్యంబు వచ్చు నాపదలు
ధర నానృతాద్దుష్కృతం పర మనుచు
నురువడి మ్రొగ్గాయుచు నుండు వేదములు
నాలును బిడ్డలు నర్థంబు నెపుడుఁ
గాలీసంకెల లెల్లకడలను బతికి
మఱచియు వీనిపై మక్కువ సేయ
రెఱుక గల్గినధీసు లెల్లకాలంబు
వక్రంబుగా నాడ వలదు నన్నిపుడు
విక్రయింపఁగ వేళ విచ్చేయు' మనుచు
ముదమునఁ జాఁగిలి మ్రొక్కి హస్తములు
గదియ మొగుడ్చునాకళ్యాణిఁ జూచి
వనజాక్షీ నిను నాఁడు వనవహ్నిఁ గూల
ననుమతించిననాకు నవఘళం బెద్ది

మూలు = తనయందు ఇతరులకుఁ గలనమ్మకము చెడిపోవును, తూలపోవు = చెడును, వమ్ము = వ్యర్థము, నానృతాత్ దుష్కృతంపరమ్ = అబద్ధమునకంటె మించిన పాపము లేదు, వక్రంబుగాక = ఏనగా, అవఘళంబు = లక్ష్యము, నలఁ

మదచకోరములతో మలయు నేత్రములుఁ
గొదమ లేళ్లకు సిగ్గుగొలిపెడిచూపు
విరులవింట్లకు నమ్ము వేసినబొమలు
సరసచంపకము మెచ్చనినాసికంబుఁ
దెలిమొల్ల మొగ్గలఁ దెగడుపల్వారుస
పులకండ మొలికెడుబొమ్మంచుమోవి
చీకటి విరిఁయించుచిఱునవ్వు పసిఁడి
రేకులతో నెదిరించుచెక్కిళ్లు
కంతుసంకుకు బొమ్మ గట్టినగళము
దంతికుంభముల నదల్చుపాలిండ్లు 350

కొదమలేళ్ల = చిన్నలేళ్ల, సిగ్గుగొలిపెడు = సిగ్గుఁబుట్టించు, విరులవింట్లకున్ = పూలవింట్లకు, అమ్ము వేసిన = బాణము దొడిగినట్టి - బాణముదొడుగఁగా వంపుగావంగియున్న పూల విండ్లవలె బొమలున్నవనుట, సరసచంపకము = మేలైన సంపెఁగమొగ్గను, నాసికంబు = ముక్కు, బొమ్మంచు మోవి = ఎఱ్ఱనిపెదవి, పసిఁడిరేకులు = బంగారుతగళ్లు. కంతుసంకుకు = మన్మథుని విజయశంఖమునకు, బొమ్మగట్టిన = జయించిన, గంతి = ఏనుఁగు, పరిభూతించు = మాఱాడు, దండ =

చిగురుటాకుల నిరసించుహస్తములు
గగనంబుతోఁ బరిభూణించునడుము
తేఁటిపెక్కులదండఁ దెగడునూఁగారు
వాటమై త్రొక్కి నిల్వఁగ వచ్చుపిఱుఁదు
లనటికంబముల గయ్యాళించుతొడలు
ననవిల్తుకాహళల్ నగుచిఱుదొడలుఁ
గెందామరల నేవగించుపాదములు
సుందరి గా దిది సొబగురాయంచ
యంచ గా దిది నడ పారుగ్రొమ్మించు
మించు గా దిది రాచమెచ్చులప్రతిమ
ప్రతిమ గా దిది పచ్చి పగడంపులతిక
లతిక గా దిది నవలావణ్యసరసి

సరము, గయ్యాళించు = ధిక్కరించు, చిఱుదొడలు = పిక్కలు, ఏవగించు = అసహ్యపడుకొను, సొబగురాయంచ = సొగసైనరాజహంసము, నడపారుగ్రొమ్మించు = నడకగల క్రొత్తమెఱుఁగుఁదీఁగ, రాచమెచ్చులప్రతిమ = మెచ్చుకొనఁదగిన రాచబొమ్మ, లతిక = తీఁగ, నవలావణ్యసరసి = మనోజ్ఞమైన లావణ్యరసమునకు సరస్సుఅయినది, పుష్ప

తొలఁగి పోయినరీతి దోఁచుచున్నదియు'
ననుచు నాందోళింప నతనిఁ గ్రోధమునఁ
గనుఁగొని యతీయు నక్షత్రకుం డనియె
'భూమిపాల మూటలఁ బ్రొద్దుఁ బుచ్చెదవు
కామసం బేల నిత్తఱి వెరవేది
తరుణిఁ బాయఁగ లేక తల్లడించినను
మరి యుపాయమునఁ జెప్పు మాధనంబునకు
జాగు సేయక పత్ని జట్టిగా నిచ్చి
నాగురునాథుధనంబుఁ జెల్లింపఁ
జెచ్చెర లేచి వచ్చెదొ మానికడకు
వచ్చెదవో రావు వైళంబె' యనుచు
'నాసల బెట్టి నన్నడఁగింప వలదు
వేసాలు సేయక వేగ లె'మ్మనుచుఁ
జేపట్టి తివియ వచ్చిన వానితెగువ
కావసుధాధీశుఁ డాత్మలో రోసి
నిమిషంబు నచ్చోట నిలువక కదలి

చందనమువంటి వాసనగలదానా, ఆందోళింపక = మిణక

సన్నుతబహుళవేదశాస్త్రాదికళల
నెన్నిక కెక్కుమహీసురులార
శరణన్న మున్నెట్టిన త్రువు నైనఁ
గరుణించు నుత్తమక్షత్రియులార
కోటికిఁ బడ గెత్తి కోరువస్తువులు
పాటించి యొసఁగుసంపాసారులార
మగఁటిమి ననిమొన మార్కొనిపోరి
పగఱికు వెన్నీనిభటముఖ్యులార
కట్టల్క వేటాఱుగా వడి వ్రేయు
రట్టిఁడిబిరుదులరావహుత్తులార
పతిహితసాహసబహువిధోపాయ
చతురులై మతి కెక్కుసన్మంత్రులార
చనవరులార యోసామంత్రిగార

కోటికిక్ పడగఎత్తి = ఒకకోట్లధనమునకు ఒకపడగఎత్తి - అత్యంతధనికులై, సంపాసారులార = వైశ్యులార, మగఁటిమి = ప్రతాపము, ఆనిమొన = యుద్ధాగ్రము, కట్టల్క = పెనుకోపము, వేటు ఱుగా = ఒక్కొక్కవేట ఱుదును కలుగా, రట్టిఁడిబిరుదు = నిందలేని - పొగడ్తకెక్కిన -

మిందుకళాధరుం డితఁ డగు నేని
నందివాహనము పినాకంబు నేది
కఱితోలు ఫణులకంకణహారములును
జుఱుకుఁగన్నును వాఁడిశూలంబు నెవ్వి
కరిరాజవరదుఁడు గాఁబోలు నితఁడు
కరిరాజవరదుఁ డీఘనుఁ డగునేని
గరుడవాహన మెద్ది ఘనమైనయట్టి
సరసను నిజశంఖచక్రము లెవ్వి
పురుహూతుఁ డీఘనభుజుఁడు గాఁబోలు
పురుహూతుఁ డీఘనభుజుఁ డగు నేని
యిర వొందఁగా వెల్ల టేనుంగు నేది
కరమొప్పు నలవేయిగన్నులు నెవ్వి

వాఁడిమి = ప్రతాపము, ఇందుకళాధరుండు = శివుఁడు, పినాకము=త్రిశూలము, కఱితోలు=నల్లగజచర్మము, ఫణుల కంకణహారములును=సర్పములకడియములును హారములును, చుఱుకుఁగన్ను = వేఁడికన్ను, - అగ్ని నేత్రము, కరిరాజ వరదుఁడు = మేటియేనుఁగునకు వరమిచ్చిన విష్ణుదేవుఁడు, పురుహూతుడు = ఇంద్రుఁడు, వెల్లటేనుఁగు = ఐరావతమా,

మనసిజుఁ డీమహాభువఁడు గాఁబోలు
మనసిజుఁ డీమహాభువఁ డగునేని
ననవిల్లుఁ బుష్పబాణంబులు నెవ్వి
చనువొప్పుఁగాఁ గీరజయవాజి యొద్ది
యెఱుఁగ రా దీతనియెసఁగు తేజంబు
మఱు పడ్డనిప్పుకమాడ్కి నున్నాఁడు
పరఁగ నీనిభుపదపం క్తి జూడలను
బరికింపుఁ డిదె సార్వభౌమచిహ్నములు
మురి చూడరమ్మ యీ మానినీమణిని
దెర వుచ్చునద్దంబుఁ దెగడెడు మోమున్
జాతినీలపురంగు జడిపించుకురులు
లేఁత చందురుఁ బిసాళించు నెన్నుదురు

మనసిజుఁడు = మన్మథుఁడు, ననవిల్లు = పుష్పధనువు, కీర జయవాజి = చిలుకయనెడు జయప్రదమైనగుఱ్ఱము, మఱు పడ్డ = నివుఱుగప్పిన, పదపం క్తిజూడలను = అడుగులవరుసల జూడలందు, పరికింపుఁడు = చూడుఁడు, తెరపుచ్చునద్దంబు = గవిసెనతీసినయద్దము, జాతినీలపురంగు = మేలుజాతినీల మణులవన్నెలను, పిసాళించు = పోలు, మలయు=మాఱాడు,

మదచకోరములతో మలయు నేత్రములుఁ
గొదమ లేళ్లకు సిగ్గుగొలిపెడిచూపు
విరులవింట్లకు నమ్ము వేసినబొమలు
సరసచంపకము మెచ్చనినాసికంబుఁ
దెలిమొల్ల మొగ్గలఁ దెగడుపల్వారుస
పులకండ మొలికెడుబొమ్మంచుమోవి
చీకటి విరిఁయించుచిఱునవ్వు పసిఁడి
రేకులతో నెదిరించుచెక్కిళ్లు
కంతుసంకుకు బొమ్మ గట్టినగళము
దంతికుంభముల నదల్చుపాలిండ్లు 350

కొదమలేళ్ల = చిన్నలేళ్ల, సిగ్గుగొలిపెడు = సిగ్గుఁబుట్టించు, విరులవింట్లకున్ = పూలవింట్లకు, అమ్ము వేసిన = బాణము దొడిగినట్టి - బాణముదొడుగఁగా వంపుగావంగియున్న పూల విండ్లవలె బొమలున్నవనుట, సరసచంపకము = మేలైన సంపెఁగమొగ్గను, నాసికంబు = ముక్కు, బొమ్మంచు మోవి = ఎఱ్ఱనిపెదవి, పసిఁడిరేకులు = బంగారుతగళ్లు. కంతుసంకుకు = మన్మథుని విజయశంఖమునకు, బొమ్మగట్టిన = జయించిన, గంతి = ఏనుఁగు, పరిభూతించు = మాఱాడు, దండ =

చిగురుటాకుల నిరసించుహస్తములు
గగనంబుతోఁ బరిభూణించునడుము
తేఁటిపెక్కులదండఁ దెగడునూఁగారు
వాటమై త్రొక్కి నిల్వఁగ వచ్చుపిఱుఁదు
లనటికంబముల గయ్యాళించుతొడలు
ననవిల్తుకాహళల్ నగుచిఱుదొడలుఁ
గెందామరల నేవగించుపాదములు
సుందరి గా దిది సొబగురాయంచ
యంచ గా దిది నడ పారుగ్రొమ్మించు
మించు గా దిది రాచమెచ్చులప్రతిమ
ప్రతిమ గా దిది పచ్చి పగడంపులతిక
లతిక గా దిది నవలావణ్యసరసి

సరము, గయ్యాళించు = ధిక్కరించు, చిఱుదొడలు = పిక్కలు, ఏవగించు = అసహ్యపడుకొను, సొబగురాయంచ = సొగసైనరాజహంసము, నడపారుగ్రొమ్మించు = నడకగల క్రొత్తమెఱుఁగుఁదీఁగ, రాచమెచ్చులప్రతిమ = మెచ్చుకొనఁదగిన రాచబొమ్మ, లతిక = తీఁగ, నవలావణ్యసరసి = మనోజ్ఞమైన లావణ్యరసమునకు సరస్సుఅయినది, పుష్ప

సరి గా దిది పుష్పచాపునిశరము
శరము గా దిది రతి సవరించుచిలుక
చిలుక గా దిది వికసించుచెంగల్వ
గలువ గా దిది చంద్రకళవంటిచెలువ
చెలువ యూ గతి విలసిల్లఁగా వలయు
వలయుఁ గాంతల కిటువలెఁ బుట్టు గలుగ'
నని ప్రజ డక్కుంప సాకాజు పలికె
'వినరయ్య కెప్పెద విశ్వంబులోనఁ
గొనియాడఁ దగుభానుకులమున నేను
జనియించినాఁడ ద్రిశంకునందనుఁడ
సార్వభౌముఁడ హరిశ్చంద్రుఁడక్కవాఁడ
సర్వసర్వంసహాచక్రంబు నెల్ల
నాకౌశికున కిచ్చి యూనికి మున్ను
మేకొన్న ధనముకై మెలఁత నమ్మెదను

చాపునిశరము = మన్మథునిబాణము, రతివసరించుచిలుక = రతి గోముగాఁబెంచుచిలుక, భానుకులము = సూర్యవంశము, సర్వసర్వం సహాచక్రంబు = సప్తమైన భూమండలము, మేకొన్న = ఒప్పుకొన్న, మహీసురులు = బ్రాహ్మణులు,

నుదధిలోనైనఁ గా లూఁదంగ నీక
కదలి పోఁ దోలరె గజిబిజి సేసి
యివి యన్ని యేటికి నీకాశికుండు
తివిరి విప్రుఁడు గాక తిరిగెడుసాఁడు
సొలపు దీరఁగ వసిష్ఠునియింటఁ గుడిచి
తొలఁగి పోవుచు నెన్ని దొసఁగులు సేసె
నిదె మహీతలమెల్ల నేలునీరాజు
చెదరక యిచ్చేడుచేట్లను జెఱిచి
పోనీక బండెలఁ బొరలించి తపసి
దానవుం డై నల్ల ద్రావు చున్నాఁడు 450
కడఁగి పీనుఁగుమోఁదఁ గంచంబు వెట్టి

ద్రమ, దొసఁగులు = కీళ్ళు, ఏడుచేట్లనుచెఱిచి = సప్తవ్యస నములను భంగపెట్టి, బండెలఁ బొరలించి = నిర్బంధములఁ జుట్టి, దానవుండై నల్లద్రావుచున్నాఁడు=రాక్షసుఁడై నెత్తురు ద్రాగుచున్నాఁడు - ఋషిరాక్షసునివలె బడరాని హింసలు పెట్టుచున్నాఁడనుట. పీనుఁగు...కర్కోర్తిగాఁడు = పీనుగు పయిని కంచము పెట్టి తినుటకుఁగూడ ప్రాలుమాలునట్టివాఁడు గాఁడు - అట్టివాఁడు తనయాఁకటిని దీర్చుకొనుటయే ముఖ్య

కుడువగాఁ జూచుఁ గక్కా_ర్తిగాఁ డీతఁ
డేడ నెవ్వారు లేక యీరాజు తలనె
కూడెనే యీబలుగు_త్తంపు టప్పు'
ననఁగ నందొక కొంద'ఱిద్దిరా! చేటు
ధనికుల మని ప్ర్రల్లదంపుఁబెంపునను
రాజులు వాటించురాణివాసముల
నోజతో నూడిగెం బొనరింపఁ దమకు
వరవుడుగాఁ జేసి వరుస వ_ర్తింపఁ
బురిలోనఁ బులుకా సిపురువుల తరమె 460

ముగాఁ జూచుటేకాని పీకుఁగుమోఁదిదని రోయనట్లు ఈ బుషి తనయక్క_ఱదీర్చ్చొనుటేకాని యీరాజు నిట్టిపాట్లు పెట్టుటకు నసహ్యపడఁడనుట. బలుగు_త్తంపుటప్పు = గొప్ప చైనదట్టపుబుణము, అద్దిరాచేటు = ఔరా, చేటు=చేటు చేడుచున్నా రౌరాయని యాశ్రోశము. ప్ర్రల్లదంపు పెంపునను= ధూ_ర్తత్వముయొక్క_ అతిశయము చేత - అధికధూ_ర్తత్వ ముతో, రాజులు...రాణివాసములక్_ = రాజులు అను భవించు అంతఃపురకాంతలను, డూడిగంబు ఒనరింపఁ తమ కుక్_ = తమకు డూడిగములుఁ చేయుంటకై, వరవుడుగాక్_ = దాసిగా, పులుకాసిపురువ్వులకరమె=పచ్చ_ఱొక్క_పురువులకు -

యలుగక నామాట లాలింప రయ్య
చెలఁగి నా యక్కఱఁ జేకొనరయ్య'
యని చైన్య మేర్పడ నమ్మహారాజు
దనపత్ని నమ్ముదుర్దశఁ జూచి పొక్కి
వాడవాడల నెల్లవారలు గుమిలి
గూడి యశ్రులు జడిగొనఁ దమలోనఁ
'గటకటా యిట్టివెంగలిరాజు గలఁడె
మటుమాయతపసి యేమరులు గొల్పినను 410
నెమ్మదిఁ దనయేలు నేలకుఁ దోడు
సొమ్ము లన్నియు నిలుచూఱగా నిచ్చి
యమ్మెదఁ గడమకై యూలిఁ గొంఁపోనెడుఁ

అశ్రులు = కన్నీళ్లు, జడిగొనఁ = సంభవించినదొరుఁగగా, వెంగలి = పెట్టి, మటుమాయతపసి = మిక్కిలి మాయలు చేయుమని, మరులుగొల్పినను = శాపము పెట్టినను-తబ్బిబ్బు కలిగించినను, తనయేలు...దోడు=తానుపాలునట్టిభూమితోఁ గూడ, నిలుచూఱ = నిలుపుకొన్న - ఆపాదమస్తకము గల నిఱువ్రసొమ్ములన్నియంను కొల్లగానుట, కడమకై = మిగత యప్పునకై, తమ్ముమాలినయట్టిధర్మము గలదె = తనకుప

దమ్ము మూలినయట్టిధర్మంబు గలదె
యివ్వసుంధరఁ బుణ్య మెంతయుఁ జేసి
రొవ్వారు బొందితో నేఁగిరి దివికిఁ
జదువులు విని మీఁద జరుగుసౌఖ్యంబు
మది నమ్మి బ్రతుకు బ్రాహ్మణునకు నిచ్చెఁ
బనుపడ మొగిలులోపలినీళ్లునమ్మి
దొననీళ్లుఁ జల్లు వేదుఱుఁ డెందుఁ గలడె 420

యోగింపనట్టి ధర్మమునుగలదా - తన కుపకరింపనిధర్మ మొకధర్మమగునాయనుట, వసుంధర = భూమి, చదువులు= వేదశాస్త్రాదులు, మీఁదజరుగు సౌఖ్యంబు = రాఁబోవు సుఖములు - స్వర్గరంభాభోగాదులనుట, బ్రతుకు=జీవనము-జీవనాధారమైన భూరాజ్యధనదారాదులు, పనుపడక = గట్టిగా, మొగిలు = మబ్బు, దొన=కొండమీది నీటిబల్లము, వేదుఱుఁడు = వెట్టివాఁడు - ఇఁకమీఁద మబ్బులు గురియఁ గల వాననునమ్మి యిప్పుడు సిద్ధముగానున్న దొననీళ్ల వెచ్చించుకొను వెట్టివాఁడుగలఁడాయనుట - సందేహాస్పదమైన వానను నమ్మి నిశ్చితముగానున్న దొననీళ్లుఁ జల్లివైచు నట్లు, సందేహాస్పదములైన స్వర్గభోగాదులను నమ్మి యిహ సుఖభోగములను పోఁగొట్టుకొనుట వెట్టికన మేయని భావము;

మటుమాయలాఁడు కంబళపురీషంబు
పటికికింతపిల్లి పట్టినదొబ్బ
శుద్ధకష్టుం డని చూపఱు దెగడ
బద్ధకంబునఁ బెక్కు బాసలు సేసి
వృద్ధి మీఱుగఁ జక్రవృద్ధిని మాస
వడ్డిని లెక్కించి వెస నప్పు లెత్తి
కాలకౌశికుఁ డనఁగాఁ బేరు వడసి
కాలీచఁ జనుచు శీఘ్రముగ నింటింటఁ 490
బాయక పంచాంగపఠనంబు సేసి

మటుమాయాలాఁడు = మిక్కిలిమాయలు పన్నువాఁడు, కంబళపురీషంబు = కందళినంటినమలము-దానివలె అనవ్యమయ్యను తోలఁగింపరానివాఁడు, పటికికింతల...దొబ్బ = చలము పట్టినపిల్లిపట్టుకొన్న మాంసఖండము - పిల్లిమాంస ఖండము పట్టుకొనఁగాఁ దీయఁగూడనట్లు వాతము సాధించు నీచుఁడు, బద్ధకమున = బలాత్కారముతో, బాసలు=ఒట్లు, వృద్ధి=వడ్డి, చక్రవృద్ధిని = వడ్డికివడ్డిని, వారవృద్ధిని=వారపు వడ్డిని, అప్పులెత్తి = అప్పులుగావించి-అప్పులిచ్చి, కాలీచఁ జనుచు=ఈచకాళ్ళతోనడచుచు, ఆయవారము=ధాన్యయా

దార లెక్కలకునై తరువులు వెట్టి
దారల నమ్మించి ధనములు గొనెడి
కఠినచిత్తులు లేరు గాక లోకముల
శత మేల నృపులతో సంయమీంద్రులకు
వెడమతు లైనయీవిప్రులజాడ
వడిముడిగాఁ జొచ్చి వాత వెళ్లొదురు
ఉపకార మోపిక నొనరించువారి
కపకార మొనరింతు రప్పుడే కడఁగి
యలగుజ్జువడుగు మూఁ డడుగులనేలఁ
దొలితొలి బలి వేఁడి తుది నెట్లు సేసె
యరి కశ్యపాదిబ్రాహ్మణు లిల రొల్లఁ
బరశురాముని చేతఁ బడసి యా ఘుని

దారలెక్కలకునై = దానముచేసినదాని లెక్కలు ఒప్పగించుకొనుటకై, తరువులు = తప్పీలు, దారల్ = భార్యలను, శతము = ధూర్తత్వము, సంయమీంద్రులకున్ = మునిశ్రేష్ఠులకు, వడముడిగా - వెళ్లొదురు = భయంకరముగా నోటిలోఁజొచ్చి తిరుగనోటినుండియే వెడలుదురనుట, గుజ్జువడుగు = పొట్టిమాణవకుఁడగు వామనుఁడు, జీదధి=సము

నుదధిలోనైనఁ గా లూఁదంగ నీక
కదలి పోఁ దోలరె గజిబిజి సేసి
యివి యన్ని యేటికి నీకాశికుండు
తివిరి విప్రుఁడు గాక తిరిగెడుసాఁడు
సొలపు దీరఁగ వసిష్ఠునియింటఁ గుడిచి
తొలఁగి పోవుచు నెన్ని దొసఁగులు సేసె
నిదె మహీతలమెల్ల నేలునీరాజు
చెదరక యిచ్చేడుచేట్లను జెఱిచి
పోనీక బండెలఁ బొరలించి తపసి
దానవుం డై నల్ల ద్రావు చున్నాఁడు 450
కడఁగి పీనుఁగుమోఁదఁ గంచంబు వెట్టి

యదలించి నను మేఁకయటిపుఁ గూఁతఁ బడఁ
జనుఁ దప్పె నది నేఁడు సర్వథా నిన్ను
వెనకముందటిపగ వెడల మరల్తు
మటివకు మిప్పటిమాటల నెల్ల
నెటోఁగెడు శివుఁడు నాకేటికి బాస'
యనిన హరిశ్చంద్రుఁ డావటు ధూర్తుఁ
గనుఁగొని కోపంబు గదుర నిట్లనియె 1270
'గురుకార్య మొనరింపఁ గోరి నావెంట
నరుదెంచి తిరిగితి వది నాకు సెలవె

గుది = గుత్తిగుత్తి, మేఁకయటిపుఁగూఁయింపఁ చనుఁ = మేఁకవలె నటిచునట్లుచేయఁదగును, వెనుక.....మరల్తు = ముందువెనుక నాకు నీయందుఁగలపగయంతయుఁ దీఱునట్లు సుళ్ళఁబెట్టుదును, ఎటోఁగెడు...బాస = నేను పగదీర్చు కొందునని యొట్టుపెట్టనేల - నీవుచేసినదానికి శివుఁడే యెటోఁగి ప్రతిఫలమియ్యఁగలఁడు. నాకుసెలవె = నాకు వ్యయమా - గురుకార్యమునకు వచ్చినందులకు నీకుఁజేయ వలసినన్యాయము గురునిదేకాని నాదికాదనుట. నీరసాన్నము లకుఁ నెవ్వగఁగుందక ద్రొవ్వి బల్లుతేయనియన్యాయము. గువ్వ

తప్పు నాడెద వసత్యంబున బోర్చి
చెప్పు నే మున్నది శివుఁ డొక్కఁ డెఱుఁగు'
నావుఁ డి ట్లని పల్కి నక్షత్రకుండు
'భూవర నీ వెంటఁ బుత్తెంచు నపుడు
నీచేత బత్తెంబు నిచ్చలు గొనఁగ
నాచెవిలోఁ జెప్పినాఁడు ముద్దురుఁడు
నీ వొడఁబడ నేల నిను వేఁడ నేల
నీవు లేదన నేల నినుఁ బ్రభాతమున
దీవింప వచ్చిన దీనవిప్రుఁడనె
చావ నొవ్వఁగఁ బూని సాహసం బొదవ 1240
నెడపక గిరు లెక్కి యేళ్ళులు దాఁటి
కడు భయంకరమహాగహనముల్ గడచి
కాలు గాలినపిల్లికరణి నీవెంట

పలికెదవు, ప్రభాతమునన్ = నేకువను, దీనవిప్రుఁడనే = దరిద్ర బ్రాహ్మణుఁడనా - కాదనుట, గహనముల్ = చొర రాని యడవులు, కాలుగాలిన పిల్లికరణి = కాలికి చిచ్చు దగిలిన పిల్లివిధమున, వీవెంటనేలన్ = నీవెంబడిచోట,

వదలుము మున్ను విశ్వామిత్రు ఋణము
మితితోడఁ జెల్లించి మీఁద నె ట్లయిన
ధృతిఁ దీర్తు నీ బత్తె దినముల లెక్క'
నావుడు విని నవ్వి నక్షత్రకుండు
'భూవర నీకంటె బుద్ధిమంతుఁడను
దొడిఁబడఁ జేతికి దొరికినధనము
విడిచి మీఁదటఁ గొను వెంగలి గలఁడె
చదువు మీఁదిది దెబ్బ సంగతి గాక
పిదప నొప్పానె మఱి పెక్కు లేమిటికి
విడువు మింతట నుండి వి త్తంబుమీఁది
యడియాస పైఁడికి బ్రాణముల్ లంకె
విడుతుఁ బ్రాణము లైన విడువ ధనంబు
మెడ మెండుగొని త్రెంపుమీ చేతి హేతిఁ
దల ద్రెవ్వ మొత్తి యీధనముఁ గైకొనుము
వెలయంగ నాచావు వెదకుఁ గౌశికుఁడు' 1300

...సంగతిగాక = పిమ్మటిచదువు దెబ్బకొట్టినపుడేగాని పిదప కలుగునా, అడియాస=వ్యర్థమైనయాస, ఈచేతిహేతిఁ = ఈనీచేతిలోనుండు ఖడ్గముచేత, మెడ మెండుగొని త్రెంపుము

గడిగి రక్షించెదో కలుషకాలమున
నురిసినపుండ్లపై నుప్పును జల్లి
కెరలఁ జేసెదవు నేఁ గినిసితి నేని
చక్కఁ బెట్టఁగ లేరు సాధువు రేఁగఁ
బొక్కి నిల్వాదు తలపొలమునఁ గాని
మే లెఱింగెద వని మితి వచ్చు దాఁక
సాలిని నిన్నుఁ గాపాడితిఁ గాక 1260
తఱిలి పోవఁగ నీక ధర గిఱి గీఁచి
మొఱలు వెట్టఁగ గట్టి ముప్పిరిఁ బెట్టి

గండ్లుతీర్చి, ఉరిసినపుండ్లు = పగిలినపుంటికలు, కెరలఁ = మండునట్లు, చక్కఁబెట్టఁగలేరు = నన్నుసమాధానపెట్టి శాంతునిఁజేయలేరు, సాధువు...గాని = సాధువైనవాఁడు కోపమున విజృంభించెనేని తలపొలమునసేకాని తక్కినచోఁ నిలువఁడు, మేలు ఎఱింగెదవని = నాకుఁజేయవలసిన ఉప కారము నీకునీవే తెలిసికొందువుగాని నేనడుగఁబడలసినదిలేదని, మితి = గడువు, ధరగిఱిగీఁచి = నేల గీర గీఁచి, మొఱలు వెట్టఁగ గట్టి = నీవు కుయ్యోమొఱ్ఱోయని కూయఁడునట్లు ఱిగిఱిలో నిలువఁబెట్టి, ముప్పిత = తాకుత్రయుము, గుని

గుదిగుది గావించి కూరాకు సేసి
యదలించి నను మేఁకయటిపుఁ గూఁతఁ బడఁ
జనుఁ దప్పె నది నేఁడు సర్వథా నిన్ను
వెనకముందటిపగ వెడల మరల్తు
మటివకు మిప్పటిమాటల నెల్ల
నెటోఁగెడు శివుఁడు నాకేటికి బాస'
యనిన హరిశ్చంద్రుఁ డావటు ధూర్తుఁ
గనుఁగొని కోపంబు గదుర నిట్లనియె 1270
'గురుకార్య మొనరింపఁ గోరి నావెంట
నరుదెంచి తిరిగితి వది నాకు సెలవె

గుది = గుత్తిగుత్తి, మేఁకయటిపుఁగూఁయింపఁ చనుఁ = మేఁకవలె నటిచునట్లుచేయఁదగును, వెనుక.....మరల్తు = ముందువెనుక నాకు నీయందుఁగలపగయంతయుఁ దీఱునట్లు సుళ్ళఁబెట్టుదును, ఎటోఁగెడు...బాస = నేను పగదీర్చు కొందునని యొట్టుపెట్టనేల - నీవుచేసినదానికి శివుఁడే యెటోఁగి ప్రతిఫలమియ్యఁగలఁడు. నాకుసెలవె = నాకు వ్యయమా - గురుకార్యమునకు వచ్చినందులకు నీకుఁజేయ వలసినన్యాయము గురునిదేకాని నాదికాదనుట. నీరసాన్నము లకుఁ నెవ్వగఁగుందక ద్రొవ్వి బల్లుతేయనియన్యాయము. గువ్వ

కూర్చిన ధన మెల్లఁ గుదుకన గోలు
నేర్పునఁ గైకొంటి నీకు సిద్ధించె
ముసిశిఖామణితోడ మొఱఁగిసమితికి
ధనముఁ జెల్లించుచందము డెందమునకుఁ
దలపోసి చూచితిఁ దక్కొండు గాన
నలవడ దటుగాన నాలస్య ముడిగి
నామీఁద వచ్చుధనం బెల్ల నీకు
నే మానవుం డిచ్చు నీమితిలోన
నతనికి బంటుగా నమ్ముకో ననుచు
మతిలోన వల దనుమానింప' ననిన
నావటుధూర్తుండు నట్ల కా కనుచు
వావిరి నాకాజువలపలికేలు
తనపుస్తుకపుఁద్రాటఁ దగ ముడి వ్రేసి
చనుమంచు నట కొని చని పురిలోనఁ
బొడగన్నవా రెల్లఁ బురపురఁ బొక్క

గోలునసేర్పున = వంచనయొక్క నైపుణ్యముచేత, అల వడదు = అనువుపడదు; స్వామీఁదవచ్చుధనమఁ=ననున్ను నమ్మగా వచ్చునట్టిరొక్కము, అమ్ముకో = అమ్ముకొనుము; వసుధ =

నడరి పేరెత్తి రయ్యని యమ్మ దొడఁగె
'జనులార వనుధలో సన్నుతి కెక్కు
వనజాతబాంధవవంశవర్ధసుని
సారవ్రతను హరిశ్చంద్రనరేంద్రుఁ
గోరినధన మిచ్చి కొనరయ్య మీర
లరుదుగా బొందితో నమరేంద్రపురికి
జరిగిన యట్టిత్రిశంకుభూపాలు
కూరిమిపుత్రు సద్గుణవిభూషణునిఁ
గోరినధన మిచ్చి కొనరయ్య మీరు
త్రిజగంబులను మేటిదీవు లనెల్ల
నిజజయస్తంభముల్ నిలిపి యవక్ర
భూరిపరాక్రమంబున నొప్పు రాజుఁ
గోరినధన మిచ్చి కొనరయ్య మీరు
కలరాజ్య మెల్ల నాకౌశికమునికి
నిల యెల్ల నెఱుఁగంగ నిచ్చితి నమ్ము

భూమి, వనజాతబాంధవవంశవర్ధసుఁడు = సూర్యవంశము
వర్ధిల్లఁజేయువాఁడు, అవక్ర భూరిపరాక్రమము = వంకర

థార వోసినమహాదానవినోదిం
గోరినధన మిచ్చి కొనరయ్యా మీరు
బేతాళుతలఁ ద్రెవ్వ వేసి సన్మునుల
భీతి నివారించి పేర్చినయట్టి
వీరశేఖరు జగద్వి ఖ్యాతచరితుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీర'
లని వాడవాడల నమ్మున త్తజీని
బెను పొందుపేరును బెంపును జెప్పి
యవనీశు మునిపుత్రుఁ డమ్ము వాక్యములు
సెవుల సోఁకుటయు నచ్చెరువంది చెలఁగి
పొదలు పాపంబులు వోఁ దోలి ముక్తిఁ
గదియించు మణికర్ణి కాసమీపమున
మతమూరఁ దనతపోమహిమఁ గౌశికుఁడు
పితృవనం బొకటి గల్పించి యా మున్నె

లేని విస్తారమైనవిక్రమము, పొదలు = పెరుఁగుచున్నట్టి, కదియించు = చేర్చు, మతమూర్ = మతము చక్కఁగా ఆలోచించి, పితృవనము = రుద్రభూమి, ఊరుశక్తి =

పుచ్చినఁ బోదు మీపోరాట మడిగి
వడి సారఁ గైకొన వచ్చు చట్రాతఁ
బడయంగ వచ్చును భస్మతైలంబు
నిసుక వంటకముగా నివిరింప వచ్చు
రసము సేయంగ వచ్చు రాలు గరంగి
రాదు నీ మనసు మార్దవము నొందింప
మేదినీనాథ యీమేలంబు లేల 1320
లే లెమ్ము ధనము చెల్లింపు నీవనిన
భూలోకనాథుఁ డప్పుడు విచారించి
నక్షత్రకునిఁ జూచి 'నాదుర్గుణములు
లక్షీలు వానిఁ బల్మఱు నెన్న నేల
సాలిని బుత్రుని నంగడిఁ బెట్టి
కాలకౌశికుఁ డనుకష్టున కమ్మి

చట్టురాతినుండి సారదీయవచ్చును, పడయంగ...తైలము=
బూడిదలోనుండి నూనె సంపాదింపవచ్చును, ఇసుక...నివిరిం
పవచ్చు=ఇసుకను వంటకముగా కరఁగింపవచ్చును, రసము...
గరంగి=రాలుగరంగి రసముఁజేయఁగవచ్చు'నని యన్వయము.
కరఁగి = కరఁగించి, మార్దవము = మృదుత్వము, కుదుక

రొడయుచేఁ బశుమాంస మేర్చినగుదియఁ
గడమచే నినుపయుంగరములగుదియ
గడజాతిగాఁ బూని క్రందుసందడిని
జడియుచు శంబళి శంబలి యనుచు
దళముగా మెఱసెడితనమేనికుట్లు
పొలసుకు జుమ్మని పొలయుమత్కీకలఁ
గుంచియతోఁ జోఁపు కొనుచుఁ బెన్నలుపు
మించి కండెన నూనె మేఁగినట్లున్న
మొగమునఁ జీకట్లు ముడివడఁ గల్లు
సగము క్రావినకుండఁ జంకట నిటికి 1390
మీఱినయదమున మెయి దేల గిలఁగఁ

డాచేత, కడజాతిగాఁ = చండాలజాతికి సూచకముగా, క్రందుసందడిని = అలమఁకొనుగలబకును, జడియించు = జళిపించు, మత్కీకలు = లేనీగలు, కుంచియ = కుచ్చు, పెన్నలుపు = కటికినలుపు, కండెన నూనె = బండికీలు నూనె, మేఁగిన = పూసిన, మిక్కుటమైన, చీఁకట్లు = చీకట్లవంటి నల్లఁదనపు కాంతులు. మీఱినయదమునఁగ = అతిశయించిన కావరముచేత, తేలగిలఁగఁగ పాఱఁగ =

బాఱంగ వెడపాటఁబాడుచు బయలు
జాఱుచు నల్లపచ్చనిపొడి మ్రింగి
కోఱమీసము నుల్చి గుడ్లెఱ్ఱఁ జేసి
కెలనివారల బూతు గెరలఁ దిట్టుచును
దొలఁగు రాజెవ్వఁడు దొర యెవ్వఁ డనుచుఁ
ద్రాగిన రోజు మత్తా గొని యిన్ని
లాగుల నల్లనల్లన నృపుఁ గదిసి
యోరువ రాక బిట్టోకిలిం తొదువ
నోరు ముద్దమొకంపు నూలొక్కొన బలికె 1400

తేలికగానుండఁగా, మేనును ఇచ్చవచ్చినట్లు మత్తుచేవిదల్పఁ గాననుట, వెడపాట = సన్నినిపాట, బయలుజాఱుచు = ఇటునటుతొలఁగుచు, నల్లపచ్చనిపొడి = బుక్కపొడి, నుల్చి = మెలిఁబెట్టి, బూతు = బండమాట, కెరలఁ = మిక్కుటమగునట్లుగా, తొలఁగు...డనుచు = తొలఁగిపో నాకెవ్వఁడు రాజు నేనుగాక మఱియెవ్వఁడుదొర,యనుచు - ఇది దారినెదురుపడినవారిననుమాట, త్రాగినరోఁజు మత్తా = కలుత్రాగుటచే నిట్టూర్పులు పుచ్చునట్టి మత్తు, బిట్టు = మిక్కిలి, ఓదువఁ = కలుగునట్లుగా, నూలొక్కొనఁ =

థార వోసినమహాదానవినోదిం
గోరినధన మిచ్చి కొనరయ్యా మీరు
బేతాళుతలఁ ద్రెవ్వ వేసి సన్మునుల
భీతి నివారించి పేర్చినయట్టి
వీరశేఖరు జగద్వి ఖ్యాతచరితుఁ
గోరిన ధన మిచ్చి కొనరయ్య మీర'
లని వాడవాడల నమ్మున త్తజీని
బెను పొందుపేరును బెంపును జెప్పి
యవనీశు మునిపుత్రుఁ డమ్ము వాక్యములు
సెవుల సోఁకుటయు నచ్చెరువంది చెలఁగి
పొదలు పాపంబులు వోఁ దోలి ముక్తిఁ
గదియించు మణికర్ణి కాసమీపమున
మతమూరఁ దనతపోమహిమఁ గౌశికుఁడు
పితృవనం బొకటి గల్పించి యా మున్నె

లేని విస్తారమైనవిక్రమము, పొదలు = పెరుఁగుచున్నట్టి, కదియించు = చేర్చు, మతమూర్ = మతము చక్కఁగా ఆలోచించి, పితృవనము = రుద్రభూమి, ఊరుశక్తి =

యురుశ క్తి వీరబాహునిపేర జమునిం
బరఁగినచండాలపతిగా సృజించె
కుఱువెండ్రుకల కోరకొప్పిడి కావి
యఱవుడు తలనిట్టు సట్టును జుట్టి
జేగురుబొ ట్టిడి చెవి సంకుఁగొడుపు
లాగుగా వ్రేలఁ దెల్లని ముడ్సు సిల్పి
తొలులు వోయిన ప్రాఁతతోలును గప్పి
బలుగ త్తి మొల నచ్చుపడ నమరించి
కడుమైలపేలికఁ గాసించి నడుము
బడికి వేసిన యరపట్టె బిగించి

గొప్పసామర్థ్యముచేత, వీరబా...సృజించె = యమని వీర బాహుఁడను పేరుగల చండాలపతిగా సృజించెను, కుఱు... పిడి = కుఱుచనైన వెండ్రుకలను ముడిచి యోరగాకొప్పు వెట్టి, కావియఱవుడు = చింపులుగానుండు కావిగుడ్డ, సంకు గొడుపులాగుగా = శంఖము కోపువలె, ముడ్సు = ఎముక, తొలలువోయిన = తూట్లుపడిన, కడుమైలపేలిక = మిక్కిలిమాసిన చింపిగుడ్డ, కాసించి = కాసెగాఁగట్టుకొని, అరపట్టె = ఒడ్డాణము, ఏర్చిన = గ్రుచ్చిన, కడమచేఁ =

రొడయుచేఁ బశుమాంస మేర్చినగుదియఁ
గడమచే నినుపయుంగరములగుదియ
గడజాతిగాఁ బూని క్రందుసందడిని
జడియుచు శంబళి శంబలి యనుచు
దళముగా మెఱసెడితనమేనికుట్లు
పొలసుకు జుమ్మని పొలయుమత్కీకలఁ
గుంచియతోఁ జోఁపు కొనుచుఁ బెన్నలుపు
మించి కండెన నూనె మేఁగినట్లున్న
మొగమునఁ జీకట్లు ముడివడఁ గల్లు
సగము క్రావినకుండఁ జంకట నిటికి 1390
మీఱినయదమున మెయి దేల గిలఁగఁ

డాచేత, కడజాతిగాఁ = చండాలజాతికి సూచకముగా, క్రందుసందడిని = అలమఁకొనుగలబకును, జడియించు = జళిపించు, మత్కీకలు = లేనీగలు, కుంచియ = కుచ్చు, పెన్నలుపు = కటికినలుపు, కండెన నూనె = బండికీలు నూనె, మేఁగిన = పూసిన, మిక్కుటమైన, చీఁకట్లు = చీకట్లవంటి నల్లఁదనపు కాంతులు. మీఱినయదమునఁగ = అతిశయించిన కావరముచేత, తేలగిలఁగఁగ పాఱఁగ =

బాఱంగ వెడపాటఁబాడుచు బయలు
జాఱుచు నల్లపచ్చనిపొడి మ్రింగి
కోఱమీసము నుల్చి గుడ్లెఱ్ఱఁ జేసి
కెలనివారల బూతు గెరలఁ దిట్టుచును
దొలఁగు రాజెవ్వఁడు దొర యెవ్వఁ డనుచుఁ
ద్రాగిన రోజు మత్తా గొని యిన్ని
లాగుల నల్లనల్లన నృపుఁ గదిసి
యోరువ రాక బిట్టోకిలిం తొదువ
నోరు ముద్దమొకంపు నూలొక్కొన బలికె 1400

తేలికగానుండఁగా, మేనును ఇచ్చవచ్చినట్లు మత్తుచేవిదల్పఁ గాననుట, వెడపాట = సన్నినిపాట, బయలుజాఱుచు = ఇటునటుతొలఁగుచు, నల్లపచ్చనిపొడి = బుక్కపొడి, నుల్చి = మెలిఁబెట్టి, బూతు = బండమాట, కెరలఁ = మిక్కుటమగునట్లుగా, తొలఁగు...డనుచు = తొలఁగిపో నాకెవ్వఁడు రాజు నేనుగాక మఱియెవ్వఁడుదొర,యనుచు - ఇది దారినెదురుపడినవారిననుమాట, త్రాగినరోఁజు మత్తా = కలుత్రాగుటచే నిట్టూర్పులు పుచ్చునట్టి మత్తు, బిట్టు = మిక్కిలి, ఓదువఁ = కలుగునట్లుగా, నూలొక్కొనఁ =

గంజాయి దిని నేమి కలు ద్రావె నేమి
నంజక ధన మిచ్చునతఁడె నా మొచ్చు 1450
పల్లెత్తి యెలుకలఁ బట్టి నోపినను
పిల్లిశాస్త్రమె మంటిపిల్లి యే చాలుఁ
గోరినధన మిచ్చి కొన రం డటంచు
నూరక మొఱ వెట్టు చుండి నాపాలు
వాఁక నినుఁ గొన వచ్చిన వారి
తో రాయిడించి పోఁ దోల నీ పాలె
మలకలు మాని యీమాలని నేల
కలధన మిప్పింపఁ గలవొ కాదేని
పెక్కు మాటలు గట్టి పెట్టి సత్యంబు
దక్కు బొంకితి నని తలఁగి పోయెదవొ 1460

అంజక = వెఱదీయక, పల్లె...శాస్త్రమె = మంటిపిల్లియై
నను పల్లెత్తిఎలుకలఁబట్టినచో అంతే పిల్లిశాస్త్రముకోరిన...
నాపాలు = ఆటిగిన ద్రవ్యమిచ్చి నిన్నుఁగొనిపొండనివ్యర్థ
ముగా మొఱ బెట్టుచుండుట నాభాగపుచని, రాయిడించి
పోఁదోలనీపాలె = కలహించి వచ్చినవారిని పోఁదఱుముట
నీభాగపుపనియా, మలకలు = వంకరనడతలు, ద్రాటఁబట్టి =

చుట్టిన దొకచింపి సొమ్మెల్ల నినుము
కక్కు వచ్చెడి నిన్నుఁ గనుఁగొన నకట
వక్క సేయునిలేకి వాఁడవు సీవు
నే నేడ నీ వేడ నెమిఁగొశికుని
కే నిచ్చుధన మేడ నీలాగు మెట్టు
మెట్టుకుఁ దఱుచిన మెఱమెఱకోప
మెట్టు వుట్టిదు విన్న నెవ్వరికైన' 1420
సావుదు వాఁడును 'సామోద నలుగ
దేవతులకు నైనఁ దీర దెల్లందుఁ
దప్పు లెల్లను దండధరుఁడనై వెదకి

అఱివుడు, చింపి = చినిగినగుడ్డ, సొమ్మెల్ల నినుము = సొమ్ము లెల్ల ఇనుపసొమ్ములు, కక్కు = వాంతి, వక్క సేయుని..... వాఁడవు = వక్కకుఁగూడకొఱగానట్టి అప్రయోజకుఁడవు. లేకి అనఁగారాలినగింజలు=లేకివాఁడనఁగా రాలిసగింజ లేర్పఱుచుకొని బ్రతుకువాఁడు, మెట్టు మెట్టుకు = అంచెకంచెకు - పయిపయిని, తఱుమినక = ఒత్తిమాట్లాడఁగా, మెఱమెఱకోపము = మనస్సునఁగ్రుచ్చుకొన్నట్లు బాధించెడు కోపము; 'సామోద...తీఱదు' వానిపైకోపముచేసికొనుటకు

సాటి యున్నది నేఁడు నా మనంబునను
గెంటక యీాయప్పు గెంటి యీా తులువ
బంటు గా నేలక పాయదు కోప
మప్పు ధనం బింత యని గుఱీ నాకుఁ
జెప్పుము చెల్లింతుఁ జేకొను' మనిన
నలరి నక్షత్రకుఁ డతనితోఁ దెలియఁ
బలికె 'నీ భూపాలుపై తరు వసెడి 1480
చేతిసంకెల వీడఁ జేసెద వేని
దాతవు నాపాలిధర్మదేవతవు
వేడుక జట్టి గావించి నా వూన్కి-
వీడ నాడకు మూకు విత్త మిం తనిన

కెను, అమ్ము = బొణిమము, గెంటక = వెనుదీయక, గెంటి = తొలఁగించి, గుఱీ = కొలఁది - మేర, తరువసెడి చేతిసంకెల = చేతిసంకెలవలెనుండెడినాతప్పీలు, వేడుక జట్టిగావించి = ఎగతాళికి చేరముమాట్లాడి, నావూన్కి- వీడనాడకు = నీ కమ్మవలయుననెడి నాప్రయత్నమును నేనువిడిచిపెట్టినట్లు చేరము మాట్లాడకుము, విత్త మిం తనినఁ = మాకు వెలగా నియ్యవలసిన ద్రవ్యము ఇంతయనిచెప్పఁగా, ఈఁతకుఁగాని

దొసఁగులఁ బడి చిక్కి దొంగ చందమున
వెస కట్టు వడి నీచవృత్తి రానేల?
కినిసి నీతోడఁ దర్కింప నేవిటికి
ధనముఁ బెట్టిన నెందు దాసులు లేరె'
యనిన హరిశ్చంద్రుఁ డాయంత్యజుండు
గనలి తర్కింప నక్షత్రకుం డనియె
'నలినాప్త కులనాథ నాతోడ నీవు
పలికినమాటలపద్ధతి దప్పె 1440
మునినాథుతో మున్ను మునిపినమితికి
ధన మిచ్చువానికి దాసునిఁ గాఁగఁ
గొనిపోయి న న్నమ్ముకో మ్మంటి గాని
వినుతసత్కులజుని వెదకి యి మ్మనువు
వీనికులం బేల వీనిరూ పేల
వీనిగుణం బేల వీనిపెం పేల
మాలైన నేమి బ్రాహ్మణుఁ డైన నేమి
తోలు గప్పిన నేమి తులువైన నేమి

పక్ = వాదులాడఁగా, మునిపిన = చెప్పినట్టి, వినుతసత్కుల
జునిక్ = పొగడ్తకెక్కినమంచికులమునిఁ బుట్టినవానికి,

గంజాయి దిని నేమి కలు ద్రావె నేమి
నంజక ధన మిచ్చునతఁడె నా మొచ్చు 1450
పల్లెత్తి యెలుకలఁ బట్టి నోపినను
పిల్లిశాస్త్రమె మంటిపిల్లి యే చాలుఁ
గోరినధన మిచ్చి కొన రం డటంచు
నూరక మొఱ వెట్టు చుండి నాపాలు
వాఁక నినుఁ గొన వచ్చిన వారి
తో రాయిడించి పోఁ దోల నీ పాలె
మలకలు మాని యీమాలని నేల
కలధన మిప్పింపఁ గలవొ కాదేని
పెక్కు మాటలు గట్టి పెట్టి సత్యంబు
దక్కు బొంకితి నని తలఁగి పోయెదవొ 1460

అంజక = వెఱదీయక, పల్లె...శాస్త్రమె = మంటిపిల్లియై
నను పల్లెత్తిఎలుకలఁబట్టినచో అంతే పిల్లిశాస్త్రముకోరిన...
నాపాలు = ఆటిగిన ద్రవ్యమిచ్చి నిన్నుఁగొనిపొండనివ్యర్థ
ముగా మొఱ బెట్టుచుండుట నాభాగపుచని, రాయిడించి
పోఁదోలనీపాలె = కలహించి వచ్చినవారిని పోఁదఱుముట
నీభాగపుపనియా, మలకలు = వంకరనడతలు, ద్రాటఁబట్టి =

బలువున నినుఁ ద్రాటఁ బట్టి పట్టణము
కలయఁ ద్రిమ్మర నాకుఁ గారణం బేమి
విను నా ప్రతిజ్ఞ నీవిత్త మింతటికి
నినుమడిఁ బెట్టిన నింక నొండొకని
కేగతి నిను నమ్ము నితనికే కాని
శ్రీగురునాన కాశీనాథునాన'
యని రాజు మునిపుత్రుఁ డాడువాక్యముల
విని యంత్యజుఁడు మోము వికసింపఁ బలికెఁ
'బరిణమించితి నిన్ను బాఁపనవడుగ
తిరుగక యీమాట తిరముగా నిలుపు
వక్క సేయని లేకివాఁడని నన్ను
లెక్క సేయక కరాళించె నీ రాజు
వాటమై యీమాట వడి నమ్ము వోలె

పుస్తకపుత్రాటికిఁగట్టి, కలయన్ = అంతటను, ఇంతటికి నిను మడిపెట్టిన...నమ్మను = నీవియ్యవలసిన ధనమునకు రెండింత లిచ్చెదనన్నను వీనికిఁదప్ప వేఱొక్కనికి ఏవిధమునను నమ్ము, అంత్యజుఁడు = మాలవాఁడు, పరిణమించితి = మ్రొక్కితి, తిరముగాన్ = స్థిరముగా, కరాళించెన్ = భీష్మముగాపలి

సాటి యున్నది నేఁడు నా మనంబునను
గెంటక యీాయప్పు గెంటి యీా తులువ
బంటు గా నేలక పాయదు కోప
మప్పు ధనం బింత యని గుఱీ నాకుఁ
జెప్పుము చెల్లింతుఁ జేకొను' మనిన
నలరి నక్షత్రకుఁ డతనితోఁ దెలియఁ
బలికె 'నీ భూపాలుపై తరు వసెడి 1480
చేతిసంకెల వీడఁ జేసెద వేని
దాతవు నాపాలిధర్మదేవతవు
వేడుక జట్టి గావించి నా వూన్కి-
వీడ నాడకు మూకు విత్త మిం తనిన

కెను, అమ్ము = బొణిమము, గెంటక = వెనుదీయక, గెంటి = తొలఁగించి, గుఱీ = కొలఁది - మేర, తరువసెడి చేతిసంకెల = చేతిసంకెలవలెనుండెడినాతప్పీలు, వేడుక జట్టిగావించి = ఎగతాళికి చేరముమాట్లాడి, నావూన్కి- వీడనాడకు = నీ కమ్మవలయుననెడి నాప్రయత్నమును నేనువిడిచిపెట్టినట్లు చేరము మాట్లాడకుము, విత్త మిం తనినఁ = మాకు వెలగా నియ్యవలసిన ద్రవ్యము ఇంతయనిచెప్పఁగా, ఈఁతకుఁగాని

మెల్లెడ సోదరుఁ డెసఁగు ధర్మంబు
చెలువార ధైర్యంబు చెలికాఁడు శాంతి
కులసతి వినయంబు కొడుకు చర్చింప
నే సత్యమునకుఁగా నిప్పుడు నీకు
దాసుఁడ నై జట్టి దక్కుచున్నాఁడ 1530
వట్టి సత్యంబు నేఁ డగు నాకుఁ బూఁటి
గట్టిగాఁ జేపట్టి కలఁక పో విడుపు
నీయాజ్ఞఁ దల మోచి నీ కనుసన్నఁ
బాయక నీపంపుపను లొడఁ గూర్తు
నలఁగక నా చేయునంత కాలంబు
నలసిన సొలసిన నటు నిటుఁ జనిన
యఱచిన వెఱచిన యఱకి నీ ధనంబుఁ
జెఱచినఁ బఱచినఁ జేయఁ లే ననిన
విసికిన గసికిన వెడనిద్ర నొంది
నుసలిన మసలిన నొప్పిఁ జెప్పినను 1540

= జేరమునకు లోనగుచున్నాఁడను, అట్టిసత్యమూ.....
పూఁట = సత్యమేనాకు పూఁటకాఁపు - నిన్నుతిరస్కరింప
వనుట, కసికిన = కసుక్కుమన్నను, వెడనిద్ర = కొంచెమూ

మొండరి చల్ల చప్పుడు గోడచేర్పు
చండిపో తనునట్టిజాడ నున్నాఁడు
చెప్పినపని జాగు సేసిన వేళ
ముప్పిరి గొనుకోపమున మొఱ వెట్టి 1500
దుడ్డున వీఁపు కంతులు గట్టి మోఁది
జడ్డు వాపినఁ గొల్వ్వి చాలు నా కనుచుఁ
దక్కిపోయిన వెంటఁ దగుల సా పశ మె
యుక్కునఁ బెనఁచిన ట్లున్నాఁడు వీఁడు

క్రిందనుండు సోమరిపోతు, మేదకుఁడు = గోలయైన వాఁడు, భూమితుంటరి = భూమినిదున్నువాఁడు, ఎనుసోతు పైవాన = ఎనుపగొడ్డుపైవానవంటివాఁడు - ఎన్నముమోఁద వాన యెంత గురిసినను దానికి చలిపుట్టనట్లు ఎంత తర్జనభర్జన మలుచేసినను వీనియెడ ప్రయోజనము లేదనుట. మొండరి= మొండివాఁడు, చల్లచప్పుడు = చల్లచిలుకునప్పటి సద్దువలె గొణఁగువాఁడుకాని చురుకుదనము లేనివాఁడు. గోడచేర్పు = గోడమూలలందుఁ జేరిపడియుండు మూఢుఁడు, చండిపోతు = దుండగీఁడు, ముప్పిరిగొనుకోపమున = మిక్కిలి యతిశయించినక్రోధము చేత, దుడ్డున = దుడ్డుకఱ్ఱ చేత, కంతులు = కణుతులు, జడ్డు = మొద్దుతనము, ఉక్కునఁ

గోలుసు దప్పినయట్టికోఁతిచందమునఁ
గలధన మీవు రొక్కము గొని పోదు
విల్లాలు పుత్రులు హితులు బంధువులుఁ
దల్లిదండ్రులు నన్నదమ్ములుఁ గలుగు
వాని నెమ్మది నమ్మ వచ్చుఁ గా కిట్టి 1510
వాని నేగతి నమ్మ వచ్చు నా'కనిన
నక్షత్రకుండు భూనాయకుఁ జూచి
'దక్షితఁ జండాలుఁ దగ నొడంబఱచి
వూఁట ఁవూటకు జరుపుడు వుచ్చి చనక
వూఁటకాఁపవె నీవు పొ మ్మని యనక
మితి వోక మున్నె నీ మీఁదిధనంబు
మతమునఁ జెల్లింపు మా కిప్పు' డనుచు

బెనఁచినట్లున్నాఁడు = ఊక్కఁతెచ్చి మనుష్యరూపముగా చేసినట్లు వీని యవయవములు మిక్కిలిదృఢములుగాను బలవంతములుగానునున్నవి. గొలుసు...కోఁతి = కట్టినగొలుసు నుండి తప్పించుకొన్నకోఁతి, జరుపుడు పుచ్చిచనక = ఎట్లో జరిపినిక, వూఁటకాఁపవే = నీవు నాకుమధ్యస్థుఁడవాయని

బోధించి పక్కలు వొడుచునవ్వాడుగు
బాధకు నలసి భూపతి మది లోన
నెడపక ధనముఁ బ్రో విడి'నేఁటితోడఁ
గడతుఁ గౌశికు మాయఘట్ట మే'ననుచు 1520
వీరబాహునుఁ జూచివిను మని పలికె
'నీరీతి నపనమ్మి కేల నా మీఁదఁ
జాల నీతని కుల్కి సత్యంబు కొఱకు
నూలిపోఁగునఁ జిక్కి నుసల కున్నాఁడఁ
దల్లి సత్యము నాకుఁ దండ్రి సుజ్ఞాన

చెప్పక, పక్కలువొడుచు = కడుపుప్రక్కలందు పొడిచి నిర్బంధపెట్టు, ప్రోవిడి = రాసిగాఁబెట్టి, కౌశికుమాయ ఘట్టము=విశ్వామిత్రుఁడు సేయుఁ మాయలమేర కడతుక్ = దాఁటుదును - అతని మాయలనుండి విడివడుదుననుట, అపనమ్మిక = నమ్మికలేమి, ఉల్కి = భయపడి, నూలిపోఁగున ...కున్నాఁడు = నూలిపోఁగంత యీవడుగునకుఁ జిక్కి సత్యమునుబట్టి చలింపకున్నాఁడను - నూలిపోఁగువలె నాకు విడిపించుకొనుట అతిసులభముగా నుండినను సత్యమునకుఁ గట్టుబడి యుండుఁ జిక్కియేయున్నాను; ఇట్లు దఁగా నిన్నుఁ గూడ నతిక్రమింతునా యని భావము. జట్టిపక్కచున్నాఁడ

మెల్లెడ సోదరుఁ డెసఁగు ధర్మంబు
చెలువార ధైర్యంబు చెలికాఁడు శాంతి
కులసతి వినయంబు కొడుకు చర్చింప
నే సత్యమునకుఁగా నిప్పుడు నీకు
దాసుఁడ నై జట్టి దక్కుచున్నాఁడ 1530
వట్టి సత్యంబు నేఁ డగు నాకుఁ బూఁటి
గట్టిగాఁ జేపట్టి కలఁక పో విడుపు
నీయాజ్ఞఁ దల మోచి నీ కనుసన్నఁ
బాయక నీపంపుపను లొడఁ గూర్తు
నలఁగక నా చేయునంత కాలంబు
నలసిన సొలసిన నటు నిటుఁ జనిన
యఱచిన వెఱచిన యఱకి నీ ధనంబుఁ
జెఱచినఁ బఱచినఁ జేయఁ లే ననిన
విసికిన గసికిన వెడనిద్ర నొంది
నుసలిన మసలిన నొప్పిఁ జెప్పినను 1540

= జేరమునకు లోనగుచున్నాఁడను, అట్టిసత్యమూ.....
పూఁట = సత్యమేనాకు పూఁటకాఁపు - నిన్నుతిరస్కరింప
వనుట, కసికిన = కసుక్కుమన్నను, వెడనిద్ర = కొంచెమూ

మిఱుఁగులు గ్రమ్ము నా మేటిఖడ్గమునఁ
దఱిఁగి రక్తము గాఁఁ దనతలఁ ద్రెంచి
నీపాదములమీఁద నిలుపుదు నిదియొ
నాపూని కనిన నంతట సమ్మతించి
వీరబాహుఁడు తనవెంట నేతెంచు
ఘోరమూర్తుల నతిక్రూరవర్తనులఁ
దనకింకరులఁ బంపి ధనముఁ దెప్పించి
ఘనతరపర్వతాకారంబు గాను
బెనురాసి వోయించి ప్రియము రెట్టింప
మునికుమారున కిచ్చి మ్రొక్కి 'పొ'మ్మనిన
నటక్షత్రకుండు నానందంబు నొంది
లక్షభంగుల నృపాలకుని దీవించి
'యుర్వీశ మాకు నీ వొడఁబడ్డధనము
సర్వంబుఁ జెల్లె నీశ్వరసాక్షిగాను
విచ్చేయు మిఁక' నని వీరబాహునకుఁ

నిద్ర, నుసలిఁ = తొలఁగినను, తఱిఁగి = కోసి, ఘోర మూర్తుల = భయంకరాకారులను, ఒడఁబడ్డ = ఒడంబడిన

జెచ్చెర నప్పన సేసె జేసేత
దివినుండి కనుఁగొని దివిజులు మెచ్చి
యవనీత లేశున కాఁకలి దప్పు
లొదవ కుఁడఁగ వరం బొసఁగి రావేళ
సదయుఁడై యంతటఁ జని యంత్యజుండు 1560
ముద మూరఁ దనగృహంబునకుఁ బో నచటు
గదలి సగర్వంబుగాఁ దనచేతఁ
బట్టినపశుమాంసభారంబు చంకఁ
బెట్టినమద్యంపుబిందియ నిచ్చి
'కొని రమ్ము నీ'వన్నఁ గువలయేశ్వరుఁడు
వినయసంభ్రమములు వెలయ వహించి
యే సిడిముడిపాటు నే వికారంబు
మీసిగ్గు రోఁతయు నెసఁగక వానిఁ
గొలిచి సంగడిఁ జనుగోసంగిబంట్లఁ

బడిక చేసికొన్న, అప్పన సేసెఁ = అప్పగించెను, చేసేతఁ = చేతిలోచేయివైచి, దివిజులు = దేవతలు, అంత్యజుఁడు = మూలవాఁడు, మద్యంపుబిందియ = కల్లుకుండ, చిడిముడిపాటు = తొట్రుపాటు, సంగడిఁ = తనతోజతగా,

గలసి తా నటు చని కలయ నెల్లెడలఁ 1570
బడి యున్న ముడుసులు పసరంపుఁ దలలు
బడికి వ్రేయఁగ నెండఁ బఱిచినతోళ్లుఁ
గఱచి కుక్కలు పీకఁ గాఁ బెను కొమ్ము
లొఱగఁ దీసినరీతి నున్న డొక్కలును
వఱదలై నెత్తురు వడియుకుత్తుకలు
తఱిఁగిన గోవులు తఱు చైనపచ్చి
మురియలు సెదరినముఱికి నంజుళ్లు
నఱుచుకాకులుఁ గలయాఁకూలవాడ
వడిఁ జొచ్చి ప్రేవులు వాతి కేతేర
నడరుదుర్గంధంబు ఁగను మాత్ర మైనఁ 1580

కోసంగిబంట్లు = వికారపురూపుగల పనివాండ్రు, పసరంపు = పశువులయొక్క, బడికివ్రేయఁగఁ = పదను పెట్టుటకు, ఒఱిఁగ దీసినరీతిఁ = వాలుసట్టు విలవిలరాచుకొన్నవిధ ముగా - కుక్కలుఁ పీకఁగానొప్పికి కొమ్ములు ఒఱిగినట్టు నేలరాచినరీతిగానేయున్నమృగముల బొందులనుట, ముడి యలు = ఖండములు, నంజుళ్లు = మాంసములు, ప్రేవులు వాతికేతేరఁ = అసహ్యమైన దుర్గంధమునకు ఓకిలింతపుట్టి

గింకరిపడక శంకింపక ధైర్య
మింకక చండాలునింటికి నేఁగి
యడరంగ భూపాలుఁ డామూల దన్నుఁ
గడఁగి పంపుచు నున్న కష్టంపుఁబనులు
నెలకొని నిమిషంబు నిలిపినకాలు
నిలుపక సొలవక నిద్దుర వోక
కలఁగక ననోన్నదకములపై నాస
గొలుపక వ్యపగతతృష్ణుఁ డగుచు
మొగము స్రుక్కింపక ముడుఁగక రేయుఁ
బగ లన కమ్మహీపాలుఁ డొనర్ప 1590
నెరసులుఁ దప్పులు నెమకుచు నొక్క
వెరవు చిత్తంబున వెదకి 'సత్యంబు
తెరలంగ వీని ప్రతిజ్ఞఁ దప్పించి
కరమిష్ట మొసరింతుఁ గౌశికమునికి'

కడుపుల్లని ప్రేఁగులు నోటికిరాఁగా, కింకరిపడక = రోఁత పడక, వ్యపగతతృష్ణుఁడు = పోయినట్టి ఆఁకలిదప్పులు గలవాఁడు, స్రుక్కింపక = ముడుఁగక, నెరసులు = దోషములు, తెరలంగ = తప్పిపోవునట్లు, ఆతనిమనంబునొ

సరిఁ గూడి ఋగ్యజుస్సామవేదములు
పరఁగ గుణించెదు బ్రహ్మరాట్సులుఁ
గ్రందుగాఁ గలిగి పెక్కసము వెఱపు
నందంద రొదవించునారు ద్రభూమి
నారాజశేఖరుం డటఁ బ్రవేశించి
ధీరుఁ డై నిజఖడ్గదీప్తులు నిగుడఁ
జుట్టి పేరముఁ బెట్టి సుడివడ నోడిసి
పట్టిఁ కూఁతలుఁ బెట్టి బలునిడి మోఁది
రెల్ల భూతంబుల నెల్ల డాకినుల
నెల్ల శాకినుల మోహిని పిశాచముల
గనుఁగొని 'నేఁ డాదిగా నీరు గూడి
చని వీరబాహునిసదనంబునందు
వెట్టి గొట్టము నీళ్లు పెలయంగ గస్వ
కట్టులు నివి యాదిగాఁ గలపనులు
పగ లెల్లఁ జేసి మాపటి కిట వచ్చి

సరిగా జక్రలుగూడి; పెక్కసము = పెండ్రము, పేరము = పరుగు - చుట్టు, సుడిపడి = తడఁబడఁగా, కట్టి = కూలి పని, కొట్టము = పసులకొట్టము, కాడు = శ్మశానము, లెడుగ

తెగువ మై నీకాడు తిరుగ రా నుండి
యెచ్చట నెవ్వరు నెఱుంగక యుండ
వచ్చి పీనుఁగుఁ గాల వైచి పోకుండ
నా లీల కొఱివిదయ్యంబుల దివ్వె
కోలల వారిగాఁ గొని గస్తు దిరిగి
'ప్రొద్దునఁ జనుదెంచి పొడచూప కున్న
గ్రుద్ది యీ దుడ్డునఁ గొట్టుదు' ననుచు
విపులసంపద గలవీరబాహునకు
'జపము సేయుఁడు మంత్రసాధకు' లనియుఁ
జండాలుఁ డనక మాస్వామి దీవించి
రండు నిచ్చలు బ్రహ్మరాక్షసు' లనుచు
గట్టిగా నియమ మిక్రమమునఁ జేసి
నిట్టరాడునుఁబోలె నిలుచున్న వాని
బేతాళు నొక్కనిఁ బిలిచి నీ వింక

రానుండి = చుట్టితిరిగి, ఎచ్చట...పోకుండక = ఎచ్చటఁ గాని ఎవరైనను తెలియకుండునట్లు పీనుఁగును కాలఁబెట్టి పోకుండునట్లుగా, దివ్వెకోలలవారు = దివ్వటీవారు, పొడ చూపక = జమ్ముఅగపడుకక, నిట్టరాడుక = ఇంటినిడుమ

ఘాతగా నా కొల్వుకాఁడవై వీరిఁ
గొట్టి యిందఱిఁ బనిగొనుచు నిచ్చోటఁ
బెట్టింపు తగు మంచఁ బెంపార' ననిన
వసుధఁ జూఁగిలి మ్రొక్కి వాఁడును నేఁగి
మసలక దిబ్బగా మన్ను ద్రేయించి 1680
సమముగా ఘనశిలా స్తంభముల్ నిలిపి
యమరంగ నొకమంచ యామోద మైచి
'విచ్చేయు' మని విన్నవించిన విభుఁడు
వచ్చి యా మంచపై వలనొప్ప నుండి
యడిదంబు తోడుగా నా రుద్ర భూమి
కడు నప్రమత్తుఁడై కాఁ పుండె నంత
నట కాలకౌశికుశాలయంబునను
మటుమాయలను జిక్కి మలకలఁ జొక్కి
యుపవాసములఁ గుంది యుడుకులఁ గంది

పొడవుగానాటినకంబము, ఘాతగా = గట్టిగా, కొల్వు
కాఁడు = భృత్యుఁడు, అడిదము = కత్తి, మటుమాయలు =
మిక్కుటపుమాయలు, మలకలు = వంకరలు, ఉడుకులు =
కొందలములు - తపించుటలు, క్రాఁగి = క్రాఁగినచో, కంటక

కొని నిక్కి యా మిాఁదఁ గుణపళిలక్ష్యములఁ
దొడికి దంష్ట్రిల నొక్కి ద్రుస్సి కాఁ దిగిచి
కడఁగి క్రక్కెడు జంబుకములుఁ దోఁడేళ్లుఁ
బిండాన్న శేషముల్ ప్రిదులక మొసఁగి
యొండొండ వ్రాలుచు నున్న ఘూకములుఁ 1640
గరములఁ గొఱివులు గైకొని వేర్చి
గురులు పాఁతెసు పెద్దకొఱని దయ్యములు
వోకుండ మాయపుఁబూసరల్ దెచ్చి
చేకొని యామంత్రసిద్ధుల కిచ్చి
తొత్తులగతి నుండి తోడరిననరులఁ
బొత్తులఁ దినెడు పెంపుడుదయ్యములును

నెమ్ములు, తొడికి = పట్టికొని, ద్రుస్సికా = తెగివచ్చునట్లు, జంబుకములు = నక్కలు, గురులుపాఁతెసు = పరువులెత్తెడు, మాయపు పూసరల్ = కపటపు పూదండలను, మంత్ర సిద్ధులు = మంత్రసిద్ధికై పల్లెకాటిలో జపాదులుచేయువారు, తొత్తులు = పరివట్లు, తోడరిననరులక్ = వారినిమారొక్కున్న జనులను, పొత్తులక్ = ఒకరిపొత్తునొకరు - సంగడిగా పెంపుడుదయ్యములు = పెంచినట్టిదయ్యములు, పరిగూడి =

పనులు సేయుచు నిట్లు పండ్రెండు నెలలు
మనుచొని వర్తింప భూపాలసుతునిఁ
గనుఁగొని యొకనాఁడు కాలకౌశికుఁడు
చేరి 'యో లోహిత చెలఁగి యే ప్రొద్దు
నీరీతిఁ జంటిక్రిం దినకి యీ తొత్తు
కటిపుల గుడిచాటు కాడఁ వై యిట్లు
తటిలవు వీఁపెల్ల దద్దులు గట్టి
నడువక కా దింక' నని జడ వట్టి
తొడలును జెవులు నెత్తురు లుబ్బ నులిమి 1710
'యిది యాదిగా నింక నీ వాడలోనఁ
జదివెడియా బ్రహ్మచారులఁ గూడి
బుద్ధి దప్పక వనంబునకు నిచ్చలును
బ్రొద్దునఁ జని పదిపుల్లె లాకులును
వేలిమి సమిధలు వెలయ దర్భలును

క్రిందనేహత్తుగాని - తల్లిచన్నుఁ మాటువిడువక యనుట, కటి పుల...కాఁటడై = చెప్పుడు బోధనముల ప్రకటించుచున్న వాఁడవై, తరలవు = కదలవు, అడువక కాదింక = కొట్టక నింకతీయదు, వేలిమి = హోమము, ఉర్వక = మాన్పించు

తెగువ మై నీకాడు తిరుగ రా నుండి
యెచ్చట నెవ్వరు నెఱుంగక యుండ
వచ్చి పీనుఁగుఁ గాల వైచి పోకుండ
నా లీల కొఱివిదయ్యంబుల దివ్వె
కోలల వారిగాఁ గొని గస్తు దిరిగి
'ప్రొద్దునఁ జనుదెంచి పొడచూప కున్న
గ్రుద్ది యీ దుడ్డునఁ గొట్టుదు' ననుచు
విపులసంపద గలవీరబాహునకు
'జపము సేయుఁడు మంత్రసాధకు' లనియుఁ
జండాలుఁ డనక మాస్వామి దీవించి
రండు నిచ్చలు బ్రహ్మరాక్షసు' లనుచు
గట్టిగా నియమ మిక్రమమునఁ జేసి
నిట్టరాడునుఁబోలె నిలుచున్న వాని
బేతాళు నొక్కనిఁ బిలిచి నీ వింక

రానుండి = చుట్టితిరిగి, ఎచ్చట...పోకుండక = ఎచ్చటఁ గాని ఎవరైనను తెలియకుండునట్లు పీనుఁగును కాలఁబెట్టి పోకుండునట్లుగా, దివ్వెకోలలవారు = దివ్వటీవారు, పొడ చూపక = జమ్ముఅగపడుకక, నిట్టరాడుక = ఇంటినిడుమ

పట్టభద్రునికూర్చిపట్టికి వేల్మి
కట్టులు మోవంగఁ గట్టడే సీకు
గట్టిగా భాగ్యంబు గలవధూ మణికిఁ
బుట్టక నాకేల పుట్టితి కూన
యడవికి నిన్నుఁ బొమ్మనఁ జూచి చూచి
నుడువంగ నే గతి నోర్చెడు నాకు
నినుఁబాసిఁ నిమిషంబు నే నిల్వఁ జాల
ననుఁ బాసి పోయెదే నా ముద్దులయ్య
చేకొని యిఁక నేమి సేయ నున్నవియొ
కాక విశ్వామిత్రు కపటవర్తనము' 1740
లని వెచ్చ నూర్చుచు నా పుణ్యసాధ్వి
వినయంబుతో నెల్ల వేల్పుల వేఁడి
దనుజదర్వీకరతస్కరభూత

బుట్టినగారాబుకొడుకునకు, వేల్మికట్టెలు = హోమమాకొఱకై సమిధలు, కట్టడే = నిర్ణయమా, విశ్వామిత్రుకపటవర్తనములు చేకొని యిఁకనేమిసేయ నున్నవియొ కాక అనియత్వయము, దనుజ = రాక్షసులు, దర్వీకర = సర్పములు, తస్కర = దొంగలు, అవిరళంబుగఁ = దట్టముగా,

యెుపుడు చింతల వ్రేఁగి హృదయంబు గ్రాఁగి
కంటికంబుల నొచ్చి కనీఁరు దెచ్చి
కంటసంబులఁ జిక్కి కటుకులఁ బొక్కి
మురి పెంబు వీడి మోము గరంబువాఁడి
గురువంబు దూలి శృంగారంబు మాలి
విభ్రాంతి యుది మిూఱి వెలువెలఁ బాఱి
విభ్రమంబులు జాఱి విశ్వాసు దూఱి
బలురాహాముఖమునఁ బడి కాంతి దప్పి
జలదరించెడుబాలశశిరేఖఁ బోలె
నలిగి యంశయు 'హంసనారి'నాఁ బరఁగి
బలుబాములకు నోర్చి పట్టియుఁ దాను
దినమును జంద్రమతీదేవి పనుపు

మాలు = విరోధోక్తులు, కంటసంబులు = విప్రలాపములు, కటుకులు = కాఠిన్యములు, మరిపెంబు = మురువు - నడలయెుయ్యారము, గరువము = గొప్పఁదనము, జలదరించెడు...రేఖ = కంపించుచున్న లేఁతచంద్రకళ, హంసనారి = ఇదిచంద్రమతికి కాలకౌశికునింటఁగలిగిన పేరు, బలుబాములు = పెనుఱొమ్ములు, చంటిక్రిందిటికి = స్తనముల

యట్టి గట్టుక వ్రేలు చుచ్చాఁడు వానిఁ
గలఁచి బొంకింప నెక్కడ సందు లేక
తలపోసి యీరీతిఁ దపము చాలించి 1760
ట్టిన కొడిగట్టి తిరుగు చున్నాఁడ
ట్టు దప్పక పొందు రా నున్న వేళ
గలయఁ బర్వెడుభవద్గరళ కాలాగ్నిఁ
కులగిరులైన నుగ్గులు వాఱఁ గాలు
వసుధలోఁ దక్కినవా రన సెంత
యుసలక నీవు నా యుతవున నేఁగి
యహికులోత్తము లోహితాస్యకుమారు
గహానంబులోఁ బడఁ గఱచి ర'మ్మనినఁ
వడయక పనిఁ బూని తక్షకుం డపుడు

ఒక్కటె దీక్షగానున్నాఁడు, లెట్టునకు ఒ డిగట్టిన= దూఱు
ను లోనయి, రట్టు.....నున్న వేళ = నిందరానున్న వేళ
కప్పుకపచ్చును, భవద్గరళ కాలాగ్ని = నీయొక్కవిష
ుసెడి కాలవహ్ని, కులగిరులు = కులపర్వతములు, నుగ్గులు
వాఱఁ = చూర్ణమగునట్లుగా, గహానంబులోఁ = చొర
రానియడవియందు, పడఁ = నేలఁగూలునట్లు, పిల్వపన

వడి వేగి యల వింధ్యవనసమీపమునఁ
దల్లి కొక్కెడిగుంటదరిఁ జాలఁ బ్రబలి
చల్లగా నీడయై చలివెంద్రవోలె
మట్టింపుఁబొడవున మూనైనయట్టి
చెట్టు క్రిందటిపుట్ట చేకొని యుండె
నా తపికునిచేత కనుకూల మొదవఁ
బ్రీతితో శిష్యులఁ బిలిచి కౌశికుఁడు
'ముసికుమారకులార ముదమున మీరు
చని లోహితాస్యుని సంగడిఁ గూడి
వనములోఁ జరియించువానిఁ బ్రేరేచి
కొని పోయి తపికు ఘోరవిషాగ్నిఁ
బడఁ ద్రోచి రండ'ని పనిచినవారు
తడయక చని రాచతనయునిఁ గాంచి
'యో లోహితాస్య మాయొజ్జలు వనుప

సమీపమునక = వల్మీకాటిదాపున, తల్లికొక్కెడుగుంటదరి = చినచిన్నయలలుకొట్టుచుండెడికొలనిగట్టున, చలివెంద్ర = చలిపందిరి, మట్టింపుపొడవునక = దిట్టమైనపొడవుచేత, మూనైన = బొగ్గైన, ప్రేరేచి = పురికొల్పి, గుఱుతులు...

పట్టభద్రునికూర్చిపట్టికి వేల్మి
కట్టులు మోవంగఁ గట్టడే సీకు
గట్టిగా భాగ్యంబు గలవధూ మణికిఁ
బుట్టక నాకేల పుట్టితి కూన
యడవికి నిన్నుఁ బొమ్మనఁ జూచి చూచి
నుడువంగ నే గతి నోర్చెడు నాకు
నినుఁబాసిఁ నిమిషంబు నే నిల్వఁ జాల
ననుఁ బాసి పోయెదే నా ముద్దులయ్య
చేకొని యిఁక నేమి సేయ నున్నవియొ
కాక విశ్వామిత్రు కపటవర్తనము' 1740
లని వెచ్చ నూర్చుచు నా పుణ్యసాధ్వి
వినయంబుతో నెల్ల వేల్పుల వేఁడి
దనుజదర్వీకరతస్కరభూత

బుట్టినగారాబుకొడుకునకు, వేల్మికట్టెలు = హోమమాకొఱకై సమిధలు, కట్టడే = నిర్ణయమా, విశ్వామిత్రుకపటవర్తనములు చేకొని యిఁకనేమిసేయ నున్నవియొ కాక అనియత్వయము, దనుజ = రాక్షసులు, దర్వీకర = సర్పములు, తస్కర = దొంగలు, అవిరళంబుగఁ = దట్టముగా,

ఘనతరమృగ పగక్షీణములవలన
నవిరళంబుగఁ బ్రాణహాని లే కుండ
వివిధభంగులను దీవించి సండసుని
వలచేత నొకరథీ పలనొప్పఁ గట్టి
యలుగక 'పొ'మ్మని యనుపంగ నడవి
కెలమితో నృపసూనుఁ డేఁగుచు నుండఁ
జలము వీఁజుఁగ విశ్వామిత్రుఁ డంతఁ 1750
దనమంత్రశక్తిచేఁ దటుకునఁ డనెడి
ఘనపన్నగంబు నాకర్షించి పలికె
'నోయి తక్షక మాకు నుపకార మొకటి
సేయుము నీ కిది చెప్పెదఁ దెలియ
వినుము హరిశ్చంద్రవిభుఁడు వసిష్ఠ
మునిమాట చెల్లింప మోరత్రోపునను
నెట్టన సత్యంబు నెఱపెద ననుచు

వలను ఒప్పక = పొందుమాటఁగా, మోరిత్రోపునను - ముట్టెతోత్రోయుంటచేత - పందులు మొదలైనవి ముట్టెతోనే యటులీలగా చెట్టును పెల్లగింపఁజూచునట్లు - కష్ట మయ్యెను అవలీలగానను, ఉట్టిగట్టుక...చుచ్చాఁడు ■

లోలజిహ్వారుణాలోచనం బగుచుఁ
గ్రాలెడుఫణము భీకరముగా ముడిఁచి
యాలోన నడఁగినయస్మహాభుజగ
మాలోహితాస్యుని నదరంటఁ గఱచె
నా విషవహ్ని భగ్నునఁ జేర్చి మీన
నావహింపక మున్నె 'హా మాత!'యనుచుఁ
జావుతో సరిపోల్పఁ జనుఁబూర్ఛ నొంది
భూవరపుత్రుండు భూమిపై వ్రాలె
సంత భస్మీభూత మయ్యె నా వటము

వెడలిన, స్థూల = పెద్దదైన, కీలా = జ్వాలతో, ఆభ = సాటియైన, లోల = చలించుచున్న, జిహ్వా = నాలుక యఁను, అరుణలోచనము = ఎఱ్ఱనికన్నులుగలది, ఇచట శివునిచేతికిని, పాముపడఁగకును, శూలమునకును పాము నాలుకకును, శూలాగ్రమందలి స్థూలకీలకును పాము అరుణ లోచనమునకును సామ్యము దెలియఁనది, ఫణము = పడగ, అదరంటఁ = బిట్టుగా, పేర్చి = విజృంభించి, ఆవహింపక = ప్రవేశింపక, చావుతో...మూర్ఛ = మరణముతో సమానముచేయఁదగినసొమ్మ, ఆదిసర్పంబు = తక్షకుఁడు,

వడి వేగి యల వింధ్యవనసమీపమునఁ
దల్లి కొక్కెడిగుంటదరిఁ జాలఁ బ్రబలి
చల్లగా నీడయై చలివెంద్రవోలె
మట్టింపుఁబొడవున మూనైనయట్టి
చెట్టు క్రిందటిపుట్ట చేకొని యుండె
నా తపికునిచేత కనుకూల మొదవఁ
బ్రీతితో శిష్యులఁ బిలిచి కౌశికుఁడు
'ముసికుమారకులార ముదమున మీరు
చని లోహితాస్యుని సంగడిఁ గూడి
వనములోఁ జరియించువానిఁ బ్రేరేచి
కొని పోయి తపికు ఘోరవిషాగ్నిఁ
బడఁ ద్రోచి రండ'ని పనిచినవారు
తడయక చని రాచతనయునిఁ గాంచి
'యో లోహితాస్య మాయొజ్జలు వనుప

సమీపమునక = వల్మీకాటిదాపున, తల్లికొక్కెడుగుంటదరి = చినచిన్నయలలుకొట్టుచుండెడికొలనిగట్టున, చలివెంద్ర = చలిపందిరి, మట్టింపుపొడవునక = దిట్టమైనపొడవుచేత, మూనైన = బొగ్గైన, ప్రేరేచి = పురికొల్పి, గుఱుతులు...

నీ లీల వచ్చి ము న్నెప్పుడు నిచటఁ
గడునొప్పుఫలములుఁ గంద మూలములు
నుడుగక కొనిపోవు చుందుము గాన
గుఱుతులు మే మెఱుంగుదు మంతటికిని
దెఱ గొప్ప నీవు నేతెమ్ము మా వెరుక'
ననుచు బోధించి వా రటు గొనిపోఁగ
మనుజేశసుతుఁడు నెమ్మనమున నలర 1790
ఫలములు దర్భలు పసిదూడ కసవు
కలయంగఁ దొడ్పడి కట్టుగాఁ గట్టి
సమిధలు దల కెత్తి 'చసు'వున్న మొగము
చెరుగింపఁ గూఁకటి చీకాకు పడఁగ
దడవడంకులు గొంచుఁ దను వెల్ల గంద
నడుగులు దొట్రిల్ల నల్లన నడచి
వచ్చి యల్లప్పటివటమూలమునను
జెచ్చెరఁ దలమోపుఁ జేర్చి కాసుతుఁడు

మంటికిని = కందమూలఫలాదులుండు చోట్ల గుఱుతుల
కొల్ల తెలియందుము, దడవడంకులు = మిక్కిలి కంపమును,
అల్లప్పటి = ఆ, తలమోపు = తలమోది బరువు, ఒల్లనక =

'నక్కటాయో లోహితాస్యా నా కింక
దిక్కివ్వ రిటమీాదఁ దెరు వేది బ్రతుకు
కీదుగఖవార్ధి నే నేతెప్పఁ గడవ
నీఁదుదు నీవిధి కే మని వగతుఁ 1850
బతిఁ బాసియును నిన్నుఁబట్టి నాపట్టి
మతిని నే దిగులును మఁఱచి వర్తింప
నెక్కడ నుండి నేఁ డిటు వెంటనంటి
తెక్కలి దైవంబు ద్రెక్కొనె నిన్నుఁ
బుట్టక పుట్టినపుట్టుభోగికిని
బుట్టభోగికిఁ బగఁ బుట్టి నేమిటికి

గిన - అతిశయించిన, వాలుఁగన్నులు = విశాలములైన నేత్రములు, వఱిదలు = ప్రవాహములు, తెరువేది బ్రతుకును = బ్రతుకుటకు దారియేది? దుఃఖవార్ధి = దుఃఖసముద్రము, ఏతెప్ప = ఏది తెప్పగాఁగొని, - ఎవ్వరిని ప్రాపుగానాశ్రయించి, ఈమహాదుఃఖమును, కడవనీఁదుదును = దాఁటునట్లు ఈఁదఁగలదానను, ఈవిధికి = ఈదైవవ్యాపారమునకు, నిన్నుఁబట్టి = నీవుండుటంజేసి, తెక్కలిక = వంచనచే, ద్రెక్కొనెన = చంపెను, పుట్టకపుట్టినపుట్టుభోగికిని = లేక

నప్పాపజాతిపు ర్వాదరంటఁ గటిచు
నప్పుడు నన్ను నే ఱని తలంచితివొ
వేఁడిమి హృదయ మిావిప్రున కెపుడు
వీఁడు కొండొకవాఁడు విపినభూములకుఁ 1860
గనికరింపక పంపఁగా నెట్లు వచ్చు
ననక కృపాహీనుఁడై నిస్సృఁ బంపెఁ
బంపె బో నీకుఁగాఁ బనిఁ బూని యడవి
కింపెసలార నే నేల పో నైతిఁ
బోవుట గలిగినఁ బుత్ర నిఁ గోలు

లేకపుట్టి పుట్టుక మొదలుగాభోగములనుభవించుచుండువానికి-
ఆగర్భ శ్రీమంతుఁడగు నీకును, పుట్టభోగికిని = పుట్టియం
దుండు పామునకును, అపాపజాతిపుర్వా = ఆపాపిష్ఠమైన
పురుగు - పాము, అదరంటఁ = మిక్కిలిగా, వేఁడిమి
హృదయమును = మనస్సుక్రూరమైనది, 'వీఁడు...ననక' =
వీఁడు పసివాఁడే అరణ్యభూములకు దయలేక యొట్టుపంప
వచ్చును అని యెంచక, పఁపెఁబో = పంపినను పంపనీ,
నీకుఁగాఁబనిపూని = నీకొఱకుపనిచేకొని - నీకు పెట్టినపని
నేనువహించి యేలపోకపోతిని, పోవుట.....పోవుననే =

పోవుదునే బుద్ధిఁ బురు వెట్టు మేసె
నీపుట్టినప్పుడు నెమ్మి దైవజ్ఞు
లేపార నిల యొల్ల నేలెద వనుచుఁ
గడఁగి పల్కరి గాని కాలాహిచేత
నడవిలోపలఁ జత్తు వనరైరి తనయ 1870
యడవికి నీ వేఁగునపుడు గన్నీరు
వెడ లెడునీవాలు వెడఁదగన్నులును
విన్ననై పెదవులు విఱిచి దైన్యమున
నన్ను రమ్మని పిల్చి నలికొట్టుపలుకుఁ
బలుచనిచెమటతో ఫాలభాగమునఁ
గలగొన నంటినకాక పక్షములుఁ

నేనుపోయియఁందునేని, కొడుకానిన్ను దారపోసికొందునా-
దారపోసికొననంటి, బుద్ధిపురు కొట్టుమేసె = నాబుద్ధి పురుగే
విధమునఁ దినివైచినది; నాబుద్ధి నెట్టుమోసించినదో
యనుట, దైవజ్ఞులు = జ్యోతిషికులు, కాలాహి = క్రూర
సర్పము, వాలు వెడఁదగన్నులు = నిడుదలై విఱిగానుండు
కన్నులు, నలికొట్టుపలుకు = నసకొట్టుమాటపోలేక సడిగొట్టు
చుండుపలుకనుట, కలగొనఁగా = ఛేదరఁగా, కాకపక్షములు=

దలసాల వెడలెడుదాఁక నా దెసకు
మలయు చూడ్కులు గలయుంచినీమోము
గన్నులఁ గట్టినకైవడిఁ దోఁచు
చున్నది యిప్పు డెట్లోపుదు మఱవఁ
బ్రొద్దు నే డిదె క్రుంకెఁ బొలమున నుండి
ముద్దులేఁగలు వచ్చి మొదపులఁ గలసె
మనమున మోహాంబు మల్లడి గొనఁగఁ
జనుదేవు నీవేల చన్నులు సేఁపె
నేపరింపుదురె న న్నిట్లు మా యయ్య
నా పుత్రరత్నంబ నా నిధానంబ'
యని పెక్కు భంగుల నడలుభూపాలు

కూఁకట్లు, తిలసాల = తిలవాకిలి, మలయుంచూడ్కులు = తిరిగితిరిగి చూచుచూపులు, కన్నులఁగట్టినకైవడి = కన్నుల లోనే యుండునట్లు, ఎట్లోపుదుమఱవ = మఱవనెట్లు నేర్తును, ముద్దులేఁగలు = ముద్దుగులుకు దూడలు, మొద పులక్ = ఆవులను, చన్నులుసేఁపె = చన్నులందు పాలు చేఁపుచున్నది, ఏపరింపుదురె = దుఃఖపెట్టుదురా, భూపాలు వనిత = రాజకాంత, కలగొని = ఇటునటువ్యాపించి, చీమల

వనితపై నా విప్రవనిత గోపించి
'యోసి యమాంగల్య మొదవ నేడ్చెదవు
యీసంధ్య ప్రొద్దు మాయింటిముందటను 1890
గలగొని చీపుల గామల వలెను
జెలఁగుచు ముందర శిశువు లాడఁగను
నీకేల పలవింప నీకుమారునకు
నీకునుగాఁ జెడె నే డిల్లుఁ బెళ్లుఁ
బోకార్చి నట్టి యీ ప్రోడకు నేడ్వ
నాకుఁ బోవదు గాక నా సూత్రధారి
కొడుకు నెక్కడ దాఁగ గుఱుతుగా నంపి

గామలవలెను - ఇది జాతీయము - గుంపులుగా క్రిక్కిఱిసి యనుట, నీకుమారునకు...పెళ్లు = నేఁడునాయిల్లును పెళ్లును నిన్నుండియుం నీకొడుకునుండియుంఁ జెడినది, పోకార్చి..... పోవదుగాక - పోఁగొట్టుకొన్న యాప్రోడబిడ్డకు నేడ్చుట నాకునొప్పదుగాని - ఇట లోహితాస్యుని ప్రోడయనుట పరిహాసపరము-ప్రోడబిడ్డనాయనుట, సూత్రధారికొడుకను= సూత్రధారివలె పలువేషములు నేర్చిన యాకొడుకును, దాఁగఁగుఱుతుగా నంపి = దాఁగికొనుటకు అడియాలమ

కడునుగ్ర భుజగంబు గఱచిన దనుచు
వెడయేడ్పు లేడ్చుచు వెదకుచు సందు
వెడలి పో జూచెనో వేసాలు వన్ని 1900
లోకంబులో లేని లొటతాటక త్తె
నీ కువాడమ్ము లన్నియుం దెల్సి మాకుం
గైకొని మేకలం గాచి రా పొమ్ము
నీకంచె మిక్కిలి నెఱిజాణ నేను
గొడుకుకు విలపించు కొనుచు నీవున్న
నెడప కెవ్వారు సేతు రీపను లెల్లం
జాలు లే లెమ్ము పిసాళింప' కనుచు
నాలీల దుర్భాష లాడుచు నున్న
కాలకౌశికుభార్యం గనుంగొని వగపు
లోలోన నడంచి యాలోలాక్షి పలికెం 1910
'దల్లి నామీద నిత్తఱి దయ నుంపు

చొప్పిపంపి, కడునుగ్రభుజగంబు = మిక్కిలిభయంకరమైన సర్పము, లొటతాటకత్తె=జిత్తులమారిదానవు, కువాడమ్ములు= కపటవర్తనములు, నెఱిజాణ = మంచినేర్పుకత్తె, పిసాళింపక = టక్కులుసేయక, కొఱప్రాణములు = కుట్టుసురు, వసను

పోవుదునే బుద్ధిఁ బురు వెట్టు మేసె
నీపుట్టినప్పుడు నెమ్మి దైవజ్ఞు
లేపార నిల యొల్ల నేలెద వనుచుఁ
గడఁగి పల్కరి గాని కాలాహిచేత
నడవిలోపలఁ జత్తు వనరైరి తనయ 1870
యడవికి నీ వేఁగునపుడు గన్నీరు
వెడ లెడునీవాలు వెడఁదగన్నులును
విన్ననై పెదవులు విఱిచి దైన్యమున
నన్ను రమ్మని పిల్చి నలికొట్టుపలుకుఁ
బలుచనిచెమటతో ఫాలభాగమునఁ
గలగొన నంటినకాక పక్షములుఁ

నేనుపోయియఁందునేని, కొడుకానిన్ను దారపోసికొందునా-
దారపోసికొననంటి, బుద్ధిపురు కొట్టుమేసె = నాబుద్ధి పురుగే
విధమునఁ దినివైచినది; నాబుద్ధి నెట్టుమోసించినదో
యనుట, దైవజ్ఞులు = జ్యోతిషికులు, కాలాహి = క్రూర
సర్పము, వాలు వెడఁదగన్నులు = నిడుదలై విఱిగానుండు
కన్నులు, నలికొట్టుపలుకు = నసకొట్టుమాటపోలేక సడిగొట్టు
చుండుపలుకనుట, కలగొనఁగా = ఛేదరఁగా, కాకపక్షములు=

దలసాల వెడలెడుదాఁక నా దెసకు
మలయు చూడ్కులు గలయుంచినీమోము
గన్నులఁ గట్టినకైవడిఁ దోఁచు
చున్నది యిప్పు డెట్లోపుదు మఱవఁ
బ్రొద్దు నే డిదె క్రుంకెఁ బొలమున నుండి
ముద్దులేఁగలు వచ్చి మొదపులఁ గలసె
మనమున మోహాంబు మల్లడి గొనఁగఁ
జనుదేవు నీవేల చన్నులు సేఁపె
నేపరింపుదురె న న్నిట్లు మా యయ్య
నా పుత్రరత్నంబ నా నిధానంబ'
యని పెక్కు భంగుల నడలుభూపాలు

కూఁకట్లు, తిలసాల = తిలవాకిలి, మలయుంచూడ్కులు = తిరిగితిరిగి చూచుచూపులు, కన్నులఁగట్టినకైవడి = కన్నుల లోనే యుండునట్లు, ఎట్లోపుదుమఱవ = మఱవనెట్లు నేర్తును, ముద్దులేఁగలు = ముద్దుగులుకు దూడలు, మొద పులక్ = ఆవులను, చన్నులుసేఁపె = చన్నులందు పాలు చేఁపుచున్నది, ఏపరింపుదురె = దుఃఖపెట్టుదురా, భూపాలు వనిత = రాజకాంత, కలగొని = ఇటునటువ్యాపించి, చీమల

వనితపై నా విప్రవనిత గోపించి
'యోసి యమాంగల్య మొదవ నేడ్చెదవు
యీసంధ్య ప్రొద్దు మాయింటిముందటను 1890
గలగొని చీపుల గామల వలెను
జెలఁగుచు ముందర శిశువు లాడఁగను
నీకేల పలవింప నీకుమారునకు
నీకునుగాఁ జెడె నే డిల్లుఁ బెళ్లుఁ
బోకార్చి నట్టి యీ ప్రోడకు నేడ్వ
నాకుఁ బోవదు గాక నా సూత్రధారి
కొడుకు నెక్కడ దాఁగ గుఱుతుగా నంపి

గామలవలెను - ఇది జాతీయము - గుంపులుగా క్రిక్కిఱిసి యనుట, నీకుమారునకు...పెళ్లు = నేఁడునాయిల్లును పెళ్లును నిన్నుండియుం నీకొడుకునుండియుంఁ జెడినది, పోకార్చి..... పోవదుగాక - పోఁగొట్టుకొన్న యాప్రోడబిడ్డకు నేడ్చుట నాకునొప్పదుగాని - ఇట లోహితాస్యుని ప్రోడయనుట పరిహాసపరము-ప్రోడబిడ్డనాయనుట, సూత్రధారికొడుకను= సూత్రధారివలె పలువేషములు నేర్చిన యాకొడుకును, దాఁగఁగుఱుతుగా నంపి = దాఁగికొనుటకు అడియాలమ

బెలుచఁ బండ్లును బెటపెటఁ గొర్కొ కొనుచు
నొడలిచీర నెఱింగ కుదరంబు పెద్ద
తడగంబుగతిఁ దోఁపఁ దనప్రక్కలందుఁ
బడుగును జేకయుఁ బలెఁ బడి మునిఁగి
పడుచులు గూర్కొంగఁ బండిచందమునఁ
దెప్పాన నిద్రఁ జెందిన యటిమీఁద
నప్పద్మలోచన యల్లన లేచి
యంధకారమును శోకాంధకారమును
బంధురం బగుచు లోపల బెలుపలను 1960
గిఱిగొని కవయంగఁ గెం గేల నొక్కొ
కొఱసిఁ గైకొని వడుగులు సెప్పి చనిన
కడకుఁ బోయినత్రోవగా నొక్కొ తెయును

సంచి, పడుగు = వస్త్రపునేఁతయందలి నిడుపునూలు, పేక = వస్త్రపునేఁతయందలి అడ్డనూలు, పడుచులు = పిల్లవాండ్రు, బంధురము = అధికము, లోపల శోకాంధకారమును, బెలుపలఅంధకారమును, గిఱిగొని = నెలకొని, కవయంగ = క్రమ్ముకొనఁగా, పోయినత్రోవఁగా = పోయినవదే ధారిగా తాను తెలియకపోయినదారియె దారిగానమట్ట,

దొడరినపతిభ క్తి తోడుగా నరిగి
పొడవైన వటభస్మపుంజంబు గాళ్ల
కడను బుట్ట తలాపికడ నుండ నిట్లు
పడి కన్ను లరమోడ్చి పాదముల్ వీడు
పడఁ జూచి మృదుపాణిపల్లవయుగము
వెడఁదయురంబుపై వ్రేసి గళంబు
కుడి దిక్కు భుజముపైఁ గొండొక వంచి 1970
మొగ మోరగాఁ బెట్టి ముందటిచుంచు
జిగి దప్పి కెంధూళిచే బీదువాఱి
యొక వికారము లేక యూరక తొల్లి
ప్రకటనిద్రావస్థఁ బరఁగుచందమున
నున్న యాలోహితాస్యునిఁ జూచి ప్రాణ
మున్నదో లేదని యువిద మూర్ఛిల్లి

వటభస్మ..నుండక = కాళ్ళకడమట్టిపొడిరాసియయ్యతలాపికడ పుట్టయంనుగానుండునట్లు, వీడుపడక = వేఱువేఱఎడగలుగఁగా, మృదుపాణి పల్లవయుగము = చిగుళ్ళవంటి మెత్తని చేతులదోయి, వెడఁదయురము = విశాలవక్షము, గళంబు = మెడ, చుంచు = కూఁకటి, జిగిదప్పి = కాంతిమాసి,

ధర మీఁదఁ బడి పెద్దదడవుకుఁ దెలసి
పురపురఁ జిత్తంబు పొక్క నందంద
చెందమ్మిరేకులఁ జెనకుహస్తముల
ముందలయమును మోఁగంబును మోఁదుకొనుచుఁ
జాలఁగీ లెడలినజంత్రంపుబొమ్మ
పోలిక మూర్ఛిల్లి పుత్రునిపై వ్రాలి
క్రమ్మఱఁ దెలివొంది కన్నీరు దొరుఁగ
నమ్మదిరాక్షి యిట్లని యేడ్వ దొడఁగె
'హా లోహితాస్య వంశైక విస్తార
లాలితసౌభాగ్యలక్షణాకార
హా నిర్వికార మహాగుణాధార
భూనుతఘనమణిభూషణోదార
హా సుకుమార కల్యాణవిహార
వాసి కెక్కి-నచక్రవర్తికుమార 1990
తిన్ననిఁగ వాఁడతించునీమోము

కెందూళిచే బీదువాఱి - ఎఱ్ఱదుమ్ముచేత వన్నెమాఱి, చెనకు= మాఁపాడు = పొలునట్టి, కీలుఎడలిన = మఱువీడిన, కల్యాణ విహార = శుభమైన నడవడిగలవాఁడా. తిన్ననినగవు =

నుత్తర మొండాడ నులికి యా సాధ్వి
చిత్తంబులో శోకశిఖి మండుచుండ
జాము పోయినదాఁక జాఁగఱి గొట
బొములఁ బొందుచుఁ బనులెల్లఁ దీర్చి
బడలియు మఱి వచ్చి భక్తిదీపింప
నడుగు లొత్తుచు నున్న నావిప్రనిత
వడి జొల్లు సెలపుల వడియ నూరుపులు
నిడుదలై గొటగొట నిగుడ వెండ్రుకలు
విరిసి జుంజుమొదలవ్రేలాడఁ జెమట
దొరుఁగుకణింబుల దుర్గంధ మెసఁగఁ
బిసరు గాచినకుండ పేర్చి చందమున
నెసఁగినబాకి నో రెంతయుఁ దెఱచి
కలవరింతల పాడగరితలు బెదరఁ

పడి, శోక శిఖి = దుఃఖాగ్ని, చాఁగఱొట్టక = బాధింపఁగా, సెలపులక = పెదవిమూలలందు, జుంజుమొలు తల = పల్లతలయందు, కణము = చంక, పిసరు = కడిగిన ధాన్యము లో త్రోపుమపడినది, కుండపేర్పు = కుండపెంకు, బాకి = పెద్ద, తడగము = ఎద్దుమోఁదనీఱ్ఱు తెచ్చిడి తోలు

బెలుచఁ బండ్లును బెటపెటఁ గొర్కొ కొనుచు
నొడలిచీర నెఱింగ కుదరంబు పెద్ద
తడగంబుగతిఁ దోఁపఁ దనప్రక్కలందుఁ
బడుగును జేకయుఁ బలెఁ బడి మునిఁగి
పడుచులు గూర్కొంగఁ బండిచందమునఁ
దెప్పాన నిద్రఁ జెందిన యటిమీఁద
నప్పద్మలోచన యల్లన లేచి
యంధకారమును శోకాంధకారమును
బంధురం బగుచు లోపల బెలుపలను 1960
గిఱిగొని కవయంగఁ గెం గేల నొక్కొ
కొఱసిఁ గైకొని వడుగులు సెప్పి చనిన
కడకుఁ బోయినత్రోవగా నొక్కొ తెయును

సంచి, పడుగు = వస్త్రపునేఁతయందలి నిడుపునూలు, పేక = వస్త్రపునేఁతయందలి అడ్డనూలు, పడుచులు = పిల్లవాండ్రు, బంధురము = అధికము, లోపల శోకాంధకారమును, బెలుపలఅంధకారమును, గిఱిగొని = నెలకొని, కవయంగ = క్రమ్ముకొనఁగా, పోయినత్రోవఁగా = పోయినవదే ధారిగా తాను తెలియకపోయినదారియె దారిగానమట్ట,

వే మందు నింక నె ట్లేమందు విధిని
నేమందు వెట్టిన నెసగుఁ బ్రాణమ్ము'
లని యని పలవించి యవనిపైఁ బొరలి
తనయుని ముక్కునఁ దన ప్రేలు మోపి 2020
యుడుగక మెల్లనె యూరుపు లరసి
'యొడలఁ బ్రాణము డాఁగి యున్నది గాని
చావఁడు వీఁడని చర్చించి మఱియు
భావించి యిది యేల వలవని యాస
వస్తురే చచ్చినవారును మరల
నిత్తఱి నిటు చావ నిది కట్టి డయ్యో
నిన్నియుఁ గల్ల లూహింపఁ గౌశికుఁడు
నన్ను వేదనఁ బెట్ట నలిఁ బన్ని నట్టి
మాయ గా కని దైవమా' యని కొడుకుఁ
బాయనియక్కునఁ బట్టి పాలిండ్లఁ 2030

నేలయందు, ఏమందు... నెట్లు = ఇఁక నే నెట్లు బ్రదుకుదును, వలవనియాస = కూడనియాస, కట్టడి = ఏర్పాటు, పాయనియక్కునన్ = కొడుకు నెన్నఁడును ఎడఁబాసి యుండని తనయొమ్మునందు, ఓయమ్మ చన్నొల్లఁడు అం

నొత్తి 'యో యమ్మ చ న్నొల్ల' డ శోక
మొత్తి యా కఱచినయురగంబు దలఁచి
'శ్రుతిబాహ్యుఁడిలఁ బుట్టుగ్రుడ్డు తామసుఁడు
గతిచెడ్డ చెడుగు తెక్కలి బొక్కలాఁడుఁ
బదవిహీనుఁడు జగ త్ప్రాణభక్షకుఁడు
వెదకి యీవసపాల విత్తు నేమందు'
నని పాము నిండించి యంతరంగమునఁ

శోకము = ఓయమ్మా చన్నునొల్లఁడేయనెడి శోకము, ఊర గము = పాము, శ్రుతిబాహ్యుఁడు = చెవులులేనివాఁడని సర్పపరము - వేదబాహ్యుఁడని అర్థాంతరము, పుట్టుగ్రుడ్డు = గ్రుడ్డునఁబుట్టినది, అని సర్పపరము - పుట్టినది మొదలుగా గ్రుడ్డియైనవాఁడని యర్థాంతరము, తామసుఁడు = నీచుఁడు, తామససర్పజాతి, గతిచెడ్డచెడుగు = దారి బరిగాలేక వంకరగానుండు దుష్టజంతువు - దారితప్పినదుష్టుఁడని యర్థాంతరము, తెక్కలి = దొంగ, బొక్కలాఁడు = బొక్కలందుఁడువాఁడు - దాఁగుపోఁతని యర్థాంతరము, పదవిహీనుఁడు = కాళ్లులేనివాఁడు - అంతస్తులేనివాఁడని యర్థాంతరము. జగత్ప్రాణభక్షకుఁడు=వాయువును భక్షించువాఁడు, జగత్తులోనివారి ప్రాణములను భక్షించువాఁడు.

కన్నులపండువుగాఁ జూడకున్నఁ
బులకండ మొలుకునీ ముద్దులమూట
లలవడ వీనుల నాలింప కున్న
మెఱుఁగారునీబోదుమేను చిత్తంబు
కఱవు వో నక్కునఁ గదియింప కున్న
నొడలఁ బ్రాణము లుండ వొకనిమిషంబు
నెడముగా నినుఁబాసి యే నెట్లు లోర్తు
నేతెరువునఁ బోయి యే నెట్లు వత్తు
నాతోడఁ జెప్ప వే నాతోడునీడ 2000
యెచ్చట నుండి నిన్నెలమి నేఁ బిలువ
వచి నక్క బొడగాంచి వదనాబ్జ మురర
నెదురుగా వత్తు నేఁ డేటికి రావు
మది నీకు సా మీఁద మరులెందుఁ బోయె
వడుగులచేత నీ వార్త విన్నపుడె

చక్కనివ్వ్వ, ఆమతించు = పుట్టు, పులకండమొ = కండ చక్కెర, బోదుమేను - గోముగాఁబెరిఁగినమేను, అక్కున = ఱొమ్ముస, ఎడముగా = తెఱపిగా - నీకుసాకు చేరికలేనట్లుగా, ఎచ్చటనుండిక = ఎక్కడనుండిగాని,

భసిత సముద్భటపటునటదూ్భత
విసర జేతాళసంవృత్తమై చూడ
నతిభీకరం బైనయారుద్ర భూమి
ధృతిఁ జొచ్చి యం దొక్కఁడెసఁ బుత్రు డించి
పొంత యొలుక్కులలోనఁ బొడవడి కాలి
కొంత చిక్కినకడకొఱివులు దెచ్చి
కుఱుప్రోఁగుగా నిడి కొడుకు నం దునిచి
కొఱివి నొక్కటఁ దలకొఱివిడ బూని
చేతు లాడక మోము చీరతో నొత్తి
యాతురంబున నేడ్వ నా యార్త రవము
విని హరిశ్చంద్రుండు విస్మయం బంది

ఱూడిద, సముద్భట = మిక్కిలి ఉద్ధతమైనదియం, పటు = బిట్టుగా, పటత్ = అదుచున్న, భూతవినర=భూతసమూహములు, జేతాళ = జేతాళుఁడును, సంవృత్తము = వర్తించుట్టిది, పొంతయొలుక్కులు = దాపటిపీనుఁగులు, పొడవడి = కనఁబడి, కడకొఱివులు = కొలఁగా మిగిలినకట్టెలు, కుఱుప్రోగు = చిన్నరాసి, కొఱివి...విడక = ఒక్కకొఱివిచే తలయందు పెట్టుకొఱివిని పెట్టుటకు, మోముచీరతోనొత్తి =

'నను గన్గొఱంగి యీనడు కేయి నకట
యీ వల్ల కాటిలో నీ యార్త రావ
మీవిధి విన వచ్చె నెలుఁగుచందమును
బోలింప సతి గాని పురుషుండు గాఁడు
చాలు నీతలపోఁత సయ్యన నేఁగి
కదిసి చూడక పొందు గా'దని ముద్ర
గుదియ మూఁపున నిడి క్రూరఖడ్గంబు
మొల ద్రిండుతో నంట ముడి వేసి బిగిచి
కులగిరిపై నుండి కుంభినిమీఁది
కసమున నుఱుకుసింహంబుచందమున
మసలక యీరాజు మంచపై నుండి
మేదినిఁ బడ దాఁటి మెల్లన వచ్చి

మొగమును చీరతోఁగప్పుకొని, కన్గొఱంగి = ఏమఱంచి
ఎలుఁగుచందమును పోలింపఁగాఁ = కంఠధ్వనితీరును తాఁ
కాణచేసిచూడఁగా, సతి = స్త్రీ, చాలు నీతలపోఁత =
స్త్రీయోపురుషుఁడోయని యిచటనేయుండి తర్కించుకొను
చుండుట చాలును, పొందుగాదు = తారకాణ యేర్పడదు
మొలద్రిండు మొలయందలిదట్టి, కుంభిని = భూమి, ఆ

నొత్తి 'యో యమ్మ చ న్నొల్ల' డ శోక
మొత్తి యా కఱచినయురగంబు దలఁచి
'శ్రుతిబాహ్యుఁడిలఁ బుట్టుగ్రుడ్డు తామసుఁడు
గతిచెడ్డ చెడుగు తెక్కలి బొక్కలాఁడుఁ
బదవిహీనుఁడు జగ త్ప్రాణభక్షకుఁడు
వెదకి యీవసపాల విత్తు నేమందు'
నని పాము నిండించి యంతరంగమునఁ

శోకము = ఓయమ్మా చన్నునొల్లఁడేయనెడి శోకము, ఊర గము = పాము, శ్రుతిబాహ్యుఁడు = చెవులులేనివాఁడని సర్పపరము - వేదబాహ్యుఁడని అర్థాంతరము, పుట్టుగ్రుడ్డు = గ్రుడ్డునఁబుట్టినది, అని సర్పపరము - పుట్టినది మొదలుగా గ్రుడ్డియైనవాఁడని యర్థాంతరము, తామసుఁడు = నీచుఁడు, తామససర్పజాతి, గతిచెడ్డచెడుగు = దారి బరిగాలేక వంకరగానుండు దుష్టజంతువు - దారితప్పినదుష్టుఁడని యర్థాంతరము, తెక్కలి = దొంగ, బొక్కలాఁడు = బొక్కలందుఁడువాఁడు - దాఁగుపోఁతని యర్థాంతరము, పదవిహీనుఁడు = కాళ్లులేనివాఁడు - అంతస్తులేనివాఁడని యర్థాంతరము. జగత్ప్రాణభక్షకుఁడు=వాయువును భక్షించువాఁడు, జగత్తులోనివారి ప్రాణములను భక్షించువాఁడు.

మగిడినచనుకప్పు మాసినచీర
పగిలినయధరబింబము నై తలంపఁ
బలుచనిమొగిలులోపలఁ దోఁచుచంద్ర
కళభంగి మాఁగుడు గవిసి మానికపు

బొమ్మను మసిపాఁతఁ బొదిఁగినమాడ్కి
నెమ్మేనిక్రొమ్మించు నిగుడక మాసి
సాకేశుఁ బాసిననాఁటిపాలోమి
చేకొన్నదుర్దశఁ జెందిన ట్లున్న 2090

భావించి యాత్మలోఁ బలుమాఱు వగచి
భూవల్లభుఁడు దానిముందట నిలిచె

యేడ్చుచున్నగొంతును, మగిడినచనుకప్పు = తొలంగిపోయిన చన్నులమీఁదిపయ్యెద, పగిలినయధరబింబము = పీఁటలు వాఱిన దొండపండువంటిమోవి, పలుచనిమొగిలు = పలుచగానున్నమబ్బు, మాఁగుడు = నలుపు - మాలిన్యము, మసిపాఁతక = మాసినగుడ్డను, నెమ్మేనిక్రొమ్మించు = దేహము యొక్క క్రొత్తకాంతి, నిగుడక = ప్రసరింపక, సాకేశు... దుర్దశక = దేవేంద్రుని ఎడఁబాసినపుటి శచీదేవిపొందిన

నిలిచినఁ గనుఁగొని నివ్వెఱపాటుఁ
గళవళంబును మదిఁ గడలు కొనంగఁ
దొలఁగినపయ్యెద తుంగ స్తనముల
నలవడఁ గప్పు నయ్యబ్జాక్షిఁ జూచి
వెఱపునకు మిగవయో వెలఁది యిచ్చోట
నెఱిసినచీఁకటి నిట్లొంటి నున్న
నెఱిసాహసివి మఱి నీకేటి వెఱపు
మఱుఁగు పెట్టక చెప్పుమా నీకు నిట్టి
నెగు లింతయును నేమినెపమున వచ్చె
దగువ నీ పేరేమి మగనిపే రేమి
యిచ్చట నుండుదు వీ భాలుఁ డెట్లు
వచ్చె' నావుడు ముఖాబ్జము వ్రేల వైచి
న్నుల బాష్పంబుఁగణము లందంద
వన్నుగుబ్బల మీఁద జలజల దొరుఁగఁ

రవస్థ, నివ్వెఱపాటు = ఆశ్చర్యము, కళవళము = కలఁత, నెఱిసినచీఁకటి = నిండుకొన్నచీఁకటి, నెఱిసాహసివి = ర్జసాహసము గలదానవు, నీకేటివెఱపు = ఇంతటిసాహ ముగల నీకుభయమేల, నెగులు = బాధ, విప్రవరునింట =

'నను గన్గొఱంగి యీనడు కేయి నకట
యీ వల్ల కాటిలో నీ యార్త రావ
మీవిధి విన వచ్చె నెలుఁగుచందమును
బోలింప సతి గాని పురుషుండు గాఁడు
చాలు నీతలపోఁత సయ్యన నేఁగి
కదిసి చూడక పొందు గా'దని ముద్ర
గుదియ మూఁపున నిడి క్రూరఖడ్గంబు
మొల ద్రిండుతో నంట ముడి వేసి బిగిచి
కులగిరిపై నుండి కుంభినిమీఁది
కసమున నుఱుకుసింహంబుచందమున
మసలక యీరాజు మంచపై నుండి
మేదినిఁ బడ దాఁటి మెల్లన వచ్చి

మొగమును చీరతోఁగప్పుకొని, కన్గొఱంగి = ఏమఱంచి
ఎలుఁగుచందమును పోలింపఁగాఁ = కంఠధ్వనితీరును తాఁ
కాణచేసిచూడఁగా, సతి = స్త్రీ, చాలు నీతలపోఁత =
స్త్రీయోపురుషుఁడోయని యిచటనేయుండి తర్కించుకొను
చుండుట చాలును, పొందుగాదు = తారకాణ యేర్పడదు
మొలద్రిండు మొలయందలిదట్టి, కుంభిని = భూమి, ఆ

యాదటఁ గనుఁగొనునప్పు డయ్యింతి
నెరసినకురులును నెఱి ధూళిఁ దూలి
విరిసినసీమంతవీథియు వదలి
జాఱినపయ్యెదఁ జన్నులవిరాఁదఁ
గాఱెకుకన్నీరుఁ గరపల్లవమునఁ
గదిసిన చెక్కుఁను గలికిలే నవ్వు
గుదిసినచూపును గొండొక వదలి
మూఁపుపై ప్రేలుకొమ్ముడియును వగల
వాపోవఁ గెంపారువాలుఁ గన్నులును 2080
వెడలునిట్టూర్పులు వెగచు కుత్తికయు
బడలిన మేనును బగిలినమోమును

మునఁ = దర్పమున, ఆదట = ప్రేముమ, నెరసినకురులును = చెల్లచెదరైన తలవెండ్రుకలును, నెఱి = ఒప్పు, ధూళిఁ = దుమ్ముచే, తూలి = పసచెడి, విరిసిన సీమంతవీథి = విచ్చియిన పాపటరేక, లేనవ్వు = లేతనవ్వు తీసిపోయిన దృష్టి. కొండొక = కొంచెము, వగల...వాలుఁగన్నులు = దుఃఖములచే రోదనము సేయఁగా నెఱ్ఱబాఱిన విశాలమైన నేత్రములును, వెగచుకుత్తికయు = వెక్కివెక్కి

మగిడినచనుకప్పు మాసినచీర
పగిలినయధరబింబము నై తలంపఁ
బలుచనిమొగిలులోపలఁ దోఁచుచంద్ర
కళభంగి మాఁగుడు గవిసి మానికపు

బొమ్మను మసిపాఁతఁ బొదిఁగినమాడ్కి
నెమ్మేనిక్రొమ్మించు నిగుడక మాసి
సాకేశుఁ బాసిననాఁటిపాలోమి
చేకొన్నదుర్దశఁ జెందిన ట్లున్న 2090

భావించి యాత్మలోఁ బలుమాఱు వగచి
భూవల్లభుఁడు దానిముందట నిలిచె

యేడ్చుచున్నగొంతును, మగిడినచనుకప్పు = తొలంగిపోయిన చన్నులమీఁదిపయ్యెద, పగిలినయధరబింబము = పీఁటలు వాఱిన దొండపండువంటిమోవి, పలుచనిమొగిలు = పలుచగానున్నమబ్బు, మాఁగుడు = నలుపు - మాలిన్యము, మసిపాఁతక = మాసినగుడ్డను, నెమ్మేనిక్రొమ్మించు = దేహము యొక్క క్రొత్తకాంతి, నిగుడక = ప్రసరింపక, సాకేశు... దుర్దశక = దేవేంద్రుని ఎడఁబాసినపుటి శచీదేవిపొందిన

మొదటనే తెచ్చి మూముందఱఁ బెట్టి
పిదప దపిహింతురు పీనుఁగుఁ దెచ్చి
ముదిత యీతగినచొప్పాన సీవు దెచ్చి
యీకుమారున కగ్గి ని మ్మిటు పొసఁగ
లేకున్నఁ గాల్చి పోలేవు న న్నేలు
నొడయుఁడు వీరబాహునియడ్డులాన
వెడలి పో' మ్మనిన నవ్వాలఁది యిట్లనియెఁ
'బరహితచరిత నాపై నొకఱొంత
కరుణ సేయక సిరి గలదానివలెనె
యడిగెదవేల న న్నుదలించి యిపుడు
రొడపక దీన నీకేమి గూడెడిని
సకలదీవుల నేలుజనపతిపుత్రుఁ
డకట చేరెఁడునేల కర్ణుండు గాఁడె
నీ వేమి సేతు పన్నినముని మాయ
సావెంటఁ దతిగొని నలఁచి పో నీక

సంపదలగల స్త్రీవలెనే, నీకేమిగూడెడిని = నీకేమిలాభము ఒనఁగూడఁగలదు, జనపతి పుత్రుఁడు = రాజకుమారుఁడు, తతిగొని = విడువక, నేలపైనిడి కాలఁబెట్టి ప్రాముచుక్ =

పట్టి యీగతి నేలపై నిడి కాలఁ
బెట్టి ప్రాముచు బుసవెట్టు చుండంగ'
నని యిట్లు చాయగా నాడిన మాట
విని హరిశ్చంద్రభూపిభుఁ డాత్మఁ గలఁగి
తగ విచారించి 'యీ తరుణి నా పత్ని
యగు' నని మనసు సయ్యన మగిడించి
'గట్టిగా నెఱుఁగ కీగతిఁ దలంపే ల
పుట్టె విశ్వేశ బుద్ధిలో' ననుచుఁ 2170
బరితాప మంది యప్పుడఁతి నీక్షించి
మరి పలెఁ 'జోద్యంపుమాట లాడెదవు
నట్టేడుదీవులనడు మొల్ల నేలు

నెలపైఁబెట్టి కాలితోరాచుచు, చాయగాఁ = చూచాయగా = జాడగా తనసంగతి సూచితమగునట్లు - 'ఏడుదీవుల నేలు రాజకుమారుఁ' డనుమాట జాడఁగా చంద్రమతీ వృత్తాంతమును సూచించినదని భావము. మనసు సయ్యన మగిడించి = మొదటభార్యగాఁదలఁచి పిదప సట్లు తలఁపఁగాదని మనస్సును త్రిప్పుకొని, గట్టిగాఁనెఱుఁగక = రూఢిగ నన్నియుఁదెలిసికొనక, పట్టఁట = పట్టియఁట = ఇటనిత్తునకి

పట్టభద్రునికూర్మి పట్టఁట బాలుఁ
డాముహీశుని దేవి వఁట నీకు విత్త
మేమియు లే దన్న నెటు నమ్మ వచ్చు
నీకెంత గలిగిన ని న్నదలించి
మూకుఁ గైకొన రాదు మూడకు మిగులఁ
జేకొన యేలిక చెప్పినచొప్పు
గాక నీ పేదఱికము నాకుఁ బొ త్తె 2180
పాటలగంధి నీపలు కియ్యఁగొనఁగఁ
గాటిపాపనికేల కరుణ నీమీఁద
లే కున్న నాకిచ్చు లెక్కకుఁ జెల్లు
గైకుందు నిమ్ము నీ కట్టినమినుకు'

నంధివిచార్యము, నీకెంతగలిగినను = నీకు ఎంతసంపద యుండినను, మాకు...మిగులఁ - మాడకంటె నెక్కువగా మాకుఁ బుచ్చుకొనరాదు, నీపేదఱికము నాకుఁ బొత్తె = నీలేమిడితో నాకేమైన సంబంధమా? నీలేమిడిని పాటింప వలసిన యక్కఱ నాకు లేదనుట, కాటిపాపనికి = వట్టె కాటిలోని వానికి, నీపలుకియ్యఁ గొనఁగఁగాటిపాపనికి నీ మీఁదఁ గరుణయేల అనియన్వయము. చెల్లు - చెల్లుగా,

ముందుఁ బెట్టుఁగ నేర మునఁ జేయ నేర
నెందు నిప్పారమున నీ రుద్రభూమి
గుత్తగాఁ గైకొని గురుభుజశక్తి
నొత్తి యెవ్వారినైన ను క్కడఁగించు
బలియుండు చండాలపతివీరబాహుఁ
డెలమిమై మన్నించి యీ ముద్ర గుదియఁ
దగ నిచ్చి యీకాడు తఱిలక రేయుఁ
బగలును గావంగఁ బనిచెన న్నిందు 2140
వీరదా సనుపేగ వెలయుచుండుదును
వారక నడురేయి వచ్చి నీ విట్లు
ననుఁ గానక యుండ నందనుఁ దెచ్చి
పిన్ననిఁ జితిమ్రోఁదఁ బెట్టుంగఁ దగునె
నెలఁతవు గాన మన్నించితి నిన్నుఁ
దల ద్రెవ్వ వేయుదుఁ దకొ్కరుఁడైన
సొద వేర్వఁ దగునంత చోటుకు మాడ

తీసిపోవుసా, మనఁజేయక = బ్రతికించుటకు, గురుభుజ శక్తిక = గొప్ప బాహుబలముచేత, కాఁడు = శ్మశానము, తకొ్కరుఁడు = మఱియొక్కఁడు, సిరి గలదానివలెనే =

మొదటనే తెచ్చి మూముందఱఁ బెట్టి
పిదప దపిహింతురు పీనుఁగుఁ దెచ్చి
ముదిత యీతగినచొప్పాన సీవు దెచ్చి
యీకుమారున కగ్గి ని మ్మిటు పొసఁగ
లేకున్నఁ గాల్చి పోలేవు న న్నేలు
నొడయుఁడు వీరబాహునియడ్డులాన
వెడలి పో' మ్మనిన నవ్వాలఁది యిట్లనియెఁ
'బరహితచరిత నాపై నొకఱొంత
కరుణ సేయక సిరి గలదానివలెనె
యడిగెదవేల న న్నుదలించి యిపుడు
రొడపక దీన నీకేమి గూడెడిని
సకలదీవుల నేలుజనపతిపుత్రుఁ
డకట చేరెఁడునేల కర్ణుండు గాఁడె
నీ వేమి సేతు పన్నినముని మాయ
సావెంటఁ దతిగొని నలఁచి పో నీక

సంపదలగల స్త్రీవలెనే, నీకేమిగూడెడిని = నీకేమిలాభము ఒనఁగూడఁగలదు, జనపతి పుత్రుఁడు = రాజకుమారుఁడు, తతిగొని = విడువక, నేలపైనిడి కాలఁబెట్టి ప్రాముచుక =

పటుభూతబేతాళపంక్తులు వీర
భటపరివారకప్రకరంబె నీక్షుఁ
బెను పొందుచితివహ్ని భీకరశిఖలు
ఘనతరకరదీపికాసహస్రములె
చదలఁ గ్రిక్కిఱిసినశవధూమపుంజ
మది భవత్కేళినీలాతపత్రములె
శూలకీలితనరస్థూలశిరోజ
జాలంబు లాఖేటసమయచామరలె
కరమర్థి నరశిరఃకఠినపాత్రములు

వీర్పడఁగా - వెల్లువలుగా కాఁగా ననుట, ప్రకరంబె = సమూహమా, పెనుపు...శిఖలు = వర్ధిల్లుచున్న సొదనిప్పల భయంకర జ్వాలలు, ఘనతర...సహస్రములె = మిక్కిలి గొప్పవైన వేనవేలు చేదిచ్వాలా, చదలక్ = ఆకాశమున, క్రిక్కిఱిసిన...పుంజమూ = దట్టముగా పర్వినపీనుఁగు పొగల సమూహము, భవత్ కేళినీలాతపత్రములే = నీయొక్క విలాసార్థమైన నల్లని గొడుగులా, శూల...జాలంబులు = శూలమందుఁ గ్రుచ్చఁబడిన మనుష్యుని పెద్దతలవెండ్రుకల సమూహములు, ఆఖేటసమయ చామరలె = వేటకుఁ బోవు

సరసతమంగళాచారకుంభములె 2220
జ్వాలనప్రదేశనిజవ్యజనములు
ధళధళ మనుచిత్ర తాళవృంతములె
ప్రజతండములు బరాబరి సేయ మత్త
గజములు నీవెంటఁ గదిలి రావేల
నోజతోఁ బడివాగె నొప్పుసాంబ్రాణి
తేజీలు నీవెంటఁ దిగిచి రావేల

నప్పటి చామరములా, నరశిరఃకఠినపాత్రములు = మను ష్యుల తలలనెడి - అనఁగా పుఱ్ఱెలనెడి - కటువైన పాత్రములు, జ్వలన ప్రదేశ నిజవ్యజనములు = అగ్గినిమంట పెట్టుచోటనున్న యీవిసనకఱ్ఱలు, చిత్ర తాళ వృంతములె = వింతలైన విసనకఱ్ఱలా, ప్రజతండములు = జనసమూహా ములు, బరాబరిసేయన్ = హెచ్చరిక సేయఁగా, పడి వాగె = ఎక్కుటకాయిత్తపఱుచునపుడు సవరించెడు గుఱ్ఱపు సవరణ, సాంబ్రాణితేజీలు = మేలైన గుఱ్ఱములు, ఇచట 'రావేల మదనిర్ఘరావేల పరిమళలోభలుబ్ధాళి భద్రేభఘటలు తగవేల చూడఁ గ్రొత్తగ వేలసంఖ్యలై పడివాగెఁ బఱతెంచు ప్రౌఢవీరులు' అని హరిశ్చంద్ర నలోపాఖ్యానమునందలి రచనతోడి సామ్యమూహింపుము. దండెలక్ = అడు

వలనొప్ప దండెల వజ్రాలమించు
దొలఁకాడు చున్నయాందోళిక లేవి
పసిఁడితీఁగల కీలుపంజుల డాలు
పస నైనముత్యాలపల్లకీ లేవి 2230
యాతేజ మారూప మాభుజాగర్వ
మాతెల్వి యాభాగ్య మారాజసంబు
నెక్కడ నుడివోయె నెక్కడ నడఁగె
నెక్కడఁ దుదమొద లీదురవస్థ
కక్కటా' యని యేడ్చు నతివచిత్తంబు
వొక్కఁ గౌఁగిటఁ జేర్చి భూవల్ల భుండు
ముప్పిరి గొనుమూర్ఛ మునిఁగి యొక్కింత
తెప్పిఱి ధైర్యంబు దిగజాఱఁ దన్నుఁ
గప్పినపుత్రశోకంబున మునిఁగి

కొయ్యలందు, వజ్రాలమించు దొలకాఁడు = మగరాల కాంతి ప్రసరించు, ఆందోళికలు = ఆందలములు, పసిడి తీఁగల = బంగారుజరీతీఁగలయు, కీలుపంజుల = కీలుగల దివటీలయం, డాలు వసనైన = కాంతి నీటుగులుకునట్టి, ఈడిపోయె = తీసిపోయెను, ఈదురవస్థకు తుద మొద

నున్నాఁడు మేలొ్కానఁ డొ్కమరియైన
నా పుత్రరత్నంబు నా పాటుఁ జూడ
నోపక వచ్చి తా నున్నవాఁ డిచటఁ
గాటిలోఁ గాననికన్నుల నున్న
చోట ని న్నిబ్భంగి శోకాబ్ధి ముంపఁ
దలఁచి మ మ్మిటుఁ దెచ్చి దైవంబు నీకుఁ
దెలిపెనే' యనుచు నద్దినకరకులుని
యడుగుల పై వ్రాలి యశ్రువు లురిలి
మడుఁగు గట్టఁగఁ జంద్రమతి విలపించు
'నో సార్వభౌమ నీ వున్నయీ మంచ
భాసురరత్నసభా మంటపంబె

మనన్ను, నాపాటు.....నున్న వాఁడిచట = నేను పడు పాట్లను జూడఁజాలక యిచ్చటికి వచ్చియున్నవాఁడు అని యంత్పేక్షం. కాననిగన్నుల నున్నచోట = వెలుపలిసంగతు లొక్కటిని దెలిసికొన కుండునట్టి కన్నులతోనున్న యిచోట్ - వెలుపలజరుగు సుఖదుఃఖములు పాటింప వీలు లేక నీవిచ్చటనుండఁగా ననుట. శోకాబ్ధి = దుఃఖ సముద్రమునందు, మడుఁగుగట్టఁగ = మడుఁగులుగా

పటుభూతబేతాళపంక్తులు వీర
భటపరివారకప్రకరంబె నీక్షుఁ
బెను పొందుచితివహ్ని భీకరశిఖలు
ఘనతరకరదీపికాసహస్రములె
చదలఁ గ్రిక్కిఱిసినశవధూమపుంజ
మది భవత్కేళినీలాతపత్రములె
శూలకీలితనరస్థూలశిరోజ
జాలంబు లాఖేటసమయచామరలె
కరమర్థి నరశిరఃకఠినపాత్రములు

వీర్పడఁగా - వెల్లువలుగా కాఁగా ననుట, ప్రకరంబె = సమూహమా, పెనుపు...శిఖలు = వర్ధిల్లుచున్న సొదనిప్పల భయంకర జ్వాలలు, ఘనతర...సహస్రములె = మిక్కిలి గొప్పవైన వేనవేలు చేదిచ్వాలా, చదలక్ = ఆకాశమున, క్రిక్కిఱిసిన...పుంజమూ = దట్టముగా పర్వినపీనుఁగు పొగల సమూహము, భవత్ కేళినీలాతపత్రములే = నీయొక్క విలాసార్థమైన నల్లని గొడుగులా, శూల...జాలంబులు = శూలమందుఁ గ్రుచ్చఁబడిన మనుష్యుని పెద్దతలవెండ్రుకల సమూహములు, ఆఖేటసమయ చామరలె = వేటకుఁ బోవు

తరలాక్షిఁ జంపింపఁ దలఁచి యాక్షణమె
మొఱకువెండ్రుకలును ముదురు మీసములుఁ
గఱకునల్లనిమేనుఁ గలచోరు నొకనిఁ
దడయక పుట్టించి ధాత్రీతలేశు
పడఁతిఁ జంపింప సుపాయంబుఁ గఱపి 2270
పొరిఁబొరిఁ 'బొ'మ్మన్నఁ బోయి తల్యాఁవి
చిర ముండ్ల బంతియు సెలకట్టెకత్తి
బలపంబు భ్రమరాలఁ బట్టినక్రోవి
యొలికి లోపలిభూతి యొగి మైల యుందు
కుఱునీలికాసెయుఁ గొంకి నారసము
నొఱపుగాఁ బూని వాఁ డుక్కున నేఁగి
యీవారణాసిపురాధీశు నగరు
పావిరిఁ గన్నంబు వడి వేసి చొచ్చి

రాజు భార్యను, తల్యాఁవిచిర = తలయందుకావి చీర, ముండ్లబంతి = ముండ్లువరుసగాఁగలచెండు, సెలకట్టె మొద లైనవి దొంగసాధనములు, భ్రమరాల క్రోవి = దీపమార్పెడి పురుగులుగల గొట్టము, ఒలికిలోపలి భూతి = కాలిన పీనుఁగు పొదలోనిబూది, మైలమందు = స్త్రీరజఃకృతమై వశీకరణ

వలనొప్ప దండెల వజ్రాలమించు
దొలఁకాడు చున్నయాందోళిక లేవి
పసిఁడితీఁగల కీలుపంజుల డాలు
పస నైనముత్యాలపల్లకీ లేవి 2230
యాతేజ మారూప మాభుజాగర్వ
మాతెల్వి యాభాగ్య మారాజసంబు
నెక్కడ నుడివోయె నెక్కడ నడఁగె
నెక్కడఁ దుదమొద లీదురవస్థ
కక్కటా' యని యేడ్చు నతివచిత్తంబు
వొక్కఁ గౌఁగిటఁ జేర్చి భూవల్ల భుండు
ముప్పిరి గొనుమూర్ఛ మునిఁగి యొక్కింత
తెప్పిఱి ధైర్యంబు దిగజాఱఁ దన్నుఁ
గప్పినపుత్రశోకంబున మునిఁగి

కొయ్యలందు, వజ్రాలమించు దొలకాఁడు = మగరాల కాంతి ప్రసరించు, ఆందోళికలు = ఆందలములు, పసిడి తీఁగల = బంగారుజరీతీఁగలయు, కీలుపంజుల = కీలుగల దివటీలయం, డాలు వసనైన = కాంతి నీటుగులుకునట్టి, ఈడిపోయె = తీసిపోయెను, ఈదురవస్థకు తుద మొద

మలఁగుచు నాచంద్రమతి సనుదెంచు
తెరువున కడ్డంబు దిగ్గన వచ్చి
గరువంబు మీఱఁ దస్కరుఁ డిట్టు లనియె
'నీవేళ నీవెంట నెవ్వారు లేక
నీవేల నీరీతి నేఁగెద వొంటి
నలుగక చెప్పు లే' మ్మన్నఁ జిత్తమునఁ
గలఁగుచు నిలిచి యక్కటులదళాక్షి
వెగచి యేడ్చుచుఁ దన వృత్తాంత మెల్లఁ
దగఁజెప్పుటయు లేనిదయఁ దాల్చి వాఁడు
'నా చెల్లెలవు నీవు నలినదళాక్షి
యీచందమునఁ గుంద నేల కో'మ్మనుచుఁ
బన్నుగాఁ దనచేతిపసిబిడ్డ తొడవు
లన్నియు ముడి గట్టి యం దిచ్చునం త
దాది మేల్కని రాచతనయునిఁ గాంచి
మదిలోన శోకంబు మానక యపుడు
చనుదెంచి యంతయు జననాథునకును

యూధిరణములను, కళవళము = కలవరపాటు, గరువంబు = పెద్దతీకము, వెగచి = వెక్కి, తొడవులు = భూషణములు,

'జెలువ యీ బాలునిఁ బిచ్చునఁ ద్రోయ
వలసిన నేలినవానిలాభంబుఁ
దప్పించి సత్యంబు దప్పి మోమోట
నిప్పని కియ్యకో నేరీతిఁ బొసఁగుఁ
బొసఁగ వీపలుకులు వోయి ని న్నేలు
వసుధాకునిఁ గాంచి వదలక వేఁడి
వలయుమాడయు మటీ వాతిపాతికయు
వలనొప్పఁ గొని రమ్ము వడి నిట'కనినఁ 2260
దనప్రాణనాథుసత్కృతంబునకు
మునమున నలరి యమ్మహిపతికాంత
తనయు నక్కడఁ బెట్టి తగ నప్పగించి
మనుజేశునకు మ్రొక్కి మసలక మరలి
పురవీథి నేఁగునప్పుడు కౌశికుండు

కలహాకంఠిక, చిచ్చునఁ ద్రోయవలసినక్ = నిప్పనండు వేయ
వలసియండినయెడల, ఏలినవాని లాభంబు దప్పించి = నా
ఏలికయైన వీరబాహునికి వచ్చు వాతిపాతిక మొదలైన
యాదాయమును బోఁగొట్టి, ఇయ్యకోక్ = సమ్మతించుటకు,
వసుధామరునిక్ = బ్రాహ్మణుని, ధాత్రీకలేశు పడఁతిక్ =

వెంగళుఁ్రై జూడ వెదకెవ'రనుచు
వడిఁ జోరకుఁడు తలవరులలోఁ గలసి
తొడిఁబడఁ గృప మాలి తోయజనేత్రి
పెడకేలు బిగఁ బట్టి పెలుచ నందంద
పిడికిళ్లఁ బొడుచుచు బిట్టు తిట్టుచును
బ్రిదులక గొనిపోయి భీషణుం డనెడి
మొదలితలారిసమ్ముఖమునఁ బెట్టి
సూడిద పెట్టి దా సురిఁగె నా చోరుఁ
డప్పుడు భీషణుం డాచంద్రమతిని 2330
నిప్పులు గన్నుల నిగుడ నీక్షించి
కోఱవిరాసము నుల్చి కొని 'తన బారిఁ
బాఱి పో'మ్మనుచు నుద్భటవృత్తి లేచి
జంకించి చేవాలు జళిపించి వ్రేయ
నుంకించి శంకించి 'యువిద పధించు
రట్టు నా కేటికి రాజు ముందరనె

వెట్టిపారై, ప్రిదులక = తప్పించుకొనునట్లు, మచ్చంబుగా = గుఱుతుగా, సూడిద = కానుక, సురిఁగె = మఱుఁగయ్యెను. నుల్చికొని = మెలిఁబెట్టికొని, తనబారిఁబాఱి పొమ్మ =

మిసమిస మనుచుఁ గ్రొమ్మెఱుఁగులు వాఱు
పసిఁడికుండల మేడపై నంద మైన
తూఁగుటుయ్యాలలోనఁ దొలుకారు మెఱుఁగుఁ
దీఁగబాగున నొప్పి దీపించు దాది
చెలువమై మించిన సిబ్బెంపుగబ్బి
వలుఁదపాలిండ్లలో వదనాంబుజంబు
గదియ నిద్రించుచక్కనిరాచపట్టి
కదలక మెదలక కాలున నూఁది
కుదియంగ వెసఁ బట్టి కుత్తుకఁ బిసికి
తోరంపుదివియలతో మూఱు మండు
హారమణీశోభితాభరణములఁ
గళవళం బందక కైకొని పోయి

సాధనమగు నౌషధము, తొలుకారు = తొలుకరి కాలము, సిబ్బెంపు గబ్బివలుఁదపాలిండ్లు = సిబ్బెములుగలిగి బటు వులై విజీవిగల చన్నులు, కదలక మెదలక కాలుననూఁది = కాలుచేత్రొక్కి పట్టి కదలక మెదలకుండునట్లు చేసి, తోరంపు...భరణములఁ = పెద్దదీపములతో పాటిగా వెలుఁగుచున్న హారరత్నములను శోభితమైన తక్కిన

మలఁగుచు నాచంద్రమతి సనుదెంచు
తెరువున కడ్డంబు దిగ్గన వచ్చి
గరువంబు మీఱఁ దస్కరుఁ డిట్టు లనియె
'నీవేళ నీవెంట నెవ్వారు లేక
నీవేల నీరీతి నేఁగెద వొంటి
నలుగక చెప్పు లే' మ్మన్నఁ జిత్తమునఁ
గలఁగుచు నిలిచి యక్కటులదళాక్షి
వెగచి యేడ్చుచుఁ దన వృత్తాంత మెల్లఁ
దగఁజెప్పుటయు లేనిదయఁ దాల్చి వాఁడు
'నా చెల్లెలవు నీవు నలినదళాక్షి
యీచందమునఁ గుంద నేల కో'మ్మనుచుఁ
బన్నుగాఁ దనచేతిపసిబిడ్డ తొడవు
లన్నియు ముడి గట్టి యం దిచ్చునం త
దాది మేల్కని రాచతనయునిఁ గాంచి
మదిలోన శోకంబు మానక యపుడు
చనుదెంచి యంతయు జననాథునకును

యూధిరణములను, కళవళము = కలవరపాటు, గరువంబు = పెద్దతీకము, వెగచి = వెక్కి, తొడవులు = భూషణములు,

బడఁతుక నా కన్న పట్టిపాదముల
కడ నిల్పి యీబాలఘాతుకిశిరము
వెసఁ ద్రుంపు మని చెప్పి వీరబాహునకు
మసలకు మిదియొ మున్మూటికి సెలవు
పొ'మ్మన్న నప్పు డాభూపాలుదేవి 2370
'మున్మరంబుగ మది ముప్పిరి గొనఁగ
వగపు లన్నియుఁ బాయ వరమి చ్చె దైవ
మగలనేటికిఁ జావు' కని తలపోసి
తల వాంచి తనకల్లఁదనము దీపింప
నిలిచి యూరక యుండె నేల వ్రాయుచును
పోఁడిగా నత్తఱి భువనముల్ వొగడ
నేఁడు హరిశ్చంద్రనృపశేఖరుండు
శ్రీకరనిజరాజ్యసింహాసనంబు
సిక్రియ విలసిల్ల నెక్కి న న్నట్లు

పట్టి = నేనుగన్నట్టి బిడ్డనియొక్క. 'మున్మరంబుగ వగపు లన్నియుం మది ముప్పిరిగొనఁగఁ బాయ దైవమువరమిచ్చె' నని యన్వయము. అగలనేటికి = చింతింపనేల, దీపింప = ప్రకాశించునట్లుగా ఈక్రియ=ఈవిధము, లాలిత.....

లాలితనిజమండలస్ఫూర్తి మెఱయ
బాలభానుఁడు తూర్పుపర్వతం బెక్కి
నంత నాభీషణుఁ డనుతలారియును
బంత మేర్పడఁగ నాభానుకు లేశు
కాంతఁ దోడ్కొని పోవఁగా రాజవీథి
నంతంత డగ్గఱి యాపౌరసతులు
గమి గూడి చూచి యక్కట దాది చన్నె
నిముక నేరనిచిన్ని నెత్తురుఁగందు
బంగారువంటిపాపని మెడఁ బిసికి
మ్రింగ నెచ్చటనుండి మృత్యువై వచ్చె
నాఁడుదొంగలు దఱుచైరి పో భువిని
బోఁడిగా బిడ్డలఁ బొరుగిండ్లకు నుంచి
నిదుర వోవఁగఁ బాసె నేఁటితో మనకు

స్ఫూర్తి = మనోజ్ఞమైన తనబింబమాయొక్క తోఁపిక,
దాది...నెత్తురుఁగందు = దాదిచంటిలో నిముడనేరనంత
చిన్నిజొత్తుపాప, బిడ్డ...నేఁటితోమనకు = బిడ్డలను పొరు
గిండ్లకేని పంపినను వారచట నెమ్మదిగానుందురనునమ్మిక తో
నిదురపోవుట మనకు నేఁటితో తీఱెననిభావము - పొరు

నిది మహాపద వుక్టి నీపట్టణమున
వదలక నిటువంటివారికి నెల్ల
బెదరుగా దీనిఁ జంపినఁగాని పిదప
ఢాక గా'దనువారు 'తగ దాఁటదాని
నేకల్ల సేసిన నిటు పట్టి చంప
నొలికి ద్రిప్పుడు మేను నొకచోటు గోసి
తలఁగి పో మ్మందురు తనభూమి వెడలి
యీలోకకల్యాణి కీమూనవతికి 2400
నేలీల నీనింద యొసఁగెనో కాని
పరికించి చూడ నేపట్టునన్నైనఁ
బరమాణువంతపాపము గాన మెన్నఁ
డులుకుచు దొంగ దా నొకచోట నుండు

గిండ్లకుంగూడఁబంపరాదయ్యె ననిభావము. ఢాక=భయము - వాడ్డు, ఆఁటదానిక్ = ఆమఁదానిని, ఒలికిత్రిప్పుడుక్ = పీనుఁగునుజింపిత్రిప్పఁగా, మేనునొకచోటఁగోసి = దేహములో ఏదేనొకభాగమునుగోసి, డులుకుచు.....నుండు = దొంగయయిలుకుచు తానగపడక యొకచోటనుండును. అపనమ్మకము దొంగకానట్టి మఱొకక్రియయందుండును, ఎడలించి

కొలయ నవిశ్వాస మొకచోట నుండు
నాఁటడానికి వశమవ్వ యీమేటి
కోటలు దాఁటి యీగోడలు దాఁటి
తాళంబు లెడలించి తలుపులు దెఱచి
కేళిమై రొప్పుజాగిలముల మొఱఁగి
దాది వాకట్టి భూతలనాథుపట్టి
నాదట నీరీతి నట్టొత్తి చంప
నూహింప నెవ్వాఁడో యొకకన్నగాఁడు
సాహసంబునఁ బోయి చంపి యీతొడవు
లనువోందఁ గొనిపోవ నంత నాకెకులు
తను గూడ ముట్టినఁ దరలాక్షి వినుఁడఁ
జొప్ప పుట్టంగ నాసొమ్ములు వైచి
తప్పించుకొని పోయెఁ దన ప్రాణభీతి

= ఱోఁడునట్లు చేసి, జాగిలములు = వేఁటకుక్కలు, మొఱఁగి = ఏమఱించి, ఆదటన్ = ఆసక్తిలో, ఆట్టొత్తి = మెడఁబట్టి, ఆకెకులు = తలారులు, కూడముట్టినన్ = కూడునట్లు వచ్చిపైకొనఁగా - చొప్పపుట్టంగన్ = దొంగజాడకలుగు

బడఁతుక నా కన్న పట్టిపాదముల
కడ నిల్పి యీబాలఘాతుకిశిరము
వెసఁ ద్రుంపు మని చెప్పి వీరబాహునకు
మసలకు మిదియొ మున్మూటికి సెలవు
పొ'మ్మన్న నప్పు డాభూపాలుదేవి 2370
'మున్మరంబుగ మది ముప్పిరి గొనఁగ
వగపు లన్నియుఁ బాయ వరమి చ్చె దైవ
మగలనేటికిఁ జావు' కని తలపోసి
తల వాంచి తనకల్లఁదనము దీపింప
నిలిచి యూరక యుండె నేల వ్రాయుచును
పోఁడిగా నత్తఱి భువనముల్ వొగడ
నేఁడు హరిశ్చంద్రనృపశేఖరుండు
శ్రీకరనిజరాజ్యసింహాసనంబు
సిక్రియ విలసిల్ల నెక్కి న న్నట్లు

పట్టి = నేనుగన్నట్టి బిడ్డనియొక్క. 'మున్మరంబుగ వగపు లన్నియుం మది ముప్పిరిగొనఁగఁ బాయ దైవమువరమిచ్చె' నని యన్వయము. అగలనేటికి = చింతింపనేల, దీపింప = ప్రకాశించునట్లుగా ఈక్రియ=ఈవిధము, లాలిత.....

లాలితనిజమండలస్ఫూర్తి మెఱయ
బాలభానుఁడు తూర్పుపర్వతం బెక్కి
నంత నాభీషణుఁ డనుతలారియును
బంత మేర్పడఁగ నాభానుకు లేశు
కాంతఁ దోడ్కొని పోవఁగా రాజవీథి
నంతంత డగ్గఱి యాపౌరసతులు
గమి గూడి చూచి యక్కట దాది చన్నె
నిముక నేరనిచిన్ని నెత్తురుఁగందు
బంగారువంటిపాపని మెడఁ బిసికి
మ్రింగ నెచ్చటనుండి మృత్యువై వచ్చె
నాఁడుదొంగలు దఱుచైరి పో భువిని
బోఁడిగా బిడ్డలఁ బొరుగిండ్లకు నుంచి
నిదుర వోవఁగఁ బాసె నేఁటితో మనకు

స్ఫూర్తి = మనోజ్ఞమైన తనబింబమాయొక్క తోఁపిక,
దాది...నెత్తురుఁగందు = దాదిచంటిలో నిముడనేరనంత
చిన్నిజొత్తుపాప, బిడ్డ...నేఁటితోమనకు = బిడ్డలను పొరు
గిండ్లకేని పంపినను వారచట నెమ్మదిగానుందురనునమ్మిక తో
నిదురపోవుట మనకు నేఁటితో తీఱెననిభావము - పొరు

నిది మహాపద వుక్టి నీపట్టణమున
వదలక నిటువంటివారికి నెల్ల
బెదరుగా దీనిఁ జంపినఁగాని పిదప
ఢాక గా'దనువారు 'తగ దాఁటదాని
నేకల్ల సేసిన నిటు పట్టి చంప
నొలికి ద్రిప్పుడు మేను నొకచోటు గోసి
తలఁగి పో మ్మందురు తనభూమి వెడలి
యీలోకకల్యాణి కీమూనవతికి 2400
నేలీల నీనింద యొసఁగెనో కాని
పరికించి చూడ నేపట్టునన్నైనఁ
బరమాణువంతపాపము గాన మెన్నఁ
డులుకుచు దొంగ దా నొకచోట నుండు

గిండ్లకుంగూడఁబంపరాదయ్యె ననిభావము. ఢాక=భయము - వాడ్డు, ఆఁటదానిక్ = ఆమఁదానిని, ఒలికిత్రిప్పుడుక్ = పీనుఁగునుజింపిత్రిప్పఁగా, మేనునొకచోటఁగోసి = దేహములో ఏదేనొకభాగమునుగోసి, డులుకుచు.....నుండు = దొంగయయిలుకుచు తానగపడక యొకచోటనుండును. అపనమ్మకము దొంగకానట్టి మఱొకక్రియయందుండును, ఎడలించి

నతిచిత్రముగఁ జెప్ప నది విని యలికి
వెఱఁగంది 'బాపురే విధిచేఁత గడువ
నెఱవాదు లెవ్వారు నిఖిలలోకముల
నేటితోఁ గడముట్టినే కౌశికుండు
గాటంబుగా సల్పు కపటనాటకము
వెఱచినవానిని వెన్నిచ్చి యోడి
పఱచినవానినిని భయమునఁ బూరి
గఱచినవానినిఁ గైదువుఁ బూన
మఱచినవానిని మఱేదిక్కు లేక

నడతో - వేగముగా నడచి, విధిచేఁతన్ = దైవకృత్యమును, కడవన్ = అతిక్రమించుటకు, నెఱవాదులు = నేర్పరులు, కడముట్టినే = ముగింపునొందినదా. గాటముగాన్ = కఠినముగా, కపటనాటకము = బూటకములుపన్ని యాడించునాట - నేటితో ముగింపు నొందెనాయనుటం చంద్రమతి వధింపఁబడనున్నది గనుక వధించుటతో విశ్వామిత్రునిబూటకములన్నియుం దీఱిపోవుననిభావము. పూరి గఱచినవానిని = కసవునోటఁ బెట్టుకొన్నవానిని, కైమవుక్ పూనన్ = ఆయుధమునుదాల్చుటకు, పరికింపన్ = విచా

నేరము దనమీఁద నెరసిన లజ్జఁ
గూరి భూపాలునిఁగొలువులోపలను
నిలిచి భాషింపఁగ నేరక చావు
కలుగక చనుచున్న' దనువారు గొంద
'ఆది బాలఘాతుకి యొద నెన్ని చూడ
నిది వధూవధ దీన నె ట్లూడ నెట్లొ
దోష మేవెఁటను దొడరునో చనదు
దూషింప భూషింపఁ దుది నెంతవట్టు
తప్పును నొప్పును దైవ మెఱుంగు

నట్లు, నెరసినన్ = వ్యాపింపఁగా - మోపంబడఁగాననుట, లజ్జఁగూరి = సిగ్గునొంది, ఇది...కొట్లొ = ఒక ప్రక్క చూడఁగా, నిదిబాలఘాతుకిగాన వధింపఁదగును. మఱియొక దృష్టినిజూడఁగా ఇదిస్త్రీగాన స్త్రీవధముదగదు. కనుక తగును తగదు అని ఎట్లుచెప్పితే నేమివచ్చునో మనకీ జోలియేల, దోషమే...దొడరునో = ఎట్లుచెప్పితేదోషముగూడవచ్చునో, చనదు దూషింప భూషింపన్ = దూషించుటయుం భూషించుటయుం రెండును ఒప్పదు. తుది...మెఱుఁగు = కడపట నీవిషయమున తప్పెంతమాత్రమో ఒప్పెంతమాత్రమో

నొస్సా నూరక చూచుచుం'టనువారు
పలువు రీరీతిని బలుచందములను
బలుకంగ నావీరబాహునికడకు
వదలక కొనిపోయి వసుధీశుఁ డాత్మఁ 2430
జెడరక మును మూడుసెలవులు నొసఁగి
యూన లిచ్చినచందమంతయుఁ దెలియ
వానికిఁ జెప్పి యవ్వనజాతీ నపుడు
బెడిదంపుబావురుఁబిల్లి వాతికిని
దొడిఁబడ రాచిలుకఁ ద్రోయుచందమునఁ
దగ సప్పనము సేసి తలవరుల్ దాను
మగిడి భీషణుఁ డేఁగె మనుజేశుఁ గొలువ
వీరబాహుండును విభునాజ్ఞ సేయఁ
గోరి చయ్యన నతిక్రూరవర్తనులఁ

వైవమే యొలుంగును. ఒప్పునూరక చూచుచుంట = ఊరక చూచుచుమాత్రముండుటయే తగును. మూఁడుసెలవులు నొసఁగి = మూఁటికికిజ్ఞ చేసి, అప్పనము చేసి = అప్పగించి, అతిక్రూరవర్తనులఁ = మిక్కిలిక్రూరమైన నడవడిగల

యాడిక తలగూడె యభిమాన మెడలె
నటు గాన ననుఁ జంప నవ్వా మీవేళ
కటకటా నీవేల కరుణఁ దాల్చెదవు
తక్కినసీచవ ర్తనులచేఁ జావ
కిక్కడ నాజీవితేశుఁడ వైన
నీచర ణంబులు నెమ్మితోఁ గొల్చి
నీచేత మృతిఁ బొంది నీపొందు మీఁద
నే పొందఁగాఁ గంటి నెట్టిసౌఖ్యంబు
లిపొందు రావింక నెడ నేయనేల
నరులును మునులుఁ గిన్నరులును సురలు 2490
నరుదంది యిందును నందును బొగడఁ
దలఁ దెంపు'మని తెంపు దలకొనఁ బలికి

ఆడిక = నింద, తలగూడెఁ = సంభవించెను, అభిమాన మెడలె = గౌరవము తీసిపోయెను, నిందపాలై గౌరవము గోలుపోయియనన్న నేను బ్రతుకుట యుక్తముగాదు గాన నన్నుఁజంపుట యవ్వాము, మీఁదఁ = ఉత్తరకాలమందు - లేక పరలోకమందు - లేక జన్మాంతరమందు, తెంపుదల కొనఁ = సాహసము పుట్టఁగా, అనుదినర్తపంకారుణము

నతిచిత్రముగఁ జెప్ప నది విని యలికి
వెఱఁగంది 'బాపురే విధిచేఁత గడువ
నెఱవాదు లెవ్వారు నిఖిలలోకముల
నేటితోఁ గడముట్టినే కౌశికుండు
గాటంబుగా సల్పు కపటనాటకము
వెఱచినవానిని వెన్నిచ్చి యోడి
పఱచినవానినిని భయమునఁ బూరి
గఱచినవానినిఁ గైదువుఁ బూన
మఱచినవానిని మఱేదిక్కు లేక

నడతో - వేగముగా నడచి, విధిచేఁతన్ = దైవకృత్యమును, కడవన్ = అతిక్రమించుటకు, నెఱవాదులు = నేర్పరులు, కడముట్టినే = ముగింపునొందినదా. గాటముగాన్ = కఠినముగా, కపటనాటకము = బూటకములుపన్ని యాడించునాట - నేటితో ముగింపు నొందెనాయనుటం చంద్రమతి వధింపఁబడనున్నది గనుక వధించుటతో విశ్వామిత్రునిబూటకములన్నియుం దీఱిపోవుననిభావము. పూరి గఱచినవానిని = కసవునోటఁ బెట్టుకొన్నవానిని, కైమవుక్ పూనన్ = ఆయుధమునుదాల్చుటకు, పరికింపన్ = విచా

వినయంబు నెగ్గొన్న వేఁడి చిత్తంబు
తనపతిపైఁ జేర్చి తలఁ పొందు లేక
నున్నంత బాధంబు లూఁపి పో వైచి
యున్న రేంద్రుఁడు జగదాశ్చర్య మెసఁగు
బహుసరిత్సాగరపర్వతద్వీప
మహితమహామహీమండలభార
మురుతరలీలఁ గేయూర విభాతి
భరియించునపసవ్యబాహుదండమున
సకలవిరోధిరాజన్యకోటీక
నికరకీలితమణినికషణదీప్త

పైఁ = సూర్యునిపై, నెగ్గొనఁ = మీఱి గా, బాధలు = ప్రేరూద్యనుబంధములు, డొల్చిపోపైచి = బొత్తిగా దొలఁగించుకొని, బహు...భారము = బహు=అనేకము లైన, సరిత్ = నదులచేతను, సాగర = సముద్రములచేతను, పర్వత = కొండలచేతను, ద్వీప = ద్వీపములచేతను, మహిత = పెద్దదైన, మహామహీ మండలభారము = గొప్పభూమండలమునొక్క బరువు, కేయూరవిభాతి = బాహుపురి, లీలగా భరియించు = తాల్చునట్టి, అపసవ్య బాహుదండ

ఖాతఖాఖాభీల చటులఖడ్గంబు
భూతముల్ భీతిల్లి ముష్టి నమర్చి
చండమార్తాండదుస్సహాదుర్నిరీక్ష 2520
మండలప్రభలతో మార్మ్రొగని మండు
మెఱుఁగు లుగ్రంబుగా మిన్నులఁ బర్వ
నొర వాయఁ బెజకి భుహో గ్రతఁ బూని
జళిపించి జీవితేశ్వరిమెడ మోపి
కలఁగక తెగ వ్రేయ గమకించునంతఁ
గ్రహ్మజి నెడ సొచ్చి ఖడ్గంబుఁ బట్టి
యహ్మసుజేశుతో ననియెఁ గౌశికుఁడు
'చాలు నోహో యిట్టి సాహసకృత్య

మునక్ = దక్షిణ భుజాదండమునందు; సకల...ఖడ్గము = సమస్త శత్రురాజుల బాహుపురుల సమూహాములందు పొదుగఁబడిన రత్నములతో నొఱసిపెట్టుటవలన మెఱుఁగెక్కిన వాఁడివాదరచే భయంకరమైన పెనుగత్తి, చండ... ప్రభలతో = ప్రచండమైన సూర్యుఁడియొక్క సహింప శక్యముకాకట్టియఁ జేఁచూడరాకట్టియఁ బింబమయొక్క కాంతులతో, మార్మ్రొగని = ఎదిరించి, మండుమెఱుఁగులు=

మేల కైకొంటి నరేశ్వర నిన్ను
వీక్షింప దోషంబు వివరింప మనుజ
రాక్షసుండవు గాక రాజవా నీవు
వ్రాలువైరులమోఁద వాలునీవాలు
వాలుఁ గంటులఁ ద్రుంప వాడె యీ వాలు
భాషలఁ జంపఁ బాపము లే దటంచు
నేమించెనే మున్ను నిను వసిష్ఠుండు
క్రమమున ధర్మార్థకామమోక్షములు
నయర నీ కీఁ దగునట్టియీసాధ్వి
జననుతసౌందర్యసంశోభితాంగి
నినుపమున్కి నేల యీఁ దలంచెదవు
భువనవిఖ్యాత మై పొలుపొందునట్టి

జ్వలించు చున్న కాంతులు, నిన్ను వీక్షింప దోషంబు = నిన్ను చూచుటయే పాపము, మనుజరాక్షసుఁడవు = మనుష్య రూపమున నున్నట్టి రాకాసివి, వ్రాలువైరుల మోఁదక = అతిశయించుచున్న శత్రుస్త్రీలపై, వాలునీవాలు = వ్రాలు నట్టి నీకత్తి, వాలుఁగంటులఁ = స్త్రీలను, ఇనుపమున్కి =

రవివంశమునఁ బుట్టి రాజసం బుడిగి
బతిమాలి పెనుమాలబాట వై నీచ
గతిఁ గాడు గాచునీకష్టంబు దగునె
కులసతితలఁ దెగఁగొట్టి యేలోక
ముల కేఁగి సౌఖ్యంబుఁ బొందఁజూచెదవొ
యాలికై దనుని నడఁపఁడే శివుఁడు
పోలింప నీకంటె బుద్ధిహీనుండె
సతి లేనిగృహ మేల సౌఖ్యంబులేల
సతి లేనిసుతు లేల సంపద లేల
సతియుఁ గల్గినఁ గల్గు సకలధర్మములు 2550
సతియుఁ గల్గినఁ గల్గు సకలపుణ్యములు
సతి గల్గినను గల్గు సత్పుత్ర చయము
సతి గల్గినను గల్గు సద్గతిత్రోవ
యటు గాన విడువు మీ యాగ్రహాబుద్ధి
గటకటా నీ వివేకం బెందుఁ బోయె

కతి యిచ్చుపసంగాతకునకు, రవివంశము = సూర్యవంశము, నందనుక = కొడుకును, నాతిక = స్త్రీని, పదును =

వినయంబు నెగ్గొన్న వేఁడి చిత్తంబు
తనపతిపైఁ జేర్చి తలఁ పొందు లేక
నున్నంత బాధంబు లూఁపి పో వైచి
యున్న రేంద్రుఁడు జగదాశ్చర్య మెసఁగు
బహుసరిత్సాగరపర్వతద్వీప
మహితమహామహీమండలభార
మురుతరలీలఁ గేయూర విభాతి
భరియించునపసవ్యబాహుదండమున
సకలవిరోధిరాజన్యకోటీక
నికరకీలితమణినికషణదీప్త

పైఁ = సూర్యునిపై, నెగ్గొనఁ = మీఱి గా, బాధలు = ప్రేరూద్యనుబంధములు, డొల్చిపోపైచి = బొత్తిగా దొలఁగించుకొని, బహు...భారము = బహు=అనేకము లైన, సరిత్ = నదులచేతను, సాగర = సముద్రములచేతను, పర్వత = కొండలచేతను, ద్వీప = ద్వీపములచేతను, మహిత = పెద్దదైన, మహామహీ మండలభారము = గొప్పభూమండలమునొక్క బరువు, కేయూరవిభాతి = బాహుపురి, లీలగా భరియించు = తాల్చునట్టి, అపసవ్య బాహుదండ

ఖాతఖాఖాభీల చటులఖడ్గంబు
భూతముల్ భీతిల్లి ముష్టి నమర్చి
చండమార్తాండదుస్సహాదుర్నిరీక్ష 2520
మండలప్రభలతో మార్మ్రొగని మండు
మెఱుఁగు లుగ్రంబుగా మిన్నులఁ బర్వ
నొర వాయఁ బెజకి భుహో గ్రతఁ బూని
జళిపించి జీవితేశ్వరిమెడ మోపి
కలఁగక తెగ వ్రేయ గమకించునంతఁ
గ్రహ్మజి నెడ సొచ్చి ఖడ్గంబుఁ బట్టి
యహ్మసుజేశుతో ననియెఁ గౌశికుఁడు
'చాలు నోహో యిట్టి సాహసకృత్య

మునక్ = దక్షిణ భుజాదండమునందు; సకల...ఖడ్గము = సమస్త శత్రురాజుల బాహుపురుల సమూహాములందు పొదుగఁబడిన రత్నములతో నొఱసిపెట్టుటవలన మెఱుఁగెక్కిన వాఁడివాదరచే భయంకరమైన పెనుగత్తి, చండ... ప్రభలతో = ప్రచండమైన సూర్యుఁడియొక్క సహింప శక్యముకాకట్టియఁ జేఁచూడరాకట్టియఁ బింబమయొక్క కాంతులతో, మార్మ్రొగని = ఎదిరించి, మండుమెఱుఁగులు=

మేల కైకొంటి నరేశ్వర నిన్ను
వీక్షింప దోషంబు వివరింప మనుజ
రాక్షసుండవు గాక రాజవా నీవు
వ్రాలువైరులమోఁద వాలునీవాలు
వాలుఁ గంటులఁ ద్రుంప వాడె యీ వాలు
భాషలఁ జంపఁ బాపము లే దటంచు
నేమించెనే మున్ను నిను వసిష్ఠుండు
క్రమమున ధర్మార్థకామమోక్షములు
నయర నీ కీఁ దగునట్టియీసాధ్వి
జననుతసౌందర్యసంశోభితాంగి
నినుపమున్కి నేల యీఁ దలంచెదవు
భువనవిఖ్యాత మై పొలుపొందునట్టి

జ్వలించు చున్న కాంతులు, నిన్ను వీక్షింప దోషంబు = నిన్ను చూచుటయే పాపము, మనుజరాక్షసుఁడవు = మనుష్య రూపమున నున్నట్టి రాకాసివి, వ్రాలువైరుల మోఁదక = అతిశయించుచున్న శత్రుస్త్రీలపై, వాలునీవాలు = వ్రాలు నట్టి నీకత్తి, వాలుఁగంటులఁ = స్త్రీలను, ఇనుపమున్కి =

నాళంబు తెగ వేయ నది కఱు క్కనఁగఁ
దాఁకినవ్రేటు పూదండయై చెన్నుఁ
గైకొని పూబోఁడిగళమున నున్నఁ
దల యూచి సతిఁ జూచి తనకేలునెత్తి
ధళధళ మనుఖడ్గధార పీఱ్ఱించి
'దాఱి దప్పెనొ కాక ధవళాక్షి కిప్పు
డీరితి కౌశికునింద్రజాలంబొ
వా తప్పితినొ చేతివడి దప్పి చనెనొ
చూత మిఁతోయ మిఁచోద్య మిఁలీల
నసి వోవ వచ్చునాయసి వోక' యనుచు
వెసఁ బూన్చి మఱియును వ్రేయఁ జూచుటయు
శ్రీవిశ్వనాథుఁ డాశ్రితపారిజాతుఁ
డావేళఁ గరుణ నిండారుచిత్తమున

చున్నకత్తి, కంఠనాళిగబు = గొంతుకోవి, కఱుక్కనఁగ ...దండయై = కఱుక్కని తగిలినదెబ్బ పూదండగా మాఱి నదై, చెన్నుగైకొని = అందమునొంది, గళమునఁ = మెడయందు, ఈతోయము = ఈసారి, అసివోవవచ్చునాయసిపోక = నాకత్తివాటు వ్యర్థముకావచ్చునా, మాడు

వడి గొని మూడుత్రోవలఁ బాఱునేఱు
తొడరి కెంజెడలలోఁ దుంపుఱల్ గురియఁ
జెన్నుగా నొదలఁ జేరినమించు
క్రొన్నెలతళుక్కు చకోరాళిఁ బిలువ
నుఱక పువ్వులవిల్తు నొకజొట్టిఁ గొన్న
చుఱుకుచూపులకన్ను చోదక్కి మై మెఱయఁ
దనర నేనుఁగుమోమునతనయునిఁ గన్న
వనజాక్షి దాపలివంక శోభిల్ల
మేలి మువ్వన్నెలమెగము మైతోలు 2620
చేల గట్టినకాసెచెఱఁగు దూలాడఁ
బోఁడిగా మెఱుఁగులపోల్కి దీపించు

త్రోవల.బాఱునేఱు = త్రిపథగ - గంగ, మించుక్రొన్నెల తళుక్కు = ప్రకాశము గలలేఁతచందురునిరేక, ఒకజొట్టిన్ = ఒక్కపీల్పుగా, చుఱుకుచూపుల కన్ను = అగ్నినేత్రము, ఏనుఁగుమోము తనయుఁని గన్నవనజాక్షి = విఘ్నేశ్వరునిఁ గన్నట్టి పార్వతి, దాపలివంక = ఎడమప్రక్క, మేలి మువ్వన్నెల మెకము = మేలైన జింకమేని

గతులు నీచేతఁ దార్కాణింపఁబడెడు
రాసి నీకెదు రుత్తరంబులు వల్క
నాసరోజాతముండు నలుకు నేనెంత
మును నీవు చెప్పినబుద్ధులె కాక
వినఁ గ్రొత్త లేడిని వివరించి చూడ
వీరభావనిరుది విశ్వాస మొదవఁ
గోరి నేఁ జేసినఘోరప్రతిజ్ఞ
యఱిది సత్యము మట్టుపఱిచి లోలోన
జరిగి పోనిత్తునె స్వామికార్యంబు
సుతు నొల్ల సతి నొల్ల సురలోక మొల్ల
బతిమాలి నీ విచ్చుపడఁతుల నొల్ల
సత్యంబు గలిగినఁ జాలు వేయేల
సత్యమే జయ మని చాటు వేదములు
విడువు ఖడ్గం బింక వేంచేయు మిట్టి
యెడ నుండఁ జనదు మునీశ నీ వింక'

కానిగతులు నీచేతఁ దార్కాణింపఁబడెడు = ఇదినుంచిది అపకీర్తి యని సరికానట్టి పద్ధతులు నీవు సూచించు చున్నావు, రాసిక = తెగువతో, సరోజాతముండు =

ననుపమభూతిలిప్తావదాతాంగ
జనిత నిర్మలకాంతిచంద్రికవలన
నయ మార నఖిలవిజ్ఞానివిశాల
నయనోత్పలముల కానంద మెసంగఁ
బరమయోగీంద్రులు భావంబునందుఁ 2610
బరికించి కాననిపరమాత్మమూర్తి
యావేళఁ దనకుఁ బ్రత్యక్షమై 'సైఁచు
భూవర' యనిన నద్భుతముఁ దత్తఱము
భయము సంభ్రమమును భక్తియు నయముఁ
బ్రియమును బెనఁగొనఁ బెల్లుగా మేనఁ
బులకలు గొబ్బునఁ బొడమ నానంద
కలితాశ్రుకణములు గన్నులఁ దొరుఁగ
నవనిఁ జాఁగిలి మ్రొక్కి యమ్ముని కెరఁగి

సేనాపతి, అనుపమ.....చంద్రిక వలన్ = సాటిలేని
ఖాదిచే భూయఁబడిన తెల్లని యవయవములపలనఁ బుట్టిన
యచ్చమైన కాంతియనెడు వెన్నెలవలన, అఖిల...త్పల
ములకున్ = సమస్తజ్ఞానుల విశాలములైన నేత్రములనెడి
కల్వలవలకు, సైఁచుభూవర = తాపసరాజా, కాలకంధర =

నాళంబు తెగ వేయ నది కఱు క్కనఁగఁ
దాఁకినవ్రేటు పూదండయై చెన్నుఁ
గైకొని పూబోఁడిగళమున నున్నఁ
దల యూచి సతిఁ జూచి తనకేలునెత్తి
ధళధళ మనుఖడ్గధార పీఱ్ఱించి
'దాఱి దప్పెనొ కాక ధవళాక్షి కిప్పు
డీరితి కౌశికునింద్రజాలంబొ
వా తప్పితినొ చేతివడి దప్పి చనెనొ
చూత మిఁతోయ మిఁచోద్య మిఁలీల
నసి వోవ వచ్చునాయసి వోక' యనుచు
వెసఁ బూన్చి మఱియును వ్రేయఁ జూచుటయు
శ్రీవిశ్వనాథుఁ డాశ్రితపారిజాతుఁ
డావేళఁ గరుణ నిండారుచిత్తమున

చున్నకత్తి, కంఠనాళిగబు = గొంతుకోవి, కఱుక్కనఁగ ...దండయై = కఱుక్కని తగిలినదెబ్బ పూదండగా మాఱి నదై, చెన్నుగైకొని = అందమునొంది, గళమునఁ = మెడయందు, ఈతోయము = ఈసారి, అసివోవవచ్చునాయసిపోక = నాకత్తివాటు వ్యర్థముకావచ్చునా, మాడు

వడి గొని మూడుత్రోవలఁ బాఱునేఱు
తొడరి కెంజెడలలోఁ దుంపుఱల్ గురియఁ
జెన్నుగా నొదలఁ జేరినమించు
క్రొన్నెలతళుక్కు చకోరాళిఁ బిలువ
నుఱక పువ్వులవిల్తు నొకజొట్టిఁ గొన్న
చుఱుకుచూపులకన్ను చోదక్కి మై మెఱయఁ
దనర నేనుఁగుమోమునతనయునిఁ గన్న
వనజాక్షి దాపలివంక శోభిల్ల
మేలి మువ్వన్నెలమెగము మైతోలు 2620
చేల గట్టినకాసెచెఱఁగు దూలాడఁ
బోఁడిగా మెఱుఁగులపోల్కి దీపించు

త్రోవల.బాఱునేఱు = త్రిపథగ - గంగ, మించుక్రొన్నెల తళుక్కు = ప్రకాశము గలలేఁతచందురునిరేక, ఒకజొట్టిన్ = ఒక్కపీల్పుగా, చుఱుకుచూపుల కన్ను = అగ్నినేత్రము, ఏనుఁగుమోము తనయుఁని గన్నవనజాక్షి = విఘ్నేశ్వరునిఁ గన్నట్టి పార్వతి, దాపలివంక = ఎడమప్రక్క, మేలి మువ్వన్నెల మెకము = మేలైన జింకమేని

'రాజేంద్ర నీవంటిరాజు నాయేలు
నీజగంబులలోన నెవ్వఁడు లేఁడు
మేలు నీసత్యంబు మేలు నీతెంపు
మేలు నీ ధైర్యంబు మెచ్చితి నడుగు
వరములే మిటి వేఁడు వలసిన'వ నుచుఁ 2670
గరమున మే నంటి గారవం బపురఁ
గలకంఠములచాయ గల దనగూర్మి
కలకంఠివంకకై కడకంటిచూపు
నిగిడించుటయు సిగ్గు నెఱొక్కని విభుఁడు
మొగము వ్రాలఁ గవై చి మునుకుచు నున్న
వానితలంపు భావంబున నెఱిఁగి
యానీలకంధరుం డనియె నవ్వుచును
'సొదలనీ ఱిలఁది యచ్చుగఁ దోలు గప్పి
పొదివి నిచ్చలు బహుభూతముల్ గొలువ

వంకకై = కోకిలములవన్నెగల తన గారాబుపడఁతిదెసకై = నల్లనిచాయగల గౌరిదిక్కు అనుట, సిగ్గునెఱొక్కని విభుఁడు = రాజు సిగ్గునొంది, మునుకుచు = మిణకరించుచు, సొదల నీఱు = చిలియండలీఱూడిన, పొదివి = చుట్టుకొని, 'బహు

ననుపమభూతిలిప్తావదాతాంగ
జనిత నిర్మలకాంతిచంద్రికవలన
నయ మార నఖిలవిజ్ఞానివిశాల
నయనోత్పలముల కానంద మెసంగఁ
బరమయోగీంద్రులు భావంబునందుఁ 2610
బరికించి కాననిపరమాత్మమూర్తి
యావేళఁ దనకుఁ బ్రత్యక్షమై 'సైఁచు
భూవర' యనిన నద్భుతముఁ దత్తఱము
భయము సంభ్రమమును భక్తియు నయముఁ
బ్రియమును బెనఁగొనఁ బెల్లుగా మేనఁ
బులకలు గొబ్బునఁ బొడమ నానంద
కలితాశ్రుకణములు గన్నులఁ దొరుఁగ
నవనిఁ జాఁగిలి మ్రొక్కి యమ్ముని కెరఁగి

సేనాపతి, అనుపమ.....చంద్రిక వలన్ = సాటిలేని
ఖాదిచే భూయఁబడిన తెల్లని యవయవములపలనఁ బుట్టిన
యచ్చమైన కాంతియనెడు వెన్నెలవలన, అఖిల...త్పల
ములకున్ = సమస్తజ్ఞానుల విశాలములైన నేత్రములనెడి
కల్వలవలకు, సైఁచుభూవర = తాపసరాజా, కాలకంధర =

వినుము నీ కూర్మి దేవిని వేలుచున్న
యనఘుండు కౌశికుననుమతి నిలిచి
కలఁగక కపటమార్గమునఁ జరించు
కలిరాజు గాని తాఁ గాఁడు బ్రాహ్మణుఁడు
మతి నింక నీ కనుమాన మేమిటికి
ధృతిఁ జూడు' మని దివ్యదృష్టి నిచ్చుటయు
నంతయు విస్మయం బడర వీక్షించి
సంతోషమునఁ బొంది నతియును దాను
నొక్కట సాష్టాంగ మొనరించి భక్తి 2700
నెక్కొన 'పరమేశ నీప్రసాదమున
నరిగె దుర్మోహమదాంధకారంబు
పరఁగె సమ్యగ్జ్ఞానభాస్కరోదయము
నీభవబంధంబు లిన్నియుఁ బాపి
నీభక్తుగా నేలి నీసేవ మరిపి
నన్ను మన్నింపవే నమ్రవిధేయ

జ్ఞానమనెఁడు గొప్పచీఁకటి, సమ.....దయమము = మంచి జ్ఞానమనెడి సూర్యోదయము. నమ్ర విధేయ = అడఁకువతో

నన్ను రక్షింపవే నాగకేయూర
నీకు మ్రొక్కఁగఁ గంటి నినుఁ జూడఁ గంటిఁ
బ్రాకటంబుగ జన్మఫల మబ్బె నాకు
నిండునెమ్మది నిన్ను నిలుపుట దక్క 2710
నొండువరంబు నే నొల్ల నీ యాన'
యనునప్పు డారాజునర్ధాంగలక్ష్మిఁ
దనకృపాదృష్టిఁ గాత్యాయని చూచి
'రా చంద్రమతి పతివ్రత వౌదు వీవు
నీచరిత్రంబు వర్ణింప నచ్చెరువు
సుదతి నీమంగళసూత్రంబు గాదె
పదివేలబాములఁ బాపె నీపతికి
సౌభాగ్యవతివి గా సకలసామ్రాజ్య
వైభవంబుల మించి వసుధ నేలుచును

భజించువాఁకి పరతంత్రుఁడైనవాఁడా, నాగకేయూర = సర్పములు బాహుపురులుగాఁగలవాఁడా, 'నిండునెమ్మది నిన్ను నిలుపటదక్క' = నాపూర్ణహృదయములోనిన్ను నెలకొలుపుటతప్ప, అర్ధాంగలక్ష్మిఁ = భార్యను చంద్రమతిని, కాత్యాయని = పార్వతి, బాములఁ = ఆపదలను, కుస్తరించి =

పెద్దగాలమునకుఁ బ్రియుఁడును నీవు
నొద్దిక వచ్చి మాయొద్దనే యుండుఁ'
డలి కుస్తరించి 'నీ వడిగినవరము
లొను మిత్తు' మనిన నక్కొండరాచూలి
పదముల వ్రాలి 'భూపాలబాలకుని
బ్రదికించి నానిందఁ బాపి రక్షింపు
సకలజగన్నాథ శాంభవి' యనుఁడు
వికసితవదనారవింద యై గిరిజ
'నీచిత్తశుద్ధికి నెఱయ మెచ్చితిని
రాచపాపఁడు మున్ను బ్రతుకు లోహింకుని
ప్రాణ మిచ్చితి హారు పంపున' ననిన
మాణిక్యకీలితమంజుమంజీర
కంకణకింకిణీకాంచనవలయ
ఝంకృతు లొలయ వజ్రపుటంటుజోడు

ఱుజ్జించి, కొండరాచూలి = పర్వతరాజైనహిమవంతుని
కూఁతురగు పార్వతి, భూపాలబాలుకుని = కాశీరాజుబిడ్డను,
హారుపంపునన్ = శివునియాజ్ఞ చేత, మాణిక్య...ఝం
కృతుల = రత్నములు పొదుఁగఁబడిన సొగసైనయందెలు

నీవల్ల కాటిలో నిటు విహరింప 2680
నావంటివాఁడ వై నాఁడవు నీవు
నిది గాధిపుత్రుమహేంద్ర జాలంబు
విదితంబుగా నీకు వివరింతు వినుము
మసనంబు గాదిది మఖశాల గాని
యొసఁగు శల్యములు గా విధ్మముల్ గాని
పడినపున్కలు గావు పాత్రలు గాని
యుడరునెత్తురులు గా వాజ్యంబు గాని
యొలయుకొర్వ్వులు గావు యూపముల్ గాని
తలవెండ్రుకలు గావు దర్భలు గాని
వెటివక ని న్నేలువీరబాహుండు 2690
మతీయుఁ గాలుఁడు గాని మూలఁడు గాఁడు

భూతమునిచ్చలుబొదివి కొలుపక్" అని యన్వయము, నావంటివాఁడవు = నేనెట్లు వల్లకాటిలో పూర్వోక్తవిధ మునలనుండఁనో యట్లే నీవునున్నాఁడవనుట, మసనంబు = వల్లకాఁడు, మఖశాల = యజ్ఞశాల, ఇధ్మముల్ = కట్టెలు, ఆజ్యము = నెయ్యి, యూపముల్ = యూపస్తంభములు, కాలుఁడు = యముఁడు, దుర్మోహ...కారంబు = పెద్దయ

'తపమునుదనమూలధనము ప్రతిజ్ఞ
నెపమునఁ జెడిపోయె నేఁడు నాకకట
పాకశాసనుఁ డేల ప్రశ్నగావించె
నాక్రియ మును లెల్ల న ట్లూరకుండఁ
బాఱెడిబండ్లకుఁ బదములు సాఁచు
వీఱోఁడిపగిది వివేకంబు మాలి
పని లేనిజగడంబు పైకి రాఁ దిగిచి
యనఘు వసిష్ఠుమహామునిసింహుఁ
గలఁచి వాదెస కేల గవియించుకొంటి
వల దని సుర లైన వారింపరైరి
జగతిలోపల హరిశ్చంద్రభూవిభుఁడు
పొగ డొందె నేమి తాఁ బొగడొందఁ డేమి
బొంకకుండిన నేమి బొంకిన నేమి

ఱొమ్మునందుగీలుకొని, తపమును తనమూలధనము = మూల
ధనమువలె సంతరించిన తనతపస్సు. పాఱెడి...వీఱోఁడిపగిది=
పరుగత్తుచున్న బండ్లను పోనీయకుండ నిలుపనెంచి తన కా
ళ్లడ్డముగాఁజొఁచి తుదకుదానిని నిలుపలేక తానే బాధ
నొందునట్లి వెట్టివానివలె, కవియించుకొంటి = ఎదిరించునట్లు

నన్ను రక్షింపవే నాగకేయూర
నీకు మ్రొక్కఁగఁ గంటి నినుఁ జూడఁ గంటిఁ
బ్రాకటంబుగ జన్మఫల మబ్బె నాకు
నిండునెమ్మది నిన్ను నిలుపుట దక్క 2710
నొండువరంబు నే నొల్ల నీ యాన'
యనునప్పు డారాజునర్ధాంగలక్ష్మిఁ
దనకృపాదృష్టిఁ గాత్యాయని చూచి
'రా చంద్రమతి పతివ్రత వౌదు వీవు
నీచరిత్రంబు వర్ణింప నచ్చెరువు
సుదతి నీమంగళసూత్రంబు గాదె
పదివేలబాములఁ బాపె నీపతికి
సౌభాగ్యవతివి గా సకలసామ్రాజ్య
వైభవంబుల మించి వసుధ నేలుచును

భజించువాఁకి పరతంత్రుఁడైనవాఁడా, నాగకేయూర = సర్పములు బాహుపురులుగాఁగలవాఁడా, 'నిండునెమ్మది నిన్ను నిలుపటదక్క' = నాపూర్ణహృదయములోనిన్ను నెలకొలుపుటతప్ప, అర్ధాంగలక్ష్మిఁ = భార్యను చంద్రమతిని, కాత్యాయని = పార్వతి, బాములఁ = ఆపదలను, కుస్తరించి =

నలఁకువఁ బొందించి నాతిని నిన్ను
వేవేల విధముల వెతలఁ గుందించి
కావరంబునఁ జాలఁ గల్ల చేసితిని
లోలత నా తప్పు లోఁగొని మనసు
జాలిఁ బో విడిచి యీసామ్రాజ్యలక్ష్మి
నెమ్మదిఁ గైకొని నెఱి మహీ ప్రజల
నిమ్ముల రక్షింపు మిఁకి' నన్న నవ్వి
'యకట మునీంద్ర యి ట్లానతీఁ దగునె 2780
సకలజగన్నుతచరితుండ వీవు
నీకేటి తప్పులు నిఖిలలోకముల
నీకతంబున మించె నేఁడు నా కీర్తి
ఘన మైననీయనుగ్రహమునఁ గాదె
చనుదెంచె ననుఁ బ్రోవఁ జంద్రావతంసుఁ
డీదేవతులు మును లీయోగివరులు
నీదయఁ గాదె మన్నించిరి నన్నుఁ

ఒత్తి, నలఁకువ = ఒరిపిడి, నాతిని = స్త్రీని - నీభార్యయైన
చంద్రమతిని, చంద్రావతంసుఁడు = శివుఁడు, మఁనొ

తళుకులు మెఱయునద్దంపుఁజెక్కిళ్లఁ
దళుకు దళుక్కని తళుచుగా మెఱయుఁ
గదలఁబంగారుచిల్కులరావి రేక
పొదలి నెన్నుదుట సొంపుగ నటింపఁ
గోమేధికపుఁబులిగోరు నేవళము
ప్రేమమై యురమునఁ బెనఁచి తూఁగాడఁ
బరఁగ నుంగరములపచ్చనిడాలు
బెరసి ముద్దులవ్రేళ్లఁ బెనఁగ నేతెంచు
సుతు లోహితాస్యునిఁ జూడ నాచంద్ర
మతికిఁ జన్నులు నేఁపె మమత నాయింతి
యానందబాష్పంబు లందంద రాల
గా నక్కుతో నొత్తి కౌఁగిటఁజేర్చి
ముద్దాడుచుండ నప్పుడు కౌశికుండు
తగయు లజ్ఞించి తలవంచు కొనుచుఁ
గడుఁ జిన్నఁబోయి యాగ్రహ మెల్లఁ బోవ
విడిచి శంకించుచు వెఱఁగున మునిఁగి

కడియములు, చిటుగజ్జెలు మొలనూలు, వీరిరుకాఁ
ధ్వనులు, నేవళము = హారము, ఊరమానక పెనఁచి =

యేకాతపత్రమై యొసఁగునీవసుధ
నీ కిష్ట మగువారి నిలిపి యేలింపు'
మనుటయు 'మే లయ్యె నట్ల చేసెదను
జనసాథ నాకు నీసకలరాజ్యంబు
నీచేత నేలింప నిక్కంబు వేడ్క
నా చిత్తమునఁ జూల ననిచిన దిపుడు
బొంకితి నని పొమ్ము పో కున్న వట్టి
శంకలు మాని నాజాడనే రము
దేవేంద్రుఁ డాదిగా దేవసంఘములు 2810
నావామదేవా దులై నసస్తునులు
సెవులార విన ముస్న సేసిన ప్రతిన
శివశివ తప్పనే చెచ్చెర నిన్ను
నిల నెంతగాలంబు నేలింతు ననుచుఁ
బలికితి నందాఁకఁ బాలింపు వసుధ

పత్రము = ఏకచ్ఛత్రము, ననిచినది = పుట్టినది, బొంకితి ననిపొమ్ము = అబద్ధము చెప్పితిననిచెప్పి తప్పించుకొనిపొమ్ము, పోకున్న...రమ్ము = అట్లుచెప్పిపోనియెడల నాకెంటనే వచ్చి

మఱి మీఁద దేవేంద్ర మూఁఁటగద్దె
నెఱి నెంతగాలంబు నిలుపుదు నంటి
నంతగాలము నుండు మమరలోకమున
వింతగా దీమాట విశ్వేశునాన'
నావుడు నొం డాడ నలికి భూనాథుఁ 2820
'డేవెంట నేదోష మెసఁగునో' యనుచుఁ
జింతింపు చున్నంత శిష్యులు గొలువ
సంతోషచిత్తుఁ డై చయ్యన వచ్చి
తనతేజ మెల్లెడఁ దనర వసిష్ఠుఁ
డనుపమభ క్తి భర్గాదిదేవతలఁ
గని మ్రొక్కి ప్రస్తుతిఁ గావించి యప్పు
డినకులాధీశుని నీక్షింప నృపుఁడు
మ్రొక్కి చేతులు మోడ్చి మునినాథ నీవు
మిక్కిలికరుణ నామీఁదఁ గావించి
తొడిఁబడఁ బరుసంబుతో నిన్ను సోఁకి 2830
కడువడి మేల్మి బంగార మైనట్లు

నాపంపు సియంము, మాఱుటగద్దె = ప్రతియైన సింహాసన
మందు, పరుసంబు నిన్ను సోఁకి...బంగారమైనట్లు = స్పర్శ

నలఁకువఁ బొందించి నాతిని నిన్ను
వేవేల విధముల వెతలఁ గుందించి
కావరంబునఁ జాలఁ గల్ల చేసితిని
లోలత నా తప్పు లోఁగొని మనసు
జాలిఁ బో విడిచి యీసామ్రాజ్యలక్ష్మి
నెమ్మదిఁ గైకొని నెఱి మహీ ప్రజల
నిమ్ముల రక్షింపు మిఁకి' నన్న నవ్వి
'యకట మునీంద్ర యి ట్లానతీఁ దగునె 2780
సకలజగన్నుతచరితుండ వీవు
నీకేటి తప్పులు నిఖిలలోకముల
నీకతంబున మించె నేఁడు నా కీర్తి
ఘన మైననీయనుగ్రహమునఁ గాదె
చనుదెంచె ననుఁ బ్రోవఁ జంద్రావతంసుఁ
డీదేవతులు మును లీయోగివరులు
నీదయఁ గాదె మన్నించిరి నన్నుఁ

ఒత్తి, నలఁకువ = ఒరిపిడి, నాతిని = స్త్రీని - నీభార్యయైన
చంద్రమతిని, చంద్రావతంసుఁడు = శివుఁడు, మఁనొ

జల్లనినీకటాక్షంబు నామీఁద
నుల్లంబులో మోద ముప్పొంగఁ జేసెఁ
బరితాపముల నెల్లఁ బాపె సౌఖ్యములఁ 2790
బురికొల్పె నింక నోమునిచంద్ర నిన్ను
వెఱచుచు నొకమాట వేఁడెద నేను
మఱచియు రాజ్యంబు మళ్లి కొమ్మ నకు
మెలమితో ము న్నొక్కఁ డిచ్చినచై నఁ
బొలుపొందఁ దా దాన పోసినచైన
సూది మోపెడునంత చోటు నాభూమి
లే దని కడపిన లెక్కింప వాఁడు
ఘనతర మగునరకమున వేయేండ్లు
మునుఁగుచుఁ గ్రిమిరూపమున వసియించు, 2800
ననుధర్మశాస్త్రవాక్యార్థంబు గొంత
మనమునఁ దలపోయుమా మునినాథ

క్కఁడు,..కడపినఁ = ఒకఁడు ముందు దానిచ్చినట్టిగాని ధారపోసినట్టిగాని భూమిలో సూదిమోపెడునంతమాత్రము భాగము ఇమ్యులేదనిచెప్పి జరపిపుచ్చినయెడల, ఏకాత

యేకాతపత్రమై యొసఁగునీవసుధ
నీ కిష్ట మగువారి నిలిపి యేలింపు'
మనుటయు 'మే లయ్యె నట్ల చేసెదను
జనసాథ నాకు నీసకలరాజ్యంబు
నీచేత నేలింప నిక్కంబు వేడ్క
నా చిత్తమునఁ జూల ననిచిన దిపుడు
బొంకితి నని పొమ్ము పో కున్న వట్టి
శంకలు మాని నాజాడనే రము
దేవేంద్రుఁ డాదిగా దేవసంఘములు 2810
నావామదేవా దులై నసస్తునులు
సెవులార విన ముస్న సేసిన ప్రతిన
శివశివ తప్పనే చెచ్చెర నిన్ను
నిల నెంతగాలంబు నేలింతు ననుచుఁ
బలికితి నందాఁకఁ బాలింపు వసుధ

పత్రము = ఏకచ్ఛత్రము, ననిచినది = పుట్టినది, బొంకితి ననిపొమ్ము = అబద్ధము చెప్పితిననిచెప్పి తప్పించుకొనిపొమ్ము, పోకున్న...రమ్ము = అట్లుచెప్పిపోనియెడల నాకెంటనే వచ్చి

మఱి మీఁద దేవేంద్ర మూఁఁటగద్దె
నెఱి నెంతగాలంబు నిలుపుదు నంటి
నంతగాలము నుండు మమరలోకమున
వింతగా దీమాట విశ్వేశునాన'
నావుడు నొం డాడ నలికి భూనాథుఁ 2820
'డేవెంట నేదోష మెసఁగునో' యనుచుఁ
జింతింపు చున్నంత శిష్యులు గొలువ
సంతోషచిత్తుఁ డై చయ్యన వచ్చి
తనతేజ మెల్లెడఁ దనర వసిష్ఠుఁ
డనుపమభ క్తి భర్గాదిదేవతలఁ
గని మ్రొక్కి ప్రస్తుతిఁ గావించి యప్పు
డినకులాధీశుని నీక్షింప నృపుఁడు
మ్రొక్కి చేతులు మోడ్చి మునినాథ నీవు
మిక్కిలికరుణ నామీఁదఁ గావించి
తొడిఁబడఁ బరుసంబుతో నిన్ను సోఁకి 2830
కడువడి మేల్మి బంగార మైనట్లు

నాపంపు సియంము, మాఱుటగద్దె = ప్రతియైన సింహాసన
మందు, పరుసంబు నిన్ను సోఁకి...బంగారమైనట్లు = స్పర్శ

లీతని నన్నుఁ బరీక్షింపఁ జేసి
ఖ్యాతి నొందించితి గాదె నీ విపుడు
ఘనతపోధనుఁ డైనగాధేయుతలఁపు
మనమున నెఱిఁగి సమ్మతిఁ బ్రోవ నిందు
వచ్చితి గాన జీవము వచ్చె నాకు
నచ్చుగా మీతలం పానతీ వలయు'
ననిన హరిశ్చంద్రు నావసిష్ఠుండు
గనుఁగొని తనపెంపు గాన రాఁ బలికె
'జగతి నిక్ష్వాకువంశజులసత్కీర్తి 2840
మిగులంగ నీచేత మెఱుఁగు వాటిల్లె
నాపురోహితుఁ డని ననుఁ బెద్దఁ జేసి
నావూనిక్ చెల్లించినాఁడ వీ వనఘ
యిట్టిసత్యవ్రత మిట్టియౌదార్య
మిట్టి తెంపును గాన మెవ్వరియందు
నెలమితోఁ గౌశికుం డేపని వనిచె

పేఁతో నినుమఁ కిగిలి మంచి బంగారయినవిధమున, ఇచట స్వర్గవేదికి విశ్వామిత్రుఁడును, ఇనుమునకు హరిశ్చంద్రు

నలవడఁ గావింపు మడిరొ నాతలఁపు'
నావుడుఁ దనగురునాథు వాక్యములఁ
ద్రోవక గాధిపుత్రు నిమాట సేయ
ననుమతించె నరేంద్రుఁ డట శివ శక్ర 2850
వనజాసనుల మునివరుల పంపునను
దివ్యగంధంబుల దివ్యమాల్యముల
దివ్యభూషణముల దివ్యాంబరములఁ
గులపతితోఁ గూడఁ గువలయేశ్వరుని
నెలమి నచ్చర లెల్ల నెమ్మిఁ గైసేయ
నాసమయమునఁ బూర్వాద్రిశృంగాభ
భాసురం బగు చున్నభద్రపీఠమున
రమణీయ మగు హేమరత్నకుంభముల
నమరనదీజలం బమరఁ దెప్పించి
శ్రీకరంబుగ నభిషేకంబు చేసి 2860

డును ఉపమేయములఁ, పూర్వాద్రి..... భాసురము =
తూర్పుకొండశిఖరముతో సాటిగా ప్రకాశించుచున్నది,
హేమము = బంగారు, అమరనదీజలంబు = గంగాజలము,

'శ్రీకంఠకరుణావిశేషంబు వలన
ధరణీతలం బెల్లఁ దగ నేలు' మనుచుఁ
గరమొప్పఁ బట్టంబు గట్టి రావేళఁ
గమలాసనుం డాదిగా మునివరులు
నమర దీవించి మంత్రాక్షత లిడిరి
తిరముగా ఘూోషించె దేవదుందుభులు
పొరిఁ బొరి వర్షించెఁ బుష్పవర్షములు
పాడిరి గంధర్వభామిను లెలమి
నాడిరి వేఁడుక నప్సరఃస్త్రీలు
చల్లనై విభుమీఁదఁ జందనానిలము 2870
నుల్లంబు వికసింప నొయ్యన నొలసెఁ
బరమేశుఁ డప్పా డాపార్థివేశ్వరునిఁ
బరఁగ దీవించి 'నీపట్టణంబునకు
భూనుతవైభవంబున నేఁగు' మనుచుఁ
దానను సురలు నంతర్ధాన మొంది
(*రంత వసిష్ఠసంయమి గాధిసుక్షుని

బకము = కొంగ, * ఈశ్వరలీలకగణము గానిది పెక్కుప్రతు
లం గానరాదు. మఱీచమునిందు లక్ష్మణదోషము నను దక్కిన

పంతంబుమాటలు పచరించి 'మిగుల
నొంచి నాతనయుల నూర్వార నీవు
ద్రుంచునప్పుడు నింతదుఃఖంబు లేదు
యకట హరిశ్చంద్రు నతికష్టవృత్తి
సకలరాజ్యముఁ గొని చండాలుఁ జేసి
వికృతరూపంబు గావించిననీవు
బకమువై యుండుము పాపాత్మ' యనుచు
శాప మిచ్చుటయు విశ్వామిత్రుఁ డలిగి
యేపున 'నాఁడేలవే యగు' మనుచుఁ
బ్రతిశాప మిచ్చినఁ బరఁగ నటిణమె
యతులు గొక్కెరయును నాఁడెలు నైరి
వెలయు దీక్షము మూఁడువేలయోజనము
లలరఁ బదాఱువేల నిడివి గలుగు
గొక్కెరయును నతిఘోరరూపమున
నొక్కట ద్వ్యధిక మూయోజనోన్నతిని

భాగమునలేనివి గనుఁబట్టుచున్నవిగాన యిది ప్రతిప్రమే
ద్యధికమూయోజనోన్నతిని = మూఁడుయోజనముల కొడఁక

నతిభీకరం బైనయాఁడేలు నగుచు
ధృతి యొప్ప భాగీరథీసమీపమున
బలమునఁ బోరెను బక్షీంద్రయంబు
చలమును బలమును శౌర్యంబు మెఱయఁ
జరణతాడనతీవ్రచంచుప్రహతుల
నురుపక్షివిక్షేపణోగ్రతాపముల
శిరముల నరములఁ జిక్కని తొడలఁ
దొరఁగురక్తంబుతో శరీరములు
నరుణావర్ణంబులై యతిభీకరముగఁ 2900
బొరిఁబొరి నుడుగక పోరంగ వారి
పక్షపదాహతిఁ బరఁగంగ జలధు
లక్షీణగతుల నేకార్ణవంబైన

చేత, భాగీరథి = గంగ, చరణ = ప్రహారులన్ = కాళ్ళచేఁ దన్నుటలచేతను వాఁడిమూక్కులతోఁ బొడుచుటలచేతను, ఉరుపక్షి...తాపములన్ = పెనుఱెక్కలను విదుర్చుటచేతఁ గలిగినగొప్పసంతాపములచేతను, పక్షిపదాహతిన్ = ఱెక్కలయంకాళ్ళయం కొట్టుటచేత, జలధులు = సముద్రములు, ఏకార్ణవంబైన = ఒక్కటే సముద్రమైనట్టి, తనుజన్మని =

చందంబుఁ గైకొని జనపాలవరుఁడుఁ
జంద్రమతియుఁ దనుజన్ముని భయము
లందంద తేర్చుచు నాసమయమున
నెడఁ జొచ్చి వారింప నింతలోఁ గదియఁ
దడయక నాఁడే లుదగ్రతఁ గదిసి
బకముకంతముఁ బట్టి బలుఖ్యగఁ ద్రెంప
బకము పక్షములచే బలువిడి మోఁద 2910
గిరులు ప్రేళ్ళతో తలక్రిందు మోఁదయ్యఁ
దరులతో మృగపక్షితతులు బి ట్టెగసేఁ
దెఱలి యా భూదేవి ధృతి దప్పి దివికి
మొఱఁ బెట్టఁ బోయినో మురవైరి కనఁగ
సురలును నజుఁడు నచ్చోటి కేతెంచి
యిరవుర రొడఁ జొచ్చి 'యిఁకఁ జాలు' ననుచుఁ
గృపతోడ వారిపక్షీత్వము మాన్పి
'యపగతకల్మషు లగుమీర లిట్టి

కుమారుని, అపగతకల్మషులు = పోయిన పాపముగలవారు-
పాపము లేనట్టివారు, సంగ్రామంబు = యుద్ధము, పురికొన్న

ఘోరసంగ్రామంబు క్రూరతఁ జేయఁ
గారణమేమి యాకౌశికు వలన
నాహరిశ్చంద్రున కైనకీ డేమి
యూహించి కనుఁగొని యుడుగు కోపంబు'
ననుచు వసిష్ఠుని నజుఁడు ప్రార్థించి
మునుకొని వారి నిమ్ములఁ గౌఁగిలించి
తొనఁజేసి శాంతిఁ గైకొలిపి వీడ్కొల్పి
చనియెఁ వేల్పులఁ దాను జలజసంభవుఁడు)
యంత నా వృత్తాంత మానారదుండు
వింతగాఁ జెప్పిన విని సత్కీర్తి
యానందరసభరితాత్ముఁ డై యపుడు
భూనాయకుని రాక పురిఁ జాటఁ బనిచె
నావార్త వీనుల కమృత మై సోఁక
వావిఁ దమతమవాడవాడలను
బురిగొన్న సంభ్రమంబునఁ బౌరసతులు
పరువడి బహువిధభవనమాలికలఁ

సంభ్రమంబున=అతిశయించిన సంబరముతో, పౌరసతులు = స్త్రీలు, భవనమాలికలు = ఇండ్లవరుసలు, సిరి గందము =

దనరుముంగిళుల ముందరిహజారములఁ
గనుపట్టునగరుపంకంబునఁ బూసి
సిరిగంధమున నోలిఁజిగు రొప్పఁ జల్లి
సురుచిరకర్పూరసూత్రముల్ నిగుడఁ
బలుచనిచాఁదునఁ బట్టెలు దీర్చి
ధళధళ మెఱయుచిత్తరువు వ్రాయించి 2940
కరమొప్పఁ గస్తూరికస్తూరి సలికి
సరస మాపన్నీట జలకముల్ సల్లి
యాలయంబుల నెల్లనాణెము త్తెముల
లీలమై రంగవల్లిక లొప్పఁ దీర్చి
ప్రమద మారఁగ నెఱిపట్టుపుట్టములఁ
గమనీయ మగుమేలుకట్లుఁ గట్టించి
తావుమంజిష్టపుట్టములు తేరులను
శివి మీఱఁగ సంఘటించి కుంభములఁ
జెలువారఁగా వన్నెచీరలు గట్టి

శ్రీగంధము, రంగవల్లికలు = ముగ్గులు, తావుమంజిష్ఠపుట్ట
ములు = చిక్కనైనమంచి యెఱుపువన్నె వలువలు, కాం

ముసుము ఫౌండేషన్ పుస్తకాల పంపీణావల్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B105
పుస్తకం పేరు	భారత్ రాజ్యాంగము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	501
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	CI, X, BCI
లేని పేజీలు	no
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
స్కాన్ చేసినది	Upsmat
పరీక్ష చేసినది	BUJJI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good